

"సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్ళు"

- ఎన్టిఆర్



తెలుగుదేశం పార్టీ

# మహానాడు

27, 28 మే 2022 - ఒంగోలు

## ముసాయిదా తీర్మానాలు

# మా తెలుగుతల్లి



మా తెలుగుతల్లికి మల్లెపూదండ
మా కన్నతల్లికి మంగళారతులు
కడుపులో బంగారు కనుచూపులో కరుణ
చిరునవ్వులో సిరులు దొరలించు మాతల్లి ॥మా॥

గలగలా గోదారి కదలిపోతుంటేను
బిరబిరా కృష్ణమ్మ పరుగులిడుతుంటేను
బంగారు పంటలే పండుతాయి
మురిపాల ముత్యాలు దొరులుతాయి ॥మా॥

అమరావతీ నగర అపురూప శిల్పాలు
త్యాగయ్య గొంతులో తారాడు నాదాలు
తిక్కయ్య కలములో తియ్యందనాలు
నిత్యమై నిఖిలమై నిలిచియుండేదాక
రుద్రమ్మ భుజశక్తి, మల్లమ్మ పతిభక్తి
తిమ్మరుసు ధీయుక్తి, కృష్ణరాయల కీర్తి
మా చెవుల రింగుమని మారుమ్రోగేదాక
నీ ఆటలే ఆడుతాం – నీ పాటలే పాడుతాం
జై తెలుగు తల్లీ! జై తెలుగు తల్లీ!!

– శంకరంబాడి సుందరాచార్య

# మహానాడు – 2022
## ముసాయిదా తీర్మానాలు


1. ఎన్టీఆర్‌కు ఘన నివాళి – శత జయంతి........................................ 5
2. టిడిపి 40 వసంతాలు........................................ 7
3. అమరులైన కార్యకర్తలకు నివాళి
4. కార్యకర్తల సంక్షేమం........................................ 11


### ఆంధ్రప్రదేశ్ తీర్మానాలు


1. బాదుడే బాదుడు........................................ 13
2. సంక్షేమ పథకాల్లో జగన్‌రెడ్డి మోసం........................................ 20
3. కష్టాల కడలిలో సేద్యం-దగాపడుతున్న రైతన్న........................................ 31
4. స్కామ్ ఆంధ్రప్రదేశ్ గా రాష్ట్రం- సహజ వనరుల లూటీ........................................ 38
5. ప్రజాస్వామిక వ్యవస్థల విధ్వంసానికి బ్రాండ్ అంబాసిడర్ జగన్........................................ 42
6. సాగునీటి ప్రాజెక్టులు – పోలవరం
   ప్రజా రాజధాని అమరావతి పట్ల నిర్లక్ష్యం........................................ 45
7. కేసుల నుంచి బయట పడటానికి విభజన హక్కులు తాకట్టు........................................ 53

8. జే-ట్యాక్స్ తో పరిశ్రమలు పరార్ - పెరుగుతున్న నిరుద్యోగం - జాబ్‌లెస్ క్యాలెండర్........... 55

9. క్రైమ్ క్యాపిటల్‌గా ఏపీ ........................................................................ 60
(మహిళలపై నేరాలు-గంజాయి-డ్రగ్స్-ప్రతిపక్షాలపై కక్షసాధింపు చర్యలు)

10. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ద్రోహం ........................................................ 68

11. ఆర్థిక సంక్షోభం ..................................................................................... 79

12. మానవ వనరుల నిర్వీర్యం (విద్య, వైద్యం) ................................................. 82

## తెలంగాణ తీర్మానాలు

1. వ్యవసాయం, నీటి పారుదల రంగాల్లో వైఫల్యం - నిర్వేదంలో తెలంగాణ రైతాంగం ............ 89

2 సంపన్న రాష్ట్రాన్ని అప్పులో ముంచారు - ధరల నియంత్రణలో వైఫల్యం, పెరిగిపోయిన పేదరికం - అమలు కానీ విభజన హామీలు........................................................ 93

3 యువజన, మహిళా సాధికారతకు తూట్లు - రెట్టింపైన బడుగు, బలహీన వర్గాల సమస్యలు .. 101

# ఎన్‌టీఆర్‌కు ఘన నివాళి



తెలుగు ప్రజల ఆరాధ్యదైవం స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి 99వ జన్మదిన సంబరాలు ఉవ్వెత్తున ఎగసిపడటమే కాక శతజయంతి వేడుకలకు దుందుభి మోగించాల్సిన తరుణం ఆసన్నమైంది. ఒక మహా నటుడిగా, ఒక మహా నాయకుడిగా తెలుగు ప్రజల నీరాజనాలందుకున్న ఏకైక వ్యక్తి ఎన్టీఆర్. ఆరు దశాబ్దాల సుదీర్ఘ నట ప్రస్థానంలో ఎదురు లేని రారాజుగా వెలుగొందారు. రాముడు, కృష్ణుడిగానే కాకుండా రాజసం ఉట్టిపడే దుర్యోధనుడు, రావణాసురుడు లాంటి ప్రతినాయక పాత్రలు పోషించి ఆయా పాత్రలకు వన్నె తెచ్చారు. సమాజమే దేవాలయంగా, పేద ప్రజలను దేవుళ్లుగా తలచి సంక్షేమ రాజ్యం సృష్టించి సమసమాజ నిర్మాతగా, లౌకికవాదిగా యుగపురుషుడుగా ఎన్టీఆర్ చరిత్రలో నిలిచిపోయారు.

తెలుగుజాతి ఖ్యాతిని పునర్జీవింపచేయడానికి తన 60వ ఏట రాజకీయ రంగప్రవేశం చేసి తెలుగుదేశానికి జీవం పోసి దేశ రాజకీయాల స్వరూపాన్నే మార్చేశారు. నాడు ఢిల్లీ పెద్దలు రాష్ట్రంలో రాజకీయ అస్థిరత్వాన్ని సృష్టించి ఏడాదికి నలుగురు ముఖ్యమంత్రులను మారుస్తూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఢిల్లీ నడివీధుల్లో తాకట్టుపెట్టారు. తెలుగు వారికి గుర్తింపు లేకుండా మద్రాసీలు అని పిలిచే రోజుల్లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక చారిత్రక అవసరంగా ప్రజలు గుర్తించారు. అందుకే 9 నెలల కాలంలో అవినీతి, అశ్రిత పక్షపాతం, నియంతృత్వ పోకడలపై తిరుగుబాటు చేసి తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా తెలుగుదేశం బాహుటాను ఎగురవేయడం రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఒక అపూర్వ ఘట్టం.

ఆయన అధికారంలోకి రాగానే అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారు. కిలో రెండు రూపాయలు బియ్యం పథకం, పక్కా ఇళ్లు, చేనేత వస్త్రాలు, వితంతువులకు, కూలీలకు పింఛన్ల పంపిణీ, భూమిలేనివారికి భూ వసతి వంటి వినూత్న పథకాలకు ఆయనే ఆది గురువు. రాయలసీమ వాసుల దాహార్తిని తీర్చేందుకు తెలుగు గంగ, ఆడపడుచుల ఉన్నత విద్య కోసం మహిళా విశ్వవిద్యాలయం, ప్రజా సదస్సులు, సింగిల్ విండో విధానం వంటి ప్రజోపయోగ కార్యక్రమాలకు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, పటేల్, పట్వారీల వ్యవస్థ రద్దు, ప్రధానంగా అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలి, ప్రజల వద్దకే పాలన రావాలి, ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ వ్యవస్థలు ఉండాలి, స్థానిక సంస్థలు బలోపేతం కోసం మాండలిక వ్యవస్థను ప్రవేశపెట్టారు.

తెలుగుదేశం పార్టీకి ముందు రాజకీయ అధికారం కొన్ని వర్గాల గుత్తాధిపత్యంలో ఉండేది. ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాలవారికి పార్టీలో ఉన్నత పదవులు కేటాయించి రాజకీయాలను సామాన్యుల చెంతకు చేర్చారు. మహిళలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీలకు రాజ్యాధికారం కల్పించారు. కేంద్ర, రాష్ట్ర సంబంధాలపైన, గవర్నర్ల వ్యవస్థపైన ప్రశ్నించిన తొలి ముఖ్యమంత్రి ఎన్టీఆర్. విభిన్న పక్షాలను ఒకే తాటిపైకి తెచ్చి 'నేషనల్ ఫ్రంట్' ఆవిర్భావానికి కృషి చేశారు. జాతీయ పార్టీల నాయకులను రప్పించి కాన్‌క్లేవ్‌లు నిర్వహించి నాటి కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయాన్ని రూపొందించారు. యునైటెడ్ ఫ్రంట్ ఏర్పాటులో, ఎన్డీయే ప్రభుత్వ ఏర్పాటులో తెలుగుదేశం పార్టీదే ప్రధాన భూమిక.

**తీర్మానం:** **శ్రమించేవాడిని చూస్తే ఓటమి భయపడుతుంది, గెలుపుని చూసి ఓటమి భయపడుతుంది అని చెప్పిన నిత్య శ్రామికుడు ఎన్టీఆర్. రాష్ట్ర సమస్యల పరిష్కారానికి శాస్త్రీయ విధానాలు అనుసరించడం తెలుగుదేశం పార్టీతో మొదలైంది. పార్టీ ఆవిర్భావం నుంచి స్పష్టమైన సిద్ధాంతాలు, విధానాలు, జాతీయ దృక్పథం, ఉన్నత రాజకీయ విలువలతో ఏ ఆశయాల కోసమైతే ఎన్టీఆర్ పార్టీని స్థాపించారో అవే ఆశయాల కోసం నాలుగు దశాబ్దాలుగా ఎన్నో ఆటుపోట్లను, ఎన్నో కుటిల రాజకీయాలను ఎదుర్కొంటూ ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తోంది. తెలుగుజాతి ఉన్నంతకాలం చరిత్ర పుటలలో, జన హృదయాలలో ఎన్టీఆర్ చిరస్మరణీయులే. అందుకే ప్రజా నాయకుడిగా చరిత్రలో ఎన్టీఆర్ స్థానం సుస్థిరం. ఆయన కీర్తి అజరామరం.**




నలభై ఏళ్లనాడు తెలుగుదేశం ఆవిర్భావం ఒక చారిత్రాత్మకం. ఆనాడు ప్రజల ఆశల నుంచి,తెలుగుప్రజల రుణం తీర్చుకోవాలన్న ఎన్టీఆర్ తపన, ఆశయం నుంచి తెలుగుదేశం ఆవిర్భవించింది.అందుకే అప్పటి నుండి తెలుగుప్రజల ఆదరణ పొందుతోంది తెలుగుదేశం. 1982 మార్చి 29న విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు నందమూరి తారకరామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ నలభై ఏళ్ళు పూర్తి చేసుకొన్న సందర్భం నిశ్చయంగా పండుగ చేసుకోవాల్సిన సందర్భమే. ఎందుకంటే తెలుగుదేశం పార్టీ 40 సంవత్సరాలను నామమాత్రంగా పూర్తి చేసుకోలేదు. లాంఛనంగా, ఏదో విధంగా గడపలేదు. 22 ఏళ్ళు తెలుగు ప్రజలకు పరిపాలన అందించింది. కేంద్రంలో కనీసం అయిదు ప్రభుత్వాలు ఏర్పడటానికి, మనగలగడానికి కారణం అయింది తెలుగుదేశం పార్టీ.

దేశాన్ని ఏక ఛత్రాధిపత్యంగా పాలిస్తున్న ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా పోరాడలేక, దారి తెన్నూ తెలియక దిక్కుతోచని స్థితిలో వున్న ప్రతిపక్షాలను ఏకం చేసిన ఘనత, అనతికాలంలోనే ప్రత్యామ్నాయ సంకీర్ణాన్ని నిర్మించిన చరిత్ర కూడా తెలుగుదేశానిదే. ఒక ప్రాంతీయ పార్టీని పార్లమెంట్ లో ప్రధాన ప్రతిపక్షంగా నిలిపిన ఘనత కూడా తెలుగుదేశానిదే. ఎవరూ అనుకోని విధంగా 9 నెలల్లో కాంగ్రెస్ పార్టీని కూకటి వేళ్ళతో పెకలించి వెయ్యడం భారత దేశ చరిత్రలో ఎరుగనిది. ఎన్టీఆర్ తనకు తాను సృష్టించిన చరిత్ర అది. 1982 మార్చి 29న పార్టీ ఆవిర్భావం నుండి 2022 మార్చి 29 వరకు పార్టీ స్థాపించి నాలుగు దశాబ్దాలు. ఇది తక్కువ సమయం కాదు. ఈ 40 ఏళ్లలో ఎన్టీఆర్ 13 ఏళ్ళు పార్టీ అధ్యక్షుడుగా వుండగా, నారా చంద్రబాబు నాయుడు 27 ఏళ్లుగా సారధ్యం వహిస్తున్నారు. ఎన్టీఆర్ 8 ఏళ్ళు ముఖ్యమంత్రిగా వుండగా, చంద్రబాబు 14 ఏళ్ళు అధికారంలో వున్నారు. మొత్తం ఈ 40 ఏళ్ల లో తెలుగుదేశం పార్టీ 22 ఏళ్ళు అధికారంలో వున్నది. ప్రజాధరణను గీటురాయిగా తీసుకొంటే ఈ 40 ఏళ్లలో తెలుగుదేశానిదే మొదటి స్థానం. అందువల్ల ప్రస్తుతం ప్రతిపక్షంలో వున్నా నలభై ఏళ్ల పండుగను ఉత్సాహంగా జరుపుకోవడం లో ఆశ్చర్యంలేదు. ఒక ప్రాంతీయ పార్టీ 40 ఏళ్ల పాటు మన గలగడం చిన్న విషయంకాదు. రాజకీయాలలో జయాపజయాలు రాత్రి,పగలు వంటివి. అవి ఒకదాని వెంట ఒకటి వస్తుంటాయి. వాటిని ఎవరు ఆపలేరు. దుష్ట శక్తుల గ్రహణం తొలగి తెలుగుతేజం దశ, దిశలా వ్యాప్తి చెందాలన్న లక్ష్యంతో కుల,మత, ప్రాంతీయ తత్వాలకు అతీతంగా తెలుగుదేశం రూపుదిద్దుకొన్నది. తెలుగువారంతా పచ్చగా వుండాలని, అన్ని రంగాల్లో తెలుగువాడు ముందుండాలని తెలుగుదేశం ఆకాంక్ష,లక్ష్యం. అందుకే తెలుగు ప్రజల ఔన్నాత్యానికి భంగకరంగా వ్యవహరించే పాలకులపై ముందుండి పోరాటం సాగిస్తుంది తెలుగుదేశం పార్టీ. విలక్షణ రాజకీయ పక్షంగా తెలుగుదేశాన్ని నిలబెట్టేందుకు ఎన్టీఆర్, చంద్రబాబు ఇద్దరూ అవిరళ కృషి చేశారు.

ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించినప్పుడు పార్టీ ఇన్నేళ్లు మనగలుగుతుందని, ఇంతకాలం తెలుగు ప్రజలను ఏల గలుగుతుందని ఎవరు అనుకోని వుండరు. వ్యవస్థాపకులు ఎన్టీఆర్ కూడా అనుకుని వుండరు. ఎన్టీఆర్ లేకపోతే తెలుగుదేశం లేదని అందరు అనుకొన్నారు. ఎన్టీఆర్ కూడా ఒకసారి నాతో వచ్చిన పార్టీ నాతోనే పోతుంది అన్నారు. కానీ ఆలా జరగలేదు. చంద్రబాబు నాయకత్వంలో ఇప్పటికీ ఆ పార్టీ బలమైన రాజకీయ శక్తిగా ముందుకు సాగుతుంది. తెలుగుదేశం రాష్ట్రానికి,ప్రజలకు చేసిన మేలు ఏమిటి?తెలుగు ప్రజలవల్ల తెలుగుదేశం లాభపడిందా? తెలుగుదేశం వల్ల తెలుగుప్రజలు లాభపడ్డారా వంటి ప్రశ్నలు వున్నాయి. వాటికి సంపూర్ణ సమాధానం లేకపోయినా తెలుగుదేశం పార్టీ నిర్వహించిన పాత్ర అది రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాలలో తెచ్చిన మార్పులు,ప్రవేశపెట్టిన ఆలోచనలు ప్రజల, రాష్ట్రాభివృద్ధికి దోహదపడ్డాయి అనడం లో సందేహం లేదు. అధికారంలో ఎన్నాళ్ళు వున్నామన్నదానికంటే ఆ సమయంలో రాష్ట్రానికి, సమాజానికి ఎంత మేలుచేసింది అనేది ముఖ్యం. రాష్ట్ర రాజకీయాల్లోకి ఎన్టీఆర్ ప్రవేశంతో రాష్ట్ర ముఖచిత్రాన్నే మార్చేసింది. అంతకుముందు చాటు మాటు రాజకీయాలను జనంలోకి తెచ్చిన ఘనత ఎన్టీఆర్ దే. ఈ రోజు జనంలో ఇంత రాజకీయ చైతన్యం వచ్చిందంటే అది ఎన్టీఆర్ పుణ్యమే. తన 13 ఏళ్ల రాజకీయ జీవితంలో నాలుగుసార్లు అసెంబ్లీ ఎన్నికలు ఎదుర్కొన్నారు. మూడుసార్లు గెలిసారు. ఒక సారి ఓడిపోయారు. పేద ప్రజలకు ఏదో ఒకటి చెయ్యాలన్న తపన పట్టుదలలో ఎవరయినా ఎన్టీఆర్ తర్వాతనే అని చెప్పాలి. కాలేకడుపుకు పట్టెడు అన్నం పెట్టలేని ప్రభుత్వాలు ఎందుకు అన్నారు ఆయన. పేదవాడికి కిలో 2 రూపాయలకే బియ్యం, కూడు, గుడ్డ, నీడ కల్పించడాన్ని మించిన కమ్యూనిజం ఎక్కడ ఉందని ప్రశ్నించారు. దేవుడు ఇచ్చిన భూమికి శిస్తు ఏమిటి రైతన్నా అన్నారు. భూమి శిస్తు రద్దు చేశారు. దేశంలో మొదటి సారి సంక్షేమ రాజ్యానికి

శ్రీకారం చుట్టిన నాయకుడు ఎన్టీఆర్. తెలుగుజాతికి ఆయన తెచ్చిన ప్రపంచస్థాయి గుర్తింపు, మద్రాస్ తప్ప మరొకటి తెలియని ఉత్తరాది ప్రజలకు, ప్రపంచ ప్రజలకు కూడా తన సమున్నత వ్యక్తిత్వంతో తన విలక్షణ వ్యవహార శైలితో తెలుగుజాతి ఒకటి వున్నది, దానికి గతమెంతో ఘనమైన చరిత్ర ఉందని ఎలుగెత్తి చాటారు. నీతి, నిజాయితీలు,పేద ప్రజల సంక్షేమం గురించే చివరి వరకు తపన పడిన ఎన్టీఆర్ ముద్ర రాజకీయాల పై చెరగనిది. ఇప్పటికి పేదప్రజల హృదయాలలో ఆయన బొమ్మ చెక్కు చెదరనిది. తెలుగుప్రజల ఖ్యాతిని విశ్వ వీధులలో ఎలుగెత్తిన తెలుగు తేజం. తెలుగుదేశం. సమున్నత ఆదర్శానికి నిబద్ధతగా, నాలుగు దశాబ్దాల ప్రజాజీవనంలో సచ్చీలతకు, విలువలకు, ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి గొడుగు పట్టిన పార్టీ తెలుగుదేశం. పేదలకు కూడు, గుడ్డ, నీడ కల్పించి కార్మిక, కర్షకుల సంక్షేమమే లక్ష్యంగా విద్య, వైద్య, ఉపాది రంగాల వారికి ఎన్నో అవకాశాలు కల్పించి, అవినీతి, అక్రమాలపై ఉక్కు పాదం మోపి, సమాజమే దేవాలయం,ప్రజలే దేవుళ్లుగా విశ్వసించి తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని పరిరక్షించిన పార్టీ తెలుగుదేశం. పాలనలో నూతన ఆవిష్కరణలు, సంస్కరణలతో సమర్ధ నాయకులతో సమర్ధ పాలన అందించి తెలుగు ప్రజల అభివృద్దికి అకుంటిత దీక్షతో పాటుపడిన పార్టీ తెలుగుదేశం. పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లో అధికారంలోకి తెచ్చిన ఎన్టీఆర్ భౌతికంగా మన ముందు లేకపోయినా తెలుగుదేశం ప్రతి సారి అధికారంలోకి రాలేక పోయినా తెలుగుదేశం ముద్ర రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలుగు నేలపై వికసిస్తూనే వుంది. ప్రజా బలంతో రాజకీయ కుట్రలు, మానసిక దాడులు తట్టుకొని నిలబడింది.

రాజకీయాలలో ఆధునికతకు, వాస్తవికతకు, అంతర్జాతీయ కరణకు ప్రతిబింబంగా, పరిపాలనా దక్షుడుగా చంద్రబాబు నాయుడుగారు నిలిచారు. పరిపాలన ప్రజలకు చేరువ చేస్తూ చంద్రబాబునాయుడుగారు చేపట్టిన సంస్కరణలకు ప్రతీకంగా అంతర్జాతీయంగా, ప్రతిష్ట తెచ్చి పెట్టింది. రాజకీయంగా ఎన్టీఆర్ తెలుగుజాతికి ప్రపంచ గుర్తింపు తెస్తే అభివృద్ధిపరంగా తెలుగు రాష్ట్రానికి చంద్రబాబు అంతర్జాతీయ గౌరవం తెచ్చారు. ఎలక్ట్రానిక్ పరిపాలన, సుపరిపాలనతో జనం మనస్సులో ముద్రపడిపొయ్యారు. టెక్నాలజీకి, ఐటీకి పెద్ద పీటవెయ్యడం, విద్య, విజ్ఞానాల కేంద్రంగా హైదరాబాద్ నగర రూపురేఖలు మారడానికి ఆయన దూరదృష్టి ఫలితమే.. తెలుగుదేశాన్ని ఎన్టీఆర్ మరణాంతరం కూడా అంతే స్థాయిలో నిలబెట్టడం చంద్రబాబు సాధించిన అపూర్వ ఘనత. రాజకీయంగా ఎన్టీఆర్ రాష్ట్రానికి, తెలుగుజాతికి ఎంతటి ప్రాముఖ్యత, ప్రాభవం తెచ్చారో, అభివృద్ధి విషయంలో ఆంధ్రప్రదేశ్‌కు చంద్రబాబు అంతే గుర్తింపు తెచ్చారు. జాతీయ రాజకీయాలలో సైతం కీలక పాత్ర పోషించారు. ఎన్టీఆర్ వేసిన పునాది పై చంద్రబాబు తెలుగుదేశం పార్టీ సౌధాన్ని చెక్కు చెదరకుండా పటిష్టంగా నిర్మించారు. అనేక ఆటుపోట్లను తట్టుకొని నిలబడిగలిగింది. పార్టీ నిర్మాణం పై చంద్రబాబు చూపిన శ్రద్ధ, నిరంతర అప్రమత్తతే కారణం. ఆంధ్రప్రదేశ్ ఆధునిక రాష్ట్రంగా అగ్రభాగాన నిలబడింది అంటే అది తెలుగుదేశం వేసిన బలమైన పునాదులే.

నేడు అధోగతి పాలైన ఆంధ్రప్రదేశ్ ని కాపాడుకొనేందుకు 40 ఏళ్ల పార్టీ వేడుకలతో కొత్త పోరాటానికి తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు కార్యోన్ముఖులు కావాలి. 40 ఏళ్ల ఉత్సవాలు తెలుగుదేశం పార్టీకి మరో మేలు కొలుపు కావాలి..తెలుగుదేశం ప్రస్థానంలో ఎన్నో ఆటుపోట్లు, కుట్రలు, కుతంత్రాలు,తట్టుకొని సమున్నతంగా నిలబడింది. తెలుగుదేశం పార్టీని అంత మొందించడానికి చెయ్యని కుట్రలు,కుయుక్తులు,కుమ్మక్కులు లేవు. సంక్షోభం ఎదురైనప్పుడల్లా రెట్టింపు బలంతో ప్రజలకు చేరువై బలపడింది తప్ప కుట్రలకు, కుమ్మక్కులకు, అదరని, బెదరని పార్టీ . ఒక రాజకీయ పార్టీకి ఎన్ని గడ్డు పరిస్థితులు రాకూడదో అన్ని గడ్డు పరిస్థితులు వచ్చినా నిలదొక్కుకున్న పార్టీ. అధికారంలో వున్నా,లేకున్నా ప్రజల

తరపున తన భాధ్యతను నిర్వహిస్తున్నది.

తెలుగుదేశం పార్టీకి దేశ వ్యాప్త గుర్తింపు ఉంది. రాష్ట్ర ప్రతిష్టను జాతీయంగానే కాక అంతర్జాతీయంగా ఇనుమడింప జేసి ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి నిరంతరం కృషి చేసిన పార్టీ. సమర్ధవంత మైన, ఆదర్సవంత మైన పాలన అందించి రాష్ట్రాభివృద్ధికి అంకిత భావంతో అహర్నిశలు పాటుపడ్డ పార్టీ. అధికారం లేకున్నా ప్రజా సేవలో ముందుండి ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషిచేసిందే తప్ప అధికారాన్ని స్వార్ధ ప్రయోజనాలకు ఉపయోగించుకోలేదు.. మొదటినుండి లక్షలాది కార్యకర్తలే పార్టీకి వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. పార్టీ ప్రతి అడుగులోనూ కార్యకర్తల కృషి దాగివున్నది. ప్రజా ప్రయోజనాలే పరమావధిగా,పేదల శ్రేయస్సే ధ్యేయంగా నాలుగు దశాబ్దాలుగా సాగుతున్న తెలుగుదేశం పార్టీ .

అసమర్ధ, అవినీతి, నిరంకుశ పరిపాలన కారణంగా ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ అంధకారమైంది. ఈ విపత్కర పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ కొరకు అందరూ కార్యోన్ముఖులు కావాలి. తెలుగుదేశం పార్టీ తెలుగుప్రజలకు చారిత్రక అవసరాన్ని ప్రజలకు వివరించాలి.

తెలుగుదేశం స్థాపనే యువత పునాదులపై, 1982 మార్చి 29 న 40 ఏళ్ల క్రితం విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు నందమూరి తారకరామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ యువత పునాదుల పై స్థాపించ బడింది. నేడు పార్టీలో వున్ననేతలంతా ఆనాటి యువతరమే. తెలుగుదేశం ఏర్పాటుతో కొత్త తరానికి ఊపు వచ్చింది. యువతలో చైతన్యం ఉరకలు వేసింది. రాజకీయాలు చెయ్యాలని,ప్రజాసేవ చేయాలన్న ఆసక్తి ఆనాటి యువతలో పెరిగింది. బలహీన వర్గాలు రాజకీయాల వైపు చూసే అవకాశం కల్పించింది. దళిత,బడుగు బలహీన వర్గాల్లో భరోసా నింపింది తెలుగుదేశం. నాడు యువతే రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించారు. ఆనాడు తెలుగుదేశం పార్టీలో చేరిన ఇప్పటి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు గారి వయస్సు కూడా ముప్పై ఏళ్ళు.ఆనాడు నూనూగు మీసాలతోనే అసెంబ్లీలో అడుగు పెట్టినవారే అందరూ. శాసన సభకు ఎన్నికైన నేతలే కాదు నాడు మండల, జిల్లా పరిషత్ రాజకీయాల్లో కూడా అంతా కొత్తతరమే. నూతన ఆవిష్కరణలు, సంస్కరణలతో తెలుగుదేశం పార్టీ దేదివ్యమానంగా వెలుగొందింది.

**తీర్మానం: ఎవరు అవునన్నా, కాదన్నా ఎంతో అనుభవం వున్న నాయకులతో సమర్ధ పాలన అందించి తెలుగు ప్రజల అభివృద్ధికి అకుంటిత దీక్షతో పాటుపడిన పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమే అని చెప్పాలి. కావునా నేడు మరో నలభై ఏళ్ళు యువత తెలుగుదేశం పార్టీని ముందుకు నడిపే విధంగా తెలుగుదేశం పార్టీని భుజానికి ఎత్తుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుంది. తెలుగుదేశం పార్టీ రాష్ట్రానికి, సమాజానికి ఎంత చారిత్రక అవసరమో ప్రజలకు వివరించాలి. యువతే పార్టీ భవితకి కంకణ బద్ధులు కావాలి.**

# కార్యకర్తల సంక్షేమం



**తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పార్టీ. 40 ఏళ్ల ప్రస్థానంలో కార్యకర్తల త్యాగాలు, కృషి వెలకట్టలేనివి. అలాంటి కార్యకర్తల అభివృద్ధి, సంక్షేమం కోసం టీడీపీ ఎప్పుడూ ముందుంటుంది. పార్టీ ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నా మేమున్నామంటూ మొక్కవోని ధైర్యంతో ఎల్లప్పుడూ జెండాను భుజాన వేసుకుని మోసింది కార్యకర్తలే. దేశంలో ఏ పార్టీకి లేనివిధంగా 70 లక్షల మంది కార్యకర్తలు తెలుగుదేశం పార్టీకి ఉన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో వేలాది మంది కార్యకర్తలు తమ చివరి శ్వాస వరకు పార్టీకి నిస్వార్థంగా సేవచేశారు. వారి సేవలు నిరుపమానం. అలాంటి వారి కోసం ఎంత చేసినా తక్కువే. మనదంతా ఒకటే కుటుంబం. మనది తెలుగుదేశం కుటుంబం. ఇక్కడ ఎలాంటి తారతమ్యాలు ఉండవు.**

తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే కొండంత బలం. గత 40 సం.ల పార్టీ సుదీర్ఘ ప్రయాణంలో అనేక మంది కార్యకర్తలు ప్రాణత్యాగాలు చేశారు. తమ కుటుంబం కంటే పార్టీ విజయమే ధ్యేయంగా ధ్యేయంగా పనిచేశారు. అలాంటి కార్యకర్తలను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కార్యకర్తలకు అన్ని విధాల అండగా నిలిచేందుకు 2014 మహానాడులో దేశంలోనే మొదటి సారిగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ గారి ఆధ్వర్యంలో కార్యకర్తల సంక్షేమ విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

అప్పటి నుంచి ఏ కార్యకర్తకు ఎలాంటి అవసరం ఉన్నా.. తామున్నామంటూ సంక్షేమ విభాగం అండగా నిలిచింది. రూ.100తో సభ్యత్వం తీసుకున్న వారికి దేశంలోనే మొదటి సారిగా రూ.2 లక్షల బీమా సదుపాయం కల్పించిన ఘనత

తెలుగుదేశం పార్టీది. ఇప్పటివరకు వివిధ ప్రమాదాల్లో మరణించిన 4,844 కార్యకర్తల కుటుంబాలకు రూ.96.88 కోట్ల మేర బీమా పరిహారాన్ని అందించడం జరిగింది. అదేవిధంగా కార్యకర్తల పిల్లల విద్య కోసం 2.35 కోట్ల మేర ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఆర్థిక సమస్యలతో కార్యకర్తల పిల్లల చదువులు మధ్యలో ఆగిపోతే వారిని చదివించడం జరుగుతోంది. అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందులతో చికిత్స చేయించుకోలేని స్థితిలో ఉన్నవారికి ఆర్థిక సహాయం అందిస్తున్నాం. కార్యకర్తల బిడ్డల వివాహాలకు సాయం, జీవనోపాధికి అండ, పింఛన్లు, సహజ మరణాల సందర్భంలోనూ కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తున్నాం. ఏ ఆధారమూ లేని వృద్ధులకు ఇప్పటివరకు రూ.35 లక్షలు పింఛనుగా ఇచ్చాం. ఇవి కాకుండా కార్యకర్తల అనారోగ్య చికిత్సలకు, సహజ మరణాలకు, జీవనోపాధికి, వివాహాలకు కలిపి ఆర్థిక సాయం కింద రూ.20 కోట్ల మేర అందించాం. ఎన్టీఆర్ మోడల్ స్కూల్ ద్వారా 1250 మంది పిల్లల్ని ఇప్పటి వరకూ చదివించాం. పార్టీ చేసే సేవా కార్యక్రమాలు చూసి ముందుకు వచ్చే విద్యాసంస్థల సహాయంతో మరో 2500 మంది పిల్లల్ని చదివించి ఆయా కుటుంబాలలో భరోసా నింపడం జరుగుతోంది. వారి భవిష్యత్ పట్ల ఆత్మవిశ్వాసం పెంచడం జరిగింది. టీడీపీ చేపట్టిన వివిధ సేవా కార్యక్రమాలను దేశంలోని ఇతర పార్టీలు ఆదర్శంగా తీసుకున్నాయి. నాలుగు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీని కంటికి రెప్పలా కాపాడుకుంటూ కార్యకర్తలు ఎన్నో విజయాలను అందించారు.

రాష్ట్రంలో ఏ విపత్తు సంభవించినా మొదటగా స్పందించి వారికి ఆపన్నహస్తం అందించడంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ముందుంటుంది. కరోనా సమయంలో ప్రజలు, కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా నిలబడటం జరిగింది. వారికి కావాల్సిన సలహాలు, సూచనలు, వైద్య సదుపాయం, మెడిసిన్, వైద్య పరికరాలు అందించడం జరిగింది. గతంలో కరవు, వరదల సమయంలో ఆపన్నులకు అండగా ఉన్నాం. ఆపదలో ఉన్నవారిని ఆదుకునే విధంగా ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో "బ్లడ్ బ్యాంక్"ను ఏర్పాటుచేశాం. భవిష్యత్ లోనూ మరిన్ని సేవా కార్యక్రమాలతో మీ ముందుకు తెలుగుదేశం పార్టీ వస్తుంది.

**తీర్మానం– ప్రస్తుతం రాష్ట్రంలో విధ్వంస పాలన నడుస్తోంది. టీడీపీ కార్యకర్తలే లక్ష్యంగా దాడులకు, హత్యలకు తెగబడుతున్నారు. ఈ నేపథ్యంలో తెలుగుదేశం జెండా మోసే, పోరాడే ప్రతి కార్యకర్తకు టీడీపీ అండగా నిలుస్తుంది. వారి సంక్షేమం, అభివృద్ధి కోసం సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతూనే ఉంటాయి. ప్రస్తుత ప్రజా కంటక పాలనను అంతమొందిచాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉంది. ప్రజలను చైతన్యం చేయడంతో పాటు తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరు కార్యోన్ముకులు కావాలని మహానాడు ద్వారా తీర్మానిస్తున్నాం.**

## ఆంధ్రప్రదేశ్ తీర్మానాలు

# బాదుడే బాదుడు




**టీడీపీ ప్రభుత్వ హయాంలో పెట్రోల్, డీజిల్ ధరలు రూ.76 ఉన్నప్పుడు.. 'బాదుడే–బాదుడు' అంటూ జగన్ రెడ్డి కూని రాగాలు తీశాడు. ధరలు తగ్గిస్తానని ప్రజల్ని నమ్మించాడు. వ్యాట్, రోడ్డు సెస్ అదనంగా మోపి, నేడు పెట్రోల్ రూ.122, డీజిల్ రూ.113 లకు పెంచేశారు. పెట్రోల్, డీజిల్ ధరల్లో ఏపీ దేశంలోనే మొదటి స్థానంలో ఉంది. మద్యనిషేధం చేస్తానని నమ్మించి, మద్యం ఆదాయాన్ని 15 ఏళ్లపాటు బ్యాంకులకు తాకట్టు పెట్టి రూ.25 వేల కోట్లు అప్పు తెచ్చారు. మద్యం రేట్లు 3 రెట్లు పెంచి పేదల సంపాదనను జలగల్లాగ తాగేస్తున్నారు. కరెంట్ చార్జీలు తగ్గిస్తానని హామీ ఇచ్చి, మాట తప్పి, మడమ తిప్పి 7 సార్లు కరెంటు చార్జీలు పెంచి రూ.43 వేల కోట్లు బాదేశారు.**

కరెంటు చార్జీలు రెట్టింపు చేశారు. భారతి సిమెంట్ లాభాల కోసం సిమెంటు సిండికేట్ ను ఏర్పాటు చేసి రూ. 220 ఉన్న సిమెంటు బస్తాను రూ. 400కు పెంచారు. చంద్రన్న ప్రభుత్వం పెట్టిన ఉచిత ఇసుక విధానాన్ని రద్దు చేసి ఇసుక ధరలు 4 రెట్లు పెంచి బాదేశాడు. దీనివల్ల భవన నిర్మాణ రంగంపై ఆధారపడి ఉన్న 125 వృత్తులు, వ్యాపారాలు చితికి పోయాయి. 30 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు ఆకలి, అప్పులపాలయ్యారు. కొందరు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఆస్తి పన్ను భారీగా బాదేశాడు. పన్నులు బాదని రంగమేలేదు. చివరకు మరుగుదొడ్లపై కూడ బాదేశాడు. చెత్తపై పన్నులు వేసి చెత్త సీఎంగా జగన్ రెడ్డి రికార్డులకెక్కారు. ధరల పెంపు వల్ల ఒకొక్క కుటుంబంపై ఏడాదికి రూ. 1,08,000 కోట్ల అదనపు భారం పడుతోంది. అప్పులు 8 లక్షల కోట్లుకు పెంచేశారు. వడ్డీల చెల్లింపు కోసం మరిన్ని భారాలు మోపుతారు.

పన్నుల బాదుడు, ధరల బాదుడు, అప్పుల బాదుడు ద్వారా వచ్చిన లక్షల కోట్ల ఆదాయం ఏమైంది? సంక్షేమం కోసం ఖర్చు చేశామనే జగన్ రెడ్డి వాదన అబద్ధం. సంక్షేమానికి చంద్రన్న ప్రభుత్వం ఖర్చు చేసిన దానికన్నా తక్కువే ఖర్చు చేశారు. కరోనా వల్ల ప్రభుత్వ ఆదాయం తగ్గిందనే వాదన కూడ అబద్ధమే. కరోనాలో సైతం పన్నులు, ధరలు, అప్పులతో బాదేశారు. ప్రజలకు ఆదాయం తగ్గింది. ప్రభుత్వానికి ఆదాయం పెరిగింది. కరోనా బాధితులకు ఇతర రాష్ట్రాలు ప్రత్యేక ప్యాకేజీలు ఇచ్చాయి. జగన్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వలేదు. పైగా కరోనా బాధితులకు ఇవ్వాల్సిన విపత్తు సహాయ నిధులు (SRDF) రూ.1100 కోట్లను దారి మళ్లించారు. సుప్రీంకోర్టు సైతం రాష్ట్ర ప్రభుత్వ తీరును తప్పుపట్టింది.

గత ప్రభుత్వ బకాయిలు చెల్లించామనే వాదన కూడ అబద్ధమే. గత ప్రభుత్వ బకాయిలు కేవలం రూ.32 వేల కోట్లే. జగన్ రెడ్డి ఇప్పటికే 1,50,000 కోట్లు బకాయి పెట్టి ఉన్నాడు. ఆయన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పెట్టిన విద్యుత్ బకాయిలు 8 వేల కోట్లు, ఫీజు రీఎంబర్స్ మెంట్ వగైరా బకాయిలను రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి, చంద్రబాబు ప్రభుత్వాలు తీర్చాయి. గత ప్రభుత్వాల బకాయిలు పరంపరగా వస్తున్నాయి. అయినా పనిగట్టుకొని టీడీపీ ప్రభుత్వ బకాయిలపై దుష్ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రంలో అభివృద్ధి లేదు. రోడ్లపై గుంతలు కూడా పూడ్చలేదు. అదనంగా విద్యుత్ ఉత్పత్తిని పెంచలేదు. ప్రాజెక్టుల మరమ్మతులకు నిధులు ఇవ్వని కారణంగా వరదలకు పులిచింతల, అన్నమయ్య గేట్లు కొట్టుకుపోయాయి. అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోవడంతో 62 నిండు ప్రాణాలు బలయ్యాయి. ఈ రకంగా అభివృద్ధి లేదు, సంక్షేమం లేదు. మరి వచ్చిన లక్షల కోట్ల ప్రభుత్వ ఆదాయం ఏమైంది? జగన్ రెడ్డి, ఆయన ముఠా లూటీ, దుబారాకు నిధులు బలయ్యాయి. బాదుడుతో జనం బ్రతుకులు వెలవెల–జగన్ రెడ్డి కళకళ. క్విట్ జగన్–సేవ్ ఆంధ్రప్రదేశ్, బాదుడు నుంచి విముక్తి కావాలంటే తిరిగి చంద్రన్న సీఎం కావాలి.

## మూడేళ్లలో జగన్ రెడ్డి విద్యుత్ ఛార్జీల బాదుడు

| క్ర.స | పెంచిన విద్యుత్ ఛార్జీలు | భారం (కోట్లలో) |
|---|---|---|
| 1 | 500 యూనిట్లు దాటితే 90 పైసలు పెంపు | రూ. 1300 కోట్లు |
| 2 | స్లాబులు పెంచి | రూ. 1500 కోట్లు |
| 3 | కిలో వాట్ కు రూ. 10 పెంచినందుకు | రూ.2600 కోట్లు |
| 4 | ఫ్యూయల్ అండ్ పవర్ పర్చేజ్ కాస్ట్ | రూ. 700 కోట్లు |
| 5 | సర్దుబాలు (ట్రూ అప్) ఛార్జీలు | రూ. 2542 కోట్లు |
| 6 | సర్దుబాటు ఛార్జీలు | రూ. 3669 కోట్లు |
| 7 | గృహ విద్యుత్ ఛార్జీల పెంపు & సర్దుబాటు చార్జీలు | రూ. 4300 కోట్లు. |
| | మొత్తం | రూ. 16,611 కోట్లు |
| 8 | పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా అప్పులు | రూ. 26,261 కోట్లు |
| | మొత్తం | రూ.42,872 కోట్లు |

## పేదలపై పన్నుల బాదుడు:

| పేదలపై ప్రభుత్వం పన్నుల బాదుడు | | |
|---|---|---|
| వస్తువు | పెంపు | పేదలపై భారం |
| మద్యం | మద్యం ధరలు సగటున 90% పెంపు | రూ.90,000 కోట్లు |
| | రూ.10వేలు కూడా పలకని షాపుకు రూ.80-లక్ష అద్దె | రూ.671 కోట్లు |
| విద్యుత్ ఛార్జీలు | 7 సార్లు పెంపు, వగైరా | రూ. 43 వేల కోట్లు |
| ఇసుక | టన్ను రూ.475. ఫ్రీగా దొరికే ఇసుక నేడు ట్రక్కు రూ.లక్ష | రూ.10 వేల కోట్లు |
| సిమెంట్ | భారతి సిమెంట్ బస్తా 2018లో రూ.245 కాగా 2022 జనవరిలో రూ.350. బస్తాపైన రూ.105 పెంచారు. | వేల కోట్ల దోపిడీ |
| ఆస్తి పన్ను పెంపు | ఆస్తి వాస్తవ విలువ ఆధారంగా 15% పెంచుతూ నిర్ణయం. | రూ.8000 కోట్లు |
| యూజర్ ఛార్జీల పెంపు | మున్సిపాలిటీల్లో డ్రైనేజీ, నీటి పన్ను ఏటా 5% పెంపు | రూ.2,400 కోట్లు |
| పెట్రోల్, డీజిల్ | పెట్రోల్ 31.5% వ్యాట్+రూ.4+రూ.1, డీజిల్ 22.25%+రూ.4+రూ.1 | రూ.1000 కోట్లు |
| ఆర్టీసీ ఛార్జీల పెంపు | ఎక్స్ ప్రెస్, ఆపై సర్వీసులపై కి.మీకు రూ.0.10 పెంపు | రూ.675 కోట్లు |
| ఆర్టీసీలో డీజిల్ సెస్ పెంపు | పల్లెవెలుగు రూ.2, ఎక్స్ ప్రెస్-5, ఏసీ-10 | రూ.720 కోట్లు |
| ఓ.టి.ఎస్ | వన్ టైం సెటిల్ మెంట్ పేరుతో బలవంతపు వసూళ్లు | రూ. 500 కోట్లు |
| భూముల ధరలు | సగటున 10-30%, విజయవాడ-గుంటూరు10%, విశాఖపట్నం 25%, అనంతపురం 30% పెంపు | రూ.800 కోట్లు |

| వస్తువు | పెంపు | పేదలపై భారం |
|---|---|---|
| రేషన్ | కిందిపప్పుపై రూ.27, పంచదారపై రూ.10 పెంపు. | రూ.747 కోట్లు |
| వాహనాలపై పన్నులు | రిజిస్ట్రేషన్ ఛార్జీలు 9 % పెంపు | రూ.400 కోట్లు |
| | లైఫ్ ట్యాక్స్, గ్రీన్ ట్యాక్స్ పెంపు | రూ.410 కోట్లు |
| నేచురల్ గ్యాస్ | 14.5%నుండి 24.5% చేశారు.(10% పెంపు) | రూ.200 కోట్లు |
| వృత్తి పన్ను | రూ.1,250 నుండి రూ.2000కు | రూ.161 కోట్లు |
| చెత్త పన్ను | ఇళ్లు రూ.120, రెస్టారెంట్లురూ.1000, షాపింగ్ మాల్స్, లాడ్జీ -రూ.2000, ఫంక్షన్ హాల్స్ -రూ.15వేలు | రూ.750 కోట్లు |
| పరిశ్రమలకు ఎనర్జీ డ్యూటీ | 6 పైసల నుండి రూపాయికి పెంపు | రూ.3,000 కోట్లు |
| ఇంటి రిజిస్ట్రేషన్ | సరాసరి 5%, చదరపు అడుగుకు RCC డాబా రూ.890 నుంచి రూ.980కు, రేకుల ఇల్లు రూ.440 నుంచి రూ.530కు, పూరిల్లు రూ.100 నుంచి రూ.150కు, అపార్ట్ మెంట్ రూ.1060కి పెంపు | |
| నీటి తీరువా | సరాసరి 25,% మాగాని రూ.200 నుండి రూ.400, ఆరు తడి రూ.100 నుండి రూ.200, పండ్ల తోటలు రూ.350 నుండి రూ.700, రొయ్యల చెరువులు రూ.500 నుండి రూ.1,500 | |
| వాహన జరిమానాలు | రూ.750-రూ.40వేల మధ్య | |
| మీ సేవ రుసుములు | రూ.15 నుండి రూ.45కి | |
| గ్రీన్ ట్యాక్స్ | 7 రెట్లు పెంచారు. | |
| పోల్ ట్యాక్స్ | కరెంటు స్తంభాలు వాడుకుంటున్న కేబుల్ ఆపరేటర్లు(మండల కేంద్రం, మున్సిపాలిటీల్లో రూ.75, కార్పొరేషన్, జిల్లా కేంద్రంలో రూ.100) | |
| మొత్తం | | రూ.70,000 కోట్లు |
| మూడేళ్లలో పన్నుల పెంపు, ధరల పెంపుతో ప్రజలపై రూ.70 వేల కోట్ల అధనపు భారం | | |

## ధరల బాదుడు

| వస్తువు (కేజీ) | టీడీపీ హయాంలో (2018) | వైసీపీ హయాంలో (2022) | వ్యత్యాసం |
|---|---|---|---|
| బియ్యం (బీపీటీ) | రూ.40 | రూ.49 | రూ.9 |
| కందిపప్పు | రూ.74 | రూ.136 | రూ.62 |
| పెసరపప్పు | రూ.75 | రూ.125 | రూ.50 |
| మినప పప్పు | రూ.65 | రూ.167 | రూ.102 |
| వేరుశనగ పప్పు | రూ.80 | రూ.140 | రూ.60 |
| వేరు శనగ నూనె | రూ.106 | రూ.186 | రూ.80 |
| పామాయిల్ | రూ.74 | రూ.135 | రూ.61 |
| సన్ ఫ్లవర్ ఆయిల్ | రూ.86 | రూ.186 | రూ.100 |
| పంచదార | రూ.26 | రూ.54 | రూ.28 |
| చింతపండు | రూ.122 | రూ.354 | రూ.232 |
| ఇడ్లీ రవ్వ | రూ.25 | రూ.40 | రూ.15 |
| గోధుమరవ్వ | రూ.23 | రూ.45 | రూ.22 |
| ఎండు మిర్చి | రూ.106 | రూ.190 | రూ.84 |
| వెల్లుల్లి | రూ.120 | రూ.220 | రూ.100 |
| చికెన్ | రూ.150 | రూ.320 | రూ.170 |
| మటన్ | రూ.450 | రూ.800 | రూ.350 |
| చేపలు | రూ.140 | రూ.220 | రూ.80 |
| గుడ్లు(100) | రూ.256 | రూ.620 | రూ.284 |

- పెరిగిన ధరల వల్ల ఒక్కో కుటుంబంపై ఏడాదికి రూ. 1,08,000 అదనపు భారం పడింది.
- పెరిగిన ధరలు, పెంచిన పన్నులు, అప్పుల వల్ల ఒక్కో కుటుంబంపై రూ. 2,50,000 భారం మోపారు.

### జగన్ రెడ్డి & ఆయన ముఠా లూటీ

1. మద్యంలో ఏడాదికి రూ. 5 వేల కోట్ల చొప్పున 3 ఏళ్లలో జగన్ లూటీ... రూ. 15,000 కోట్లు
2. సిమెంట్ ధరలు పెంచి లూటీ(భారతి సిమెంట్ + బస్తా సిమెంట్ రూ. 50 కమీషన్లు)... 12,000 కోట్లు
3. ఇసుక లూటీలో వాటా ........................................................ రూ. 10,000 కోట్లు
4. ల్యాండ్ మాఫియా లూటీ.................................................... రూ. 25,000 కోట్లు
5. మైనింగ్ మాఫియా.......................................................... రూ. 25,000 కోట్లు
6. ఎర్రచందనం మాఫియా...................................................... రూ. 25,000 కోట్లు
7. డ్రగ్ మాఫియా ............................................................ రూ. 21,000 కోట్లు
8. గంజాయి మాఫియా........................................................ రూ. 8,000 కోట్లు
9. రేషన్ బియ్యం మాఫియా .................................................. రూ. 4,000 కోట్లు
10. సెంట్ పట్టాలో లూటీ...................................................... రూ. 7,000 కోట్లు
11. అంబులెన్స్‌లు, బియ్యం వాహనాలు, విద్యుత్ కొనుగోళ్లలో కమీషన్‌లు .. రూ. 10,000 కోట్లు

**లూటీ చేసిన మొత్తం రూ.1,62,000 కోట్లు**

### మంత్రులు-వైకాపా నేతల లూటీ

1. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ................ రూ. 6,889 కోట్లు
2. కారుమూరి నాగేశ్వర్ రావు.............. రూ. 1,075 కోట్లు
3. ఆదిమూలపు సురేష్ ..................... రూ. 1,846 కోట్లు
4. అంబటి రాంబాబు ....................... రూ. 1,220 కోట్లు
5. బాలినేని శ్రీనివాస్ రెడ్డి................... రూ. 1,734 కోట్లు
6. ఆర్.కె రోజా............................. రూ. 919 కోట్లు
7. గుమ్మనూరు జయరాం .................. రూ. 735 కోట్లు
8. గుడివాడ అమర్ నాథ్................... రూ. 394 కోట్లు

♦ ఇలా వివిధ స్కీముల్లో స్కాంల ద్వారా 3 ఏళ్లలోనే జగన్ రెడ్డి తో పాటు ఆయన ముఠా లక్షల కోట్లు లూటీ చేసింది.

### దుబారా:

1. కమీషన్ల కోసం అధిక రేట్లకు విద్యుత్ కొనుగోళ్ల ద్వారా దుబారా........ రూ. 10,000 కోట్లు.
2. వాలంటీర్ల పై ఏడాదికి దుబారా............................................ రూ. 3,600 కోట్లు

3. ప్రభుత్వ కార్యాలయాలకు వైసిపి జెండా రంగుల కోసం దుబారా ....... రూ. 3,500 కోట్లు


4. అనవసర యాడ్స్ కు ప్రభుత్వ ధనం దుబారా............................ రూ. 400 కోట్లు.

ఇలా అనేక అంశాల్లో దుబారా భారీగా చేశారు.

బాదుడే బాదుడుకు కరోనా సంక్షేమ పథకాలు కారణం కాదు.. జగన్ రెడ్డి, ఆయన ముఠా చేసిన లూటీ, దుబారాలే ప్రధాన కారణంగా ఉన్నది. అలాగే ప్రజా రాజధాని అమరావతిలో రూ.2 లక్షల కోట్ల ప్రజా సంపదను నిరర్థకం చేయడం, పెట్టుబడులు ఆకర్షించి, పరిశ్రమలు స్థాపించి సంపద పెంచకపోవడం కూడా బాదుడే బాదుడుకు కారణాలుగా ఉన్నాయి.

**తీర్మానం: పేదలపై ధరల బాదుడు జగన్ రెడ్డి దుష్ట పాలనకు నిదర్శనం. మూడేళ్లలో నిత్యావరాల ధరలు రెట్టింపు అయ్యాయి. కొత్త కొత్త పన్నులు వేస్తూ ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నారు. నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ ఛార్జీలు, మద్యం రేట్లు, ఇసుక రేట్లు, సిమెంటు రేట్లు నియంత్రించాలి. చెత్త పన్ను, మరుగుదొడ్ల పన్ను వంటి పిచ్చి పన్నుల బాదుడు ఉపసంహరించుకోవాలి అని తెలుగుదేశం మహానాడు వేదికగా తీర్మానించడం జరిగింది.**

# సంక్షేమ పథకాల్లో జగన్‌రెడ్డి మోసం




**అంకెలగారడి, ప్రచార ఆర్భాటం తప్ప మూడేళ్ల జగన్‌రెడ్డి పాలనలో పేదలు నిరుపేదలయ్యారు. రూ.1.39 లక్షల కోట్లు డీబీటీ ద్వారా పేదల ఖాతాల్లో జమ చేశామని డప్పు కొట్టుకుంటున్నారు. సంక్షేమానికి టీడీపీ ప్రభుత్వం ఏమీ చేయనట్టుగా అబద్ధపు ప్రచారం చేస్తున్నారు. వాస్తవానికి చంద్రన్న ప్రభుత్వం మొదటి 3 ఏళ్లలో సంక్షేమానికి రూ.2 లక్షల కోట్లు ఖర్చు చేసింది. మూడేళ్లలో జగన్‌రెడ్డి ప్రభుత్వం రెవెన్యూ మరియు క్యాపిటల్ రాబడులలో సంక్షేమానికి 23 శాతమే ఖర్చు చేసినట్లు బడ్జెట్ పత్రాలు స్పష్టం చేస్తున్నాయి. చంద్రన్న ప్రభుత్వం మొదటి మూడేళ్లలో సంక్షేమానికి 33 శాతం ఖర్చు చేసింది.**

టిడిపి ప్రభుత్వం కంటే వైసీపీ ప్రభుత్వం సంక్షేమానికి తక్కువ ఖర్చు చేసిందనేది వాస్తవం. రైతు రుణమాఫీ రద్దు, నిరుద్యోగభృతి రద్దు, అన్నదాత సుఖీభవ రద్దు, చంద్రన్న బీమా రద్దు, అన్నా క్యాంటీన్లు రద్దు, విదేశీ విద్య రద్దు, పెళ్లికానుకలు రద్దు, పండుగ కానుకలు రద్దు లాంటి తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 34 సంక్షేమ పథకాలను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది. డ్రైవర్‌కు ఇన్నోవా కారు ఇచ్చి చంద్రన్న అతన్ని ఓనర్ని చేశాడు. జగన్‌రెడ్డి డ్రైవర్‌కు రూ.10వేలు ఇచ్చి డీజీల్, పెట్రో రేట్లు, జరిమానాలు పెంచి రూ.30 వేలు గుంజుకుంటున్నారు. అమ్మఒడికి రూ.14 వేలు ఇచ్చి నాన్న బుడ్డి ద్వారా రూ.70 వేలు కొట్టేస్తున్నారు. మత్స్యకారులు లక్ష మందికి ఒక్కొక్కరికి రూ.10వేలు ఇచ్చి, రెండో వైపు జీవో 217 తెచ్చి 15 లక్షల మంది మత్స్యకారుల జీవనోపాధి దెబ్బతీశారు. బీసీలకు 56 కార్పోరేషన్లు ఇచ్చామని గొప్పలు చెబుతూ... ఆయా కార్పొరేషన్లకు నిధులు ఇవ్వలేదు. రెండో వైపు స్థానిక సంస్థల్లో 10శాతం రిజర్వేషన్ కోతకోసి 16,800 రాజ్యాధికార

పదవుల్ని లాగేసుకున్నారు. 6 లక్షల మందికి నిరుద్యోగ భృతి రద్దు చేసి 2 లక్షల మంది వాలంటీర్లను పెట్టుకుని ఎన్నికల అక్రమాలకు ఒడికట్టారు. 16 వేల కోట్ల లోటు బడ్జెట్ లోనూ చంద్రన్న ప్రభుత్వం ఉద్యోగులు, పెన్షనర్లకు 43శాతం ఫిట్‌మెంట్ ఇవ్వగా, దాన్ని 27 శాతానికి కోత కోశారు. కరోనా బాధితులకు ఇవ్వాల్సిన కేంద్ర విపత్తు సహాయక నిధులు(ఎస్‌డిఆర్ఎఫ్) రూ.1,100 కోట్లు దారి మళ్లించారు. ఉపాధి హామీ నిధులు వేలకోట్లు గుజరాత్ అమూల్ కు మళ్లించారు. ఉపాధి కూలీల వేతనాలు బకాయి పెట్టారు. ధాన్యం కొనుగోళ్ల చెల్లింపులు బకాయి పెట్టారు. చంద్రన్న ప్రభుత్వం డీఎస్సీ, ఏపీపీఎస్సీ, పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డు ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలిచ్చింది. జగన్ మద్యం షాపుల్లో, మటన్ దుకాణాల్లో, చేపల కొట్టుల్లో ఉద్యోగాలు ఇచ్చామని చెబుతున్నారు. సొంత కాళ్లపై నిలబెట్టే సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను బిచ్చగాళ్లను చేస్తున్నారు. రెండోవైపు పేదల ఉద్ధారకుడుగా అబద్ధపు ప్రచారాన్ని వసపిట్టలాగ మాట్లాడుతున్నారు. చంద్రన్నది సొంతకాళ్లపై నిలబెట్టే సాధికార సంక్షేమం. జగన్‌రెడ్డిది రోడ్డున పడేసే మోసకారి సంక్షేమం. ఇచ్చేది గోరంత-దోచేది కొండంతగా ఉంది. అమాయకపు పేదల్ని నమ్మించడానికి ఇంటింట ప్రచారం, బస్సు యాత్రలు చేస్తున్నారు. పేదల అమాయకత్వాన్ని మానవకవచంగా తొడుక్కుని పేదల్ని, రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నాడు. సంక్షేమం కూడా చంద్రన్న ప్రభుత్వమే ఎక్కువ చేసిందనే వాస్తవాన్ని నిత్యం ప్రజలకు చెప్పి జగన్ రెడ్డి తగిలించుకుని ఉన్న మానవ కవచాన్ని ముక్కలు చేయాలి. ఈ మానవ కవచం ప్రస్తుతం బీటలు వారుతున్నది. దీన్ని తునాతునకలు చేస్తే జగన్ రెడ్డి దొంగ డబ్బు, పిచ్చి మద్యం, దౌర్జన్యం ఎన్నికల్లో ప్రభావం కోల్పోతాయి. కనుక మోసకారి సంక్షేమం బట్టబయలు చేయడం కూడా ఒక ముఖ్యబాధ్యతగా తీసుకుని కార్యకర్తలు, నాయకులు నిత్యం ప్రచారం చేయాలని మహానాడు కోరుతున్నది.

## మోసకారి సంక్షేమం - మాయదారి ప్రచారం

1

| జలగన్న మోసకారి సంక్షేమం | చంద్రన్న సాధికార సంక్షేమం |
|---|---|
| 1. మూడేళ్లలో సంక్షేమ పథకాలకు రూ.1.39 లక్షల కోట్లు ఖర్చు చేశామని సీయం జగన్‌రెడ్డి 27.04.2022న తాడేపల్లిలో జరిగిన వైకాపా ముఖ్య నేతల సమావేశంలో ప్రకటించారు. | 1. మొదటి మూడేళ్లలో సంక్షేమ పథకాలకు రూ.2 లక్షల కోట్లు చంద్రన్న ప్రభుత్వం ఖర్చు చేసింది - ఏయే పథకానికి ఎంతెంత ఖర్చు చేసిందో ఆనాటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 63 పేజీల పుస్తకం వేసి అందరికీ అందజేసింది. |
| 2. దారి మళ్లించిన సబ్ ప్లాన్ నిధులు:<br>బీసీ - రూ. 18,226<br>ఎస్సీ - రూ. 6,324<br>ఎస్టీ - రూ. 878<br>మైనార్టీ - రూ. 1,483<br>సబ్ ప్లాన్‌నిధులను దారి మళ్లించి సాధికార సంక్షేమాన్ని నీరుకార్చారు. | 2. సబ్‌ప్లాన్ నిధులు దారిమళ్లించకుండా స్వయం ఉపాధి పథకాలకు పుష్కలంగా నిధులిచ్చింది. బీసీలకు ఆదరణ, ఎస్సీ, ఎస్టీలకు ఎన్టీఆర్ కార్లు వగైరాలు. |
| 3. పెట్టుబడి వ్యయం 8 శాతం మాత్రమే. రోడ్లన్నీ గుంతలమయం. రిపేరు ఖర్చులకు నిధులు ఇవ్వక కొట్టుకుపోయిన ప్రాజెక్టులు, కరెంటు ఉత్పత్తి పెంచలేదు. గృహ నిర్మాణానికి రాష్ట్ర నిధుల కేటాయింపు సున్నా. 2.38 లక్షల ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయలేదు. | 3. ఒక్క ఇరిగేషన్‌కే రూ.64 వేల కోట్లు, 26 వేల కి.మీ. రోడ్ల నిర్మాణం, 10 లక్షల మంచి ఇళ్ల నిర్మాణం, 10 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం అదనంగా పెంపు, రూ.5 లక్షల కోట్లు పెట్టుబడులు ఆకర్షించి 13 జిల్లాలలో పరిశ్రమల స్థాపన, అమరావతిలో 2 లక్షల కోట్ల ఆస్తిని ప్రభుత్వానికి కల్పించుట - పట్టిసీమ పూర్తిచేసి వేలకోట్ల పంటలు ఉత్పత్తులు పెంచుట - శాసనసభ, సచివాలయం, హైకోర్టు నిర్మాణం వగైరా అభివృద్ధి. |
| 4. మూడేళ్లలో అదనంగా రూ.4 లక్షల కోట్లు అప్పు అప్పు చేశారు - పన్నులు, ధరల పెంపు ద్వారా మరో లక్ష 8వేలకోట్లు భారం ప్రజలపై మోపారు - ఈ నిధులన్నీ ఏమయ్యాయి? సంక్షేమానికి ఖర్చు చేశామనే ప్రచారం అబద్ధం - కరోనాలో కూడా ప్రస్నుత చిర్జఅతు ప్రైఇ పభుత్వానికి రాబడులు పెరిగాయనేది నిజం - అయినా తెచ్చిన అప్పులు, వేసిన పన్నులు, పెంచిన ధరలు, వచ్చిన నిధులు లూటీకి బలయ్యాయి. | 4. ధరలు, పన్నులు పెంచకుండా కేవలం 5 ఏళ్లలో రూ.2 లక్షల కోట్లు మాత్రమే అప్పు చేసి చంద్రన్న తన అనుభవంతో సంపద పెంచి సంక్షేమం, అభివృద్ధి ఎక్కువగా చేశారు. |

# 2 జగనన్న ఇళ్లు కాదు - పేదల మెడకు అప్పుల గుదిబండలు

| జలగన్న మోసకారి సంక్షేమం | చంద్రన్న సాధికార సంక్షేమం |
|---|---|
| 1. 28 లక్షల గృహాలు ప్రభుత్వమే నిర్మించి ఇస్తామని హామీ - 3 ఏళ్లలో 24 వేల గృహాలు నిర్మించినట్టు మంత్రి జోగి రమేష్ ప్రకటించారు - ప్రభుత్వమే నిర్మించి ఇస్తానన్న హామీపై మాటతప్పి, మడమ తిప్పి మోసం చేశారు - లబ్ధిదారులే స్వంతంగా నిర్మించుకోమని బలవంతం చేస్తూ పేదల్ని అప్పులపాలు చేస్తున్నారు. పట్టాలు రద్దు చేస్తామని బెదిరిస్తున్నారు. | 1. చంద్రన్న 5 ఏళ్ల పాలనలో 12.56 లక్షల గృహాలు నిర్మించారు.<br>ఎ) గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించిన గృహాలు................. 7,76,456<br>బి) పట్టణ ప్రాంతాల్లో నిర్మించినవి.......................... 2,62,216<br>సి) గతంలో ఆగిపోయిన వాటిని తిరిగి నిర్మాణం చేసిన గృహాలు................................ 2,17,375<br>12,56,041 |
| 2. సెంటు పట్టాలో అగ్గిపెట్టెలాంటి ఇంటి నిర్మాణం - సెంటు పట్టా పేరుతో రూ.7 వేల కోట్లు లూటీ చేసిన జగన్‌రెడ్డి ముఠా. | 2. టీడీపీ ప్రభుత్వం 2 సెంట్లు పట్టా ఇచ్చింది - పేదలపై భారం పడకుండా షేర్‌వాల్ టెక్నాలజీతో మంచి గృహాలు ప్రభుత్వమే నిర్మించి ఇచ్చింది. |
| 3. గృహ నిర్మాణానికి జగన్‌రెడ్డి ప్రభుత్వ నిధులు సున్నా - కేంద్రం ఇచ్చే రూ.1.80 లక్షలతోనే లబ్ధిదారుడు గృహం నిర్మించుకోవాలి - భారతీ సిమెంట్ ధర, ఇసుక, స్టీల్ ధరలు ఆకాశానికి పెంచారు - పేదల్ని అప్పుల పాలు చేస్తున్నారు. | 3. చంద్రన్న ప్రభుత్వం కేంద్ర నిధులకు అదనంగా ఒక్కొక్క లబ్ధిదారునికి కేంద్రం ఇచ్చేదానికి అదనంగా ఒక్కొక్క గృహ లబ్ధిదారునికి గరిష్ఠంగా రూ.1.50 లక్షల సాయం అందించడమైంది - కనుక పెరిగిన ధరలకనుగుణంగా జగన్‌రెడ్డి ప్రభుత్వం రూ.2 లక్షలు అదనంగా అందించాలని టీడీపీ డిమాండ్. |
| 4. సెంటు పట్టా పేరుతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర పేదల అసైన్‌మెంట్ భూములు 10 వేల ఎకరాలకు పైగా బలవంతంగా స్వాధీనం చేసుకున్నారు. | 4. భూమి కొనుగోలు పథకం క్రింద 5 వేల ఎకరాలు పట్టా భూములు కొని చంద్రన్న దళిత, బలహీనవర్గాలకు ఇచ్చారు. అసైన్‌మెంట్ భూములకు కూడా రిజిస్ట్రేషన్ హక్కులు కల్పించారు. |
| 5. ఓటీయస్ పేరుతో వేల కోట్లు బలవంతపు వసూళ్లు చేశారు - టీడీపీ ప్రభుత్వం నిర్మించిన 2.62 లక్షల టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు స్వాధీనం చేయలేదు - జగన్‌రెడ్డి తండ్రి పాలనలో 14 లక్షల ఇళ్లు నిర్మించకుండానే నిర్మించినట్టు రికార్డులు సృష్టించి రూ.4 వేల కోట్లు లూటీ చేశారు - జగనన్న ఇళ్ల స్కీమ్ కూడా భారీ స్కామ్ కానుంది. | 5. టీడీపీ ఆవిర్భావానికి ముందునాటి ప్రభుత్వాలు ఇంటి నిర్మాణానికి 4 తడికెలు, 6 వెదురుబొంగులు, 20 తాటాకులు ఇచ్చి గుడిసెలు వేయించేవారు - టీడీపీ వచ్చిన తరువాతే పక్కా ఇళ్ల నిర్మాణం ప్రారంభమయ్యింది. అగ్గిపెట్టెల ఇళ్ళ స్థానంలో నివాసయోగ్యమైన, దృఢమైన, గేటెడ్ కమ్యూనిటీని తలపించే ఇళ్ళను చంద్రన్న నిర్మించారు - పేదలకు ఒక మంచి ఆస్తిని కల్పించడమైంది. |

# 3 ఫించన్లలో వంచన

| జలగన్న మోసకారి సంక్షేమం | చంద్రన్న సాధికార సంక్షేమం |
|---|---|
| 1. రూ.3 వేలు ఇస్తానని పాదయాత్రలో హామీ - చంద్రన్న ఇచ్చిన రూ.2 వేలకు అదనంగా పెంచింది కేవలం రూ.500 మాత్రమే. | 1. రూ.200 ఉన్న ఫించన్‌ను రూ.2,000లకు పెంచారు. తిరిగి అధికారానికి వస్తే రూ.3 వేలు ఇస్తానని హామీ ఇచ్చారు. తిరిగి సీయం అయి వుంటే ఈనాటికే రూ.3 వేలు ఫించన్‌దారులకు అంది వుండేది. |
| 2. తండ్రి+కొడుకు కలిపి పెంచింది రూ.125+500 = రూ.625 | 2. రామన్న+చంద్రన్న కలిపి పెంచింది రూ.25+1850=రూ.1875 |
| 3. ప్రతి ఏటా పెంపు హామీపై మాట తప్పాడు, మడమ తిప్పాడు - 32 నెలల తరువాత మరో రూ.250 పెంచి అవ్వా తాతలకు, వితంతువులు, దివ్యాంగులు వగైరాలకు రూ.24 వేలు ఎగనామం పెట్టి మోసం చేస్తున్నారు. | 3. రాష్ట్రంలో ఫించన్ అనే పథకాన్ని రూ.25 లతో శ్రీకారం చుట్టింది అన్న ఎన్‌టిఆర్ - తరువాత చంద్రన్న మరో రూ.50 కలిపి రూ.75లకు పెంచారు - 2014లో రూ.200 ఉన్న ఫించన్‌ను ఒకేసారి 5 రెట్లు పెంచి రూ.1000 చేశారు - మరలా మరో రూ.1,000 పెంచి రూ.2 వేలు ఫించన్‌ను 54 లక్షల మందికి ఇచ్చారు. |
| 4. ధరలు పెంచడం ద్వారా పెంచిన రూ.500 ఫించన్‌ను మరో రూపంలో వెనక్కి లాక్కొంటున్నారు. | 4. ధరలు పెంచకుండా, విద్యుత్ ఛార్జీలు పెంచకుండా, మద్యం ధరలు పెంచకుండా, ఇంటి పన్ను, బస్ ఛార్జీలు పెంచకుండా చంద్రన్న ప్రభుత్వం రూ.2 వేలు ఫించన్ ఇచ్చింది. |

## 4 ఆసరా కాదు - టోకరా - నాసిరకం మద్యంతో మాంగల్యాలు మంట కలుపుతున్నాడు

| జలగన్న మోసకారి సంక్షేమం | చంద్రన్న సాధికార సంక్షేమం |
|---|---|
| 1. మొండి బకాయిలున్న 25% మందికే ఆసరాలో లబ్ధి - సకాలంలో రుణాలు చెల్లించిన 75% మహిళలకు టోకరా వేశారు - మూడేళ్లలో ఇచ్చింది కేవలం రూ.12,750 కోట్లు మాత్రమే - ధరలు పెంచి ఇచ్చిన దానికన్నా గుంజుకొనేదే ఎక్కువగా వుంది. | 1. డ్వాక్రా రుణమాఫీ (రూ.10 వేలు), పసుపు కుంకుమ (రూ.10 వేలు), వడ్డీ రాయితీ ద్వారా ఇచ్చింది రూ.22,750 కోట్లు - ప్రతి ఒక్క మహిళ రూ.20 వేలు లబ్ధి పొందింది - అందరూ సమానంగా లబ్ధి పొందారు - చంద్రన్న పాలనలో ధరలు పెంచలేదు - పన్నులు పెంచలేదు. |
| 2. డ్వాక్రా గ్రూపులకు రూ.10 లక్షల వరకు సున్నా వడ్డీ రాయితీ ఇస్తానని పాదయాత్రలో హామీ ఇచ్చి మాటతప్పి, మడమ త్రిప్పి రూ.3 లక్షలకు కుదించారు - ఈ కుదింపు వల్ల లబ్ధి రూ.24,000లకే తగ్గిపోయింది. | 2. సున్నా వడ్డీ రూ.5 లక్షల వరకు వర్తింపు - దీని ద్వారా ప్రతి గ్రూపు రూ.40 వేలు లబ్ధి పొందింది. |
| 3. అభయహస్తం నిధులు రూ.2,118 కోట్లు దారి మళ్లింపు - డ్వాక్రా పొదుపు సొమ్ము రూ.8,700 కోట్లు దారి మళ్లింపు ప్రయత్నాలు చేస్తున్నారు. | 3. డ్వాక్రా వ్యవస్థను చంద్రన్న దేశంలో ప్రథమ స్థానంలో నిలిపారు - పొదుపు పెంచారు - 34 లక్షల మంది మహిళలకు పెన్షన్ ఇచ్చారు. |
| 4. పెళ్లి కానుకలు ఇవ్వడం లేదు. | 4. పెళ్లి కానుకలు (బీసీ-రూ.35 వేలు, కాపు-రూ.30 వేలు, ఎస్సీ-ఎస్టీ-రూ.50 వేలు, కులాంతర వివాహాలకు రూ.75 వేలు ఇవ్వడమైంది. |
| 5. స్త్రీ నిధి రుణాలు ఇవ్వడం లేదు. | 5. స్త్రీ నిధి క్రింద రూ.4 వేల కోట్లు అదనపు రుణ సహాయం చేయడమైంది. |
| 6. బాలింతలకు రూ.5 వేలు నిలిపివేత, ఎన్టీఆర్ బేబీ కిట్స్ నిలిపివేత, డ్వాక్రా సభ్యుల మరణానికి ఇచ్చే రూ.30 వేలు నిలిపివేత, దీపం పథకం నిలిపివేత, గ్యాస్ ధరలు పెంపు, తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్, మహాప్రస్థానం దైవాధీనం - ఎస్సీ, ఎస్టీ మహిళల ఉన్నతి పథకం నిలిపివేత. | 6. బాలింతలకు రూ.5 వేలు సహాయం చేయడమైంది - బేబీ కిట్స్‌కు రూ.50 కోట్లు ఖర్చు చేయడమంది - డ్వాక్రా సభ్యుల మరణానికి రూ.30 వేలు సాయం - పొగలేని పొయ్యి కోసం దీపం పథకం క్రింద గ్యాస్ కనెక్షన్ల మంజూరు - ఎస్సీ, ఎస్టీ మహిళలకు ఉన్నతి పథకం ద్వారా రూ.450 కోట్లతో జీవనోపాధి కల్పించడమైంది. |
| 7. మద్యనిషేధంపై మాటతప్పి, మడమ తిప్పి నమ్మకద్రోహం చేశారు - మద్యం రేట్లు భారీగా పెంచారు - పిచ్చి మద్యం, గంజాయి, డ్రగ్స్ వల్ల అత్యాచారాలు, హత్యలు 800 పైగా జరిగాయి - దిశ యాప్ నేతిబీరకాయలోని నెయ్యి మాత్రమే - జె-బ్రాండ్స్‌తో మహిళల మాంగల్యాలు తెంచుతున్నారు - మద్యం ద్వారా 3 ఏళ్లలో తాడేపల్లి ప్యాలెస్ రూ.15 వేల కోట్ల లూటీ చేసింది. మద్యం ద్వారా ప్రభుత్వ ఆదాయం మరో రూ.20 వేల కోట్లకు చేరబోతుంది. | 7. మద్యం ధరలు అదుపులో పెట్టడం జరిగింది - నాణ్యమైన మద్యం సరఫరా - గంజాయి డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపడం జరిగింది - మద్యం ద్వారా ప్రభుత్వ ఆదాయం రూ.6,400 కోట్లు మాత్రమే - కమిషన్ల కోసం ప్రభుత్వం మద్యం వ్యాపారం చేయలేదు. |

## 5 రైతు భరోసా కాదు - రైతు దగా

| జలగన్న మోసకారి సంక్షేమం | చంద్రన్న సాధికార సంక్షేమం |
|---|---|
| 1. 64 లక్షల మంది రైతులకు ఏటా రాష్ట్ర నిధులనుండి రూ.13,500 ఇస్తానని హామీ ఇచ్చారు - కేంద్రం ఇచ్చే రూ.6 వేలు కూడా కలిపితే రూ.19,500లు ఇవ్వాలి - కానీ 45 లక్షల మందికి కుదించి ఇస్తున్నది రూ.13,500 మాత్రమే. అంటే ఏడాదికి రూ.6 వేలు చొప్పున 5 ఏళ్లకుగాను రూ.30 వేలు ఒక్కొక్క రైతుకు ఎగనామం పెట్టి రైతును దగా చేశారు. | 1. అన్నదాత సుఖీభవ ద్వారా 68 లక్షల మంది రైతులకు ఒక్కొక్కరికి రూ.15 వేలు లబ్ధి. రైతు రుణమాఫీ ద్వారా 58.29 లక్షల మంది రైతులకు రూ.15,279 కోట్లు లబ్ధి జరిగింది - చివరి రెండు విడతలకు మరో రూ.7,632 కోట్లు చంద్రన్న ప్రభుత్వం నిధులు విడుదల చేస్తూ జీవోలు విడుదల చేయగా, ఆ నిధుల్ని జగన్‌రెడ్డి రద్దు చేశారు. |
| 2. వైయస్సార్ బీమా రూ.7 లక్షలతో హామీ ఇచ్చి అమలు చేయలేదు - ఉన్న చంద్రన్న బీమాను రద్దు చేశారు. | 2. చంద్రన్న బీమాతో రూ.5 లక్షల లబ్ధి చేకూరింది. |
| 3. సున్నా వడ్డీ రుణాలు రూ.లక్షకు కుదించారు - ముందే రైతులు వడ్డీ కట్టాలంటూ షరతులు విధించారు. | 3. సున్నా వడ్డీ రుణాలు రూ.3 లక్షల వరకు ఇచ్చారు - వడ్డీలు రైతులు ముందే చెల్లించకుండా ప్రభుత్వమే బ్యాంకులకు చెల్లించేది. |
| 4. 41 వేల కౌలు రైతులకు ఇచ్చింది రూ.7,500 | 4. 15 లక్షల మంది కౌలు రైతులకు ఒక్కొక్కరికి ఇచ్చింది రూ.15 వేలు. |
| 5. రైతు భరోసా కేంద్రాల్లో పంటల కొనుగోళ్లు తగ్గింది - మద్దతు ధర ఇవ్వడం లేదు - నెలల తరబడి బకాయిలు. | 5. మద్దతు ధరకు పంటలు కొనుగోళ్లు - వారంలోపే నగదు చెల్లింపులు |
| 6. మోటార్లకు మీటర్లు - కరెంటు కోతలు | 6. మోటార్లకు మీటర్లు పెట్టలేదు - కోతలు లేని కరెంటు |
| 7. కౌలు రైతుల ఆత్మహత్యల్లో దేశంలో ఏపీది 2వ స్థానం, రైతు ఆత్మహత్యల్లో 3వ స్థానం - 30 నెలల పాలనలో 2,120 మంది రైతుల ఆత్మహత్యలు | 7. 5 ఏళ్లలో 644 ఆత్మహత్యలు - ఆత్మహత్యలు గణనీయంగా తగ్గించడం జరిగింది. |

## 6 ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో భారీగా కోతలు - ఇది దీవెన కాదు - దగా

| జగన్న మోసకారి సంక్షేమం | చంద్రన్న సాధికార సంక్షేమం |
|---|---|
| 1. విద్యా దీవెన పేరుతో ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను 10.82 లక్షల మందికి కుదించి, 4 వాయిదాల్లో ఇస్తున్నారు. టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన సంఖ్య కన్నా 5.18 లక్షల మందికి కోత కోసి విద్యార్థుల్ని దగా చేస్తున్నారు. | 1. చంద్రన్న ప్రభుత్వం 16 లక్షల మందికి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఒకే విడతలో ఇచ్చింది - ఉన్నత ఉద్యోగాలు కల్పించింది. |
| 2. 2020-21లో 'ఏ గ్రేడ్ కాలేజీల్లో బీయస్సీ విద్యార్థికి ఏడాదికి రూ.16 వేలుగా ఫీజు నిర్ణయించారు - ఇందులో కేంద్రం రూ.9,600 (60%) కాగా, రాష్ట్రం రూ.6,400 (40%) ఇస్తుంది - కానీ, మాట తప్పి 4వ విడత ఎగనామం పెట్టింది. దీనివల్ల ఇచ్చిన 3 విడతల్లో ఒక విడతకు రూ.4 వేల చొప్పున రూ.12 వేలకు తగ్గించారు - ఇందులో కేంద్రం వాటా రూ.9,600 కాగా, రాష్ట్రం ఇచ్చింది కేవలం రూ.2,400 మాత్రమే - కేంద్రం ఒకేసారి విడుదల చేసిన నిధుల్ని, రాష్ట్రం దారిమళ్లించి 4 విడతలు చేశారు - ప్రైవేటు, ఎయిడెడ్, అన్‌ఎయిడెడ్ కాలేజీల్లో చదివే వారికి 2020-21 నుండి విద్యాదీవెన నిలిపి వేశారు - డిగ్రీ విద్యార్థులకే కాదు, ఇంజనీరింగ్, మెడికల్, ఇతర కోర్సులకు కోత కోశారు - ఇది దీవెనా? లేక దగానా? | ఎ) విదేశీ విద్య ద్వారా ఒక్కొక్క విద్యార్థి పొందిన లబ్ధి ..... రూ.10,00,000<br>బి) సివిల్స్, గ్రూప్స్ కోచింగ్ ద్వారా ,, ................ రూ.1,00,000<br>సి) స్కిల్ డెవలప్‌మెంట్ కోచింగ్ ద్వారా,, ................ రూ.1,00,000<br>డి) బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ద్వారా ,, ................ రూ.40,000<br>ఈ) డే స్కాలర్స్ మేనేజ్‌మెంట్ హాస్టళ్ళ ద్వారా ,, .......... రూ.12,000<br>ఎఫ్) బాలికలకు సైకిళ్ల ద్వారా ,, ............... రూ.3,750<br>జి) ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ,, .... రూ.3,500 |
| 3. అమ్మ ఒడికి రూ.14 వేలు ఇచ్చి, నాన్న బుడ్డిలో రూ.70 వేలు గుంజుకుంటున్నారు - ఒక ఏడాది అమ్మ ఒడి ఎగవేశారు - విదేశీ విద్యలాంటి అనేక పథకాలు రద్దు చేశారు. | 3. పై పథకాలన్నీ రద్దు చేసి లేదా పేరుమార్చి అమ్మఒడి పేరుతో చేస్తున్న నామమాత్ర కేటాయింపులకు యాడ్స్ కోసం కోట్లాదికోట్లు దుబారా చేస్తున్నారు. అంకెల గారడీతో టీడీపీ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారు. |
| 4. టీచర్ పోస్టుల భర్తీ లేదు - స్కూళ్లకు రంగులు కొట్టి రూ.3,700 కోట్లలో అధిక భాగం తినేశారు. | 4. 17,591 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడమైంది. |
| 5. నాణ్యమైన విద్యలో 3వ స్థానంలో వున్న రాష్ట్రాన్ని 19వ స్థానానికి దిగజార్చారు. | 5. నాణ్యమైన విద్యలో దేశంలో రాష్ట్రం 3వ స్థానం సాధించడమైంది. |

## 7 ఆరోగ్యశ్రీ - అక్కరకురాని చుట్టమైంది - వైద్య ఖర్చులకు పేదలు అప్పులపాలు
## చంద్రన్న ప్రవేశపెట్టిన 33 వైద్య పథకాలు రద్దు చేసిన జలగన్న

| జలగన్న మోసకారి సంక్షేమం | చంద్రన్న సాధికార సంక్షేమం |
|---|---|
| 1. రూ.1000 ఖర్చు దాటితే ఆరోగ్యశ్రీ అమలు అంటూ చేస్తున్నది మోసకారి ప్రచారమే - బకాయిలు చెల్లించనందున ఆరోగ్యశ్రీ కేసుల్ని ఆసుపత్రులు తీసుకోవడం లేదు - దీనితో పేదలు అప్పుల పాలవుతున్నారు. | 1. చంద్రన్న పాలనలో ఎన్‌టీఆర్ వైద్య సేవకు బకాయిలు పెట్టకుండా నిధులు సకాలంలో విడుదల చేశారు - అందువల్ల ఆసుపత్రులు కేసుల్ని తీసుకునేవారు - పేదలకు వైద్య ఖర్చుల భారం పడేది కాదు. |
| 2. ముఖ్యమంత్రి సహాయనిధికి కేటాయింపులు అరకొర - సీయంఆర్ఎఫ్‌ను నిర్వీర్యం చేశారు - రూ.117 కోట్ల కుంభకోణం జరిగింది. | 2. ముఖ్యమంత్రి సహాయనిధి (సీయంఆర్ఎఫ్)కి భారీగా నిధులు కేటాయించారు. రూ.1,523 కోట్లు ఖర్చు చేసి 2.32 లక్షల మందికి వైద్య సహాయం అందించడమైంది. |
| 3. 104, 108, తల్లి-బిడ్డ ఎక్స్‌ప్రెస్, మహాప్రస్థానం వాహనాలు, అంబులెన్సులు అక్కరకురాని చుట్టాలయ్యాయి. దీనితో శైకాపా నేతలు అంబులెన్సుల మాఫియాలయ్యారు. | 3. వైద్యసేవల వాహనాలన్నీ సజావుగా నడపడమైంది - మహాప్రస్థానం వాహనాలు ప్రవేశపెట్టి, సక్రమంగా నడపడం వల్ల టీడీపీ పాలనలో అంబులెన్సుల మాఫియా లేదు. |
| 4. చంద్రన్న ప్రవేశపెట్టిన ఇ.ఎ. కేంద్రాల పేరును జగన్‌రెడ్డి కంటివెలుగుగా మార్చారు - 3 ఏళ్లలో కేవలం లక్ష ఆపరేషన్లు మాత్రమే చేశారు. | 4. ఇ.ఎ. కేంద్రాల ద్వారా టీడీపీ ప్రభుత్వం 10 లక్షల కంటి ఆపరేషన్లు చేయడమైంది. |
| 5. రద్దు లేదా పేరుమార్చిన వైద్య పథకాలు :<br>ఎ) మదర్ మాస్టర్ హెల్త్ చెకప్<br>బి) మాతృత్వ వందన యోజన పేరుమార్చారు<br>సి) జననీ సంరక్షణ యోజన రద్దు<br>డి) ఎన్‌టీఆర్ బేబీ కిట్స్ రద్దు<br>ఈ) ఎన్‌టీఆర్ ఉచిత వైద్య పరీక్షలు<br>ఎఫ్) ప్రభుత్వాసుపత్రుల్లో బిడ్డల అపహరణ నిరోధక ఆర్ఎఫ్ఐడీ<br>జి) ఆరోగ్యరక్ష హెచ్) స్వాస్థ విద్యావాహిని<br>ఐ) రోజుకో మిస్డ్ కాల్ మార్పు జె) రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం<br>దాదాపు 33 పథకాల్ని చంద్రన్న పెట్టగా, వాటిని రద్దు చేశారు. | 5. ఎన్‌టీఆర్ బేబీ కిట్స్ నుండి మహాప్రస్థానం వరకు చంద్రన్న 33 వైద్య పథకాలు ప్రవేశపెట్టి సక్రమంగా పని చేయించారు - అందువల్ల పేదలు అప్పులపాలు కాలేదు - అంబులెన్సుల మాఫియాలు ఏర్పడి పేదల్ని పీడించలేదు - గర్భస్థ శిశువు నుండి చివరకు అంతిమ యాత్ర వరకు ఉపయోగపడే పథకాల్ని ప్రవేశపెట్టారు. |
| 6. చంద్రన్న పాలనలో (2019 నాటికి ఒక పేదవ్యక్తి వైద్యం కోసం చేసే ఖర్చు రూ.950 మాత్రమే - జగన్‌రెడ్డి పాలనలో (2022 నాటికి) వైద్య ఖర్చులు రూ.4,000లకు పెరిగాయి - వైద్య ఆరోగ్య రంగం పనితీరు 2021 నాటికి 4వ స్థానానికి పడిపోయింది. | 6. చంద్రన్న పాలనకు ముందు వైద్య ఖర్చుల భారం పేదలపై భారీగా వుండేది - ఈ భారాలు తగ్గించడం కోసం 33 పథకాలు పెట్టి 2019 నాటికి వైద్య ఖర్చులు ఒక వ్యక్తికి రూ.950లకు తగ్గించారు - వైద్యరంగం పనితీరు 2వ స్థానంలో నిలపడమైంది. |

# 8

# జాబ్‌లెస్ క్యాలెండర్ - యువత భవితపై గొడ్డలి వేటు
## జాబు కావాలంటే... తిరిగి బాబు రావాలి

| జలగన్న మోసకారి సంక్షేమం | చంద్రన్న సాధికార సంక్షేమం |
|---|---|
| 1. జనవరిలో 2.30 లక్షల ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. కేంద్రం మెడలు వంచి ప్రత్యేకహోదా సాధించి ఉద్యోగాల విప్లవం తెస్తానని యువతను నమ్మించి నమ్మకద్రోహం చేశారు - జాబ్‌లెస్ క్యాలెండర్ విడుదల చేసి యువత భవితపై గొడ్డలి వేటు వేశారు - రూ.5 వేల జీతంతో వాలంటీర్లు, మద్యం షాపుల్లో సీసాలు అమ్మే పనులిచ్చి గొప్పగా డబ్బాలు కొట్టుకుంటున్నారు - ఏపీపీయస్సీ, డీయస్సీ, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డుల్ని నిర్వీర్యం చేశారు.<br>- పరిశ్రమల్ని పొరుగు రాష్ట్రాలకు పారద్రోలారు.<br>- బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, కాపు, బ్రాహ్మణ తదితర కార్పొరేషన్ల నిధులు దారిమళ్లించి స్వయం ఉపాధిని నీరుగార్చారు.<br>- కడప స్టీల్‌ప్లాంట్ నిర్మాణం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే.<br>- విశాఖ స్టీల్‌ప్లాంట్ అమ్మకానికి పరోక్ష సహకారం<br>- 6 లక్షల మందికి ఇస్తున్న నిరుద్యోగభృతి రద్దు చేశారు. | 1. చంద్రన్న పాలనలో 10 లక్షలకు పైగా ఉద్యోగాలు కల్పించారు - 6 లక్షల మందికి నిరుద్యోగభృతి ఇచ్చారు - 2014 నాటికి ఐటీలో 5 వేల ఉద్యోగులుండగా, దాన్ని 2019 నాటికి 35 వేలకు లోకేష్ పెంచారు.<br>ఎ) డీయస్సీ ద్వారా (2 సార్లు) ఉపాధ్యాయ నియామకాలు ........ 17,591<br>బి) ఏపీపీయస్సీ ద్వారా ఉన్నత ఉద్యోగాలు ........................ 4,009<br>సి) పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా ........................ 6,748<br>డి) ఏఈఓ అగ్రికల్చర్ ........................................ 6,354<br>ఈ) అంగన్‌వాడీ రంగంలో ........................................ 8,847<br>ఎఫ్) ఇతర ప్రభుత్వోద్యోగాలు (యూనివర్సిటీలు వగైరా) ............ 2,000<br>జి) స్కిల్ డెవలప్‌మెంట్ & ఐటీ ద్వారా ........................ 1,25,000<br>హెచ్) బీసీ, ఎస్సీ, మైనారిటీ, కాపు, బ్రాహ్మణ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి ........................................ 2,00,000<br>ఐ) 5 లక్షల కోట్లు పెట్టుబడులు ఆకర్షించి 13 జిల్లాలలో పరిశ్రమలు స్థాపించి కల్పించిన ఉద్యోగ, ఉపాధి ............ 5,13,000 |
| 2. ఫ్రాంక్లిన్ టెంపుల్‌టన్, సింగపూర్ అంకుర పరిశ్రమల ప్రాజెక్ట్, రిలయన్స్ ఎలక్ట్రానిక్స్, ఏషియన్ పేపర్ మిల్లు, లూలూ కన్వెన్షన్ సెంటర్, కియా అనుబంధ పరిశ్రమల్ని పొరుగు రాష్ట్రాలకు తరిమేశారు. | 2. విశాఖలో 3 పెట్టుబడుల సదస్సులు నిర్వహించారు - అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సుకు స్వయంగా చంద్రన్న హాజరయ్యారు - 32 లక్షల ఉద్యోగాలు, ఉపాధి కల్పించగల 15.45 లక్షల కోట్ల పెట్టుబడులతో ఎంఓయూలు చేసుకున్నారు. |
| 3. కరెంటు కోతలు, ఛార్జీల మోతల వల్ల పరిశ్రమల్లో ఉన్న ఉద్యోగాలకు ప్రమాదం తెచ్చారు. వర్క్ ఫ్రం హోం ద్వారా రాష్ట్రంలో వున్న ఐటీ ఉద్యోగులు కరెంటు కోతల వల్ల పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయారు. | 3. మిగులు కరెంటు వల్ల రాష్ట్రం పరిశ్రమలతో కళకళలాడింది - కొత్త పరిశ్రమలు వచ్చాయి - అమరావతి, పోలవరం నిర్మాణాల వల్ల ఉద్యోగాలు, ఉపాధి పెరిగింది. |
| 4. రాష్ట్రంలో సోలార్, విండ్ ప్లాంట్లు స్థాపించి, ఇక్కడి యువతకు ఉద్యోగాలు కల్పించడం లేదు. రాజస్థాన్ అదాని సోలార్ ప్లాంటు నుండి విద్యుత్ కొనుగోలుకు ఒప్పందం చేసుకున్నారు. | 4. రాష్ట్రంలోనే 7 వేల మెగావాట్ల సామర్థ్యంలో సోలార్, విండ్ ప్లాంట్లు స్థాపించి 13 వేల మందికి ఉద్యోగాలు, ఉపాధి కల్పించడమైంది. |
| 5. గంజాయి, హెరాయిన్, నాటుసారాతో యువతను నిర్వీర్యం చేస్తున్నారు. ఒక్క ఏడాదిలోనే 358 మంది నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకున్నారు. | 5. ఆనాడు సైబరాబాద్ నిర్మించి ఉమ్మడి ఏపీలోని 23 జిల్లాల యువతకు 13 లక్షల ఉద్యోగాలు, ఉపాధి కల్పించారు - జాబు కావాలంటే తిరిగి బాబునే రావాలి. |

# 9 పీఆర్‌సీ-సీపీయస్ హామీల అమలుపై నమ్మకద్రోహం వంచనకు గురైన పెన్షనర్లు - ఆర్‌టిసి - విద్యుత్ ఉద్యోగులకు శఠగోపం

## జలగన్న మోసకారి సంక్షేమం

1. **2021-22** రాష్ట్ర బడ్జెట్ రూ.**2,29,779** కోట్లు - కరోనాలోనూ పన్నులు పెంచి రాబడులు పెంచుకున్నారు - కరోనా వల్ల రాష్ట్ర రాబడులు తగ్గాయనేది అబద్ధం - రాబడులు పెరిగినా ఉద్యోగుల ఫిట్‌మెంట్ **43%** నుండి **27%** కోత కోశారు.
2. ఒత్తిడి చేసి తప్పుడు జీవోలపై సంతకాలు పెట్టించి, కోర్టు ధిక్కరణ చేయించి ఐఏయస్, ఐపీయస్‌లను బోనులో నిలబెట్టించారు - కోర్టు శిక్షలకు గురిచేసి అప్రతిష్టపాలు చేశారు.
3. పెరిగిన ధరలతో పోలిస్తే జీతాల పెంపు లేదు - కోతలే.

**2022లో...**

| | పాత జీతం రూ. | కొత్త జీతం రూ. | పెరుగుదల రూ. |
|---|---|---|---|
| 1. అంగన్‌వాడీ వర్కర్లు | 10,500 | 11,500 | 1,000 |
| 2. మినీ అంగన్‌వాడీ వర్కర్లు | 6,000 | 7,000 | 1,000 |
| 3. ఆశా వర్కర్లు | 8,600 | 10,000 | 1,400 |
| 4. హోంగార్డులు | 18,000 | 21,300 | 3,300 |
| 5. పార్ట్ టైం వీఆర్‌వో | 15,000 | - | - |
| 6. అసిస్టెంట్ పార్ట్ టైమ్ వీఆర్‌వో | 10,000 | | |
| 7. వీఏవో | 10,500 | - | - |
| 8. మధ్యాహ్న భోజన కార్మికులు | 3,000 | - | - |
| 9. గోపాలమిత్ర | 6,000 | - | - |
| 10. రిటైర్డ్ పార్ట్ టైమ్ వీఆర్‌వో | 2000 పెన్షన్ | - | - |
| 11. హోంగార్డు పరిహారం | 30 లక్షలు | - | - |

4. అసంఘటిత కార్మికులకు వైయస్సార్ బీమా **68** లక్షల మందికి కుదింపు.

## చంద్రన్న సాధికార సంక్షేమం

1. **2015-16** రాష్ట్ర బడ్జెట్ రూ.**1,11,824** కోట్లు - ఉద్యోగులు, పెన్షనర్లకు చంద్రన్న ఇచ్చిన ఫిట్‌మెంట్ **43%** - ఆనాడు రూ.**16** వేల కోట్ల లోటు బడ్జెట్ ఉన్నా, మిగులు బడ్జెట్ వున్న తెలంగాణాతో సమానంగా ఫిట్‌మెంట్ ఇచ్చారు - అరియర్స్, గ్రాట్యుటీ నగదుగా ఇచ్చారు.
2. ఐఏయస్, ఐపీయస్‌ల ప్రతిష్ట పెంచారు - **14** ఏళ్ల చంద్రన్న పాలనలో గాని, అన్న ఎన్‌టీఆర్ పాలనలోగాని ఐఏయస్ అధికారులకు కోర్టు శిక్షలు పడలేదు.
3. ధరలు అదుపులో - అయినా జీతాలు బాగానే పెంచారు.

| | పాత జీతం రూ. | కొత్త జీతం రూ. | చంద్రన్న పెంపు (రూ.) | జగన్‌రెడ్డి పెంపు (రూ.) |
|---|---|---|---|---|
| 1. అంగన్‌వాడీ వర్కర్లు GO Ms 8/2016 | 4200 | 10500 | 6300 | 1000 |
| 2. మినీ అంగన్‌వాడీ వర్కర్లు GO Ms 18/2018 | 2950 | 6000 | 3050 | 1000 |
| 3. ఆశా వర్కర్లు GO Ms 113/2018 | 3000 | 8600 | 5600 | 1400 |
| 4. హోంగార్డులు GO Ms 17/2018 | 12000 | 18000 | 6000 | 3300 |
| 5. పార్ట్ టైం వీఆర్‌వో GO Ms 10/2019 | 10000 | 15000 | 5000 | - |
| 6. అసిస్టెంట్ పార్ట్ టైమ్ వీఆర్‌వో GO Ms 10/2019 | 4900 | 10000 | 5100 | - |
| 7. వీఏవో GOMs 10/2019 | 6000 | 10500 | 4500 | - |
| 8. మధ్యాహ్న భోజన కార్మికులు GO Ms 20/2019 | 1000 | 3000 | 2000 | - |
| 9. గోపాలమిత్ర GO Ms 48/2018 | 3500 | 6000 | 2500 | - |
| 10. రిటైర్డ్ పార్ట్ టైమ్ వీఆర్‌వో GO Ms 313/2015 | - | 2000 పెన్షన్ | 2000 పెన్షన్ | - |
| 11. హోంగార్డు పరిహారం GO Ms 72/2018 | - | 30 లక్షలు | - | - |

4. చంద్రన్న బీమా **2.43** కోట్ల మంది అసంఘటిత కార్మికులకు వర్తింపు.

## 10

### మద్యనిషేధమని నమ్మించారు - పిచ్చి బ్రాండ్లు తెచ్చి, ధరలు పెంచి ఏడాదికి రూ.5 వేల కోట్లు కమిషన్ బొక్కేస్తున్నాడు - నాసిరకం మద్యం పోసి భర్త ప్రాణాలు తీస్తున్నాడు - మహిళల మాంగల్యాలు తెంచుతున్నాడు - మద్యం ఆదాయాన్ని 15 ఏళ్లకు తాకట్టు పెట్టి రూ.25 వేల కోట్ల అప్పు - మద్య నిషేధంపై నమ్మకద్రోహం చేశారు

| జలగన్న మోసకారి సంక్షేమం<br>చెప్పింది మద్యనిషేధం - చేసేది మద్యం వ్యాపారం | చంద్రన్న సాధికార సంక్షేమం<br>చెప్పింది అభివృద్ధి, సంక్షేమం - చేసింది అభివృద్ధి, సంక్షేమం |
|---|---|
| **1.** చీప్ లిక్కర్ క్వార్టర్ రూ.**5.20**కి టీడీపీ కొనుగోలు చేసింది - ఇదే క్వార్టర్ ధరను రూ.**27**లకు పెంచి మద్యం కంపెనీల నుంచి ఏడాదికి రూ.**5** వేల కోట్ల కమిషన్ బొక్కేస్తున్నది తాడేపల్లి ప్యాలెస్ - పిచ్చి మద్యం పోసి ప్రాణాలు తీసుకున్నారు - పిచ్చి మద్యం స్లో పాయిజన్‌గా మారి త్రాగిన వారి ఆరోగ్యం కృశించి పోతున్నది - మూడు రెట్లు పెంచిన మద్యం రేట్ల వల్ల పేదల కుటుంబాలు చితికిపోతున్నవి - పేదల రక్తం జలగల్లా తాగుతున్నారు. | **1.** టీడీపీ ప్రభుత్వం నాణ్యమైన ఇంటర్నేషనల్ బ్రాండెడ్ మద్యాన్ని రూ.**5.20**లకు కొని రూ.**60** లకే అమ్మడం జరిగింది - తక్కువ ధరకే కొనుగోలు చేసినందున కమిషన్లు లేవు - వైన్, మైన్, లాండ్, శాండ్, డ్రగ్ మాఫియాలపై తెలుగుదేశం రాజీలేని పోరాటం చేస్తున్నది - జగన్‌రెడ్డి పోలీసుల తప్పుడు కేసులకు ఎదురొడ్డి ప్రజలతో కలిసి పోరాడుతున్నది. |
| **2.** సంక్షేమానికి, మద్యం అమ్మకాలకు లింక్ పెట్టారు - గంటకు రూ.**10** కోట్లు, రోజుకు రూ.**84** కోట్లు, నెలకు రూ.**2,500** కోట్లు, ఏడాదికి రూ.**30,000** కోట్లు మద్యం ఆదాయం పిండాలని టార్గెట్ పెట్టారు - అమ్మఒడి పేరుతో ఏడాదికి రూ.**14** వేలు ఇచ్చి నాన్న బుడ్డీతో రూ.**40** వేలు లాక్కొంటున్నారు - జగన్‌రెడ్డి చెప్పేది మద్య నిషేధం - చేసేది మద్యం వ్యాపారం. | **2.** మద్యం ఆదాయం పెంపుపై టార్గెట్లు పెట్టలేదు - సంక్షేమ పథకాలకు లింక్ పెట్టలేదు - టీడీపీ ప్రభుత్వ మద్యం ఆదాయం కేవలం రూ.**6,400** కోట్లు మాత్రమే - చంద్రన్న సంక్షేమానికి ఏడాదికి రూ.**60** వేల కోట్లు ఖర్చు చేయగా, జగన్‌రెడ్డి సంక్షేమ ఖర్చు ఏడాదికి రూ.**39** వేల కోట్లు మాత్రమే. |
| **3.** జగన్‌రెడ్డి ప్రభుత్వమే మద్యం వ్యాపారం చేస్తున్నది - ఆయన బంధువులు, భజనపరులు మద్యం కంపెనీల్ని హస్తగతం చేసుకుని పిచ్చి బ్రాండ్లు తయారుచేసి స్లో పాయిజన్ పోస్తున్నారు - పెద్దిరెడ్డి కుటుంబం మద్యం ట్రాన్స్‌పోర్టు నడుపుతున్నది. | **3.** టీడీపీ పాలనలో మద్యం ప్రయివేటు వ్యాపారమే - చంద్రన్న కుటుంబాకులు మద్యం కంపెనీల్ని హస్తగతం చేసుకోలేదు - నాణ్యమైన ఇంటర్నేషనల్ స్టాండర్డ్ బ్రాండ్లు మాత్రమే తక్కువ ధరకు అమ్మబడేవి. |
| **4.** మద్యం రేట్లు భారీగా పెంచినందున అవి కొనలేనివారు నాటు సారా, గంజాయి, సానిటైజర్లు త్రాగి పిట్టలాగా రాలిపోతున్నారు - కాకినాడ కేంద్రంగా ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి బినామీలు అలీషా తదితరులు రూ.**25** వేల కోట్ల హెరాయిన్ వ్యాపారం చేశారు - యువతను నిర్వీర్యం చేస్తున్నారు. | **4.** జగన్‌రెడ్డి మద్యం మాఫియాపై మహిళా, యువత, విద్యార్థులు చేస్తున్న ఉద్యమానికి తెలుగుదేశం పార్టీ ముందుండి పోరాడుతున్నది - జంగారెడ్డిగూడెం సారా మృతుల కుటుంబాలకు అండగా నిలిచింది - సారా మరణాల్ని సహజ మరణాలని జగన్‌రెడ్డి అన్నదాన్ని బట్టే అతనికి మద్యం ముడుపులు అందుతున్నాయనే దానికి రుజువుగా ఉన్నది. |

11

# బీసీ ద్రోహి - జగన్‌రెడ్డి
# సామాజిక న్యాయం మంట కలుపుతున్నారు

| జలగన్న మోసకారి సంక్షేమం | చంద్రన్న సాధికార సంక్షేమం |
|---|---|
| 1. స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు **34%** నుండి **24%**కు కుదించి **16,800** మంది బీసీలను రాజ్యాధికార పదవులకు దూరం చేశారు. | 1. బీసీలకు **34%** రిజర్వేషన్లు కల్పించారు. |
| 2. బీసీ సబ్‌ప్లాన్ నిధులు రూ.**7,200** కోట్లు దారి మళ్ళించారు. | 2. బీసీ సబ్‌ప్లాన్ ప్రవేశపెట్టింది చంద్రన్న ప్రభుత్వమే. |
| 3. ఆదరణ పథకం రద్దు - బీసీ పారిశ్రామిక విధానం రద్దు - పెళ్లికానుక రద్దు - విదేశీ విద్య రద్దు - బీసీ భవనాలు రద్దు | 3. ఆదరణ పథకం ద్వారా వృత్తిదారులకు పనిముట్లు అందజేత - బీసీ పారిశ్రామిక విధానం, విదేశీ విద్యకు రూ.**10** లక్షల మంజూరు. |
| 4. బీసీ కార్పొరేషన్ ఛైర్మన్లు అలంకారప్రాయమే - నిధులు లేని కార్పొరేషన్లు - జీవో **217** ద్వారా మత్స్యకార వృత్తిని దెబ్బతీశారు. | 4. బీసీ కార్పొరేషన్లకు పుష్కలంగా నిధుల కేటాయింపు. |
| 5. బీసీ మంత్రులచేత మోకాళ్లపై దండాలు పెట్టించుకుంటున్నారు - పేరుకే మంత్రులు - పెత్తనమంతా దుష్టచతుష్టయానిదే (జగన్‌రెడ్డి, విసారెడ్డి, సజ్జల, వైవి సుబ్బారెడ్డి) | 5. చంద్రన్న పాలనలో బీసీ మంత్రులకు సముచిత గౌరవం ఇచ్చారు - కీలకమైన ఆర్థికశాఖ బీసీ నేత చేతిలో - మోకాళ్లపై వంగిన బీసీ మంత్రి లేరు. |
| 6. కొద్దిమంది బీసీ నేతలకు పదవులు ఎరవేసి కోట్లాదిమంది బీసీ ప్రజల్ని నిలువ దోపిడీ చేస్తున్నారు - ప్రతిపక్ష బీసీ నేతల్ని, మాజీ మంత్రులపై అక్రమ కేసులు పెట్టి జైళ్లపాలు చేశారు. | 6. కోట్లాది బీసీ ప్రజల సాధికారత పెంచే పథకాల్ని ప్రవేశపెట్టింది, అమలు చేసింది తెలుగుదేశం మాత్రమే. |

# మంటగలిసిన సామాజిక న్యాయం

| క్ర.స | సంస్థ | మొత్తంసభ్యులు | సీఎం సొంత సామాజిక వర్గం | | బీసీలకు అన్యాయం | |
|---|---|---|---|---|---|---|
| | | | పదవులు | శాతం | పదవులు | శాతం |
| 1 | నామినేటెడ్ పదవులు | 981 | 742 | 76% | 0 | 0% |
| 2 | టీటీడీ | 36 | 11 | 31% | 3 | 8% |
| 3 | వైస్ ఛాన్సులర్స్ | 12 | 10 | 83% | 1 | 8% |
| 4 | సలహాదారులు | 24 | 18 | 75% | 1 | 4% |
| 5 | విప్ | 8 | 4 | 50% | 1 | 13% |
| 6 | ప్రభుత్వ న్యాయవాదులు | 30 | 16 | 53% | 5 | 17% |
| 7 | యూనివర్శిటీ ఈసీమెంబర్స్ | 116 | 32 | 28% | 4 | 3% |
| 8 | యూనివర్శిటీ సెర్చ్ కమిటీ | 12 | 9 | 75% | 1 | 8% |
| 9 | గత ప్రభుత్వ పాలనపై విచారణ కమిటీ | 9 | 6 | 67% | 0 | 0% |
| 10 | వైద్యారోగ్యశాఖ సంస్కరణల కమిటీ | 5 | 3 | 60% | 1 | 20% |
| 11 | ఉన్నత స్థాయి సంప్రదింపుల కమిటీ | 6 | 4 | 67% | 0 | 0% |
| 12 | వ్యవసాయమిషన్ | 6 | 3 | 50% | 2 | 33% |
| 13 | ప్రైవేట్యూనివర్శిటీ ప్రతిపాదన కమిటీ | 5 | 2 | 40% | 0 | 0% |

# 12 దళితులకు నమ్మకద్రోహం చేస్తున్న జగన్ రెడ్డి

| | జలగన్న మోసకారి సంక్షేమం | | చంద్రన్న సాధికార సంక్షేమం |
|---|---|---|---|
| 1 | ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రూ.7,200 కోట్లు దారిమళ్లింపు. స్వయం ఉపాధి పథకాలు నిర్వీర్యం. NSFDC కి రాష్ట్ర నిధులు ఇవ్వనందున నిరుపయోగ మైంది. సొంత కాళ్లపై నిలబడే పథకాలన్నీ రద్దు చేశారు. | 1. | సబ్ ప్లాన్ అమలుకు చంద్రన్న ప్రభుత్వం రూ.40,250 కోట్లు ఖర్చు చేయడమైంది. ఇది పింఛన్ లాంటి సంక్షేమ పథకాలకు అదనం. NSFDC నిధుల ద్వారా ఇన్నోవా కార్లు, స్విఫ్ట్ కార్లు, జేసీబీ వగైరాలు ఇచ్చి సొంత కాళ్లపై నిలబెట్టడమైంది. |
| 2 | సెంటు పట్టా కోసం 11,500 ఎకరాల దళితుల అసైన్డ్ భూములు లాక్కొని సెంటు పట్టా చేతిలో పెట్టారు. | 2. | భూమి కొనుగోలు పథకం పెట్టి భూమిలేని ఎస్సీ కుటుంబాలకు 3 వేల ఎకరాలు, 1,606 మంది ఒంటరి ఎస్సీ మహిళలకు 2,386 ఎకరాలు మొత్తం 3,992 ఎకరాలు భూమి కొనుగోలు చేసి పట్టాలు అందించడం జరిగింది. |
| 3 | ఎస్సీ విద్యార్థులకు విదేశీ విద్యకు ఇచ్చే రూ.15 లక్షలు ఇవ్వడం లేదు. బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల పథకం రద్దు చేశారు. కులాంతర వివాహాలకు రూపాయి కూడా ఇవ్వడం లేదు. పారిశ్రామిక రాయితీల లాంటి 28 పథకాలు రద్దు చేశారు. | 3. | అంబేద్కర్ ఓవర్సీస్ పథకం ద్వారా ఒక్కో ఎస్సీ విద్యార్థికి రూ.15 లక్షలు ఇచ్చి వందలాది మందికి విదేశీ విద్యను అందించారు. 68,875 మంది ఎస్సీ విద్యార్థులు బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల ద్వారా ఒక్కో విద్యార్థికి రూ.40 వేలు ఇచ్చి కార్పొరేట్ విద్య అందించడం జరిగింది. |
| 4 | ఉద్యోగ భద్రతలేని వాలంటీర్లు తప్ప ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదు. బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయలేదు. | 4. | రెండుసార్లు డిఎస్సీ నోటిఫికేషన్ ద్వారా 17,250 పోస్టులు భర్తీ చేయడం జరిగింది. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 59,160 మందికి ఉపాధి లోన్లు ఇవ్వడం జరిగింది. |

# 13 గిరిజనులకు నమ్మకద్రోహం చేస్తున్న జగన్ రెడ్డి

| | జలగన్న మోసకారి సంక్షేమం | | చంద్రన్న సాధికార సంక్షేమం |
|---|---|---|---|
| 1 | ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు రూ.878 కోట్లు దారిమళ్లింపు. | 1. | ఎస్టీ సబ్ ప్లాన్ కింద రూ.14,210 కోట్లతో గిరిజన స్వయం ఉపాధి పథకాల కోసం ఖర్చు చేయడం జరిగింది. |
| 2 | NSTFDC కేంద్ర ప్రభుత్వ పథకానికి రాష్ట్ర వాటా ఇవ్వలేదు. అందుచేత ఆ పథకం నిరుపయోగం అయ్యింది. | 2. | జాతీయ షెడ్యూల్డ్ తెగల ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ NSTFDC రుణాలు: 40 కోట్లతో 800 మంది గిరిజనులకు లబ్ధి |
| 3 | గిరిజన విద్యార్థులకు విదేశాల్లో చదువుకునేందుకు ఏర్పాటు చేసిన అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా పథకాన్ని రద్దుచేశారు. | 3. | అంబేద్కర్ ఓవర్సీస్ పథకం ద్వారా ఒక్కో గిరిజన విద్యార్థికి రూ.15 లక్షలు ఆర్థిక సహాయం చేసి, వందలాది మంది విద్యార్థులను విదేశీ విద్యకు పంపడం జరిగింది. |
| 4 | నైపుణ్య, శిక్షణాభివృద్ధి పథకాన్ని నిర్వీర్యం చేశారు.<br>తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేసిన 81 గిరిజన గురుకులాలను సాధారణ పాఠశాలలుగా మార్చేందుకు కుట్ర చేస్తున్నారు. జీ.ఓ నం.3 పై కనీసం తీర్మానం చేసి కేంద్రానికి పంపలేదు. | 4. | ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ద్వారా 20 వేల మంది గిరిజన యువతకు శిక్షణ ఇచ్చి ప్రైవేటు సెక్టార్‌లో ఉద్యోగాలు కల్పించడం జరిగింది.<br>నేషనల్ అకాడమీ ఆఫ్ కంస్ట్రక్షన్ హైదరాబాద్ ద్వారా లర్న్‌వైల్, ఎర్న్ ప్రోగ్రాం ద్వారా వందల మంది గిరిజనులకు 15 శిక్షణా కోర్సులో ప్రవేశం కల్పించడం జరిగింది. |
| 5 | జగన్ రెడ్డి లాటరైట్ పేరుతో రూ.15,000 కోట్ల విలువైన బాక్సైట్ తన బంధువు వై.వి.సుబ్బారెడ్డికి కట్టబెట్టారు. పోలవరం గిరిజనులను నిండా ముంచారు. | 5. | ఎకరం ధర రూ. 5 లక్షల నుంచి రూ. 15 లక్షలకు పెంపు |
| 6. | టిడిపి హయాంలో కాఫీ తోటలు పెంచితే... వైకాపా గంజాయి తోటలు పెంచుతుంది. | 6. | కాఫీ ప్లాంటేషన్ కొరకు ప్రత్యేక పథకం:<br>526 కోట్లతో గిరిజన ప్రాంతాలలో 2 లక్షల ఎకరాలలో కాఫీ తోటల అభివృద్ధి |
| 7. | ప్రమాద వశాత్తు మరణిస్తే అందే రూ.5లక్షల బీమాను రద్దు చేశారు. ఇప్పటి వరకు ఒక్కరికీ అందించలేదు. 45 ఏళ్లకే పెన్షన్ అని హామీ ఇచ్చి మాట తప్పారు. | 7. | 5 లక్షల బీమా ఇచ్చారు. మహిళల స్వయం ఉపాధి కోసం రూ.20వేలను పసుపు కుంకుమ ద్వారా పంపిణీ. డైరీ అభివృద్ధి కోసం రూ.242 కోట్లు ఖర్చు. ఇంటి వద్దే పౌల్ట్రీ ఫారాలు పెట్టుకునేందుకు రూ. 31 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. |

# 14 మైనార్టీలకు ధోకా

| జలగన్న మోసకారి సంక్షేమం | చంద్రన్న సాధికార సంక్షేమం |
| --- | --- |
| 1. మైనార్టీ సంక్షేమ నిధులు రూ.1483.62 కోట్లు దారి మళ్లింపు. మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ నిర్వీర్యం, ఒక్కరికి కూడా లోన్ ఇవ్వలేదు | 1. మైనార్టీ సంక్షేమ నిధులు మైనార్టీలకే ఖర్చు.. మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రూ.325 కోట్లతో 49,682 మందికి ఆర్థిక సాయం |
| 2. విదేశాల్లో చదువుకోవాలనుకునే విదేశీ విద్యను రద్దు చేశారు | 2. విదేశీ విద్యకు రూ.10 లక్షలు ఇచ్చి... 527 మందిని విదేశాలకు పంపించడమైంది. |
| 3. దుల్హన్, రంజాన్ తోఫా, దుకాన్ - మాకాన్‌లు రద్దు, ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయకుండా మోసం చేశారు. | 3. 30 వేల మందికి దుల్హన్ పథకం కింద ఒక్కొక్కరికి రూ.50వేలు అందజేత. రంజాన్ తోఫా ప్రతి ఏటా 10 లక్షల కుటుంబాలకు అందజేత - దుకాన్ -మకాన్ ద్వారా ఏటా 1000 మందికి లబ్ధి |
| 4. మసీదులు - ఈద్గాల మరమ్మత్తులకు నిధులు అరకొర - షాదీఖానాల నిర్మాణాలు నిలిపివేత - హజ్ హౌస్‌లు అసంపూర్తి - వక్ఫ్ భూములు దురాక్రమణ- పార్లమెంట్‌లో ఎన్ఆర్‌సీకి మద్దతు. బీజేపీతో అక్రమ సంబంధం. | 4. మసీదుల మరమ్మత్తులకు ఒక్కో జిల్లాకు ఏడాదికి రూ.2.50 కోట్లు ఖర్చు. - షాధీఖానాలకు రూ.50 కోట్లు ఖర్చు, విజయవాడ, కర్నూలులో హజ్ హౌస్‌ల నిర్మాణం. - కర్నూలులో ఊర్దు యూనివర్శిటీ ఏర్పాటు |
| 5. నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్యకు కారకులైయ్యారు. అలాగే మరికొన్ని హత్యలు, అత్యాచారాలు కూడా చేశారు. శాసనమండలి మాజీ ఛైర్మన్ ఎమ్.ఏ షరీఫ్ గారిని దూషించారు. | 5. మైనార్టీల హత్యలు, దాడులకు వ్యతిరేకంగా వారి రక్షణకు తెలుగుదేశం పార్టీ రక్షణగా నిలిచింది. |
| 6. దూదేకుల ఫెడరేషన్‌కు రూ.1.40 కోట్లు నిధులు మాత్రమే ఖర్చు | 6. దూదేకుల ఫెడరేషన్‌కు రూ.40 కోట్లు ఖర్చు చేయడమైంది. |

**తీర్మానం:** దారిమళ్లించిన సబ్‌ప్లాన్ నిధులను తిరిగి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల స్వయం ఉపాధి పథకాలకు నిధులు ఇవ్వాలి. అన్న క్యాంటీన్లు, విదేశీ విద్య, చంద్రన్న బీమా లాంటి సంక్షేమ పథకాలను తిరిగి ప్రవేశపెట్టాలి. గృహనిర్మాణానికి రాష్ట్ర నిధుల నుంచి రూ.2 లక్షలు మంజూరు చేయాలని మహానాడు డిమాండ్ చేస్తున్నది.

# కష్టాల కడలిలో సేద్యం- దగాపడుతున్న రైతన్న
# సంక్షోభంలో వ్యవసాయం



**రాష్ట్రంలో జగన్ రెడ్డి మూడేళ్ల పాలనలో అన్నదాతలు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవు. రైతు భరోసా, పంట నష్ట పరిహారం, సున్నా వడ్డీ రుణాలు, ధాన్యం కొనుగోళ్లలో వైఫల్యం చెందారు. రైతు భరోసాను రైతు దగా చేశారు. మోటార్లకు మీటర్లు పెడుతూ రైతుల మెడకు ఉరితాడు బిగిస్తున్నారు. రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి, రూ.4 వేల కోట్లతో ప్రకృతి విపత్తుల నిధి ఏర్పాటుచేయలేదు. ఆర్బీకేల పేరుతో ఆర్భాటమే తప్ప.. రైతుకు ఒరిగింది ఏమీ లేదు. రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ధాన్యం బకాయిలు పెట్టిన చరిత్ర జగన్ రెడ్డిదే. ఇప్పటికీ 2వేల కోట్లకు పైగా ధాన్యం బకాయిలు ఉన్నాయి.**

రాయలసీమ, ఇతర మెట్టప్రాంతాల్లో వ్యవసాయానికి వరప్రసాదిని డ్రిప్ ఇరిగేషన్‌ను అటకెక్కించారు. రాయితీపై అందించే సూక్ష్మపోషకాలు, ఎరువుల పంపిణీని నిలిపివేశారు. ఎక్కువ అప్పులున్న రైతు కుటుంబాల్లో ఏపీ ప్రథమ స్థానంలో ఉంది. ఏపీలో 93.2శాతం రైతు కుటుంబాలు అప్పుల్లో కూరుకుపోయాయి. రైతు ఆత్మహత్యల్లో ఏపీ దేశంలోనే 3వ స్థానానికి, కౌలు రైతు ఆత్మహత్యల్లో 2వ స్థానానికి నెట్టారు. ఆత్మహత్యకు పాల్పడ్డ రైతు కుటుంబాలకు రూ.7 లక్షల పరిహారం అందడం లేదు.

## రైతు దగా ప్రభుత్వం- రైతు ద్రోహి జగన్ రెడ్డి

| క.స | విషయం | చంద్రన్న పాలనలో | జగన్ రెడ్డి పాలనలో |
|---|---|---|---|
| 1 | రైతు భరోసా కాదు- రైతు దగా VS అన్నదాత సుఖీభవ | రైతు రుణమాఫీ కింద 15,279 కోట్లు చెల్లింపు- 58 లక్షల మందికి లబ్ధి- రూ.50 వేల లోపు రైతు రుణాలు ఒకే దఫాలో రద్దు- అన్నదాత సుఖీభవ రూ.15 వేలు ఒకే విడత - ఇందులో రాష్ట్ర నిధులు రూ.9 వేలు- 58 లక్షల మంది రైతులు రైతు రుణమాఫీ+అన్నదాత సుఖీభవ ద్వారా ఒక్కొక్క రైతు రూ.1లక్షకు పైగా లబ్ధి పొందారు. | రైతు భరోసా రూ.13,500 ఇస్తామని చెప్పి, మాట తప్పి రూ.7,500కు కుదించారు. ఏడాదికి రూ.5వేల లెక్కన, 5 ఏళ్లలో రూ.30వేలు ఎగనామం పెట్టారు. ఇది రైతు దగా పథకం - 64 లక్షల మందికి ఇస్తామని హామీ ఇచ్చి 45 లక్షల మందికే వర్తింపు- 45 లక్షల మందికి రైతు భరోసా ద్వారా ఒక్కొక్క రైతుకు దక్కుతున్నది కేవలం రూ.37,500 మాత్రమే. అది కూడా 2 వాయిదాల్లో - ఈ ఏడాది 2.28 లక్షల మందికి కోత |
| 2 | కౌలు రైతుల లబ్ధి | 6 లక్షల మందికి అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఒక్కో కౌలు రైతుకు రూ.15 వేలు ఇచ్చారు. కౌలు రైతుల్లో అధికంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతులకు లబ్ధి | 1.43 లక్షల మంది కౌలు రైతులకు మాత్రమే రైతు భరోసా వర్తింపు - కౌలు రైతులకు ప్రభుత్వం తరపున ఎలాంటి సహకారం లేదు. |
| 3 | రైతు రుణమాఫీ | రూ.15,279 కోట్లు - 58.29 లక్షల మందికి లబ్ధి | రుణమాఫీ రద్దు |
| 4 | రైతు రథం | రైతు పథకం కింద ఏటా 10 వేల మంది రైతులకు ట్రాక్టర్లు సరఫరా | ఇస్తామని చెప్పి.. ఇప్పటి వరకు ఒక్క ట్రాక్టర్ కూడా ఇవ్వలేదు. |
| 5 | మైక్రో న్యూట్రియంట్స్ | క్రమం తప్పకుండా భూసార పరీక్షలు నిర్వహించిన తర్వాత వచ్చిన ఫలితాల ఆధారంగా అవసరమైన పొలాలకు ఉచితంగా జింక్, జిప్సం, బోరాన్ వంటి సూక్ష్మపోషకాల పంపిణీ | మూడేళ్లలో భూసార పరీక్షల ఊసే లేదు |

| | | | |
|---|---|---|---|
| 6 | మైక్రో ఇరిగేషన్ పరికరాలు (డ్రిప్, etc) | చిన్న, సన్నకారు రైతులకు 90% రాయితీ - ఎస్సీ, ఎస్టీలకు 100% రాయితీ - 2017-18లో దేశంలో ప్రథమ స్థానం- చంద్రన్న పాలనలో ఉద్యానరంగంలో 17.16 శాతం వృద్ధి- ఉద్యాన హబ్ గా రాయలసీమను మార్చడం జరిగింది. | 2020-21లో రద్దు- రైతులకు ఎలాంటి డ్రిప్, స్ప్రింక్లర్లు, ఇతర పరికరాలు అందడం లేదు. దీంతో ఉద్యానవన పంటలు నష్టపోవడానికి జగన్ రెడ్డి అసమర్థ విధానాలే కారణం. |
| 7 | వ్యవసాయ మోటార్లకు | మీటర్లు పెట్టలేదు. | మీటర్లు పెడుతున్నారు. |
| 7.ఏ | వ్యవసాయ మోటార్ల ఆధునికీకరణ | పొలాల్లో పాతబడిన మోటార్ల స్థానంలో రైతులకు రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వ నిధులతో ఐఎస్ఐ బ్రాండ్ మోటార్ల సరఫరా.. | వైసీపీ అధికారంలోకి వచ్చాక ఆ పథకానికి మంగళం పాడారు. |
| 8 | పంటల బీమా | 2018-19లో ఒక్క ఏడాదే రూ.1,860 కోట్లు విడుదల- 5 ఏళ్లలో రూ.4,007 కోట్లు చెల్లింపు- సుమారు 30 లక్షల మందికి లబ్ధి | 9 తుఫానుల్లో 53.44 లక్షల ఎకరాల్లో రూ.20 వేల కోట్ల మేర పంట నష్టం జరిగితే.. మూడేళ్లలో రూ.1,968.02 కోట్లు మాత్రమే చెల్లింపు |
| 9 | పంట నష్టపరిహారమైన ఇన్‌పుట్ సబ్సిడీ | 2016-17లో ఒక్క ఏడాదే రూ.1,820 కోట్లు ఇచ్చారు. 5 ఏళ్లలో రూ.3,759 కోట్లు - 40 లక్షల మందికి లబ్ధి - వరదలు, తుఫాన్లలో సీఎం క్షేత్ర స్థాయి పర్యటన..నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ఎన్డీఆర్ఎఫ్ ప్రమాణాలకు మించి పరిహారం పంపిణీ.. | గాలిలోనే.. సీయం క్షేత్ర పర్యటనలు లేవు- మూడేళ్లలో రైతులకు అందిన పరిహారం రూ.1612.62 కోట్లు మాత్రమే |
| 10 | సున్నా వడ్డీ రుణాలు | - రైతు వడ్డీని ప్రభుత్వమే బ్యాంకుకు చెల్లించేది.<br>- రూ.లక్ష వరకు సున్నా వడ్డీ వర్తింపు..లక్ష నుంచి రూ.3 లక్షల వరకు పావలా వడ్డీ<br>- చంద్రన్న పాలనలో 3 లక్షల రుణానికి రూ.6 వేలు వడ్డీ చెల్లిస్తే సరిపోయేది. | 1) రూ.లక్ష వరకే సున్నా వడ్డీ<br>2) సకాలంలో చెల్లించే రైతుకే వర్తింపు<br>3) రైతు వడ్డీ ముందుగా బ్యాంకుకు చెల్లించాలి.దీనివల్ల ఎక్కువ మంది రైతులు సకాలంలో చెల్లించలేక |

| | | | |
|---|---|---|---|
| | | - జగన్ పాలనలో రూ.12 వేలు చెల్లించాల్సి వస్తోంది. | డిఫాల్టర్లుగా మారుతున్నారు. 4) 64 లక్షల మంది రైతులకు రూ.4 వేల కోట్లు సున్నా వడ్డీకి ఇస్తామని హామీ ఇచ్చి, మాట తప్పి బడ్జెట్ లో రూ.100 కోట్లు మాత్రమే కేటాయింపు |
| 11 | ధాన్యం కొనుగోళ్లు | 2018-19 ఖరీఫ్‌లో 44,45,791 క్వింటాళ్లు కొనుగోళ్లు/రూ.7,801 కోట్ల చెల్లింపు- చంద్రన్న పాలనలో వారం రోజుల్లోనే ధాన్యం బకాయిలు చెల్లింపు | 2020-21లో రూ.4 వేల కోట్ల ధాన్యం బకాయిలు- ఇబ్బందులు పడ్డ అన్నదాతలు- ఈ ఏడాది ఇప్పటికీ 2వేల కోట్లు ధాన్యం బకాయిలు- ధాన్యం సేకరణ కూడా నామమాత్రం కావడంతో రైతులు తమ పంటలను నిస్సహాయ స్థితిలో తక్కువ ధరకే తెగనమ్ముకుంటున్నారు. |
| 12 | కౌలు రైతుల లబ్ది | 6 లక్షల మందికి లబ్ది - అన్నదాత సుఖీభవ రూ.15 వేలు - 2018-19లో 11.06 లక్షల కౌలు రైతులు రూ.4,957 కోట్లు రుణ సౌకర్యం పొందారు. | 15.36 లక్షల మందికి వర్తింపజేస్తామని చెప్పి 2019లో 1,56,123 మందికి రైతు భరోసా వర్తింపు- 2020లో 41,243 మందికి కుదించారు. కౌలు రైతులకు ప్రభుత్వం తరపున ఎలాంటి సహకారం లేదు. |
| 13 | రాజధాని రైతులు | అభివృద్ధిలో భాగస్వాములు | రూ.2,600 మందిపై కేసులు - 7గురు ఎస్సీ, బీసీ రైతులకు సంకెళ్లు |
| 14 | పోలవరం నిర్మాణం | 70% పూర్తి | వైసీపీ పాలనలో జరిగిన పనులు 7% మాత్రమే |

| | | | |
|---|---|---|---|
| 15 | సాగునీటి ప్రాజెక్టులు | 23 పూర్తిచేసి 32 లక్షల ఎకరాల స్థిరీకరణ- 5 ఏళ్లలో రూ.64వేల కోట్లు ఖర్చు- 2018-19 ఒక్క ఏడాదే రూ.14,358 కోట్లు ఖర్చు | కొత్త ఆయకట్టు సున్నా- 2019-20లో ఇరిగేషన్ ఖర్చు కేవలం రూ.4,941 కోట్లే. |
| 16 | వ్యవసాయ బడ్జెట్ | వ్యవసాయ అనుబంధ రంగాలకు 2018-19లో రూ.19,070 కోట్లు కేటాయించి ఆ నిధులు మొత్తం ఖర్చుపెట్టేశాం. | 2021-22లో 13940 కోట్లు కేటాయించి ఖర్చుపెట్టింది 11824 కోట్లు మాత్రమే (ఖర్చు 16 శాతం తగ్గింది).. ధరలు బాగా పెరిగిన ప్రస్తుత పరిస్థితుల్లో 2022-23 బడ్జెట్లో కేటాయించింది రూ.13640 కోట్లు మాత్రమే |
| 17 | వ్యవసాయ వృద్ధిరేటు | 11% | 8% (2019-20) |
| 18 | రైతు ఆత్మహత్యలు | 664 | 2,112 (మానవ హక్కుల వేదిక, రైతు స్వరాజ్య వేదిక నిజనిర్ధారణలో వెల్లడైంది) |
| 19 | విత్తనాల పంపిణీ | సబ్సిడీపై ఐదేళ్లలో 47.17 లక్షల క్వింటాళ్ల విత్తనాలు పంపిణీ- రూ.1217.22 కోట్లు ఖర్చు | విత్తనాల కోసం ఎదురు చూపు- 2020 రబీలో కేవలం 2.33 లక్షల క్వింటాళ్ల పంపిణీ- రూ.41.52 కోట్లు కేటాయింపు |
| 20 | పాడి పరిశ్రమ | గుజరాత్ అమూల్ కన్నా కొన్ని మనరాష్ట్ర సహకార డైరీలు రూ.5 నుంచి రూ.10 అదనంగా పాడి రైతులకు ఇస్తున్నవి- హెరిటేజ్ 15 వేల మంది రైతులు, యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తున్నవి. | వైసీపీ మేనిఫెస్టో హామీపై మాటతప్పి లీటర్ కు రూ.4 బోనస్ ఎగనామం పెట్టారు- దీనివల్ల రాష్ట్ర రైతులు రూ.700 కోట్లు నష్టపోయారు- కేసుల మాఫీకి ఉపయోగపడతారని, |

| | | | |
|---|---|---|---|
| | | | గుజరాత్ అమూల్ కు మన రాష్ట్ర డైయిరీల వేల కోట్ల ఆస్తులు ధారాదత్తం చేస్తున్నారు. అమూల్ కోసం రూ.3,157.43 కోట్ల ప్రజాధనం ధారాదత్తం |
| 21 | ప్రకృతి వ్యవసాయం (ZBNF) | చంద్రన్న పాలనలో 5.23 లక్షల మంది రైతులు సాగు | జగన్ రెడ్డి పాలనలో 0 |

## రైతన్నకు జరిగిన నష్టం

జగన్ రెడ్డి వచ్చిన తర్వాత పాత పథకాలకే కొన్నిటికి పేర్లు మార్చారు. అన్నదాతలను ఆదుకునేందుకు చంద్రన్న అమలుచేసిన అనేక పథకాలను రద్దు చేశారు. రైతు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ రద్దు చేశారు. చంద్రబాబు గారు ముఖ్యమంత్రి అయి ఉంటే.. 4, 5 విడతల రుణమాఫీ కింద ఒక్కొక్క రైతుకు రూ.40వేలు, అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.15 వేలు చొప్పున ఐదేళ్లలో 1,15,000 వచ్చి ఉండేవి. జగన్మోహన్ రెడ్డి ఇస్తున్నది కేవలం రూ.37,500 మాత్రమే. రూ.67,500 ఇస్తున్నట్లు అబద్ధం చెబుతున్నారు. పీఎం కిసాన్ పథకం కింద కేంద్రం ఇచ్చే రూ.6వేలను తమ ఖాతాలో వేసుకుంటున్నారు. ధరల పెరుగుదల, దుబారా, అవినీతి, అప్పుల వల్ల ఒక్కో రైతుపై రూ.2,00,000 భారం పడింది.

చంద్రన్న పాలనలో ఐదేళ్లలో సున్నావడ్డీకి రూ.1719.36 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఇప్పుడు ఎలాంటి లబ్ధి లేదు. రైతు రథం, ఎన్టీఆర్ జలసిరి, పంట కుంటలు, నీరు–చెట్టు వంటి పథకాలను రద్దు చేశారు. చంద్రన్న పాలనలో వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించేందుకు మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద వివిధ పంట ఉత్పత్తులు దాదాపు 9.27 లక్షల మెట్రిక్ టన్నుల సేకరించడం జరిగింది. ఇందుకు రూ.3,556 కోట్లు వెచ్చించడం జరిగింది. చంద్రన్న పాలనలో రాష్ట్రంలో 22 వ్యవసాయ మార్కెట్లలో ఈనామ్ (ఎలక్ట్రానిక్ జాతీయ వ్యవసాయ మార్కెట్) ద్వారా పంట కొనుగోళ్లు జరిగాయి. దేశంలోనే అత్యధికంగా గుంటూరు మార్కెట్ యార్డులో రూ.4,668 కోట్ల ఈ–ట్రేడింగ్ జరిగింది. జగన్ రెడ్డి వచ్చిన తర్వాత ధరల స్థిరీకరణ నిధి, ప్రకృతి విపత్తుల నిధి కింద ఎలాంటి లబ్ధి చేకూరలేదు.

## ధాన్యం కొనుగోళ్లలో భారీ కుంభకోణం

వైసీపీ అధికారంలోకి వచ్చాక వరి రైతులకు కనీస మద్దతు ధర లభించడం గగనమైపోయింది. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ కుంభకోణాల మయంగా మారింది. ఒక్క నెల్లూరు జిల్లాలోనే మూడు మొదటి పంటలు, రెండు రెండో పంటల్లో కలిపి ఇప్పటివరకు రైతులు రూ.3 వేల కోట్లు వరకు నష్టపోయారు. వైసీపీ నేతలు, దళారులు, మిల్లర్లు కలిసి రైతులను దోచుకుంటున్నారు. క్వింటాలుకు 20 కిలోల ధాన్యాన్ని అదనంగా గుంజుకుంటున్నారు. మా జిల్లాలో ధాన్యం కొలతకు సంప్రదాయ ప్రామాణికమైన పుట్టికి అర్థమే మార్చేశారు. అనేక దశాబ్దాలుగా పుట్టి అంటే 850 కిలోల ధాన్యం కాగా వైసీపీ ప్రభుత్వంలో మాత్రం వెయ్యి నుంచి 1150 కిలోలు బలవంతంగా తీసుకుంటున్నారు. మద్దతు ధర పలుకుబడి కలిగిన వైసీపీ నేతలకు మాత్రమే పరిమితమైంది. ఈ అక్రమాలను వెలుగులోకి తెచ్చిన రైతులపైనే అక్రమ కేసులు బనాయించి వేధిస్తున్నారు. ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలు జరుగుతున్నాయని నెల్లూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తుండగా తాజాగా వైసీపీ రాజ్యసభ సభ్యుడు, జగన్ రెడ్డి ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా కూడా పనిచేసిన పిల్లి సుభాష్ చంద్రబోస్ అక్రమాల గుట్టు విప్పారు.

## మెగా సీడ్ పార్క్‌కు మంగళం

తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం కర్నూలు జిల్లా తగడంచలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మెగా సీడ్ పార్క్ ప్రాజెక్టును వైసీపీ అధికారంలోకి రాగానే పక్కన పెట్టేసింది. దేశమంతా పెద్దఎత్తున అమలవుతున్న వ్యవసాయ యాంత్రీకరణ పథకాలకు కూడా ఏపీలో మంగళం పాడేశారు. వ్యవసాయ శాఖ అంటే కేవలం రైతు భరోసా మాత్రమే అనే విధంగా పరిస్థితిని తెచ్చారు.

## వ్యవసాయ మోటార్లకు మీటర్ల బిగింపుతో రైతు మెడకు ఉరితాడు

లూటీ కోసం జగన్ మరిన్ని అప్పులు చేయడానికి మోటార్లకు మీటర్లు పెట్టి రైతు మెడకు ఉరి బిగిస్తున్నారు. గ్యాస్ సబ్సిడీ ఇస్తామని ఎగనామం పెట్టిన విధంగానే రాబోయే రోజుల్లో మీటర్లకు బిల్లులు చెల్లించరు. దీనివల్ల రైతులే బిల్లులు చెల్లించాల్సిన స్థితి వస్తుంది.

## ఆక్వారంగం

ఐదు ఎకరాలకు పైబడి సాగుచేసే రొయ్యలు, చేపల చెరువులకు అందించే విద్యుత్ యూనిట్ రూ.3.85 భారం మోపి వారిని సంక్షోభంలోకి నెట్టారు. ఎనర్జీ ట్యాక్స్ సైతం రూపాయి పెంచడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీల ఆదాయం పెంపు కోసం వరి, ఆక్వా రైతులపై సెస్ భారం మోపారు. జగన్ రెడ్డి అసమర్థత కారణంగా ఆక్వారంగం తీవ్రంగా దెబ్బతింది. 217 జీవోతో మత్స్యకారుల కడుపు కొట్టాడు. చంద్రన్న పాలనలో ఆక్వా రంగం దేశంలోనే నెం.1 స్థానంలో ఉంది. రాష్ట్ర స్థూల విలువలో మత్స్యరంగం వాటా 4.3 శాతం నుంచి 7.4 శాతానికి పెంచడం జరిగింది.

## కో ఆపరేటివ్ డైయిరీల్ని గుజరాత్ అమూల్ కు ధారాదత్తం

పాడిరైతుల లీటర్ పాలకు రూ.4 బోనస్ ఇస్తామనే జగన్ రెడ్డి హామీ నెరవేర్చలేదు. కేసుల మాఫీ కోసం గుజరాత్ కు చెందిన అమూల్ ను తీసుకువచ్చి ఇక్కడి డైయిరీలను దెబ్బకొట్టారు. రాష్ట్రానికి చెందిన డైయిరీలను కాదని గుజరాత్ కు చెందిన అమూల్ సంస్థకు జగన్ రెడ్డి బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరిస్తున్నారు. అమూల్ కోసం రూ.3,157.43 కోట్లు ప్రజాధనాన్ని ధారాదత్తం చేస్తున్నారు.

## బడ్జెట్ కేటాయింపులకు విలువ లేదా

వైసీపీ మూడేళ్ల పాలనలో బడ్జెట్ కేటాయింపులకు ఖర్చుకు పొంతన లేకుండా పోయింది. కేటాయించిన మొత్తంలో కనీసం 3వ వంతు ఖర్చుపెట్టకుండా బడ్జెట్ కేటాయింపులకు విలువ లేకుండా చేయడం రాష్ట్ర చరిత్రలో ఇదే మొదటిసారి. మా ప్రభుత్వ హయాంలో 2018-19లో రూ.19070 కోట్లు కేటాయించి ఆ నిధులు మొత్తం ఖర్చుపెట్టేశాం. వైసీపీ ప్రభుత్వం వచ్చాక వ్యవసాయ అనుబంధ రంగాలకు 2021-22లో 13940 కోట్లు కేటాయించి ఖర్చుపెట్టింది 11824 కోట్లు మాత్రమే.. ధరలు బాగా పెరిగిన ప్రస్తుత పరిస్థితుల్లోనూ 2022-23 బడ్జెట్లో కేటాయించింది 13640 కోట్లు మాత్రమే.

**తీర్మానం: పంటలకు మద్దతు ధర కల్పించడంతో పాటు పంటలన్నీ ప్రభుత్వం కొనుగోలు చేయాలి. ధాన్యం బకాయిలు వెంటనే చెల్లించాలి. ఈ మూడేళ్లలో మద్దతు ధర కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి. డ్రిప్ పరికరాలు అందించాలి. ప్రకృతి విపత్తులతో నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలి. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో దేశమంతా అమలవుతున్న పథకాలను ఏపీలోనూ కొనసాగించాలి. వ్యవసాయ మోటార్లకు మీటర్ల బిగింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని మహానాడు తీర్మానిస్తోంది.**

# స్కామాంధ్రగా రాష్ట్రం – సహజ వనరుల లూటీ



జగన్‌రెడ్డి బినామీ హెటిరో పార్థసారధిరెడ్డిపై ఐటీ సోదాల్లో పట్టుబడ్డ నోట్ల కట్టలు

అయోధ్య రామిరెడ్డికి ఐటీ షాక్ -

రాంకీ గ్రూపు సోదాల్లో రూ.300 కోట్ల బ్లాక్ మనీ గుర్తింపు

By Syed Ahmed

[Updated: Friday, July 9, 2021, 17:38 [IST]



**వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన మూడేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో అవినీతి వటవృక్షంలా వేళ్యూనుకు పోయింది. ముఖ్యమంత్రి నుంచి వార్డు మెంబర్ వరకు ఎక్కడా చూసినా అడ్డగోలు దోపిడీ, అక్రమాలతో అభివృద్ధి కుంటుపడి పేదల జీవన ప్రమాణాలు దిగజారిపోయాయి. ప్రజాధనాన్ని, సహజ వనరులను దోచుకోవడమే లక్ష్యంగా జగన్ పాలన సాగిస్తున్నారు. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని లక్షకోట్లు దోచుకున్న జగన్‌రెడ్డి... అధికారం చేపట్టాక కూడా దోపిడీయే పరమావధిగా పాలన సాగిస్తున్నారు. మూడేళ్లలో జగన్ అండ్ కో రాష్ట్రంలో హెూల్ సేల్‌గా 1.62 లక్షల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారు. రాష్ట్రంలో ల్యాండ్, శ్యాండ్, వైన్, మైన్, రెడ్ శ్యాండల్‌ను విచ్చలవిడిగా దోచుకొని వేలకోట్లు పోగేసుకున్నారు. ఇవిగాక రాష్ట్రవ్యాప్తంగా ఎంపిలు, ఎమ్మెల్యేలు చేసిన రిటైల్ దోపిడీ మరో లక్షకోట్లకు పైగా ఉంది. తిరుమల వెంకన్న తలనీలాలను కూడా వదలకపోవడం రాష్ట్రంలో వైసిపి దొంగల విచ్చలవిడి దోపిడీకి నిదర్శనం.**

కోవిడ్ సంక్షోభంతో ప్రపంచ వ్యాప్తంగా పరిశ్రమలు మూతపడ్డాయి, లక్షలాదిమంది ఉపాధి కోల్పోయారు. అన్ని పరిశ్రమల షేర్లు పడిపోయాయి కానీ జగన్ రెడ్డి సొంతకంపెనీ భారతి సిమెంట్స్ కంపెనీ షేర్ వాల్యూ 40రెట్లు పెరిగింది. జగన్ సహ నిందితుడు ఆళ్ల అయోధ్యరామిరెడ్డికి చెందిన కంపెనీల్లో రూ.1200 కోట్లు, మరో సహనిందితుడు హెటిరో పార్థసారధి రెడ్డి కంపెనీలో రూ.550 కోట్ల నోట్ల కట్టలు పట్టుబడ్డాయి. రాష్ట్రంలో ప్రజల నుంచి దోచుకున్న సంపదనంతా రకరకాల మార్గాలలో అనుచరులు, బినామీ కంపెనీలకు తరలిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వరంగ కోఆపరేటివ్ డెయిరీలను నిర్వీర్యం చేసి వేలకోట్ల రూపాయల ఆస్తులను అమూల్‌కు కట్టబెట్టారు. సాంప్రదాయ వృత్తులు, చిరువ్యాపారులను పొట్టగొట్టి మాంసం, చేపల దుకాణాలను సైతం వైసిపి కార్యకర్తలకు అప్పగించారు.

## జె-బ్రాండ్స్ పేరుతో దోపిడీ

కాసులకు కక్కుర్తిపడి నాసిరకపు జే బ్రాండ్స్ మద్యంతో ప్రజల ప్రాణాలను జగన్ ప్రభుత్వం గాలిలో కలిపేస్తున్నారు. జె–బ్రాండ్స్ తో నిరుపేదల జీవితాలు దుర్భరంగా మారాయి. అమాయకుల ప్రాణాలను హరించే నాసిరకం మద్యం బ్రాండ్ల ద్వారా 25వేల కోట్లరూపాయల అవినీతికి తెరలేపారు. రూ.60 ఉన్న క్వార్టర్ బాటిల్‌ను రూ.200 చేయడంతో నిరుపేదలు ఆర్థికంగా చితికిపోయారు. నాసిరకం మద్యం కారణంగా పేదల ఆరోగ్యాలు దెబ్బతిని వైద్యం చేయించుకోలేక మృత్యువాత పడుతున్నారు. నేషనల్ క్రైమ్ బ్యూరో రికార్డ్స్ (ఎన్‌సిఆర్‌బి) ప్రకారం జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మత్తుపదార్థాల కారణంగా మృతిచెందిన వారి సంఖ్య రెట్టింపు అయింది. నాసిరకం మద్యం, మత్తుపదార్థాల వల్ల ఒక్క సంవత్సరంలోనే వేలాదిమంది మహిళల మాంగల్యాలు మంటగలిసిపోయాయి.

## ఇసుక దోపిడీ

తెదేపా హయాంలో ఉచితంగా ఇచ్చిన ఇసుక పాలసీని రద్దు చేసి సామాన్యుడిపై భారం వేసి వేల కోట్ల రూపాయల అవినీతికి జగన్ రెడ్డి అండ్ కో తెర లేపారు. సామాన్యుడు ఇల్లు కట్టుకుంటే ఇసుక దొరకని పరిస్థితి ఉందని వైసీపీ శాసనసభ్యులే బహిరంగంగా చెబుతున్నారు.

రాష్ట్రంలో ఇసుక మొత్తాన్ని జయప్రకాష్ పవర్ వెంచర్స్ పేరుతో జగన్ రెడ్డి బినామీ శేఖర్ రెడ్డికి కట్టబెట్టి రూ.10వేల కోట్లరూపాయల దోపిడీకి తెరలేపారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ట్రాక్టర్ ఇసుక 1500రూపాయలకు ఇంటికి చేరగా, ప్రస్తుతం ట్రాక్టర్ ఇంటికి చేరాలంటే 10 వేల రూపాయలు పలుకుతోంది. ఇసుక ధరల పెంచడంతోపాటు అందుబాటులో లేకుండా చేయడంతో 125 రకాల వ్యాపారాలు, వృత్తులు దెబ్బతిన్నాయి. 40లక్షలమంది పనుల్లేక రోడ్డునపడ్డారు. జగన్ రెడ్డి నిర్వాకం కారణంగా రాష్ట్రంలో నిర్మాణరంగ వృద్ధిరేటు –5.63కి పడిపోయి కార్మికులు పొట్టచేతబట్టుకొని ఇతర రాష్ట్రాలకు వలసవెళ్లాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

## మైనింగ్ దోపిడీ

శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు వేల కోట్ల రూపాయల విలువైన భూగర్భ ఖనిజాలను వైసీపీ నేతలకు దోచిపెట్టారు. జగన్ రెడ్డి సోదరుడు అనిల్ రెడ్డి, బాబాయ్ వై.వీ సుబ్బారెడ్డి విశాఖ ఏజన్సీలోని భమిడికలొద్దిలో నిబంధనలు ఉల్లంఘించి లాటరైట్ పేరుతో బాక్సైట్ తవ్వకాలు సాగిస్తూ రూ.15వేల కోట్లరూపాయల దోపిడీకి తెరతీశారు. జే ట్యాక్స్ చెల్లించని గ్రానైట్ వ్యాపారులను అక్రమ కేసులతో వేధిస్తున్నారు. మైనింగ్ కారణంగా కాలుష్యం పెరిగి మన్యంలో ఆదివాసీల జీవనం దుర్భరంగా మారింది. అక్రమ మైనింగ్ వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపడింది. గుడివాడలో అక్రమ తవ్వకాలను అడ్డుకుంటే కొడాలి నాని అనుచరులు రెవెన్యూ అధికారులపై దాడి చేశారు. సహజసిద్ధంగా ఏర్పడ్డ విశాఖలోని రుషికొండ, యారాడ కొండల్లో యథేచ్ఛగా అక్రమ తవ్వకాలు నిర్వహిస్తున్నారు. అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం కాపవరంలో ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణరెడ్డి బినామీ పేర్లతో మైత్రీ ఇన్ ఫ్రా పేరుతో 196ఎకరాల్లో విచ్చలవిడిగా కోట్లాది రూపాయల గ్రావెల్ దోపిడీ సాగించారు. ప్రపంచంలోనే అరుదుగా తిరుమల శేషాచలం అడవుల్లో లభించే ఎర్రచందనాన్ని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నేతృత్వంలో భారీఎత్తున పొరుగు రాష్ట్రాలకు తరలిస్తూ 25 వేలకోట్ల దోపిడీకి తెరలేపారు.

## డ్రగ్ మాఫియాతో యువశక్తి నిర్వీర్యం

రాష్ట్రంలో ధనదాహంతో జగన్ రెడ్డి బినామీలు సాగిస్తున్న డ్రగ్స్, గంజాయి మాఫియాలతో యువశక్తి నిర్వీర్యమవుతోంది. యువతకు ఉద్యోగాలు కల్పించలేని జగన్ వారిని మత్తుపదార్థాలకు బానిసలను చేస్తున్నారు. జగన్ రెడ్డి బినామీ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి నేతృత్వంలోని డ్రగ్ మాఫియా రూ.21వేల కోట్లరూపాయల విలువచేసే హెరాయిన్ ఆఫ్ఘనిస్తాన్ నుంచి దిగుమతి చేసుకొని దేశద్రోహానికి ఒడిగట్టారు. విశాఖ ఏజన్సీలో ముఖ్యమంత్రి జగన్ అంతరంగీకుడు, ఎ2 విజయసాయి రెడ్డి నేతృత్వంలో మాఫియా ఏర్పాటై 25వేల ఎకరాల్లో గంజాయి సాగుచేస్తూ 8వేలకోట్లరూపాయలు అక్రమసంపాదనకు తెగబడ్డారు. గత మూడేళ్లలో ఆంధ్రప్రదేశ్ లో మూడురెట్ల గంజాయి వినియోగం పెరిగినట్లు సాక్షాత్తు పార్లమెంటులో కేంద్రమంత్రి చెప్పడం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితికి అద్దంపడుతోంది. విచ్చలవిడిగా రాష్ట్రంలో గంజాయి సరఫరా చేస్తుండటంతో లక్షలాదిమంది విద్యార్థులు, యువత భవిత అంధకారంగా మారింది.

## పేదల రేషన్ బియ్యం దోపిడీ

జగన్ రెడ్డి బినామీ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి సారథ్యంలో పేదలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని సైతం విదేశాలకు ఎగుమతి చేసి 4వేలకోట్లరూపాయల అవినీతికి పాల్పడ్డారు.

## సిమెంట్ మాఫియా

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సొంత కంపెనీ భారతి సిమెంట్స్ కు లబ్ధి కలిగించడమేగాక రాష్ట్రవ్యాప్తంగా సిమెంటు కంపెనీలను సిండికేట్ గా మార్చి ధరలు పెంచేసి భారీఎత్తున అవినీతికి పాల్పడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతిఏటా ప్రజలు కోటి 20లక్షల టన్నుల సిమెంట్ వినియోగిస్తుండగా...ప్రతి బస్తాకు 50రూపాయల చొప్పున 12వేల కోట్లరూపాయల అవినీతికి తెరలేపారు.

## స్కాంల కోసమే స్కీంలు

ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకం వెనుక స్కామ్ లు దాగివున్నాయి. సెంటుపట్టా పేరుతో ఆవాసయోగ్యంగా లేని భూములను బినామీపేర్లతో కొనుగోలుచేసి పేదలకు అంటగట్టి రూ.7వేల కోట్లు లూటీ చేశారు. అంబులెన్స్ ల పేరుతో రూ.307 కోట్లు కొట్టేశారు. జగన్ రెడ్డి మద్యం, ఇసుక వంటి వాటిద్వారా హోల్ సేల్ దోపిడీకి తెరలేపితే...ఆయన సామంతరాజులైన ఎమ్మెల్యేలు క్షేత్రస్థాయిలో రిటైల్ దోపిడీకి పాల్పడుతూ రాష్ట్రంలో ప్రజల జీవనాన్ని అస్తవ్యస్థంగా మార్చేశారు. కరోనా సమయంలో రోగులకు పరీక్షలు నిర్వహించే కిట్లు, మందులు, ఆహార పంపిణీలో కూడా అవినీతికి పాల్పడ్డారు. కమిషన్ల కోసం సెకీ నుంచి మార్కెట్ ధర కంటే ఎక్కువ రేటుకు 7వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ కొనుగోలుకు ఒప్పందాలు చేసుకుని 1.25లక్షల కోట్ల మేర ప్రజలపై భారం మోపేందుకు సిద్ధమయ్యాడు.

## వైసీపీ నేతల అవినీతి

'ఆవు చేలో మేస్తే దూడలు గట్టున మేస్తాయా' అన్న చందంగా జగన్ రెడ్డి ఆకాశమే హద్దుగా అవినికి పాల్పడుతుంటే వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు ఒకరికి మించి ఒకరు పోటీపడి ప్రజాధనాన్ని దోచుకుంటున్నారు. మంత్రులు అవినీతి అనకొండల్లా మారిపోయారు. మంత్రి గుమ్మూరి జయరాం బెంజి మంత్రిగా మారారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గనుల

స్వాహా మంత్రిగా, ప్రతి పనికి ఓ రేటు పెడుతూ దోపిడీ బ్రదర్స్ గా ధర్మాన సోదరులు, అక్రమార్జనలో బొత్స సత్యనారాయణ ముందున్నారు. కొడాలి నాని ఇసుక మాఫియాగా, అవినీతి జలగలా అనిల్ కుమార్ యాదవ్, భూ దోపిడీలకు కేరాఫ్ అడ్రస్‌గా అవంతి శ్రీనివాస్, కమిషన్ల రాజాల్లా అంబటి రాంబాబు, ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డిలు ఉన్నారు. మంత్రి ఆదిమూలపు సురేష్ చిన్నపిల్లల చిక్కీల్లో 200 కోట్లు, మరోమంత్రి కారుమూరి నాగేశ్వరరావు టిడిఆర్ బాండ్ల పేరుతో 390 కోట్లు, వైవి సుబ్బారెడ్డి బినామీగా రాజమండ్రి ఎంపి మార్గాని భరత్ ఆవభూముల్లో 400 కోట్ల అవినీతికి పాల్పడ్డారు. గుడివాడను మాజీమంత్రి మంత్రి కొడాలి నాని జూదవాడగా మార్చి సంక్రాంతి సందర్భంగా క్యాసినో నిర్వహించి 500 కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారు.

**జగన్ రెడ్డి అండతో చెలరేగిన ల్యాండ్, శాండ్, వైన్, మైన్, డ్రగ్స్ మాఫియాలు**

| నెం. | జగన్ రెడ్డి మాఫియా | దోపిడీ సొమ్ము విలువ |
|---|---|---|
| 1. | ల్యాండ్ మాఫియా | 25,000 కోట్లు |
| 2. | శ్యాండ్ మాఫియా | 10,000 కోట్లు |
| 3. | మైనింగ్ మాఫియా | 25,000 కోట్లు |
| 4. | మద్యం మాఫియా | 15,000 కోట్లు |
| 5. | డ్రగ్స్ (హెరాయిన్)మాఫియా | 21,000 కోట్లు |
| 6, | గంజాయి మాఫియా | 8,000 కోట్లు |
| 7. | రేషన్ బియ్యం మాఫియా | 4,000 కోట్లు |
| 8. | ఎర్రచందనం | 25,000 కోట్లు |
| 9. | సిమెంటు మాఫియా | 12,000 కోట్లు |
| 10. | సెంటు పట్టాలో లూటీ | 7000 కోట్లు |
| 11. | అంబులెన్స్‌లు, బియ్యం వ్యాన్లు, విద్యుత్ తదితర కొనుగోళ్లలో | 10000 కోట్లు |
| | **మొత్తం** | **1,62,000 కోట్లు** |

**తీర్మానం: ప్రభుత్వ విధానాల రూపకల్పనలో ప్రజా ప్రయోజనాలను పక్కన పెట్టి వైసీపీ నేతలకు స్వప్రయోజనాలు చేకూర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును తెలుగుదేశం పార్టీ మహానాడు తీవ్రంగా ఖండిస్తోంది. టీడీపీ హయాంలో సన్‌రైజ్ ఏపీగా ఉన్న రాష్ట్రాన్ని జగన్ రెడ్డి స్కామాంధ్రప్రదేశ్‌గా మార్చి లూటీ చేయడాన్ని ఈ మహానాడు ద్వారా తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. నల్ల జీవోలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నది.**

# ప్రజాస్వామిక వ్యవస్థల విధ్వంసానికి బ్రాండ్ అంబాసిడర్ జగన్

## పత్రికా స్వేచ్ఛను హరించే బ్లాక్ జీవో 2430

## న్యాయమూర్తుల వ్యక్తిత్వ హననం

## ఎన్నికల కమీషనర్‌పై దుష్ప్రచారం




## ఐఏయస్ అధికారుల ప్రతిష్ఠ మంటగలిపిన జగన్‌రెడ్డి

ఒక్క ఛాన్స్ పేరుతో అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ఇచ్చిన హామీలపై మాట తప్పి మడమ తిప్పి మోసం చేస్తున్నారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక దోపిడి, విధ్వంసం, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ అడుగడుగునా రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ, చట్టాల్ని ధిక్కరిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థలను విధ్వంసం చేస్తున్నారు. ఎన్నో ఏళ్లు కష్టపడి రాజ్యాంగ నిర్మాతలు నిర్మించిన వ్యవస్థలను మూడేళ్లలోనే జగన్ రెడ్డి విధ్వంసం చేసి మొత్తం ప్రజాస్వామ్య వ్యవస్థను ప్రమాదంలోకి నెట్టారు. రాష్ట్రంలో ప్రస్తుతం స్టేట్ టెర్రరిజం నడుస్తోంది. ప్రజా ప్రతిఘటన పెరుగుతోంది. జైళ్లకెళ్లాడానికి సంసిద్ధత పెద్ద ఎత్తున పెరుగుతున్నది. ప్రజా తిరుగుబాటులో శ్రీలంక ప్రధాని మహేంద్ర రాజపక్సే నావికాదళం క్యాంపులో దాక్కోవాల్సి వచ్చింది. నియంతల ముగింపు హీన స్థితిలో ఉంటుందనేది చారిత్రక సత్యం.

## స్థానిక ఎన్నికల్లో అరాచకం

గతంలో ఎన్నడూ లేనివిధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో అక్రమాలు, అరాచకాలకు పాల్పడి ఎన్నికల ప్రక్రియను ప్రహసనంగా మార్చారు. అభ్యర్థుల్ని కనీసం నామినేషన్లు సైతం వేయనీయకుండా బెదిరింపులు, దౌర్జన్యాలకు పాల్పడి అధికారుల్ని అడ్డుపెట్టుకుని బలవంతపు ఏకగ్రీవాలు చేసుకున్నారు. స్థానిక ఎన్నికల్లో 6 హత్యలు, 148 కిడ్నాప్‌లు, 118 చోట్ల ఆస్తుల విధ్వంసం, 148 మందిపై హత్యాయత్నం, 322 అభ్యర్థులపై అక్రమ కేసులు పెట్టి ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీశారు.

## ఎన్నికల కమిషన్‌పై దాడి:

కరోనా సమయంలో ఎన్నికలు వాయిదా వేసి ప్రజల ప్రాణాలు కాపాడిన నాటి ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ పై కులం పేరుతో దూషిస్తూ బెదిరింపులు, వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారు. రాజ్యాంగ వ్యతిరేకంగా కమీషనర్ పదవికాలం కుదించి అర్హతలను మార్చి ఆర్డినెన్స్ తీసుకువచ్చి అర్హత లేని వ్యక్తిని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి తీసుకొచ్చి ఎన్నికల కమీషనర్‌గా నియమించే ప్రయత్నం చేసి కోర్టుల జోక్యంతో భంగపడ్డాడు.

## ఐఏయస్, ఐపీఎస్ వ్యవస్థకు కళంకం

జగన్ రెడ్డి పోలీసు వ్యవస్థను ప్రజల ధన, మాణ, ప్రాణాలను రక్షించేందుకు కాకుండా ప్రతిపక్ష పార్టీలపై కక్ష సాధింపు చర్యలకు ఉపయోగిస్తున్నారు. ప్రభుత్వ తప్పుల్ని, వైసీపీ నేతల అవినీతిని ప్రశ్నించిన ప్రతిపక్ష నేతల నుంచి సామాన్యుల వరకు అందరిపైనా తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపారు. అడిషనల్ డీజీ ఏ.బీ వెంకటేశ్వరరావుపై తప్పుడు ఆరోపణలు, దుష్ప్రచారాలతో హింసించారు. జ్యూడిషియల్ కస్టడీలో ఉన్న ఎంపీ రఘురామకృష్ణంరాజుపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి టార్చర్ పెట్టారు. జగన్ రెడ్డి చెప్పినట్టు చేసినందుకు డీజీపీనే స్వయంగా 5 సార్లు హైకోర్టుకు హాజరై బోనులో నిలబడ్డారు. బీహార్ కన్నా ఏపీలోనే అక్రమ నిబంధనలు ఎక్కువయ్యాయని 26.02.2020న సాక్షాత్తు హైకోర్టు వ్యాఖ్యానించిందంటే రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ ఎంత నిర్వీర్యం అయ్యిందో అర్థమవుతోంది. అవసరాల కోసం డీజీపీ గౌతమ్ సవాంగ్ ని వాడుకుని వదిలేశారు. కోర్టు ఎన్ని సార్లు మెట్టికాయలు వేసినా వినకుండా జగన్ రెడ్డి పాలన సాగిస్తున్నారు. కోర్టు ఆదేశాలకు వ్యతిరేకంగా సాగిస్తున్న పాలన అసలు పాలనే కాదు.

ఒత్తిడి చేసి భయపెట్టి ఐఏయస్ అధికారుల చేత అక్రమాలు చేయించారు. సి.ఎస్. సుబ్రమణ్యంని అవమానించేలా బదిలీ చేశారు. మాజీ సీనియర్ ఐఏఎస్ అధికారి పి.వి రమేష్ పై అక్రమ కేసులు పెట్టించారు. జగన్ రెడ్డి చెప్పినట్టు విని రాజ్యాంగ వ్యవతిరేక నిర్ణయాలు తీసుకున్న 8 మంది ఐఏయస్ అధికారులకు జైలు శిక్ష పడింది. గోపాల కృష్ణ ద్వివేది, గిరిజా శంకర్, రాజశేఖర్, చిన వీరభద్రుడు, జై శ్యామలరావు, శ్రీలక్ష్మీ, ఎం.ఎం. నాయక్ విజయ్ కుమార్‌ల ప్రతిష్టను దిగజార్చారు. చంద్రన్న పాలనలో దేశంలో గౌరవింపబడిన ఐఏయస్, ఐపీఎస్ అధికారులు జగన్ పాలనలో తలవంపులకు గురయ్యారు. ఉన్నత అధికారులు చట్టబద్ధంగా నడుచుకోవాలి కానీ వైసీపీ బెదిరింపులకు లొంగి తమ ప్రతిష్టత దిగజార్చుకోరాదు.

## న్యాయవ్యవస్థపై దాడి:

జగన్‌రెడ్డికి చట్టాలంటే లెక్కలేదు, న్యాయవ్యవస్థలంటే ఏమాత్రం గౌరవం లేదు. వైసీపీ ప్రభుత్వ అడ్డగోలు నిర్ణయాలను, అసంబద్ధ ఉత్తర్వులను రద్దు చేశారన్న అక్కసుతో న్యాయవ్యవస్థపై సోషల్ మీడియా వేదికగా దాడికి దిగారు. వైసీపీ నేతలు న్యాయమూర్తులపై దుర్భాషలాడారు.

### హైకోర్టు వ్యాఖ్యలు – 27.05.2020

“ఆంగ్ల మాధ్యమం, గ్రామ సచివాలయాలకు వైసీపీ రంగులు, డాక్టర్ సుధాకర్ కేసు, వలస కార్మికుల తరలింపు, సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావుపై సస్పెన్షన్ ఎత్తివేతకు సంబంధించిన వాటిపై తీర్పులు చెప్పినందుకు కొందరు హైకోర్టు, సుప్రీంకోర్టు జడ్జిలకు తప్పుడు ఉద్దేశాలను, కులాన్ని ఆపాదించారు. అవినీతి ఆరోపణలు చేశారు.

ప్రాణహాని కలిగిస్తామనేలా బెదిరించారు. అసభ్య పదజాలాన్ని ప్రయోగించారు" వాస్తవాలను వక్రీకరించడంతోపాటు విద్వేషపూరితంగా, రెచ్చగొటేలా వ్యాఖ్యానించారు. ఇదంతా చూస్తుంటే దీని వెనుక పెద్దస్థాయి కుట్ర ఉన్నట్లు అనిపిస్తోంది. వీడియో/క్లిప్పింగ్‌లు/పోస్టింగ్‌లు న్యాయస్థానం గౌరవాన్ని, జడ్జిల ప్రతిష్ఠను దెబ్బతీసేవే. ఇది కోర్టు ధిక్కరణకు పాల్పడటమే ఇది ఎంతమాత్రం వాంఛనీయం కాదు"

## మీడియాపై దాడి:

ప్రజాస్వామ్యంలో ఫోర్త్ పిల్లర్‌గా ఉన్న మీడియా స్వేచ్ఛను సైతం జగన్ రెడ్డి హరించి వేస్తున్నారు. వైసీపీ అవినీతి, అక్రమాలను ప్రశ్నించినందుకు టీవీ–5, ఏబీఎన్ ప్రసారాలు నిలిపేసి కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారు. సొంత మీడియాకు ప్రకటనల రూపంలో వందల కోట్ల ప్రజాధనాన్ని దోచిపెడుతూ మిగతా మీడియాను అణచివేస్తున్నారు. జీవో నెం.2430 తెచ్చి మీడియా గొంతునొక్కే ప్రయత్నం చేశారు. చట్టసభలకు సైతం మీడియాను అనుమతించకుండా ఆంక్షలు విధించారు. నిష్పక్షపాతంగా ప్రజా సమస్యలను బయటపెడుతున్న మీడియాపై, విలేకరులపై దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. అమరావతి రైతుల ఉద్యమాన్ని ప్రజలకు తెలియజేసేందుకు వెళ్లిన జర్నలిస్టులపై తప్పుడు కేసులు పెట్టారు.

## స్థానిక సంస్థల నిర్వీర్యం

రాజ్యాంగ వ్యతిరేకంగా వాలంటీర్ వ్యవస్థ తీసుకువచ్చి స్థానిక సంస్థల్ని నిర్వీర్యం చేశారు. పార్టీ కార్యకర్తల్ని వాలంటీర్లుగా నియమించి జీతాల రూపంలో వేల కోట్ల ప్రజాధనం దోచిపెట్టడమే కాక స్థానిక సంస్థలపై అధికారం? అప్పగించి ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతి నిధుల్ని ఉత్సవ విగ్రహాలుగా మార్చారు. మున్సిపాలిటీలు, పంచాయతీలకు ప్రభుత్వం నిధులు కేటాయించకపోగా.. ఆర్థిక సంఘం కేటాయించిన రూ.7,660కోట్ల నిధుల్ని లాక్కొని వికేంద్రీకరణపై గొడ్డలి వేటు వేశారు. ఏకగ్రీవ పంచాయతీలకు ఇవ్వాల్సిన నగదు ప్రోత్సాహకాలు ఇవ్వలేదు.

## శాసన మండలి రద్దు :

శాసనమండలిని రద్దు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నప్పటికీ సరైన కారణాలు లేకుండా రద్దు చేసే అధికారం లేదు. 5 కోట్ల ఆంధ్రుల కలల రాజధాని అమరావతిని నిర్వీర్యం చేసేందుకు ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా జగన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాలను మండలిలో మెజార్టీ సభ్యులున్న టీడీపీ అడ్డుకుంటుదన్న అక్కసుతో మండలి రద్దు చేయాలని తీర్మానించారు. ఈ అనాలోచిత నిర్ణయంతో దేశ వ్యాప్తంగా జగన్ రెడ్డి అభాసులపాయ్యారు. జగన్ రెడ్డి తీసుకున్న రాష్ట్ర ప్రయోజానాల వ్యతిరేకంగా ఉంది కాబట్టే కేంద్రం దీన్ని సమర్థించలేదు. మండలిలో టీడీపీకి మెజార్టీ ఉంటే రద్దు చేస్తానన్న జగన్ రెడ్డి ఇప్పుడు వైసీపీకి మెజార్టీ పెరగగానే తన నిర్ణయం మార్చుకుని తన వక్రబుద్ధి బయటపెట్టారు.

## బూతులు, పొగడ్తలు, అప నిందలతో కౌరవసభగా శాసనసభ

పవిత్రమైన దేవాలయం లాంటి శాసనసభను జగన్ రెడ్డి అపహాస్యం చేశారు. 151 సీట్లు గెలిచామన్న అహంకారంతో వ్యవహరిస్తూ శాసనభను తన స్వార్థానికి ఉపయోగించుకుంటూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. అనాలోచిత, అవగాహన రాహిత్యాలతో చట్టాలు చేయటం, ప్రతిపక్ష సభ్యులపై అసభ్య పదజాలం వాడటం సభ సమావేశాలను దుర్వినియోగం చేయటం దేశంలో ఒక్క ఏపీలోనే చూస్తున్నాం. ప్రజాస్వామ్యంలో అధికారం, పదవులు ఎవరికీ శాశ్వతం కాదు.

**తీర్మానం: రాజ్యాంగ హక్కుల ఉల్లంఘన, ప్రజల మాన ప్రాణాలకు రక్షణ లేకపోవడం, అసభ్య పదజాలంతో న్యాయస్థానాలను ధూషించడం వంటి పరిణామాలతో రాష్ట్రంలో ప్రజాస్వామ్య మనుగడకే ప్రమాదం ఏర్పడే పరిస్థితి నెలకొంది. ప్రజాస్వామ్య పరిరక్షణకు తెలుగుదేశం పార్టీ అహర్నిశలు కృషి చేస్తుందని మహానాడు వేదికగా తెలియజేస్తున్నాం.**





ఇసుక మాఫియా ధనదాహానికి అన్నమయ్య డ్యామ్ గల్లంతు - కొట్టుకుపోయిన గ్రామాలు - 62 నిండు ప్రాణాలు బలి

# సాగునీటి ప్రాజెక్టులు - పోలవరం

# ప్రజా రాజధాని అమరావతి పట్ల నిర్లక్ష్యం





న్యాయస్థానం టు దేవస్థానం రైతు పాదయాత్రపై జగన్‌రెడ్డి పోలీసుల దాడి

**కమీషన్ల కోసం రివర్స్ టెండరింగ్ పేరుతో జలవనరుల ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారు. మూడేళ్లుగా ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయని అసమర్థత. రాయలసీమ లిఫ్ట్ పేరుతో ప్రాంతీయ చిచ్చు పెట్టి తన వైఫల్యాల నుండి ప్రజల దృష్టి మళ్లించే విధానం వల్ల కృష్ణా-గోదావరి నదీ జలాల్లో ఏపీకి బచావత్ కమీషన్ కల్పించిన హక్కుల్ని కేంద్రానికి ధారాదత్తం చేశారు. దీని వల్ల నదుల అనుసంధానికి గండిపడి రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాజక్టుల పురోగతి పడకేసింది. రాష్ట్రంలోని ప్రాజెక్టులన్ని ప్రభుత్వ చేతగానితనంతో కేంద్రం చేతిలో పెట్టారు. గత ప్రభుత్వ హయాంలో ఉరకలెత్తిన పోలవరం పనులు నేడు ఉసూరుమంటున్నాయి.**

చంద్రన్న ప్రభుత్వం అధికారంలో ఉండి ఉంటే 2020 నాటికే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి దాని ద్వారా నధుల అనుసంధానం జరిగి ఫలాలు రాష్ట్ర వ్యాప్తంగా వచ్చి ఉండేవి. 960 మెగావాట్ల జల విద్యుత్ ప్రాజెక్టు కూడా పూర్తియ్యేది.

కాని జగన్ రెడ్డి చేతగానితనంతో ఎప్పటికి పూర్తి అవుతుందో తెలియని పరిస్థితి. బహుళార్ధక సాధక ప్రాజెక్టును బ్యారేజీగా మార్చుతున్నారు. పోలవరం ముంపు గిరిజనుల పునారావాసం, పరిహారంలో అవినీతికి పాల్పడ్డారు.

అమరావతిపై గుడ్డి ద్వేషంతో 2 లక్షల కోట్ల ప్రభుత్వ ఆస్తిని నిరర్ధకం చేశారు. అమరావతి విధ్వంసంతో. మూడు ముక్కలాటతో రాష్ట్రంలోని భూముల విలువలు పడిపోయినవి పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. నిరుద్యోగం పెరిగింది. ఆంధ్రలో ఎకరం అమ్మి తెలంగాణలో 3 ఎకరాలు కొనే స్థితి తలకిందులైంది. ఇందుకు కేసీఆర్ ప్రకటనే నిదర్శనం. పోలవరం, అమరావతిని దెబ్బతీసి ఏపీ రెండు కళ్లు పొడిచారు.

## నిలిచిపోయిన సాగు నీటి ప్రాజెక్టులు

చంద్రబాబు నాయుడు గారు జల వనరులే జాతికి జీవనాధారంలా భావించి ఐదేళ్లలో రూ.68,293.94 కోట్ల వ్యయంతో 62 ప్రాజెక్టులను చేపట్టి, ప్రాధాన్యత క్రమంగా 23 ప్రాజెక్టులను పూర్తి చేసి, 32.02 లక్షల ఎకరాలకు ఆయకట్టు స్థిరీకరణ, 7 లక్షల ఎకరాలకు నూతన ఆయకట్టు అందించాం. అంతే కాకుండా 3,348 కాస్కేడ్లు అభివృద్ధి చేసి 4,735 చెరువులకు అనుసంధానం చేశాం, 93,308 చెక్ డ్యాములు, 27,866 ఊట చెరువులు, 8.4 లక్షల పంటకుంటలు, 3 మీటర్ల నుంచి 8 మీటర్ల మేర భూగర్భజలాలు ఉండేలా చర్యలు తీసుకోవడం వలన నీరు సృద్ధిగా పారించారు. జగన్ రెడ్డి 3 ఏళ్లల్లో జల వనరుల ప్రాజెక్టులకు రూ. 8,370 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. రివర్స్ టెండరింగ్ పేరుతో కాలయాపన చేసి కాంట్రాక్టర్లను మార్చి కమీషన్లు దండుకుంటున్నారు. టీడీపీ హయాంలో దాదాపుగా 90 శాతం పూర్తి చేసిన ప్రాజెక్టుల్లో మిగిలిన 10 శాతం పూర్తి చేయడానికి జగన్ రెడ్డి ప్రభుత్వానికి చేతులు రావడం లేదు.

## కృష్ణా, గోదావరి నీటి హక్కులు కేంద్రానికి ధారాదత్తం

జగన్ రెడ్డి చేతగాని తనానికి రాష్ట్రంలోని జల వనరుల ప్రాజెక్టులన్నింటిని కేంద్ర గజిట్ ద్వారా కేంద్రం చేతికి అప్పగించారు. అక్టోబర్ 14,2021వ తేదీ నుండి 107 ప్రాజెక్టులు కేంద్రం బోర్డు చేతులోకి వెళ్లాయి. ప్రకాశం బ్యారేజ్, సుంకేశుల, పులిచింతల లాంటి ప్రాజెక్టుల మానిటరింగ్ మాత్రమే వుంది. కంట్రోల్ లేదు. ఇలా 2016లో 14 ప్రాజెక్టులనే కేంద్ర బోర్డుకు నాటి సీఎం చంద్రబాబు గారు పరిమితం చేశారు. 2021లో 107 ప్రాజెక్టులపై రాష్ట్రానికి అధికారం లేకుండా పోవడం జగన్ రెడ్డి కేసుల కోసం హక్కుల్ని తాకట్టు పెట్టడం కాదా? ఇది ప్రత్యేకించి రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల ప్రయోజనాలకు గొడ్డలిపెట్టు. ఈ వైఫల్యానికి కారణం ఏపీ సి.ఎం అసమర్ధత, కేసుల భయమే కారణం.

## నదుల అనుసంధానానికి గండి

గోదావరి నుండి అటు వంశధార ఇటు పెన్నా వరకు నదులు అనుసంధానం చేసి, కరువును పారతోలాలన్న లక్ష్యంతో గత తెలుగుదేశం ప్రభుత్వం మహా సంగమానికి శ్రీకారం చుట్టింది. చంద్రబాబు నాయుడు గారు దేశంలోనే మొట్ట మొదటి సారిగా కృష్ణా, గోదావరి నదుల అనుసంధానంతో పట్టిసీమను కట్టి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసి అపర భగీరధుడిగా చరిత్రలో నిలిచిపోయారు. పట్టిసీమ వలన ఆదా అయిన నీటితో రాయలసీమలో నీటి లభ్యత పెంచడమైంది.

## ప్రాజెక్టుల మరమ్మత్తులు పట్టని జగన్ రెడ్డి

మరమ్మత్తులకు నిధులు ఇవ్వని కారణంగాను, ఇసుక మాఫియా వలన అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకొని 62 మంది మృత్యువాత పడటానికి, వందలాది కుటుంబాలు నిరాశ్రయులవడానికి, వందల కోట్ల ఆస్తులు, పంటలు, పశుపక్షాదులు ధ్వంసం అవ్వడానికి కారణమైంది జగన్ రెడ్డే కారణమని గజేంద్రసింగ్ షకావత్ లోక్ సభలో రాష్ట్ర ప్రభుత్వ చేతగాని తనాన్ని దేశానికి తెలియజేశారు. నెల్లూరులో పెన్నానదిలో ఇసుక మాఫియా వల్ల కరకట్ట కొట్టుకుపోయి కోవూరు ప్రాంతాలలో తీవ్ర నష్టం జరిగింది. పులిచింతల ప్రాజెక్టు గేటు కొట్టుకొనిపోయి దాదాపు 42 టీఎంసీలు సముద్రం పాలు చేశారు. ఇంత వరకు దానికి శాశ్వత మరమ్మత్తులు చేసిన ధాఖలాలు లేవు. అంతే కాకుండా రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టులకు కనీస మరమ్మత్తుల కోసం నిధులు కేటాయించలేదు.

## వెలిగొండ ప్రాజెక్టుపై ప్రభుత్వం అలసత్వం

తెలుగుదేశం పాలనలో రూ. 1,414.16 కోట్లు వెలిగొండ ప్రాజెక్టు కోసం ఖర్చు చేయడమైంది. అధికారంలో ఉండి ఉంటే 2020 నాటికే పూర్తయ్యి ఉండేది. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును పూర్తిచేసి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లో 4.41 లక్షల ఎకరాలకు సాగు నీరిస్తా, రైతు ఇంట ఆనందాన్ని నింపుతా 2019లో ప్రకాశం జిల్లాలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో జగన్ రెడ్డి హామీనిచ్చి మూడేళ్లు పూర్తి అయినా ఇంత వరకు అడుగు ముందుకు పడలేదు. ముంపు రైతులకు పరిహారం ఇంత వరకు ఇవ్వలేదు. కేంద్ర జలశక్తి శాఖ జారీ చేసిన గెజిట్ లో వెలుగొండ ప్రాజెక్టుని అనుమతులు లేని ప్రాజెక్టుగా చూపించడం ప్రకాశం జిల్లా ద్రోహిగా జగన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయారు.

## 2014 - 2021 ఆగస్టు వరకు ఇరిగేషన్ ప్రాజెక్టుల వారీగా చేసిన ఖర్చు

Irrigation Expenditure 2014 - 15 to 2021-22

| S. No. | Name of the Project | 2014-15 | 2015-16 | 2016-17 | 2017-18 | 2018-19 (31.03.19) | TOTAL | 2019-20 | 2020-21 | 2021-22 (31.08.21) | TOTAL |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | B.R.R. VAMSHADHARA STATE II PHASE I & STATE II PHASE II | 16.15 | 34.57 | 463.37 | 261.54 | 158.06 | 933.7 | 77.68 | 50.07 | - | 127.75 |
| 2 | THOTAPALLI & GAJAPATHI NAGARAM | 22.47 | 84.85 | 94.72 | 50.41 | 27.79 | 280.24 | 13.8 | 25.84 | - | 39.64 |
| 3 | POLAVARAM PROJECT | 374.63 | 1781.71 | 1622.07 | 3635.35 | 2990.12 | 10403.88 | 875.28 | 1089.27 | 678.29 | 2642.84 |
| 4 | PATTISIMA | | 1262.21 | 384.59 | 4.56 | - | 1651.36 | | | | |
| 5 | PUSHOTAMA PATNAM LIFT IRRIGATION SCHEME (LIS) | - | - | 58.4 | 1210.14 | 365.84 | 1634.33 | | | | |
| 6 | CHAGALNADU LIS | - | - | 2.71 | 3.89 | 0.29 | 6.89 | | | | |
| 7 | PUSHAKARAM LIS | 38.44 | 34.25 | 29.81 | 21.91 | 15.64 | 140.04 | | | | |
| 8 | VENKATANAGARAM PUMPING SCHEME | 0.47 | 5.6 | 0.43 | 4.96 | 0.49 | 11.96 | | | | |
| 9 | THADIPUDI LIS | 10.7 | 37.52 | 12.98 | 34.04 | 26.77 | 122.01 | 9.51 | 1.93 | - | 11.44 |
| 10 | CHINTALAPUDI LIS | 27.99 | 291.99 | 124.84 | 384.01 | 1485.94 | 2314.77 | 735.58 | 312.44 | 23.89 | 1071.91 |
| 11 | UTTARANDHRA SUJALA | - | - | - | - | - | - | | | | |
| 12 | DR. K.L. RAO SAGAR PULICHINTALA | 227.77 | 74.89 | 121.1 | 14.59 | 282 | 714.84 | | | | |
| 13 | MODARAISATION OF NAGARJUNA SAGAR | 179.72 | 673.86 | 594.35 | 376.3 | 671.05 | 2495.3 | | | | |
| 14 | GUNDLAKAMMA RESERVOIR | 14.79 | 17.96 | 12.97 | 19.18 | 13.77 | 78.67 | 5.25 | 7.45 | 0.13 | 12.83 |
| 15 | PULAMSUBAIHA VELIGONDA | 229.12 | 315.49 | 250.56 | 277.59 | 341.4 | 1414.16 | 333.86 | 318.21 | - | 652.07 |
| 16 | RAMATHIRADAM BALANCING RESERVIOR | - | - | 0.04 | - | - | 0.04 | | | | |
| 17 | TELUGU GANGA | 173.58 | 173.13 | 136.77 | 17.12 | 47.7 | 548.3 | 156.7 | 303.56 | 184.6 | 644.86 |
| 18 | SOMASILA - SWARNAMUKHI LINK CANAL | | | | 37.97 | 32.64 | 70.61 | 8.91 | - | - | 8.91 |
| 19 | SIDDAPURAM LIS | | | | 8.09 | 6.7 | 14.79 | 2.95 | 0.4 | - | 3.35 |
| 20 | SOMASILA | 55.84 | 57.02 | 192.03 | 164.74 | 134.01 | 633.64 | 116.3 | 120.98 | 8.29 | 245.57 |
| 21 | SOMASILA HIGHLEVEL LIFT CANAL | - | 202.95 | - | - | - | 202.95 | | | | |
| 22 | GALERU NAGARI SUJALA SRAVANTHI | 75.28 | 542.44 | 1032.34 | 401.27 | 343.55 | 2394.88 | 25.42 | 566.32 | 168.25 | 759.99 |
| 23 | Gandi Kota LIS | | | | - | - | - | 6.13 | 4.38 | - | 10.51 |
| 24 | HANDRI NEEVA SUJALA SRAVANTHI | 478.85 | 640.03 | 1330.26 | 1314.01 | 1974.95 | 5738.1 | 229.24 | 235.07 | 40 | 504.31 |

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 25 | CHITRAVATHI BALANCING RESERVIOR RIGHT CANAL (LINGALA CANAL) | 2.77 | 40.91 | 77.51 | 48.68 | - | 198.32 | 79.4 | 275.18 | 5.12 | 359.7 |
| 26 | GANDIKOTA - CBR LIFT SYSTEM | | | | | - | | | | | |
| 27 | PULIVENDULA BRANCH CANAL | | | | | 28.45 | | | | | |
| 28 | GURU RAGHAVENDRA INCL - PULIKANUMA LIS | 15.45 | 20.32 | 19.13 | 19.08 | 18.71 | 92.7 | | | | |
| 29 | SRBC | 34.07 | 51.88 | 51 | 114.14 | 31.06 | 282.16 | 1.58 | 3.75 | - | 5.33 |
| 30 | PABR STAGE II | 35.31 | 29.64 | 24.88 | 25.85 | 295.12 | 410.8 | 26.81 | 13.47 | - | 40.28 |
| 31 | MAILAVARAM MODERNISATION | 4.35 | 4.56 | 4.62 | 4.46 | 4.29 | 22.28 | | | | |
| 32 | MUDHAVALASA STAGE I - STAGE II | 1.79 | 3.25 | 2.36 | 1.26 | 5.47 | 14.13 | 0.1 | 0.9 | 0.01 | 1.01 |
| 33 | MAHENDRATANAYA SHORE RESERVIOR | 5.67 | 4.87 | 41.83 | 26.95 | 150.33 | 229.64 | 0.52 | 19.8 | - | 20.32 |
| 34 | JHANJAVATHI RESERVIOR | 0.36 | 0.06 | 0.79 | 0.19 | 3.56 | 4.97 | 0.06 | 2.08 | - | 2.14 |
| 35 | THARAKARAMA THIRTHASAGARAM | 42.98 | 23.27 | 6.49 | 23.82 | 7.3 | 103.83 | 5.63 | 23.51 | - | 29.14 |
| 36 | PEDHAGADDA RESERVIOR | 1.1 | 0.02 | - | 1.04 | - | 2.16 | | | | |
| 37 | SORAMPALEM | 0.03 | 0.18 | 0.09 | 0.37 | 0.17 | 0.84 | | | | |
| 38 | MUSURUMALLI | 0.2 | 1.7 | 1.78 | 0.45 | 2 | 6.22 | | | | |
| 39 | BHUPATHI PALEM RESERVIOR | 0.23 | 0.65 | 6.51 | 0.23 | 0.23 | 7.85 | | | | |
| 40 | KOVADA KALVA | 0.1 | 0.1 | 0.32 | - | - | 0.52 | | | | |
| 41 | K C CANAL LIFT | - | 0.72 | - | - | 23.26 | 23.98 | | | | |
| 42 | PALERU RESERVIOR | 0.21 | 2.53 | 0.94 | 0.16 | - | 3.84 | 1.29 | 0.52 | - | 1.81 |
| 43 | YERRAM CHINAPOLI REDDY KORISAPADU LIS | - | 8.93 | 0.09 | 8.6 | 2.86 | 20.48 | - | 0.1 | - | 0.1 |
| 44 | VELIGALLU | 1.07 | - | 0.11 | - | - | 1.18 | | | | |
| 45 | SWARNAMUKHI | 0.07 | 0.01 | 0.02 | 0.02 | - | 0.12 | | | | |
| 46 | MODERNISATION OF YELERU DELTA | 7.73 | 27.59 | 16.38 | 48.62 | 14.53 | 114.85 | 8.45 | 4.46 | - | 12.91 |
| 47 | MODERNISATION OF GODAVARI DELTA | 218.84 | 165.95 | 108.92 | 186.97 | 152.76 | 820.84 | 42 | 31.5 | - | 73.5 |
| 48 | MODERNISATION OF KRISHNA DELTA | 216.43 | 309.87 | 250.5 | 318.92 | 325.05 | 1420.77 | 612.68 | 18.53 | 2.03 | 633.24 |
| 49 | MODERNISATION OF PENNA RIVER CANAL SYSTEM | 26.45 | 81.46 | 51.95 | 66.5 | 36.46 | 262.82 | 7.74 | - | - | 7.74 |
| 50 | SANGAM BARRIAGE | 1.1 | 0.58 | 19.96 | - | - | 21.64 | 26.44 | 51.82 | - | 78.26 |
| 51 | NELLORE BARRIAGE | 0.07 | 3.1 | 8.13 | - | - | 11.3 | 1.5 | 0.77 | - | 2.27 |
| 52 | MODERNISATION KANPUR CANAL SYSTEM | 6.77 | 6.81 | 1.08 | 13.2 | 13.83 | 41.69 | 2.59 | 4.11 | - | 6.7 |
| 53 | MODERNISATION OF TBP - HLC | 17.36 | 16.67 | 22.7 | 56.71 | 5.18 | 118.62 | 31.65 | 27.99 | - | 59.64 |
| 54 | MODERNISATION OF NPSC | 0.66 | - | - | - | - | 0.66 | | | | |
| 55 | MODERNISATION OF TBP - LLC | 4.19 | 3.95 | 0.72 | 0.37 | 34.93 | 44.15 | | | | |

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | FLOOD BBANKS | | | | | | | | | | |
| 56 | VAMSADARA & NAGAVALI | 200.34 | 209.13 | 422.88 | 251.6 | 151.48 | 1235.43 | 296.83 | 3.57 | - | 300.4 |
| 57 | GODAVARI | | | | | | | | | | |
| 58 | KRISHNA | | | | | | | | | | |
| 59 | KURNOOL | | | | | | | | | | |
| 60 | NANDYALA | | | | | | | | | | |
| 61 | NELLORE DISTRICT | | | | | | | | | | |
| | TOTAL | 2796 | 7244.68 | 7606.02 | 9459.87 | 10225.74 | 37332.32 | | | | |
| | OTHER HOD'S TOTAL | | | | | | | | | | |
| 1 | COMMAND AREA DEVELOPMENT AUTHORITY | 101.37 | 138.44 | 117.8 | 43.37 | 59.42 | 460.4 | | | | |
| 2 | GROUND WATER DEPARTMENT | 32.57 | 39.88 | 32.68 | 38.18 | 40.4 | 183.7 | | | | |
| 3 | MINOR IRRIGATION DEPARTMENT INCLUDING APSIDC | 623.77 | 1085.93 | 1731.25 | 1434.52 | 2792.81 | 10249.02 | | | | |
| 4 | OTHER HOD AND PROJECTS INCLUDING SALARIES AND OTHER EXPENDITURE | 5670.04 | 1036.95 | 1073.93 | 1124.34 | 1343.76 | 10249.02 | | | | |
| 5 | GRAND TOTAL | 9223.75 | 9545.87 | 10567.68 | 12100.28 | 14462.12 | 55893.71 | | | | |
| 6 | RD FUNDS SPENT | - | 2654.51 | 3265.35 | 2669.28 | 3625.19 | 12214.33 | | | | |
| 7 | FOREST DEPARTMENT EXPENDITURE TOWARDS NEERU CHETTTU | - | 44.95 | 36.72 | 44.87 | 59.36 | 185.9 | | | | |
| | GRAND TOTAL | 9223.75 | 12245.33 | 13863.75 | 14814.4 | 18146.68 | 68,293.94 | 3741.88 | 3517.98 | 1110.61 | 8370.47 |

# పోలవరం

## నిర్మాణంపై నిర్లక్ష్యం - డ్యాం ఎంత పూర్తి చేశారు?

చంద్రబాబు నాయుడు గారు 5 ఏళ్లలో దాదాపు రూ.11,537 కోట్లు ఖర్చు పెట్టి 69.54 శాతం పనులు పూర్తి చేశారు. కాని జగన్ రెడ్డి మూడేళ్లల్లో రూ.2642.84 కోట్లు (2021 నవంబర్ అసెంబ్లీ సమావేశంలో ప్రభుత్వం ఇచ్చిన లెక్కల ప్రకారం) మాత్రమే ఖర్చు చేసి 7 శాతానికి మించి పనులు చేయలేదంటే పోలవరంపై జగన్ రెడ్డి ఎంతటి నిర్లక్ష్య వైఖరిని అవలంభిస్తున్నారో అర్ధమవుతుంది.

### ధ్వంసమైన డయాఫ్రం వాల్:-

తెలుగుదేశం ప్రభుత్వం, కేంద్ర జలశక్తి, సీడబ్ల్యూసీ, పీపీఏ అనుమతితో రికార్డు స్థాయిలో నిర్మించిన డయాఫ్రం వాల్ జగన్ రెడ్డి రివర్స్ టెండరింగ్ తో ఆలస్యం చేయడం వలన 2020 గోదావరి వరదలతో ధ్వంసమైంది. పీపీఏ వద్దని చెప్పినా నిబంధనలకు విరుద్ధంగా గుత్తేదారును మార్చారు. 2020 మే నాటికి కాఫర్ డ్యాంలు పూర్తి చేయాలని పీపీఏ రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చెప్పినా పట్టించుకోకపోవడంతో 2020 వరదల్లో గోదావరి నదీగర్భం కోసుకుపోయింది. డయాఫ్రం వాల్ దెబ్బతింది. 2020 వరదల్లో డయాఫ్రం వాల్ దెబ్బతిన్న విషయాన్ని దాచిపెట్టి ప్రాజెక్టును అప్పుడు పూర్తి చేస్తాం, ఇప్పుడు పూర్తి చేస్తామంటూ ప్రగల్బాలు పలికారు. నేడు చేతులెత్తేశారు. జగన్ రెడ్డి పోలవరం కాంట్రాక్ట్ తన మనుషులకు ఇవ్వడం కోసం రివర్స్ టెండరింగ్ నాటకం ఆడటం వలన పోలవరం జలవిద్యుత్ కేంద్రాన్ని కొట్టేయాలనే దురుద్దేశ్యం వలన పోలవరం పనులు ఆలస్యమై డయాఫ్రం వాల్ కొట్టుకొని పోయిందన్నది వాస్తవం.

### కేంద్ర జలశక్తి మంత్రి షకావత్ పర్యటనలో అబద్దాలు:-

మార్చి 3, 2022న జగన్ రెడ్డి కేంద్ర మంత్రి షెకావత్ పోలవరం పర్యటనలో 3 ఏళ్ల పాలనలో చేసిన పనులు ఏమీ

లేవు కాబట్టి టీడీపీ హయాంలో చేసిన పనులను చూపించుకున్నారు. నారాలోకేశ్ గారు టీడీపీ ప్రభుత్వంలో నిర్మించిన ఇందుకూరుపేట నిర్వాసిత కాలనీలో సెప్టెంబర్ 1, 2021లో పర్యటించారు. ఆ కాలనీనే తాను నిర్మించినట్లు జగన్ రెడ్డి కేంద్రమంత్రికి అబద్దాలు చెప్పుకున్నారు.

### బహుళార్ధక సాధక ప్రాజెక్టును ఎత్తిపోతల పథకంలా మారుస్తున్న జగన్ రెడ్డి:-

ఏం ఒక మీటర్ లెవల్ తగ్గించుకుంటే మునిగేదేంది. దానికి మా భద్రాచలం టెంపుల్ కూడా ఆందోళనలో ఉందని చెబితే దానికి జగన్మోహన్ రెడ్డి సుముఖత వ్యక్తం చేశారని పక్క రాష్ట్రం ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా చెప్పినట్టే పోలవరాన్ని బ్యారేజీగా మారుస్తున్నారు. నేడు జగన్ రెడ్డి చేతగానితనంతో బహుళార్ధక సాధక ప్రాజెక్టు మరియు 13 జిల్లాల రైతాంగానికి వరప్రదాయిని పోలవరాన్ని ఎత్తిపోతల పథకంలా మార్చారు.

| అంశం | చంద్రబాబు గారి హయాం | జగన్ రెడ్డి హయాం |
|---|---|---|
| ఎత్తు | 45.72 మీటర్లు | 41.15 మీటర్లు |
| అడుగులు | 150 | 135 |

41.15 కాంటూరుకు సరిపడా భూసేకరణ, సహాయ పునరావాస కార్యక్రమాలు మార్చి నాటికి పూర్తి చేస్తామని జనవరి 2020న పోలవరం ప్రాజెక్టు అథారిటీ(పీపీఏ), కేంద్ర జలశక్తి శాఖలకు ఏపీ జల వనరులశాఖ లిఖిత పూర్వక హామీ ఇచ్చింది. కానీ ఇప్పటికీ నిర్వాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలైన పునరావాస కార్యక్రమాల్లో ముందడుగు పడలేదు. శాశ్వత గృహాలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన పూర్తి కాలేదు. ముంపు ప్రాంత ఆదివాసులకు పరిహారం పూర్తి కాలేదు. ఇచ్చిన పరిహారంలో వందల కోట్లకు పైగా అవినీతికి పాల్పడ్డారు.

### మాట తప్పడం, మడమ తిప్పడం అంటే ఇదేనేమో?

మొదటి సారిగా : 2021 ఏప్రెల్ నాటికి పూర్తి అన్నారు.

రెండో సారి : 2021 డిసెంబర్ 1 నాటికి పూర్తి అన్నారు.

మూడో సారి : 2022 ఏప్రెల్ నాటికి పూర్తి అన్నారు.

ఇప్పుడు తీరా 2022 ఏప్రెల్ లో పూర్తి కావడం కూడా కష్టతరమే అని డిసెంబర్ 6, 2021న రాజ్యసభలో ఎంపీ కనకమేడల రవీంద్ర గారు అడిగిన ప్రశ్నకు కేంద్ర జలశక్తి సహాయ మంత్రి బిశ్వేశ్వర్ టుడూ సమాధానమిచ్చారు. కాని జగన్ రెడ్డి మాత్రం 2023 నాటికి పోలవరం నిర్మాణం పూర్తి అవుతుందని అసెంబ్లీ సాక్షిగా తప్పుడు కథనాలు సృష్టించారు.

### అంచనాలు:-

టీడీపీ ప్రభుత్వం హయాంలో రూ.55,548 కోట్ల అంచనాలకు కేంద్ర సాంకేతిక కమిటీతో ఆమోదింపజేశారు. కేంద్రం ఇచ్చిన నిధులు మినహాయించి ఇక రూ.7,053 కోట్లే ఇస్తామంటున్నా 2017-18 ధరల ప్రకారం రూ.47,725.74 కోట్లకు పెట్టుబడి అనుమతి ఇవ్వాలని జగన్ రెడ్డి ఎందుకు కేంద్రాన్ని గట్టిగా ప్రశ్నించలేకపోతున్నారు? జాతీయ ప్రాజెక్టు మార్గదర్శకాల ప్రకారం ప్రాజెక్టు సాగు, తాగు నీటి విభాగానికి అయ్యే ఖర్చు మొత్తం కేంద్రమే ఇవ్వాలని జగన్ రెడ్డి ఎందుకు ఒత్తిడి తేలేకపోతున్నారు ? కేసుల భయం కాదా?

### నిర్వాసితులపై జగన్ రెడ్డి నిర్లక్ష్యం:-

నిర్వాసితులు అవుతున్న వారికి ఎకరాకు రూ.19 లక్షలు ఇస్తానని పాదయాత్రలో హామీ - తరువాత రూ.10 లక్షలు - 2006 - 07లో వైయస్ ప్రభుత్వం ఎకరానికి రూ.1.15 లక్షల పరిహారం ఇచ్చిన భూములకు మరల ఎకరానికి రూ.5

లక్షలు ఇస్తానని నిర్వాసితులకు జగన్ రెడ్డి హామీనిచ్చి నేడు మోసం చేస్తున్నారు. పరిహారం ఇవ్వకుండా ముంపు ప్రాంతాలను ఖాళీ చేసి తక్షణం కాలనీలకు తరలి వెళ్లాలని ప్రభుత్వం హెచ్చరించడం ఘోరం. ఒక వైపు నిర్వాసితులు పరిహారం కోసం ఎదురుచూస్తుంటే వైసీపీ నాయకులు మాత్రం నిర్వాసితుల ఖాతాల్లోని పరిహారం దోచుకుంటున్నారు.

## పోలవరం ఎత్తు బాధిత కుటుంబాల ప్రభావం

| ఎత్తు | కుటుంబాలు | అంచనా |
|---|---|---|
| 41.5 | 18,622 కుటుంబాలు | రూ. 3,150 కోట్లు |
| 45.72 (150) | 250 గ్రామాలు, 89వేల కుటుంబాలు | రూ. 29వేల కోట్లు |

తెలుగు దేశం ప్రభుత్వం ఖర్చు చేసిన దాదాపు 4వేల కోట్ల నిధులను కేంద్రం నుంచి రీయంబర్స్ చేసుకొని అందులో ఒక్క రూపాయి కూడా నిర్వాసితులకు ఖర్చు చేయలేదు. రూ. 550కోట్లు నిర్వాసితులకు ఇస్తున్నట్లు గతంలో ప్రగల్భాలుపలికి ఇంత వరకు నిధులు విడుదల చేయలేదు. గోకవరం ప్రాంతంలోని నిర్వాసితులు మొన్నటి వరకు పరిహారం కోసం ధర్నాలు చేశారు.

## పోలవరం భూసేకరణలో జగన్ రెడ్డి అక్రమాలు

కొండ పోరంబోకు భూములకు నకిలీ డిఫాం పట్టాలతో దొంగ లబ్ధి దారులను సృష్టించి సుమారు వందల కోట్ల పరిహారం అవినీతి చేశారు. వైసీపీ నాయకులు దళారుల్లా మారి అధికారులను వంచించి వారికి సహకరించుకునేలా చేస్తున్నారు. పోలవరం భూసేకరణలో కొన్నేళ్లుగా ఒక్క దేవీపట్నం మండలంలోనే 345 ఎకరాల వరకు ఇలా అక్రమ పట్టాల రూపేణా పరిహారం దారి మళ్లించారు. భూసేకరణలో జెన్యూనిటీ సర్టిఫికెట్ల జారీలో వైసీపీ నాయకులు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు.

## ప్రజా రాజధాని అమరావతిలో - రూ.2 లక్షల కోట్ల ప్రభుత్వ ఆస్తి నిరర్థకం చేశారు

ప్రజావేదిక విధ్వంసంతో జగన్ పాలన ప్రారంభించారు. దీంతో 139 సంస్థలు రాజధానిలో పెట్టుబడి పెట్టకుండా వెనక్కి వెళ్లాయి. మూడు రాజధానుల ఏర్పాటు, సీఆర్డీఏ రద్దు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఒకసారి నోటిఫై చేసిన తర్వాత రాజధానిని మార్చే శాసనాధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని స్పష్టం చేసింది. సీఆర్డీఏ చట్టం ప్రకారం ఒప్పందం చేసుకున్న రైతులకు ఇచ్చే ప్లాట్లకు మౌళిక వసతులు నెలలో కల్పించాలని, ఆరు నెలల్లో మాస్టర్ ప్లాన్ ప్రకారం రాజధాని నిర్మించాలని ఆదేశాలు ఇచ్చింది. న్యాయస్థానం ఆదేశాలు తప్పుబడుతూ అసెంబ్లీలో చర్చపెట్టారు. తీర్పును కూడా వక్రీకరించారు. రాజధానిలో కోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వం అభివృద్ధి పనులు చేయలేదని రైతులు కోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపి జూలై 9కి కోర్టు వాయిదా వేసింది. ఈ లోగా కోర్టులో ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేయాల్సి ఉంది. పనులు చేపట్టే ఆలోచన ప్రభుత్వానికి లేకపోవడంతో కోర్టు ధిక్కరణ శిక్ష నుండి తప్పించుకునేందుకు సాకుగా లేని ఇన్నర్ రింగ్ రోడ్ అంశాన్ని తెరపైకి తెచ్చారు. నిర్మాణంలో లేని ఇన్నర్ రింగ్ రోడ్డులో అవకతవకలు జరిగాయని చంద్రబాబు, నారాయణపై సీఐడీతో కేసులు నమోదు చేయించారు. ప్రభుత్వ ఖజానా నుండి ఖర్చు చేయకుండా రాజధాని కోసం 34వేల ఎకరాలను ఉచితంగా రైతులు ఇచ్చారు. అమరావతిపై వైసీపీ చేసిన ఆరోపణల్లో ఒక్కటి కూడా రుజువు కాలేదు. రాజధాని అవసరాలకు పోను రూ. 2 లక్షల కోట్ల విలువ చేసే 10 వేల ఎకరాల భూమి ప్రభుత్వానికి మిగిలుంది.

రాజధాని నిర్మాణం కోసం రాష్ట్ర నిధులు ఖర్చు చేయాల్సిన అవసరం లేదు. రైతుల భూముల ద్వారా వచ్చే నిధుల్లో కొంత ఉపయోగించి నిర్మించే విధంగా మాస్టర్ ప్లాన్ చేయబడింది. మిగిలిన నిధులతో 175 నియోజకవర్గాల అభివృద్ధికి

అవసరమైన నిధులు సమకూర్చుకోవచ్చు. జగన్ రెడ్డి తీసుకున్న మూడు రాజధానుల విధానంతో రూ.2 లక్షల కోట్ల ఆస్తి నిరర్థకంగా మిగిలిపోయింది. మూడు రాజధానుల పేరుతో 175 నియోజకవర్గాలకు నిధులు ఇవ్వలేని స్థితికి తీసుకొచ్చారు. మూడేళ్లుగా అభివృద్ధి స్థంబించిపోయింది. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, గెజిటెడ్, కలెక్టర్ల నివాసాలను దాదాపు 80 శాతం టీడీపీ హయాంలో పూర్తి అయ్యాయి. మిగిలన పనులు పూర్తి చేయకుండా మూడేళ్లుగా పక్కనబెట్టి, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు. ప్రాంతాల మధ్య, కులాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలు ఇంకా మానుకోలేదు.

**తీర్మానం:- జగన్ రెడ్డి కమీషన్ల కోసం రివర్స్ టెండరింగ్ కు పాల్పడి జలవనరులు, పోలవరం సహా ప్రాజెక్టులన్నింటిని నిర్వీర్యం చేస్తున్నారు. అలాగే ప్రజారాజధాని పూర్తి చేయడం ద్వారా సంపద సృష్టించి 13 జిల్లాల అభివృద్ధికి నిధులు సమకూర్చడం, యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించేందుకు తెలుగుదేశం కృషిచేస్తుందని ఈ మహానాడు వేదిక ద్వారా తీర్మానం చేస్తున్నది.**

# కేసుల నుంచి బయటపడటానికి విభజన హక్కులు తాకట్టు




కడప స్టీల్‌ప్లాంట్ పునాదిరాయికే పరిమితం – విభజన చట్టం హక్కు తాకట్టు

**జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం అమలు ప్రశ్నార్థకంగా మారింది. అప్పటి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ఒత్తిడి తేవాల్సిన బాధ్యత జగన్‌పై ఉంది. కేసుల నుంచి బయటపడటానికి ప్రత్యేక హెూదా, విభజన హక్కులను తాకట్టుపెట్టారు. విభజన హామీల అమలుపై మూడేళ్లుగా సాధించిన ప్రగతి శూన్యం. ప్రత్యేక హెూదాపై ఎన్నికలకు ముందు ప్రజలను, యువతను నమ్మించి మోసం చేసి ఓట్లు పొందిన జగన్ రెడ్డి నేడు వారిని దారుణంగా వంచించారు.**

## ప్రత్యేక హెూదాపై పదే పదే అదే మోసం!

- 25 మందికి 25 ఎంపీలను ఇవ్వండి. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హెూదా తీసుకువస్తాః 01-05-2018న ప్రజాసంకల్ప యాత్రలో జగన్‌వ్యాఖ్య
- అధికారంలోకి వచ్చిన తర్వాత వెంటనే ఢిల్లీకి వెళ్లి మాట మార్చారు. ప్రత్యేక హెూదాపై తాను ఏమీ చేయలేనని చెప్పాడు. ( 26- 05-2019)

ప్రత్యేక హెూదా వస్తే.. ఒంగోలు లాంటి పట్టణం కూడా హైదరాబాద్ లా మారిపోతుందని ఎన్నికల ముందు ఊరూరా తిరిగి జగన్ రెడ్డి ప్రచారం చేశారు. అధికారంలోకి వచ్చాక మాట తప్పారు. 25 మంది ఎంపీలను ఇస్తే.. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హెూదా సాధిస్తామని ఊరూరా తిరిగి ప్రచారం చేసిన జగన్మోహన్ రెడ్డి.. నేడు 28 మంది ఎంపీలు ఉన్నా ఏం చేశారు?

## విభజన హామీల అమలులో వైఫల్యం

మూడేళ్లుగా జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదు. కేంద్ర బడ్జెట్ లో ఏపీ పేరు ప్రస్తావించకపోయినా జగన్ రెడ్డి ఏనాడూ కేంద్రానికి విజ్ఞప్తి చేసిన సందర్భాలు లేవు. రాష్ట్రానికి మొండిచేయి చూపినా పల్లెత్తు మాట అనలేదు. విభజన చట్టం మరో 2 ఏళ్లలో ముగిసిపోతుంది. అయినా హామీలు ఇంతవరకు అమలుచేయలేదు. వైకాపాకు లోక్ సభ, రాజ్యసభలో కలిపి 30 మంది ఎంపీలున్నా.. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటంలో విఫలమయ్యారు. రెవెన్యూలోటు భర్తీ లేదు, వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర 7 జిల్లాలకు నిధుల సాధనలో విఫలమయ్యారు. కడప స్టీల్ ఫ్యాక్టరీ, విశాఖ రైల్వే జోన్ పరిస్థితి అలానే ఉంది. పోలవరం తుది అంచనాలు ఆమోదం పొందలేదు. విద్యాసంస్థలకు నిధులు లేవు. కాకినాడలో పెట్రోల్ కాంప్లెక్స్, దుగ్గరాజపట్నం పోర్ట్, చిత్తూరులో మన్నవరం ప్రాజెక్టు పట్ల నిర్లక్ష్యం వహించారు. విశాఖ–చెన్నై, చెన్నై–బెంగళూరు కారిడార్ల అభివృద్ధి నిలిచిపోయింది. ప్రజా రాజధాని అమరావతి నిర్మాణానికి నిధుల సాధనలో విఫలమయ్యారు. విశాఖ, విజయవాడ మెట్రో, రాజధానికి ర్యాపిడ్–రోడ్ అండ్ రైల్ కనెక్టివిటీ, సాధించడంలో నిర్లక్ష్యం వహించారు. మన ఆస్తులకు సంబంధించిన నిధులు తెలంగాణ నుంచి రాబట్టడంలో విఫలమయ్యారు. తెలంగాణ, ఏపీ మధ్య ఉన్న రూ. 1,97,280 కోట్ల విలువైన 9,10 షెడ్యూల్ సంస్థల ఆస్తులు, అప్పులు విభజన పెండింగ్ లో ఉంది. తెలంగాణ నుంచి ఏపీకి రావాల్సిన 6,112 కోట్ల విద్యుత్ బకాయిల విషయంలో మౌనంగా ఉన్నారు. విద్యుత్ ఉద్యోగుల అంశం పరిష్కారం కాలేదు. పోలవరాన్ని నాశనం చేశారు. 3 రాజధానులతో రాష్ట్రాన్ని నాశనం చేశారు. అమరావతి అభివృద్ధి కూడా ఆగిపోయింది.

రాష్ట్రానికి నిధులు రాకపోవడానికి జగన్ రెడ్డే కారణం. ఎలాంటి ప్రయత్నం చేయలేదు. కేసుల నుంచి బయటపడటానికి రాష్ట్ర హక్కులు తాకట్టుపెట్టారు.

**తీర్మానం– ప్రత్యేకహోదా, విభజన చట్టం అమలుకు టీడీపీ పోరాటం చేస్తూనే ఉంటుంది. హోదాపై కేంద్రాన్ని నిలదీయకుండా కేసుల కోసం సాగిలపడి రాష్ట్ర ప్రయోజనాలను జగన్ రెడ్డి తాకట్టుపెట్టడాన్ని మహానాడు ఖండిస్తోంది.**

# జే-ట్యాక్స్‌తో పరిశ్రమలు పరార్
# పెరుగుతున్న నిరుద్యోగం- జాబ్‌లెస్ కేలండర్




వైజాగ్ నుంచి వెళ్లిపోయిన హెచ్‌యస్‌బీసీ




రామాయపట్నం నుంచి తరలిపోయిన
ఏషియన్ పేపర్ మిల్స్

---

**విభజిత రాష్ట్రంలో కనీసం గూడుకూడా లేని రాష్ట్రానికి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఆశాకిరణంలా కన్పించడంతో 2014లో అధికారం కట్టబెట్టారు. రాష్ట్రప్రజల ఆశలు, ఆకాంక్షల మేరకు సుస్థిర పాలన దిశగా నడిపించడం ఒకవైపు... అభివృద్ధి, సంక్షేమాలను జోడెడ్లబండిలా ముందుకు నడిపించడం మరోవైపు వంటి సవాళ్లను స్వీకరించి అవిశ్రాంతంగా శ్రమించి ఆంధ్రప్రదేశ్‌ని ప్రగతిపథంలో పయనింపజేశారు చంద్రబాబునాయుడు. మూడు పారిశ్రామిక సదస్సులను నిర్వహించి 15.43లక్షల కోట్ల పెట్టుబడులు, 33లక్షల ఉద్యోగాలు కల్పించేవిధంగా ఒప్పందాలు చేసుకోవడం జరిగింది. అయిదేళ్లపాటు నిరంతరం శ్రమించి రాష్ట్రాన్ని అభివృద్ధి చెందిన రాష్ట్రాల సరసన చేర్చితే... రాష్ట్రప్రజానీకం ఒక్క చాన్స్ మోజులో పడి అవినీతి చక్రవర్తి జగన్ రెడ్డికి అధికారాన్ని అప్పగించారు.**

వైసిపి ప్రభుత్వం సాగిస్తున్న విధ్వంసపాలన కారణంగా ఆంధ్రప్రదేశ్ ఇమేజ్ దెబ్బతింది. జాతీయ, అంతర్జాతీయస్థాయిలో అభివృద్ధికి అద్దంపట్టే ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, డెవలప్ మెంట్ ఇండికేటర్లను పట్టించుకోకుండా దోచుకోవడం, రాజకీయ ప్రత్యర్థులపై కక్షసాధించడమే పనిగా పాలన సాగిస్తున్నారు. దౌర్జన్యకర విధానాల కారణంగా ఉత్పాదక, నిర్మాణ సేవారంగాలు దారుణంగా దెబ్బతిని ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో యువత లక్షలాది ఉద్యోగావకాశాలు కోల్పోయి తీవ్రంగా నష్టపోయారు. తెలుగుదేశం ప్రభుత్వం అయిదేళ్ల హయాంలో ప్రైవేటురంగంలో 39,450 పరిశ్రమల ఏర్పాటుద్వారా

5.13లక్షల ఉద్యోగాలు యువతకు లభించినట్లు శాసనమండలి సాక్షిగా ప్రస్తుత ప్రభుత్వం రాతపూర్వకంగా సమాధానమిచ్చింది. జగన్ రెడ్డి నిర్వాకం కారణంగా కొత్త పరిశ్రమలు రాకపోగా ఉన్న పరిశ్రమలు రాష్ట్రం నుంచి తరలిపోయాయి. గత మూడేళ్లలో 10లక్షల కోట్లరూపాయల విలువైన పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. ఫలితంగా పెద్దసంఖ్యలో స్కిల్డ్, నాన్ స్కిల్డ్ ఉద్యోగులు రోడ్డునపడ్డారు. కొత్త పరిశ్రమలు తేవడం చేతగాని జగన్... తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో తెచ్చిన ప్రాజెక్ట్ లకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసుకుంటున్నారు. కర్నూలు జిల్లాలో గ్రీన్ కో సోలార్ పవర్ ప్రాజెక్ట్‌ను సిగ్గులేకుండా తాను తెచ్చినట్లుగా శిలాఫలకాలు వేసుకొని ఇటీవల మరోమారు శంకుస్థాపన చేసి తన ఖాతాలో వేసుకున్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు ఎయిర్ పోర్టును చంద్రబాబునాయుడు ప్రారంభిస్తే జగన్ మళ్లీ అదే ఎయిర్ పోర్టుకు కొత్తగా ప్రారంభోత్సవం చేశారు.

టిడిపి హయాంలో తీసుకున్న ప్రణాళికాబద్ధమైన చర్యల కారణంగా 2018-19లో పారిశ్రామికాభివృద్ధి రేటు 10.24కు చేరగా, వైసిపి ప్రభుత్వ అసమర్థ చర్యల కారణంగా 2020-21లో రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి రేటు మైనస్ (-) 3.26కి పడిపోయింది.

## 2020-21లో వివిధరంగాల్లో కుంటుపడిన వృద్ధి రేటు

| | | |
|---|---|---|
| 1. | పారిశ్రామికాభివృద్ధి రేటు | (-)3.26 |
| 2. | ఉత్పాదక రంగ వృద్ధిరేటు | (-)6.76 |
| 3. | సేవలరంగ వృద్ధిరేటు | (-)6.71 |
| 4. | నిర్మాణరంగ వృద్ధి రేటు | (-)5.63 |
| 5. | రాష్ట్రాభివృద్ధి రేటు | (-)2.58 |

## ఎ. పారిపోతున్న పరిశ్రమలు

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమరావతిపై చేసిన విషప్రచారం, మూడు ముక్కల రాజధానుల ప్రతిపాదన కారణంగా పెట్టుబడులు గణనీయంగా పడిపోయాయి. అమరావతిని రాజధానిగా కొనసాగించినట్లయితే ఎవరి సహకారం లేకపోయినా లక్షకోట్లరూపాయలతో స్వయం సమృద్ధి సాధించేది. ప్రభుత్వ అసంబద్ధమైన విధానాల కారణంగా అమరావతిలో నెలకొల్పాలని భావించిన రెండులక్షల కోట్లరూపాయల విలువైన 139 పరిశ్రమలు, ప్రఖ్యాత వ్యాపార, విద్యాసంస్థలు పొరుగు రాష్ట్రాలకు తరలిపోవడంతో 60వేల ఉద్యోగాలు కోల్పోవాల్సివచ్చింది. ఉత్తరాంధ్రకే గాక యావత్ రాష్ట్రానికి మణిహారంగా ఉండి 20వేలమందికి ప్రత్యక్షంగా, విశాఖ జనాభాలో దాదాపు 5వ వంతు ప్రజలకు ఉపాధి కల్పిస్తున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ను కేంద్రంతో కుమ్మక్కయి ప్రైవేటు పరం చేయాలని కుట్రపన్నారు. దీనిద్వారా సుమారు 5లక్షల కోట్ల రూపాయల విలువైన రాష్ట్రప్రజల సంపద ప్రైవేటు కంపెనీకి ధారాదత్తం చేసే ప్రయత్నం జరుగుతోంది. అభివృద్ధి కంటే రాజకీయ, వ్యాపార ప్రత్యర్థులపై కక్షసాధింపు చర్యలకే మొగ్గుచూపిన జగన్ రెడ్డి నిర్వాకం కారణంగా గత రెండేళ్లలో రూ.10లక్షల కోట్ల విలువైన పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు తరలిపోయాయి.

## గత మూడేళ్లలో రాష్ట్రం నుంచి తరలిపోయిన ప్రధాన పరిశ్రమలు:

| వ. సం. | తరలిపోయిన పరిశ్రమలు | పెట్టుబడులు |
|---|---|---|
| 1) | అమర్ రాజా లిథియమ్ బ్యాటరీస్ | రూ. 5వేల కోట్లు |
| 2) | కియా అనుబంధ పరిశ్రమలు (17) | రూ. 5వేల కోట్లు |
| 3) | ఆసియన్ పల్ప్ అండ్ పేపర్ మిల్ | రూ. 24వేలకోట్లు |
| 4) | అదానీ డాటా సెంటర్ | రూ. 70వేలకోట్లు |
| 5) | రిలయన్స్ ఎలక్ట్రానిన్స్ పరిశ్రమ | రూ. 15వేలకోట్లు |
| 6) | లులూ గ్రూప్ | రూ. 2వేల కోట్లు |
| 7) | ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, మెడ్ టెక్ జోన్ | |
| 8) | బిఆర్ షెట్టి సంస్థలు | రూ. 12వేలకోట్లు |
| 9) | ట్రైటాన్ ఎలక్ట్రిక్ వెహికల్స్ యూనిట్ | రూ. 2,100కోట్లు |
| 10) | సింగపూర్ స్టార్టప్ సంస్థలు | రూ. 50వేలకోట్లు |
| 11) | హెచ్ సిఎల్, ఐబిఎం, ఫిన్ టెక్, హెచ్ఎస్ బిసి | |
| 12) | విశాఖ రుషికొండ ఐటి సెజ్ లో 14కంపెనీలు, గన్నవరం మేధా టవర్స్ లో ఐటి కంపెనీలు | |

### బి) పెట్టుబడులు - కంపెనీలు

ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధికి చిరునామాగా మార్చేందుకు చంద్రబాబునాయుడు కాలికి బలపం కట్టుకొని అంతర్జాతీయస్థాయి పేరెన్నిగల కంపెనీల చుట్టూ తిరిగి, అభివృద్ధి ప్రణాళికలు వివరించి రాష్ట్రంలో పెట్టుబడుల వరద పారించారు. ఐదేళ్లలో 3 పారిశ్రామిక సదస్సులు నిర్వహించి 15.43 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు, 33లక్షల ఉద్యోగాలకు కల్పించేలా ఒప్పందాలు చేసుకుని రాష్ట్రానికి ప్రగతిబాటలో పయనింపజేశారు. చంద్రబాబునాయుడు అవిశ్రాంత కృషి కారణంగా అంతర్జాతీయంగా పేరొందిన కియా మోటార్స్, అశోక్ లేలాండ్, ఇసుజి మోటార్స్, హీరో మోటోకార్ప్, అపోలో టైర్స్, ఫాక్స్ కాన్, సెల్ కాన్, కార్బన్, డిక్సన్, టిసిఎల్, ఫ్లెక్స్ ట్రానిక్స్, ఓల్టాస్, పెప్సికో, క్యాడ్ బరీస్, కెల్లాగ్ ఇండియా, అమర్ రాజా బ్యాటరీస్, కోల్గేట్ పామోలివ్, హంటర్ డగ్లాస్, యునికెమ్, లాంకో, జాకీ లోదుస్తుల పరిశ్రమ వంటివి రాష్ట్రానికి రప్పించడంతో లక్షలాదిమందికి ఉద్యోగావకాశాలు లభించాయి.

**టిడిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి వచ్చిన ఎఫ్ డిఐ ల వివరాలు: (రూ.కోట్లలో).**

| సంవత్సరం | ఎఫ్‌డిఐ లు రూ.కోట్లలో |
|---|---|
| 2014-15 | 8,326 |
| 2015-16 | 10,315 |
| 2016-17 | 14,767 |
| 2017-18 | 8,037 (6వస్థానం) |
| 2018-19 | 23,882 (4వస్థానం) |
| టిడిపి హయాంలో వచ్చిన ఎఫ్ డిఐ ల మొత్తం | 65,327 కోట్లు |

గత మూడేళ్లలో జగన్ రెడ్డి విధ్వంసవిధానాల వల్ల నామమాత్రపు ఎఫ్ డిఐలు మాత్రమే వచ్చాయి.

## జగన్ రెడ్డి జాబ్‌లెస్ కేలండర్

అధికారంలోకి రాగానే మొట్టమొదట ప్రభుత్వ ఉద్యోగాల్లో ఖాళీగా వున్న 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి మాటతప్పి మడమతిప్పారు. ప్రతి ఏడాది జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని చెప్పి జాబ్‌లెస్ కేలండర్ విడుదల చేసి యువతను మోసం చేశారు. బ్యూరో ఆఫ్ పోలీసు రిసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ (బిపిఆర్‌డి) గణాంకాల ప్రకారం 2020 జనవరి 1నాటికి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోలీసు ఉద్యోగాల సంఖ్య 14,341 కాగా, కేవలం 450 పోస్టులకు మాత్రమే ముఖ్యమంత్రి జాబ్ క్యాలెండర్ ప్రకటించి లక్షలాదిమంది నిరుద్యోగ యువతను మోసగించారు. మూడేళ్లయినా డీఎస్సీ జరపలేదు. తెలుగుదేశం రెండు డీఎస్సీలు జరిపి 17,591 ఉద్యోగాలు ఇచ్చింది. వైసిపి ప్రభుత్వ మోసపూరిత విధానాల కారణంగా గత రెండేళ్లలో 300మంది నిరుద్యోగ యువకులు నిరాశ, నిస్పృహలకు గురై ఆత్మహత్య చేసుకున్నారు. గత మూడేళ్ల వైసిపి పాలనలో అసంఘటిత రంగంలో సుమారు కోటిమందికి పైగా ఉపాధి కోల్పోయి రోడ్డునపడ్డారు.

## చంద్రన్న జాబ్ కేలండర్

1. **చంద్రన్న పాలనలో 10 లక్షలకు పైగా ఉద్యోగాలు కల్పించారు - 6 లక్షల మందికి నిరుద్యోగభృతి ఇచ్చారు - 2014 నాటికి ఐటీలో 5 వేల ఉద్యోగులుండగా, దాన్ని 2019 నాటికి 35 వేలకు లోకేష్ పెంచారు.**

   ఎ) **డీయస్సీ ద్వారా (2 సార్లు) ఉపాధ్యాయ నియామకాలు........................... 17,591**

   బి) **ఏపీపీయస్సీ ద్వారా ఉన్నత ఉద్యోగాలు ............................................ 4,009**

   సి) **పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా ................................................ 6,748**

   డి) **ఏఈఓ అగ్రికల్చర్ ........................................................................ 6,354**

   ఈ) **అంగన్‌వాడి రంగంలో ............................................................... 8,847**

ఎఫ్) ఇతర ప్రభుత్వోద్యోగాలు (యూనివర్సిటీలు వగైరా)................................ 2,000

జి) స్కిల్ డెవలప్‌మెంట్ & ఐటీ ద్వారా ............................................ 1,25,000

హెచ్) బీసీ, ఎస్సీ, మైనారిటీ, కాపు, బ్రాహ్మణ కార్పొరేషన్ల ద్వారా
స్వయం ఉపాధి ............................................................ 2,00,000

ఐ) 5 లక్షల కోట్లు పెట్టుబడులు ఆకర్షించి 13 జిల్లాలలో
పరిశ్రమలు స్థాపించి కల్పించిన ఉద్యోగ, ఉపాధి ............................... 5,13,000

**తీర్మానం:-** మూడేళ్ల జగన్ విధ్వంస పాలనలో పారిశ్రామిక రంగం పూర్తిగా ధ్వంసమైంది. కొత్త పరిశ్రమలు రాకపోగా.. ఉన్న పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు తరలిపోతున్నాయి. లక్షలాది మంది యువతకు ఉపాధి, ఉద్యోగాల్లేక తీవ్ర నిరాశ, నిస్పృహలతో ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొంది. జె-ట్యాక్స్ కోసం జగన్ రెడ్డి కక్షసాధింపు, విధ్వంసకర విధానాలను తెలుగుదేశం పార్టీ మహానాడు తీవ్రంగా ఖండిస్తోంది. జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఖాళీలు భర్తీ చేయాలి. డీయస్సీ నిర్వహించి ఉపాధ్యాయ నియామకాలు చేయాలని మహానాడు డిమాండ్ చేస్తున్నది.

# క్రైమ్ క్యాపిటల్ గా ఏపీ

## (ఆడబిడ్డలకు రక్షణ కరువు - రాష్ట్రంలో విచ్చలవిడిగా గంజాయి- డ్రగ్స్- ప్రతిపక్షాలపై కక్షసాధింపు చర్యలు)







**రాష్ట్రంలో మూడేళ్లుగా శాంతి భద్రతలకు తీవ్ర విఘాతం కలుగుతోంది. పట్టపగలే నడిరోడ్డు మీద మహిళలను నరికి చంపడం, నిత్యం రద్దీగా ఉండే ప్రభుత్వాసుపత్రులు, రైల్వే స్టేషన్లలో అత్యాచార ఘటనలు శాంతిభద్రతల నిర్వహణలో ప్రభుత్వ వైఫల్యాన్ని కళ్లకు కడుతున్నాయి. ప్రజలకు రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులను హరించేస్తూ వేధిస్తున్నారు. రాష్ట్రంలో ఎటు చూసినా అత్యాచారాలు, హత్యలు, విధ్వంసాలతో ప్రజలు ఇంటి నుంచి బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. ఒక ఆర్థిక నేరస్తుడు, ఫ్యాక్షనిస్ట్ పరిపాలనలో రాష్ట్రం ఎలా ఉంటుందో ఏపీ ఉదాహరణ. మ్యాన్ ఆఫ్ డిస్ట్రక్షన్ గా జగన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయారు.**

నేషనల్ క్రైమ్ బ్యూరో రిపోర్ట్ ప్రకారం దేశ వ్యాప్తంగా మహిళలపై జరిగే నేరాల్లో 3 వ వంతు ఏపీలోనే జరుగుతున్నాయి. మహిళలపై జరుగుతున్న దాడుల్లో మొదటి స్థానం, మానవ అక్రమ రవాణాలో 2 వ స్థానం, ఎస్సీలపై జరుగుతున్న దాడుల్లో 5 వస్థానం, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల్లో 2 వ స్థానంలో రాష్ట్రం ఉంది. అంబేద్కర్ రాజ్యాంగంపై దాడి చేస్తూ రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారు. ఐపీసీని కాలరాసి వైసీపీ సెక్షన్ల క్రింద అక్రమ కేసులు పెడుతున్నారు.

## 1. జగన్ రెడ్డి పాలనలో ఊరికో ఉన్మాది

జగన్ రెడ్డి పాలనలో గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడితనంతో ఊరికొకడు ఉన్మాది తయారై ఉన్మాద చర్యలకు పాల్పడుతున్నారు. ఆడబిడ్డకు కష్టమొస్తే గన్ను కంటే ముందు వస్తాడన్న జగన్ కీచకులకు మంత్రి పదవులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పదవులు కట్టబెట్టారు. రాష్ట్రంలో మహిళలు స్వేచ్ఛగా తిరిగే పరిస్థితులు లేవు. ఇళ్లలోకి చొరబడి మహిళలను ఎత్తుకెళ్లి అత్యాచారాలు చేస్తున్నా ప్రభుత్వంలో చలనం లేదు. గడిచిన మూడేళ్లలో మహిళలపై 1500కి పైగా జరిగిన అత్యాచార, లైంగిక వేధింపుల ఘటనలు వైసీపీ అసమర్థ పాలనకు అద్దం పడుతున్నాయి. టీడీపీ పాలనలో ఆడబిడ్డల వైపు చూడాలంటేనే భయపడేలా చేశారు. గుంటూరు జిల్లా దాచేపల్లిలో బాలికపై అత్యాచారం జరిగితే ప్రభుత్వం శిక్షిస్తుందనే భయంతో నిందితుడు చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

### రోజుకో "దిశ" ఘోరం

లేని దిశా చట్టం ఉన్నట్టు ప్రచారం చేస్తున్నారు. దిశా బిల్లులో మార్పులు చేయమని కేంద్రం ఎన్నిసార్లు తిరిగి పంపినా రాష్ట్ర ప్రభుత్వం నుంచి సరైన స్పందన లేదు. దిశా పోలీస్ స్టేషన్ల వల్ల ఏ ఒక్క బాధితురాలికి న్యాయం జరగలేదు. దిశా యాప్‌తో ఆడబిడ్డలపై అఘాయిత్యాలకు అడ్డుకట్ట పడిందిలేదు. విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో యువతిపై అత్యాచారం, రేపల్లె రైల్వే స్టేషన్ లో భర్త , పిల్లల ఎదుటే వివాహితపై అత్యాచారం, గుంటూరు జిల్లా తుమ్మపూడిలో ఇంట్లోకి చొరబడి మహిళలపై గ్యాంగ్ రేప్,నర్సీపట్నంలో ఆరేళ్ల చిన్నారిపై అత్యాచారం, గుంటూరులో బాలికపై 80కిపైగా అత్యాచారం చేసి వ్యభిచారగృహానికి అమ్మేయడం, ముఖ్యమంత్రి సొంత జిల్లా కడపలో చిన్నారి గ్యాంగ్ రేప్ వంటి ఘటనలు నిత్య కృత్యమైనా వైసీపీ ప్రభుత్వంలో చలనం లేదు. స్వయంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలే కొన్ని కేసుల్లో ప్రధాన నిందితులుగా ఉన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ ,మే నెలల్లో 140 వరకూ అత్యాచారాల ఘటనలు వెలుగు చూడగా వాటిలో సగానికి పైగా చిన్నారులపైన జరిగిన అఘాయిత్యాలున్నాయి.

### నేరాల్లో ఏపీ నెంబర్ వన్

అభివృద్ధిలో రాష్ట్రాన్ని చిట్టచివర నిలిపిన జగన్ రెడ్డి నేరాలు ఘోరాల్లో ఏపీని అగ్రస్థానంలో నిలబెట్టారు. పోలీసు లెక్కల ప్రకారమే ఇప్పటివరకూ రాష్ట్రంలో 2 లక్షల 12 వేలమంది లైంగిక నేరస్థులను జియో ట్యాగింగ్ చేశారంటే లెక్కకురాని ఉన్మాదులు ఇంకెతమంది ఉన్నారో అర్ధమవుతుంది. ఏపీ పోలీస్ క్రైమ్ రిపోర్ట్ ప్రకారం 2020తో పోలిస్తే 2021తో మహిళలపై నేరాల శాతం 25%కి పెరిగింది. మహిళా భద్రతకు నిర్భయ నిధి కింద కేంద్రం ఆంధ్రప్రదేశ్ కు రూ. 112 కోట్లు కేటాయించగా వైసీపీ ప్రభుత్వం కేవలం రూ. 38 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. 2021లో రాష్ట్రంలో అత్యాచారం, వేధింపులు, పోక్సో కేసుల సంఖ్య బాగా పెరిగింది. 2020లో బాలికలపై అత్యాచారాలకు సంబంధించి 1,802 కేసులు నమోదు కాగా 2021లో 2,097 కేసులు రావడం ఆందోళన కలిగిస్తోంది. అత్యాచారానికి గురైన బాధితులకు అండగా నిలవాల్సిన ఏపీ మహిళా కమిషన్ ...వైసీపీ జేబుసంస్థగా పనిచేస్తోంది.

రాష్ట్రంలో జరుగుతున్న పరిమాణాలన్నింటికీ జగన్ రెడ్డి అమ్ముతున్న జే(బ్రాండ్స్, వైసీపీ నేతల గంజాయి, నాటుసారా, డ్రగ్స్ మాఫియానే మూల కారణం. అత్యాచార ఘటనల్లో అధిక శాతం దుండగులు మద్యం, గంజాయి మత్తులోనే మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడ్డవని దర్యాప్తు సంస్థలు కూడా నిర్ధారించాయి

## 2. ప్రజల ఆస్తులపై దాడి:-

- **ప్రజావేదిక కూల్చివేత–** ప్రజావేదిక ధ్వంసంతో పాలన ప్రారంభించి విధ్వంసకుడిగా జగన్ రెడ్డి తన నిజ స్వభావాన్ని తొలి అడుగులోనే చూపించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ప్రజావేదిక కడితే ఒక్క రాత్రిలో కూల్చేశారు.
- **పండ్ల తోటలు నరికివేత :-** వైసీపీ నేతల అవినీతి, అక్రమాలను ప్రశ్నించారనే కక్షతో రాష్ట్ర వ్యాప్తంగా పంట పొలాలు, తోటలు, పంట కుప్పలు, చేపల చెరువుల విధ్వంసానికి పాల్పడ్డారు. జగన్ రెడ్డి సొంత జిల్లా కడప, బెస్తవేముల గ్రామంలో నల్లబోతుల నాగయ్య అనే రైతుపై కక్షగట్టిన వైసీపీ నేతలు అతని 5 ఎకరాల పత్తి పంటను నాశనం చేసారు. అధికారులను, పోలీస్‌లను అడ్డం పెట్టుకొని బోర్‌ను సీజ్ చేశారు. ఇలాంటి సంఘటనలు రాష్ట్ర వ్యాప్తంగా చోటుచేసుకున్నాయి.
- **ఇళ్లు కూల్చివేత –** ప్రతిపక్ష పార్టీ నేతల గృహాలు, వ్యాపార సంస్థలు ధ్వంసం :- ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ప్రశ్నిస్తున్న శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఇంటిపై వైసీపీ ఎమ్మెల్యే జోగి రమేష్ దాడి – వైజాగ్‌లో సబ్బం హరి ఇళ్లు కూల్చివేత – గుంటూరు జిల్లా నరసరావు పేటలో వైకాపాకు వ్యతిరేకంగా ఓటు వేశారన్న కక్షతో ఇళ్ల ముందు ఉన్న మెట్లను అక్రమంగా తొలగించారు – విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం పోరాడుతున్న పల్లా శ్రీనివాస్ కు చెందిన తుంగ్లాం, కాపు జగ్గరాజు పేటలో నిర్మాణాలు అక్రమమంటూ అన్యాయంగా కూల్చివేశారు.
- **మైలవరం సోలార్ ప్యానళ్లు విధ్వంసం :-** జులై 2, 2019న మైలవరం మండల పరిధిలోని పొన్నంపల్లి, రామచంద్రాయపల్లిలో దాదాపు 1719 సోలార్ మాడ్యుల్స్‌ను గొడ్డళ్లతో పగులగొట్టారు. గతంలో టీడీపీ ప్రభుత్వం 5వేల ఎకరాల్లో రూ.6వేల కోట్లతో 1000 మెగావాట్ల సోలార్ విద్యుత్ నిర్మాణం చేపడితే వైసీపీ ప్రభుత్వం కమీషన్ల కోసం కాంట్రాక్టర్ ను బెదిరించేందుకు సోలార్ ప్యానళ్లపై దాడికి పాల్పడ్డారు.
- **కియాపై దాడి – పరిశ్రమలపై దాడి :-** చంద్రబాబు నాయుడు గారు కృషితో కియా అంతర్జాతీయ కార్ల సంస్థను అనంతపురంలో ఏర్పాటు చేశారు. కాని జగన్ రెడ్డి జే టాక్స్ కమీషన్ల కోసం కియా సంస్థను బెదిరింపులకు గురి చేయడంతో కియా 11 అనుబంధ సంస్థలు పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయాయి.
- **గీతం యూనివర్సిటీ నిర్మాణాల ధ్వంసం :-** లక్షలాది మంది విద్యార్థులను ఉన్నతమైన స్థాయిలో నిలబెట్టిన గీతం యూనివర్సిటీపై కక్షపూరితంగా వ్యవహరించారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా యూనివర్సిటీ నిర్మాణాలు పగులగొట్టారు.
- **దేవాలయాలు, మదరసాలు ధ్వంసాలు, దహనాలు :-** దేవాలయాలు, మదరసాలపై దాడులు పెరిగిపోయాయి. 3 ఏళ్లల్లో 240 దేవాలయాలపై దాడులు జరిగాయి. అంటే ప్రతి వారానికి 2 దేవాలయాలను కూల్చివేశారు. ప్రతిపక్షపార్టీ మద్ధతుగా నిలిచారన్న కక్షతో కర్నూలోని మదరసాపై దాడికి పాల్పడ్డారు.
- **ప్రతిపక్ష పార్టీ కార్యాలయాలు ధ్వంసం :-** అనుక్షణం జగన్ రెడ్డి తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు ప్రతిపక్ష పార్టీ అడ్డంకిగా మారిందన్న కక్షతో ప్రధాన ప్రతిపక్ష పార్టీ కార్యాలయంపై దాడి చేయించారు. సిబ్బందిపై హత్యాయత్నం చేసినా ఇంత వరకు నిందితులను పట్టుకోలేదు.

### 3. ప్రశ్నించిన పౌరులపై దాడులు - మానవ హక్కులకు భంగం

- ఇసుక మాఫియాను ప్రశ్నించిన దళిత యువకుడు వర ప్రసాద్ కు శిరోముండనం
- మద్యం ధరలు ప్రశ్నించిన ఓం ప్రతాప్ ను బెదిరించి ఆత్మహత్యకు ప్రేరేపితం
- మాస్క్ అడిగినందుకు దళిత డాక్టర్ సుధాకర్ ను  పిచ్చి వాడి ముద్ర వేసి ప్రాణాలు తీశారు
- అమరావతికి మద్ధతునిచ్చారని  ఎంపీ రఘురామకృష్ణరాజుని జ్యూడిషయల్ కస్టడీలో టార్చర్ చేశారు.
- దళితులకు అండగా నిలిచిన జడ్జి రామకృష్ణ, మాజీ ఎంపీ హర్షకురమార్, మహాసేన రాజేష్ లపై అక్రమ కేసులు పెట్టి జైళ్లలో పెట్టారు.

### 4. బీసీలపై దాడులు

మాజీ మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్రపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపారు. యనమల రామకృష్ణుడు, అయ్యన్నపాత్రుడు, కళా వెంకట్రావు, కాలవ శ్రీనివాసులు, కూన రవికుమార్... అందరిపై అక్రమ కేసులు పెట్టారు. బుద్ధా వెంకన్న, బోండా ఉమామహేశ్వరరావుపై హత్యా ప్రయత్నం చేశారు. మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్, సబ్బం హరి గార్ల ఆస్తులు విధ్వంసం చేశారు.

### 5. దళితులపై పెరిగిన దాడులు

తెలుగుదేశం హయాంలో దళితులు తలెత్తుకొనే పరిస్థితి నుంచి నేడు తలదించుకునే స్థాయికి దిగజార్చారు. జగన్ పాలనలో దళితులపై దాడులు పెరిగిపోయాయని జాతీయ ఎస్సీ కమిషన్ కూడా అభిప్రాయపడింది. అట్రాసిటీ చట్టాన్ని దుర్వినయోగం చేస్తున్నారు.  దళితులకు గత ప్రభుత్వం అమలు చేసిన దాదాపు 28 పథకాలను రద్దు చేశారు. దళితులకు విద్యా వ్యవస్థను దూరం చేస్తున్నారు.

### 6. ముస్లింలపై విచక్షణారహితంగా దాడులు

వైసీపీ నాయకుల వేధింపులు తట్టుకోలేక నంద్యాలలో 5 పూట్ల నమాజ్ చేసుకునే అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. మండలి ఛైర్మన్‌ను నువ్వు సాయిబుకే పుట్టావా అంటూ చట్టసభల్లోను అవమానపాలు చేశారు. మాచర్లలో ఎమ్మెల్యే 100 మైనార్టీ కుటుంబాలను గ్రామ బహిష్కరణ చేయించారు. వక్ఫ్ భూములను అన్యా క్రాంతం చేస్తున్నారు.

### 7.కుట్ర రాజకీయాలకు జగన్ రెడ్డి కేరాఫ్ అడ్రస్

#### కోడికత్తి కేసు:-

ఎన్నికలకు ముందు వైసీపీ కార్యకర్త శ్రీనివాసరావుతో విశాఖ ఎయిర్ పోర్టులో లో కోడికత్తితో చేతిని పొడిపించుకొని టీడీపీకి ఆపాదించి హత్యాయత్నంగా చిత్రీకరించారు. అధికారంలోకి వచ్చి 3 ఏళ్లు దాటినా ఈ కేసును పట్టించుకోలేదు. దాని వెనకున్న కుట్రను ఎందుకు బయటపెట్టడం లేదు? ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు వాళ్లే పొడిపించుకుంటారు.. వారే హత్యలు చేస్తారు..నిందలు మాత్రం ప్రత్యర్థులపై వేస్తారు.

## వివేకానందరెడ్డి హత్య:-

వివేకానందరెడ్డిని దారుణంగా హత్య చేసి మొదట గుండెపోటుగా చిత్రీకరించారు. సాక్షిలోనూ గుండెపోటుతో చనిపోయారని ప్రచారం చేశారు. అనుమానాలు రేకెత్తడంతో మళ్లీ గొడ్డలిపోటుగా చిత్రీకరించి చంద్రబాబుగారే చంపించారని సాక్షిలో వార్తలు రాయించారు. సీబీఐకి ఇచ్చిన వాంగ్మూలాల్లోనూ అవినాష్ రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్ రెడ్డి రక్తపు మరకలు తుడిపించి, గుండెపోటుగా ప్రచారం చేశారని అందరూ చెప్పారు.

19 మార్చి 2019న కేసును స్వతంత్ర, నిష్పక్షపాత దర్యాప్తు సంస్థకు అప్పగించాలని హైకోర్టులో పిటిషన్ వేసిన జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక 06.02.2020న పిటిషన్ మూసివేయాలని, దర్యాప్తు అవసరం లేదని చెప్పారు. హత్య వెనక వారి పాత్ర ఉండబట్టే పిటిషన్ వెనక్కి తీసుకున్నారు. హంతకులెవరో తేల్చాలని జగన్‌ను సునీతారెడ్డి కోరితే నీ భర్తే హత్య చేయించాడేమోనని ఎదురు దాడికి దిగారు. "ఇప్పటికి 11 కేసులున్నాయి. ఈ కేసుతో కలిపి 12 కేసులవుతాయి. అయితే ఏంటి?" అని చెల్లి సునీతను బెదిరించారు. డబ్బు కోసం, ఆస్తి కోసం వివేకా కూతురు, భార్య హత్య చేయించారని సాక్షిలో రాశారు.

## సీబీఐపైనే తప్పుడు రాతలు - కేసులు:

వాస్తవాలను వెలికి తీస్తున్న సీబీఐ అధికారులపై రాష్ట్ర పోలీసులతో తాడేపల్లి ప్యాలెస్ కేసులు నమోదు చేయించి, బురద జల్లుతున్నారు. కేసును విచారిస్తున్న సీబీఐ అధికారులు కడప వదిలి వెళ్లకపోతే బాంబులు వేసి చంపేస్తామని జగన్ రెడ్డి ముఠా బెదిరించారు. సీబీఐపై రాష్ట్ర పోలీసులతో కేసు పెట్టించిన చరిత్ర ఎన్నడైనా, ఎక్కడైనా ఉందా? నిత్యం సీబీఐ కదలికలపై నిఘా పెట్టాలసిన అవసరం జగన్ రెడ్డికు ఏముంది? హత్యలో జగన్ రెడ్డి పాత్ర ఉంది కాబట్టే ఇలాంటి ఫ్యాక్షన్ బెదిరింపులకు దిగుతున్నారు.

## టీడీపీ నేతలను జైలు పాల్జేశారు:

చింతమనేని ప్రభాకర్ పై డజన్ల కొద్దీ కేసులు పెట్టి జైలుకు పంపారు. సంగం డెయిరీని నిర్వీర్యం చేసి దూళ్లిపాళ్ల నరేంద్రపై తప్పుడు కేసులు బనాయించారు. దేవినేని ఉమా మహేశ్వరరావు, జేసీ ప్రభాకర్ రెడ్డి, అశోక్ బాబు, కొల్లు రవీంద్ర,బీటెక్ రవి, నల్లమెల్లి రామకృష్ణా రెడ్డి, పట్టాభిరామ్, కూన రవికుమార్, టీఎన్ఎస్ఎఫ్ ప్రణవ్ గోపాల్, నాదెండ్ల బ్రహ్మం చౌదరి, చంద్రదండు ప్రకాష్‌పై అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టారు.

## టీడీపీ నేతలపై దాడులు, అక్రమ కేసులు:

ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతున్న టీడీపీ నేతలపై అక్రమ కేసులు బనాయించి వారి ఇళ్లపై విచక్షణారహితంగా దాడులు చేశారు. ప్రతిపక్ష నేత శ్రీ చంద్రబాబుపై 8, శ్రీ నారా లోకేష్‌పై 12 అక్రమ కేసులు పెట్టారు. చంద్రబాబుగారి ఇంటిపై రౌడీలతో జోగి రమేష్ దాడికి యత్నించాడు. నారాయణ, బుద్దా వెంకన్న,చింతకాయల అయ్యన్నపాత్రుడు,పరిటాల సునీత, కాల్వ శ్రీనివాసులు , జీవీ ఆంజనేయులుపై కేసులు పెట్టారు.

గుడివాడలో నిర్వహించిన క్యాసినోపై నిజనిర్ధారణకు వెళ్లిన వర్ల రామయ్య, నక్కా ఆనందబాబు, తంగిరాల సౌమ్య, ఆలపాటి రాజేంద్రప్రసాద్ పై కేసులు పెట్టారు. పులివెందులలో హత్యకు గురైన దళిత మహిళకు న్యాయం జరగాలని

“చలో పులివెందుల”కు పిలుపునిచ్చిన ఎస్సీ మహిళ అనితపైనా అట్రాసిటి కేసు పెట్టారు. తంబళ్లపల్లిలో కిశోర్ కుమార్‌రెడ్డి, రెడ్డప్పగారి శ్రీనివాసులురెడ్డి వాహనాలపై పెద్దిరెడ్డి అనుచరులు దాడి చేశారు. పెదనందిపాడులో మాజీ జెడ్పీటీసీ బత్తిన శారద కుటుంబ సభ్యులను ఇంట్లో ఉంచి నిప్పు పెట్టారు. మాచర్లలో బుద్ధా వెంకన్న, బోండా ఉమామహేశ్వరరావు, పారా కిషోర్ పై హత్యయత్నానికి పాల్పడ్డారు. దాడి చేసిన తురకా కిషోర్ కు మున్సిపల్ చైర్మన్ పదవి ఇచ్చారు. నెల్లూరు పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి కార్యాలయానికి నిప్పు పెట్టారు.

## 8. కుల, మత ప్రాంతీయ చిచ్చుకు కుట్రలు

పన్నులు, ధరల బాదుడు, అరాచకం, లూటీపై ప్రజల్లో జగన్ రెడ్డిపై నెలకొన్న వ్యతిరేకత నుండి ప్రజల దృష్టి మరల్చేందుకు కుల, మత, ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టే కుట్రలు చేస్తున్నారు. విద్వేషపు ఉచ్చుల్లో పడకుండా ప్రజల్ని అప్రమత్తం చేయాల్సిన భాద్యత కార్యకర్తలు, నాయకులపై ఉంది.

### కుల విద్వేషాలు

అమరావతిని కమ్మరావతి అని వైసీపీ మంత్రులు, చివరకు జగన్ రెడ్డి కూడా ప్రత్యక్షంగా, పరోక్షంగా విద్వేషాలు రెచ్చగొట్టే కుట్రలు చేశారు, చేస్తున్నారు. అమరావతి ప్రాంతంలో కమ్మవారితో సరి సమానంగా రెడ్డి సామాజిక వర్గం కూడా ఉంది. అమరావతి ప్రాంతంలో అధికంగా ఉన్నది దళితులు, బీసీ, కాపు, మైనార్టీ వర్గాలే. విజయవాడ, గుంటూరు నగరాలలో బ్రాహ్మణ, వైశ్య వర్గాలు కూడా గణనీయంగా ఉన్నారు. ఈ వాస్తవం తెలిసి కూడా కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం వైసీపీ అగ్రనేతలే కుల విద్వేషాలు రెచ్చకొడుతున్నారు. గతంలో 39 మంది డీఎస్పీ ప్రమోషన్లలో 35 మంది కమ్మవారికే ఇచ్చారని స్వయంగా జగన్ రెడ్డి అబద్దపు ప్రకటన చేశారు. అసెంబ్లీ సాక్షిగా అది అబద్దమని ఈ ప్రభుత్వం అంగీకరించక తప్పలేదు. 39 మంది డీఎస్పీల్లో కమ్మవారు ఉన్నది ముగ్గురు మాత్రమే. మీడియాకు ఎన్నికల కమిషన్‌కి కులం అంటగట్టి దుష్ప్రచారాలు చేస్తున్నారు.

### కోనసీమ అల్లర్లలో ప్రముఖ పాత్ర పోషించిన అన్యం సాయి మంత్రి విశ్వరూప్ అనుచరుడే

దళిత బిడ్డ సుబ్రమణ్యంను వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు దారుణంగా హత్య చేశారు.. దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా దళిత వర్గాల్లోనూ, ప్రజాస్వామిక వాదుల్లోనూ వైసీపీ ప్రభుత్వ చర్యలపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. అలాగే బాదుడే బాదుడుపై రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద చర్చ జరుగుతోంది. ఈ అంశాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు తమపై వ్యక్తమవుతున్న వ్యతిరేకతను కప్పిపెట్టుకోవటం కోసం, ప్రశాంతతకు నిలయమైన కోనసీమలో వైసీపీ అరాచక శక్తులు సృష్టించిన అల్లర్లు, అలజడులకు సామాన్యులు బలవుతున్నారు. హిట్లర్ తన పార్లమెంట్ భవనాన్ని తానే తగుల బెట్టించి దాన్ని ప్రతిపక్షాలపైకి నెట్టారు. అదే పని నేడు జగన్ రెడ్డి చేస్తున్నారు. కోనసీమ అల్లర్లలో ప్రముఖ పాత్ర పోషించిన అన్యం సాయి మంత్రి విశ్వరూప్ అనుచరుడే.



### మత చిచ్చు

తిరుమల తిరుపతి దేవస్థానంలో అన్యమత ప్రచారానికి సంబంధించి ఒకటి కాదు అనేకం జరిగాయి. ఎప్పుడూ లేనిది ఇప్పుడే ఎందుకిలా జరిగింది? సీఎం సొంత జిల్లా ప్రొద్దుటూరులో వైసీపీ ఎమ్మెల్యే టిప్పు సుల్తాన్ విగ్రహం పేరిట మత చిచ్చుకు ప్రయత్నిస్తున్నారు. శ్రీశైలం కొండపై మత చిచ్చు పెట్టారు. ఏపీ ఏర్పడిన 1953 నుంచి ఎప్పుడైనా ఇప్పుడు జరిగినన్ని దాడులు దేవాలయాలపై జరిగాయా? ఇవన్నీ మత చిచ్చుకు కుట్రలు కాదా? ఒక వైపు జగన్ రెడ్డి స్వాముల చుట్టూ తిరుగుతారు, మరో వైపు క్రైస్తవునిగా కలరింగ్ ఇస్తున్నారు. ఇంత దైవ ద్రోహి ఎవరైనా ఉంటారా? రాజకీయ ప్రయోజనాల కోసం తన లూటీపై మేలి ముసుగు కోసం మతాల్ని కూడా కలుషితం చేస్తున్నారు.

### ప్రాంతీయ కుట్రలు

రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో రెండు రాష్ట్రాల మధ్య ప్రాంతీయ చిచ్చు పెట్టి చలికాచుకునే కుట్ర చేశారు. అది బెడిసికొట్టి కృష్ణా, గోదావరి నదీ జలాల్లో దిగువ రాష్ట్రమైన ఏపీకి బచావత్ కమిషన్ ఇచ్చిన నీటి హక్కుల్ని కేంద్రానికి ధారాదత్తం చేశారు. వికేంద్రీకరణ ముసుగులో 3 రాజధానుల పేరిట ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టేందుకు నిరంతరం ప్రయత్నిస్తున్నారు. 3 ఏళ్లలో ఈ 3 ప్రాంతాల అభివృద్ధికి జగన్ రెడ్డి చేసిందేమీ లేదు. పైగా వికేంద్రీకరణకు ఆయువు పట్టైన పంచాయితీలు, మున్సిపాలిటీల నిధుల్ని దాదాపు రూ.8 వేల కోట్లు ఆ సంస్థ అనుమతి లేకుండా చట్ట విరుద్ధంగా లాగేసుకుని వికేంద్రీకరణకు వెన్నెముక విరిసేశారు. ఇసుక, మద్యం, గనులు, నిధులు అన్ని కేంద్రీకృతం చేశారు. జగన్ రెడ్డి చెప్పేదొకటి చేసేదొకటి జగన్ రెడ్డికి కులాభిమానం లేదు. మతనిష్టలేదు, ప్రాంతంపై ప్రేమ లేదు. ఉన్న ధ్యాసం అంతా లూటీపైనే అతనికి ధన పిశాచి పట్టి ఉంది. అందుకు ఎన్ని నేరాలైనా, ఘోరాలైనా చేస్తారు. వాటిని ఎదుటివారిపైకి నెడతారు. జగన్ రెడ్డి కుల , మత, ప్రాంతీయ కుట్రలకు వ్యతిరేకంగా ప్రజా చైతన్యం పెంచుదాం, రాష్ట్రాన్ని కాపాడుకుందాం.

### వైసీపీ అబద్ధాలు- నిరాధార నిందలు

- మాజీ ఎంపీ వై.ఎస్.వివేకానందరెడ్డిని అత్యంత కిరాతకంగా హత్య చేసి చంద్రబాబు చేయించారని అబద్దాలు చెప్పారు.
- తిరుమలలో పింక్ డైమండ్ చంద్రబాబు ఇంట్లో ఉందని ఎంపీ విజయసాయి రెడ్డి సహా వైసీపీ నేతలు అబద్దాలు చెప్పారు. అధికారంలోకి వచ్చాక పింక్ డైమండ్ అనేదే తిరుమలలో లేదని చెప్పారు.
- 39 మంది సీఐలను డీఎస్పీలుగా ప్రమోషన్లలో 35 మంది చంద్రబాబు సామాజిక వర్గమేనని పచ్చి అబద్దాలు చెప్పారు. వాస్తవానికి అందులో ఉన్నది ముగ్గురు మాత్రమే.
- చంద్రబాబు పాలనలో రూ.6 లక్షల కోట్ల అవినీతి జరిగిందని అబద్దాలతో కూడిన పుస్తకాన్ని అచ్చు వేసి పంచిపెట్టారు. ఒక్క పైసా అవినీతిని కూడా రుజువు చేయలేకపోయారు.
- 'హాయ్ ల్యాండ్' శ్రీ నారా లోకేశ్ సొంతం చేసుకున్నారని గోల చేశారు. పచ్చి అబద్ధమని తర్వాత రుజువైంది.
- విద్యుత్ ఛార్జీలు పెంచేది లేదని ప్రమాణ స్వీకార సభలో చెప్పారు. మూడేళ్లలో 6 సార్లు పెంచి, దొడ్డిదారిన స్లాబ్ రేట్లు మార్చి, ట్రూ అప్ ఛార్జీలు అంటూ రూ.43వేల కోట్ల భారం మోపారు.

- 'కోడికత్తి' దాడి.. చంద్రబాబు చేయించారని అబద్ధాలు చెప్పారు. అధికారంలోకి వచ్చాక నిందితుడిని కాపాడారు. పదవులు కట్టబెట్టారు.
- 'మద్య నిషేధం' చేస్తానని, 45 ఏళ్ళకే పెన్షన్ ఇస్తానని, రైతు రుణమాఫీ చేస్తానని అబద్ధాలు చెప్పారు.

**తీర్మానం:- జగన్ రెడ్డి విధ్వంస పాలనలో మానవ హక్కులు, రాజ్యాంగ హక్కుల్ని హరిస్తున్నారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాలరాస్తూ రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారు. ఐపీసీని వైసీపీగా మార్చారు. అరాచక పాలన నుంచి ప్రజల మాన, ప్రాణ, ఆస్తుల రక్షణకు క్విట్ జగన్- సేవ్ ఆంధ్రప్రదేశ్ పిలుపునిస్తూ మహానాడు తీర్మానించడమైంది.**

# బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ద్రోహం



బీసీ నేత చంద్రయ్యను హత్య చేసిన జగన్‌రెడ్డి ముఠా - పాడె మోసిన చంద్రన్న

**వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతున్నది. టిడిపి ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను రద్దు చేసి జగన్ రెడ్డి రంగురాళ్ల (నవరత్నాలు) పథకాలు తీసుకురావడంతో ఈ వర్గాలు దగా పడ్డాయి. 28 ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలను రద్దు చేశారు. 2 వేలకు పైగా ఎస్సీ, ఎస్టీలపై దాడులకు పాల్పడ్డారు. బీసీలపై 250కు పైగా దాడులు చేశారు. దాదాపు రూ. 27 వేల కోట్ల మేరకు ఈ వర్గాల నిధులు దారిమళ్లించారు.**

## బీసీ ద్రోహి.. జగన్ రెడ్డి

**రిజర్వేషన్ల కుదింపు :**

రాజకీయాల్లో రాణించాలనుకునే వారికి స్థానిక సంస్థల ఎన్నికలే అత్యంత కీలకం. అలాంటి ఎన్నికల్లో బీసీలు అనుభవిస్తున్న రిజర్వేషన్లను కుట్రపూరితంగా కుదించారు. మూడున్నర దశాబ్దాలకు పైగా బీసీలు అనుభవిస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లను 34% నుండి 24%కి కుదించారు. ఫలితంగా 16,800 మంది బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు దూరం చేశారు. రాజకీయంగా బీసీలు ఎదగకుండా, పదవులు అనుభవించకుండా అడ్డుకున్నారు.

## కార్పొరేషన్లు, సబ్ ప్లాన్ నిర్వీర్యం :

బీసీలను స్వయం సమృద్ధి వైపు అడుగులు వేయించేలా చేసేందుకు ఏర్పాటు చేసిన కార్పొరేషన్లను, బీసీలకు మెరుగైన సంక్షేమ ఫలాలు అందించేలా చేసేందుకు ఉద్దేశించిన సబ్ ప్లాన్ నిధులను జగన్ రెడ్డి దుర్మార్గంగా మళ్లించేశారు. 56 బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసినట్లు హడావుడి చేయడం తప్పితే మూడేళ్లలో కార్పొరేషన్ల ద్వారా ఒక్క బీసీకి కూడా రూపాయి రుణం ఇచ్చింది లేదు. స్వయం సమృద్ధి కొరకు పైసా ఖర్చు చేసింది లేదు. అధికారంలోకి వచ్చినప్పటి నుండి సుమారు రూ.30వేల కోట్లు బీసీ కార్పొరేషన్ల నిధులను ఇతర అవసరాలకు మళ్లించేశారు.(2021 ఆగస్టు నాటికి రూ.18,226 కోట్లు). బీసీ వర్గాలకు మెరుగైన సంక్షేమం కల్పించడమే ధ్యేయంగా ఏర్పాటు చేసిన బీసీ సబ్ ప్లాన్ ను జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక నిర్వీర్యం చేశారు. మూడేళ్ల పాలనలో బీసీ సబ్ ప్లాన్ ద్వారా రూపాయి ఖర్చు చేసింది లేదు. బీసీ వర్గాలకు న్యాయం చేసిందీ లేదు.

## పనులు, పదవుల్లో అన్యాయం :

నామినేటెడ్ పదవులు, పనుల్లో బీసీలకు అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు చెప్పుకోవడం తప్పితే.. జగన్ రెడ్డి బీసీలకు ఇచ్చిన ప్రాధాన్యం శూన్యం. అధికారంలోకి వచ్చాక సుమారు1000కి పైగా ప్రధానమైన నామినేటెడ్ పదవుల నియామకం జరిగితే అందులో బీసీల స్థానం 5% కూడా లేదు. 36 మంది టీటీడీ సభ్యులుంటే అందులో బీసీలు కేవలం ముగ్గురు మాత్రమే. 16 యూనివర్శిటీ వైస్ ఛాన్సులర్ల నియామకంలో బీసీలు కేవలం ఒక్కరే. 24 మంది ప్రభుత్వ సలహాదారుల్లో 18 మంది జగన్‌రెడ్డి సొంత సామాజికవర్గం ఉంటే.. బీసీలు ఒక్కరు మాత్రమే. ప్రభుత్వ విప్స్, న్యాయవాదులు, ఈసీ మెంబర్స్, సెర్చ్ కమిటీ మెంబర్స్ ఇలా అన్ని రకాల పదవుల్లోనూ సొంత వారికే అధిక ప్రాధాన్యమిచ్చారు.

మరోవైపు.. టీటీడీ, ఏపీఐఐసీ, తుడా, నుడా, జీవీఎంసీ వంటి కీలక సంస్థలకు ఛైర్మన్ల నియామకంలో కూడా బీసీలను కనీసం పరిగణనలోకి తీసుకోలేదు. పార్టీ పదవుల్ని కూడా విజయసాయి రెడ్డి, వై.వి.సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వంటి వారికే కట్టబెట్టారు తప్ప.. బీసీలకు స్థానం కల్పించలేదు. నిధులు, విధులు లేని బీసీ కార్పొరేషన్లకు ఛైర్మన్లు, డైరెక్టర్లుగా బీసీలను నియమించానని గొప్పగా చెప్పుకుంటున్నారు. అవకాశం లేక అక్కడ బీసీలకు ఇచ్చారే తప్ప.. లేకుంటే ఆయా కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లను కూడా సొంత కులంతోనే నింపేసేవారు.

## బీసీలకు సంక్షేమం దూరం :

ఇళ్ల స్థలాల పేరుతో బీసీల నుండి 6000 ఎకరాల అసైన్డ్ భూములు లాక్కున్నారు. బీసీ ఫెడరేషన్ల ద్వారా అందే గ్రూప్ రుణాలు రద్దు చేశారు. 2018-19లో టీడీపీ ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ల ద్వారా 2.76 లక్షల మందికి స్వయం ఉపాధి రుణాల రూపంలో రూ.3,789 కోట్లను మంజూరు చేసింది. ప్రస్తుత ప్రభుత్వంలో 10 లక్షల మందికి పైగా యువత స్వయం ఉపాధి రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నా ఒక్కరికి కూడా రుణాలు మంజూరు చేయలేదు. చేతి వృత్తులపై ఆధారపడిన వారికి అందాల్సిన ఆదరణ పరికరాలను తుప్పు పట్టించారు. వారి 10శాతం వాటా సొమ్మూ తినేశారు. విదేశీ విద్యాదీవెన పథకాన్ని నాశనం చేశారు. చదువు మధ్యలో ఉన్న వేలాది మంది విద్యార్థుల్ని విదేశాల్లో ఇబ్బందులకు గురి చేస్తున్నారు. స్టడీ సర్కిల్స్, స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ల వంటి పథకాలను దూరం చేశారు. మత్స్యకారులకు సబ్సిడీపై అందించే వలలు, పడవలు, ఐస్ బాక్సులు, మోపెడ్స్ పంపిణీని నిలిపివేసి మత్స్యకారుల్ని వంచించారు. చివరికి జీవో

నెం.217 తెచ్చి రిజర్వాయర్లు, చెరువులపై మత్స్యకారులకు ఉండే హక్కుల్ని హరిస్తున్నారు.

చేనేత కార్మికులకు కేంద్ర పథకాలు దూరం చేశారు. నూలు, రంగులు ఇతరాలపై అందే సబ్సిడీలు ఎత్తేశారు. త్రిఫ్ట్ పథకాన్ని దూరం చేశారు. ఆప్కో ద్వారా కొనుగోళ్ళు ఆపేశారు. పిల్లల యూనిఫాం కాంట్రాక్టును కూడా చేనేతలకు కాకుండా.. పవర్ లూంకు ఇచ్చారు. నాయీ బ్రాహ్మణులకు ఫెడరేషన్ల ద్వారా అందే స్వయం ఉపాధి రుణాలు, ఆదరణ ద్వారా అందే పరికరాలు దూరం చేశారు. బీసీల్లోని 135 కులాలకు ద్రోహం చేస్తూ కూడా ఉద్ధరించానని ప్రచారం చేసుకుంటున్నారు.

**బీసీలపై దాడులు :**

చట్ట సభల్లో ప్రశ్నిస్తున్నారన్న కక్షతో కింజరాపు అచ్చెన్నాయుడుపై అక్రమ కేసులు పెట్టి జైలు పాలు చేశారు. కరోనా అంటించి అవస్థలకు గురి చేశారు. మాజీ మంత్రి కొల్లు రవీంద్రపై తప్పుడు కేసు పెట్టి జైలుకు పంపించారు. యనమల రామకృష్ణుడిపై ఏకంగా అట్రాసిటీ కేసు పెట్టారు. మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడిపై అట్రాసిటీ, నిర్భయ చట్టం కింద కేసులు పెట్టి వేధించారు. శాసన మండలి సాక్షిగా బీదా రవిచంద్ర యాదవ్ పై మంత్రులు దాడికి దిగారు. మాజీ విప్ కూన రవికుమార్ పై తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేశారు. విజయవాడ మాజీ మేయర్ పంచుమర్తి అనురాధ, కురుబ కార్పొరేషన్ మాజీ ఛైర్ పర్సన్ సవిత, మంగళగిరి మున్సిపల్ మాజీ ఛైర్మన్ గంజి చిరంజీవిపై అక్రమ కేసులు పెట్టారు. వందలాది మంది బీసీలపై అక్రమ కేసులు పెట్టారు. అరెస్టులు చేయించారు. ఇప్పటికీ వేధింపులకు పాల్పడుతున్నారు.

**బీసీ కార్పొరేషన్ల నిధుల మళ్లింపు (20.08.2021 వరకు)**

| క్ర.సం | తేదీ | పథకం | నగదు (రూ.కోట్లలో) | జీవో నెం. |
|---|---|---|---|---|
| 1 | 09.08.2021 | నేతన్న నేస్తం | 176.63 | G.O.Ms.85 |
| 2 | 28.07.2021 | విద్యాదీవెన(2వ విడత) | 502.65 | G.O.Ms.74 |
| 3 | 21.07.2021 | కాపునేస్తం | 459.96 | G.O.Ms.71 |
| 4 | 15.06.2021 | వాహన మిత్ర | 24.65 | G.O.Ms.55 |
| 5 | 14.06.2021 | వాహన మిత్ర | 148.62 | G.O.Ms.54 |
| 6 | 14.06.2021 | జగనన్న తోడు | 6.23 | G.O.Ms.53 |
| 7 | 17.05.2021 | మత్స్యకార భరోసా | 118.87 | G.O.Ms.42 |
| 8 | 27.04.2021 | వసతి దీవెన | 747.83 | G.O.Ms.36 |
| 9 | 18.04.2021 | విద్యా దీవెన | 491.42 | G.O.Ms.33 |
| 10 | 24.03.2021 | పెన్షన్ కానుక | 74.57 | G.O.Ms.26 |
| 11 | 22.03.2021 | విద్యా దీవెన (ఈబీసీ) | 92.17 | G.O.Ms.24 |
| 12 | 15.03.2021 | విద్యా దీవెన (బీసీ, కాపు) | 271.96 | G.O.Ms.20 |
| 13 | 12.11.2020 | చేయూత | 127.35 | G.O.Ms.158 |
| 14 | 12.11.2020 | చేయూత | 151.47 | G.O.Ms.157 |
| 15 | 10.11.2020 | నేతన్న నేస్తం | 20.19 | G.O.Ms.156 |

| | | | | |
|---|---|---|---|---|
| 16 | 09.11.2020 | విద్యా దీవెన | 182.56 | G.O.Ms.155 |
| 17 | 09.11.2020 | చేదోడు | 42.63 | G.O.Ms.154 |
| 18 | 08.11.2020 | వాహన మిత్ర | 7.13 | G.O.Ms.152 |
| 19 | 05.11.2020 | కాపు నేస్తం | 154.5 | G.O.Ms.74 |
| 20 | 09.09.2020 | ఆసరా | 341.25 | G.O.Ms.84 |
| 21 | 09.09.2020 | ఆసరా | 4396 | G.O.Ms.83 |
| 22 | 11.08.2020 | చేయూత | 834.25 | G.O.Ms.74 |
| 23 | 11.08.2020 | చేయూత | 1693.46 | G.O.Ms.73 |
| 24 | 22.06.2020 | కాపునేస్తం | 353.8 | G.O.Ms.67 |
| 25 | 15.06.2020 | నేతన్న నేస్తం | 121.14 | G.O.Ms.65 |
| 26 | 09.06.2020 | చేదోడు | 154.31 | G.O.Ms.64 |
| 27 | 02.06.2021 | వాహన మిత్ర | 124.74 | G.O.Ms.63 |
| 28 | 04.05.2020 | మత్స్యకార భరోసా | 83.27 | G.O.Ms.52 |
| 29 | 04.05.2020 | మత్స్యకార భరోసా | 190.53 | G.O.Ms.51 |
| 30 | 28.04.2020 | విద్యా దీవెన | 202.11 | G.O.Ms.48 |
| 31 | 26.04.2020 | విద్యా దీవెన | 182.52 | G.O.Ms.47 |
| 32 | 26.04.2020 | విద్యా దీవెన(కాపు) | 75.25 | G.O.Ms.46 |
| 33 | 26.04.2020 | విద్యా దీవెన(ఈబీసీ) | 131.16 | G.O.Ms.45 |
| 34 | 26.04.2020 | విద్యా దీవెన (బీసీ) | 335.88 | G.O.Ms.44 |
| 35 | 20.02.2020 | వసతి దీవెన | 777.33 | G.O.Ms.30 |
| 36 | 17.01.2020 | అమ్మఒడి | 121.72 | G.O.Ms.12 |
| 37 | 04.01.2020 | అమ్మఒడి | 3432 | G.O.Ms.6 |
| 38 | 04.01.2020 | అమ్మఒడి | 568.54 | G.O.Ms.5 |
| 39 | 26.12.2019 | నేతన్న నేస్తం | 200 | G.O.Ms.289 |
| | | **మొత్తం మళ్లించిన నగదు** | **రూ. 18,226.65 కోట్లు** | |



కరోనా మాస్క్ అడిగితే డా॥ సుధాకర్ ప్రాణం పోగొట్టారు



ఇసుక మాఫియాను ప్రశ్నిస్తే వరప్రసాద్‌కు శిరోముండనం



మద్యం రేట్లను ప్రశ్నిస్తే ఓంప్రతాప్ ప్రాణాలు గాల్లో కలిపేశారు

# జగన్ మోసపురెడ్డి దళిత ద్రోహం

**ఆంధ్రప్రదేశ్ లో దళితులపై దాడులు విపరీతంగా పెరిగిపోయాయి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్ లో ఎన్నడూ జరగనన్ని దాడులు జగన్ రెడ్డి మూడేళ్ల పాలనలో జరిగాయి. దాడులను ప్రశ్నిస్తున్న వారిపై అక్రమకేసులు పెట్టి హింసిస్తున్నారు. పోలీసు వ్యవస్థను సైతం పూర్తిగా తమ హస్తగతం చేసుకుని దళిత కులాలపై విరుచుకుపడి దాడులు చేస్తున్న వారికే రక్షణ కల్పిస్తున్నారు. నెలలు, సంవత్సరాలు గడుస్తున్నా బాధితులకు మాత్రం న్యాయం జరగడం లేదు.**

### జగన్ ఉన్మాద పాలన - దళితులపై ప్రధాన దాడులు :

నిలదీస్తే నిర్బంధం, ప్రశ్నిస్తే బేడీలు, అడ్డుకుంటే అవమానాలు అనేలా రాష్ట్రంలోని దళితులపై జగన్ రెడ్డి ప్రభుత్వం కక్ష గట్టి వ్యవహరిస్తోంది. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని తుంగలో తొక్కి.. రాజకీయ కక్ష సాధింపులకు ఆయుధంగా వాడుకుంటున్నారు. చట్టం అసలు లక్ష్యాన్ని దెబ్బతీస్తున్నారు. రోజుకో దళితుడిపై దాడి చేయందే.. వైసీపీ ప్రభుత్వానికి నిద్ర పట్టేలా లేదు. రాష్ట్రంలో దళితులపై రెచ్చిపోయి దాడులు చేస్తున్నారనడానికి ఈ క్రింది ఘటనలే ప్రత్యక్ష సాక్ష్యాలు. రాష్ట్రంలో దళితులపై రోజుకో దాడి నిత్యకృత్యమైంది. శిరోముండనాలు, హత్యలు, వేధింపులు, దాడులకు పాల్పడుతూ దళితులపై దమన కాండ సాగిస్తున్నా అధికార పార్టీ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. రూ.20 వేలు అప్పు చెల్లించలేదని దళితుడైన సుబ్రమణ్యంను వైకాపా ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్ దారుణంగా హత్య చేశాడు. మాస్కు అడిగినందుకు విశాఖపట్నంలో డాక్టర్ సుధాకర్ వేధించి చంపేశారు. మద్యం ధరల్ని ప్రశ్నించినందుకు చిత్తూరు జిల్లాలో దళిత యువకుడు ఓం ప్రతాప్‌ను చంపారు. అక్రమ ఇసుక రవాణాను ప్రశ్నించినందుకు తూర్పుగోదావరిలో వర ప్రసాద్ కు గుండు గీయించారు.

మాస్కు పెట్టుకోలేదని ప్రకాశం జిల్లాలో థామస్ పేటకు చెందిన కిరణ్ ను పోలీసులే కొట్టి చంపేశారు. చిత్తూరు జిల్లాలో మెజిస్ట్రేట్ రామకృష్ణ, అతని సోదరుడు రామచంద్రపై దాడి చేసారు. పులివెందులలో దళిత మహిళను అత్యాచారం

చేసి, హత్య చేశారు. అమరావతిలో దళిత రైతులపైన అట్రాసిటీ కేసులు పెట్టి 18 రోజులు జైలు పాలు చేశారు దళిత మహిళా డాక్టర్ అనితా రాణి వీడియోలు తీసి బెదిరించారు. కచ్చులూరు బోటు ప్రమాదంపై ప్రశ్నించిన మాజీ ఎంపీ హర్షకుమార్ పై అక్రమ కేసులు బనాయించారు దళితుల అసైన్డు భూములు లాక్కోవడాన్ని ప్రశ్నించిన మహాసేన రాజేష్ పై అక్రమ కేసులు పెట్టారు.

## జగన్ ప్రభుత్వం రద్దు చేసిన ఎస్సీ, ఎస్టీ పథకాలు

1. వేల కోట్ల సబ్ నిధులు దారిమళ్లింపు
2. ఎస్సీ ,ఎస్టీ కార్పొరేషన్ల బ్యాంకు లింక్ లోన్లు రద్దు.
3. భూమి కొనుగోలు పథకం (ల్యాండ్ పర్చేజింగ్ స్కీము) రద్దు
4. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ రద్దు
5. కులాంతర వివాహాల ప్రోత్సాహం రద్దు
6. నేషనల్ షెడ్యూల్డ్ కాస్ట్స్ ఫైనాన్స్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (NSKFDC) ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే కేంద్ర ప్రాయోజిత పథకాలు నిలిపివేయడం.
7. అంబేద్కర్ విదేశీ విద్యా స్కీమ్ రద్దు.
8. ఉద్యోగుల స్టడీ లీవ్ పూర్వస్థితిని మార్చివేయడం
9. ఏపీ స్టడీ సర్కిల్స్, అంబేద్కర్ స్టడీ సర్కిల్స్ రద్దు
10. బుక్ బ్యాంక్ స్కీమ్ రద్దు.
11. సెంటు పట్టా కోసం 11,000 ఎకరాల దళితుల అసైన్డ్ భూములు స్వాధీనం చేసుకోవడం.
12. ప్రధాన్ మంత్రి ఆదర్శ్ గ్రామ యోజన (పిఎమ్ఏజీవై): ఎస్సీ జనాభా 50% ఉన్న షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) మెజారిటీ గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం కేటాయించిన కేంద్ర ప్రాయోజిత పథకం 'ప్రధాన్ మంత్రి ఆదర్శ్ గ్రామ యోజన' (పిఎంజి) నిధులు దారి మళ్లించారు.
13. స్టాండప్ ఇండియా ద్వారా ఎస్సీ ఎస్టీలకు రుణాలు ఇచ్చే కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలు చెయ్యడం లేదు.
14. ఎస్సీ నియోజకవర్గాలకు కేంద్ర బిందువుగా ఉండి ఎస్సీ నియోజక వర్గాలలో నిర్మించబడుతున్న అమరావతి రాజధానిని నిర్వీర్యం చేయడంతో దళితుల భవిష్యత్తును నాశనం చేశారు.
15. జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన ద్వారా కన్వీనర్ కోటా మినహాయించి మిగతా ఏ కోటాలో చేరిన ఉపకార వేతనాలు ఉండవని జి.ఓ.నం 77 ఇచ్చి విద్యార్థులను మోసం చేశారు
16. ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయకపోవడం..
17. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలుకు నిరాకరణ
18. ఎస్సీ, ఎస్టీలకు కారుణ్య నియామకాలను భర్తీ చేయడం లేదు.
19. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలు విషయంలో సుప్రీం కోర్టు తీర్పు అనుసరించి 41 సి.ఆర్.పి.సి నోటీసులు ఇవ్వకుండా ప్రభుత్వం ఇంతవరకు ఉత్తర్వులు జారీచేయలేదు. అందువలన నిందితులు స్టేషన్ బెయిల్ పొందుతున్నారు.

20. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలకు 60 కార్పోరేషన్లు ఏర్పాటు చేసి కనీసం ఒక్క లోను కూడా మంజూరు చేయకపోవడం
21. ఎస్సీ కమీషన్ కు రిటైర్డ్ న్యాయమూర్తిని ప్రకటించకపోవడం
22. ఎస్సీ, ఎస్టీ, పిల్లలకు విద్యను దూరం చేయడానికే సర్క్యులర్ 172 జారీచేయడం
23. మెడికల్ సీట్ల భర్తీలో B, C క్యాటగిరీల సీట్లకు రిజర్వేషన్లు వర్తింప చేయకపోవడం.
24. నూతన పారిశ్రామిక విధానం ద్వారా ఎస్సీ, ఎస్టీలకు రుణాలు మంజూరు చేయకపోవడం
25. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ స్కీము రద్దు మెమో నెం. 1214 తేది. 10-03-2020
26. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ స్కీం ను రద్దు చేస్తూ మెమో నెం. 1214 తేది 10-03-2020 ను విడుదల చేయడం.
27. ప్రభుత్వ కార్యాలయాల్లో, వైద్యశాలల్లో విద్యాలయాల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్, శానిటరీ వర్కర్స్ కు అధికారంలోకి వచ్చిన నాటి నుండి జీతాలు చెల్లించకపోవడం.
28. ఇళ్ల నిర్మాణంలో అదనపు సహాయంగా ఇచ్చే రూ. 50,000 నగదును నిలిపివేయడం
29. పథకాల అమలులో ప్రాధాన్యతలు నిలిపివేయడం

**ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల దారిమళ్లింపు:**

| క్ర.స | జి.ఓ.నెం | తేది | పథకం కోసం | మొత్తం (కోట్లలో) |
|---|---|---|---|---|
| 1 | ఆర్.టి.488 | 22.10.2019 | జగనన్న విద్యాదీవెన | 287.67 |
| 2 | ఆర్.టి.5 | 04.01.2020 | అమ్మఒడి | 1271.17 |
| 3 | ఆర్.టి.20 | 17.01.2020 | అమ్మఒడి | 189.93 |
| 4 | ఆర్.టి.21 | 17.01.2020 | అమ్మఒడి | 311.70 |
| 5 | ఆర్.టి.85 | 18.04.2021 | జగనన్న విద్యాదీవెన | 1192.50 |
| 6 | ఆర్.టి.118 | 26.04.2020 | జగనన్న విద్యాదీవెన | 144.38 |
| 7 | ఆర్.టి.121 | 28.04.2020 | జగనన్న విద్యాదీవెన | 547.04 |
| 8 | ఆర్.టి.314 | 31.08.2020 | వై.ఎస్.ఆర్.పెన్షన్ కానుక | 178.47 |
| 9 | ఆర్.టి.337 | 08.09.2020 | వై.ఎస్.ఆర్ ఆసరా | 1278.36 |
| 10 | ఆర్.టి.366 | 22.09.2020 | జగనన్న వసతి దీవెన | 243.96 |
| 11 | ఆర్.టి.380 | 06.10.2020 | నవశకం ప్రోగ్రాం(జవదీ) | 297.38 |
| 12 | ఆర్.టి.426 | 12.11.2020 | వై.ఎస్.ఆర్. చేయూత | 55.23 |
| 13 | ఆర్.టి.104 | 27.04.2021 | జగనన్న వసతి దీవెన | 198.80 |
| 14 | ఆర్.టి.122 | 17.05.2021 | మత్స్యకార భరోసా | 0.7 |
| 15 | ఆర్.టి.226 | 28.07.2021 | జగనన్న విద్యాదీవెన | 127.11 |
| | | | మొత్తం | **6,324.37** |



రమావత్ మంత్రూబాయిని వైసీపీ నాయకుడు శ్రీనివాస రెడ్డి ట్రాక్టర్‌తో తొక్కించి హత్య

# మూడేళ్ల పాలనలో గిరిజనులకు ద్రోహం

1. కర్నూలులో భర్త కళ్లెదుటే గిరిజన ఆడబిడ్డ గ్యాంగ్ రేప్ కు గురైంది.
2. గుంటూరు జిల్లా, నకరికల్లు, శివాపురం తండాలో రమావత్ మంత్రూబాయిని వైసీపీ నాయకుడు శ్రీనివాస రెడ్డి ట్రాక్టర్‌తో తొక్కించి హత్య చేశాడు.
3. గుంటూరు జిల్లా, వినుకొండ మండలం, గరికపాడు లో సాంబశివరావు మూడావత్ అనే గిరిజనుడిపై అక్రమ కేసు బనాయించారు.
4. కృష్ణా జిల్లా, తిరువూరు, గంపలగూడెం లో సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టాడని బాణావత్ లక్ష్మణరావుపై అక్రమ కేసు పెట్టి వేధించారు.
5. గుంటూరు జిల్లా, మాచర్ల, కారంపూడి తండా లో ముదావత్ శివ పై దాడి చేశారు.
6. గుంటూరు జిల్లా వినుకొండ బొల్లాపల్లి లో కేతావత్ శంకురబాయిను వేదింపులకు గురిచేశాడు.
7. నెల్లూరు జిల్లా, సర్వేపల్లి, వెంకటాచలంలో యానాది కులంకు చెందిన ఈగ మహేష్ పై దాడి చేసారు.
8. తూర్పుగోదావరి జిల్లా, రంపచోడవరం, గంగవరంలో కొండకాపు అయిన కనిగిరి రాజబాబు పై దాడి చేశారు.
9. ప్రకాశం జిల్లా, ఎర్రగొండపాలెం, డోర్నాల, బోడేనాయక్ తండా, బొమ్మలపురం లో దేశావత్ కృష్ణ నాయక్ భూమిని కబ్జా చేశారు.
10. అనంతపురం, ముడిగుబ్బ, రామస్వామి తండాలో హేమలతా బాయిని ఉద్యోగం నుంచి తొలగించి వేదించారు.
11. ప్రకాశం జిల్లా, లింగసముద్రం, ఎంగలపురంలో జగన్నాదం సురేష్ అనే గిరిజనుడిని వేదింపులకు గురిచేశారు.
కృష్ణా జిల్లా, తిరువూరు, కె.కొండూరులో భూక్యా కృష్ణ ను వేధింపులకు గురిచేశారు.

## జగన్ రెడ్డి రద్దుచేసిన గిరిజన పథకాలు

- గిరిజన విద్యార్థులకు విదేశాల్లో చదువెందుకని అంబేద్కర్ ఓవర్సీస్ విద్య పథకాన్ని రద్దుచేశారు.
- గిరిజన యువతకు ఉన్నత ఉద్యోగాలకు శిక్షణ ఇచ్చే ఎన్టీఆర్ విద్యోన్నతి పథకాన్ని రద్దు చేశారు.
- రెండేళ్లలో నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్ ద్వారా ఒక్క గిరిజన విద్యార్థికి కూడా శిక్షణ, ఉద్యోగావకాశాలు కల్పించలేదు.
- గిరిజన యువతులకు అందించే పెళ్ల కానుకను రూ.లక్షకు పెంచుతున్నట్లు ప్రకటించి.. రెండేళ్లలో ఒక్కరికీ ఇవ్వలేదు.
- 60% కేంద్రం నిధులతో ముడిపడి ఉన్న గిరిజనాభివృద్ధికి దోహదం చేసే ట్రైకార్ ను నిర్వీర్యం చేశారు. రెండేళ్లలో ఒక్క గిరిజన యువకుడికి కూడా రుణాలు మంజూరు చేయలేదు. స్వయం ఉపాధిని దెబ్బతీశారు.

| క్ర.స | పథకం పేరు | తెలుగుదేశం | వైకాపా |
|---|---|---|---|
| 1 | అంబేద్కర్ ఓవర్సీస్ పథకం | ఒక్కో విద్యార్థికి రూ. 15 లక్షలు | పథకం తొలగించారు |
| 2 | ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం | రూ. 10.37 కోట్ల వ్యయంతో 947 మంది ఎస్టీలకు లబ్ధి | పథకం తొలగించారు |
| 3 | ఎన్టీఆర్ విద్యోన్నతి | పోటీ పరీక్షలకు ఒక్కో విద్యార్థికి రూ. 2 లక్షల లబ్ధి | పథకం తొలగించారు |
| 4 | ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్ | 20,000 మంది ఎస్టీ నిరుద్యోగ యువత ప్రయోజనం పొందింది | ఎటువంటి శిక్షణ ఇవ్వలేదు. |
| 5 | స్పెషల్ డిఎస్సీ ఫర్ ట్రైబల్స్ | 301 పోస్టులు భర్తీ | No DSC. పైగా జి.ఓ నం. 3 ను కేంద్రం తొలగించిన స్పందన లేదు. |
| 6 | ఫుడ్ బాస్కెట్ | రూ.120.40 కోట్ల విలువగల పౌష్టికాహారం ఎస్టీ కుటుంబాలకు పంపిణీ | పథకం రద్దు |

## ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల దారిమళ్లింపు:

| క్ర.స | జి.ఓ.నెం | తేది | పథకం కోసం | మొత్తం (కోట్లలో) |
|---|---|---|---|---|
| 1 | ఆర్.టి.117 | 26.04.2020 | జగనన్న విద్యాదీవెన | 23.30 |
| 2 | ఆర్.టి.116 | 26.04.2020 | జగనన్న విద్యాదీవెన | 0.89 |
| 3 | ఆర్.టి.86 | 18.04.2021 | జగనన్న విద్యాదీవెన | 19.10 |
| 4 | ఆర్.టి.6 | 04.01.2020 | అమ్మఒడి | 395.23 |
| 5 | ఆర్.టి.57 | 20.02.2020 | జగనన్నవసతి దీవెన | 200.67 |
| 6 | ఆర్.టి.59 | 20.02.2020 | జగనన్నవసతి దీవెన | 30.70 |
| 7 | ఆర్.టి.509 | 07.11.2019 | జగనన్న విద్యాదీవెన | 42.07 |
| 8 | ఆర్.టి.510 | 07.11.2019 | జగనన్న విద్యాదీవెన | 23.51 |
| 9 | ఆర్.టి.210 | 17.06.2020 | జగనన్న విద్యాదీవెన | 28.77 |
| 10 | ఆర్.టి.103 | 27.04.2021 | జగనన్న వసతి దీవెన | 89.90 |
| 11 | ఆర్.టి.107 | 28.04.2021 | జగనన్న వసతి దీవెన | 24.15 |
| | | | **మొత్తం** | **878.29** |



వైకాపా నేతల వేధింపులు తట్టుకోలేక నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం రైలు కింద పడి ఆత్మహత్య

# మైనార్టీలకు ద్రోహం

**తెలుగుదేశం ప్రభుత్వం 5 ఏళ్లలో మైనార్టీ సంక్షేమం కోసం వినూత్న పథకాలను ప్రవేశపెట్టి వారి జీవన ప్రమాణాలు పెంచింది. కాని నేడు జగన్ రెడ్డి ప్రభుత్వం నవరత్నాలతో అందరికీ ఇస్తున్న పథకాలను సైతం మైనారిటీ బడ్జెట్‌లో లెక్కించి తిమ్మిని బమ్మిని చేసి గత ప్రభుత్వ పథకాలను తుంగలో తొక్కి వంచిస్తున్నారు.**

## మైనార్టీ ద్రోహి జగన్ రెడ్డి:-

మైనార్టీలకు ఇస్లామిక్ బ్యాంక్ పెడతాం, దుల్హన్ పథకానికి లక్ష రూపాయలు అందిస్తామంటూ మైనార్టీ ఓట్లు దండుకొని నేడు హామీల అమలును గాలికి వదిలేసిన జగన్ రెడ్డి మైనార్టీ ద్రోహిగా చరిత్రలో మిగిలిపోయారు. అంతే కాకుండా మైనార్టీలకే ఖర్చు చేయాల్సిన దాదాపు రూ. 1,483.62 కోట్ల నిధులను దారి మళ్లించారు. స్వయం ఉపాధి యూనిట్లకు స్వస్తి పలికి.. ముస్లిం, క్రైస్తవ మైనారిటీ యువత స్వావలంబనకు ముగింపు పలికారు. ఉన్నత విద్య, విదేశీ విద్య, మైనారిటీ విద్యార్థులకు అందని ద్రాక్ష చేశారు. ఎన్నో ఏళ్లుగా ముస్లిం యువతకు పెళ్లికానుకగా ఇచ్చే దుల్హన్ పథకానికి చరమగీతం పాడారు. చంద్రబాబు గారు పండుగల వేళ మైనారిటీ పేదలకు ఇచ్చిన రంజాన్ తోఫా పథకాన్నీ మాయం చేశారు.

ప్రభుత్వం అందించే స్వయం ఉపాధి సహాయం ముస్లీంలకు ఎంతగానే ఉపయోగపడుతుందని నాడు శ్రీ చంద్రబాబు ప్రభుత్వం స్వయం ఉపాధి పథకాలు అమల్లోకి తెచ్చింది. ఏటా 10 వేల మంది ముస్లిం యువతకు చంద్రబాబు ప్రభుత్వంలో ఫైనాన్స్ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించింది. కాని జగన్మోహన్ రెడ్డి ఒక్క రూపాయి విడుదల చేయకపోగా మైనార్టీ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేశారు. టీడీపీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా దర్గాలు, మసీదులు, ఖబరస్థాన్లు, అషూర్‌ఖానాలు, ఈద్గాలు, ముస్లిం ప్రార్థనా మందిరాలకు మరమ్మతులు, నిర్మాణాలకు ఒక్కో జిల్లాకు రూ. 2.50 కోట్లు మంజూరు చేశారు. అయితే జగన్ ప్రభుత్వం వాటిని పట్టించుకోవడం లేదు. స్కిల్ డవలప్ సెంటర్ ను నిర్వీర్యం చేశారు. 3 ఏళ్లుగా వక్ఫ్ భూములు అన్యాక్రాంతానికి గురి అవుతున్నాయి. మైనార్టీలపై దాడులు పెరిగిపోయాయి. నంద్యాలకు చెందిన అబ్దుల్ సలాం కుటుంబం వైసీపీ నాయకుల ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుంది. మైనార్టీ మహిళలకు రక్షణ కరువైంది.

## మూడేళ్లలో మైనారిటీ నిధులు దారిమళ్లింపు

| S.No. | Date | Fund (RS. Cr.) | GO. No. | Scheme |
|---|---|---|---|---|
| 1 | 04.01.2020 | 4,42,76,10,000 | GO.Rt.No.1 | అమ్మఒడి |
| 2 | 21.01.2020 | 16,35,60,000 | GO.Rt.No.10 | అమ్మఒడి |

| | | | | |
|---|---|---|---|---|
| 2 | 11.03.2020 | 24,32,66,000 | GO.Rt.No.17 | విద్యాదీవెన |
| 3 | 11.03.2020 | 24,32,66,000 | GO.Rt.No.17 | విద్యాదీవెన |
| 4 | 18.04.2020 | 41,68,00,000 | GO.Rt.No.31 | విద్యాదీవెన |
| 5 | 28.04.2020 | 1,37,07,000 | GO.Rt.No.60 | విద్యాదీవెన |
| 6 | 26.04.2020 | 1,23,00,000 | GO.Rt.No.59 | విద్యాదీవెన |
| 7 | 26.04.2020 | 3,29,93,000 | GO.Rt.No.58 | విద్యాదీవెన |
| 8 | 26.04.2020 | 50,05,20,000 | GO.Rt.No.57 | విద్యాదీవెన |
| 9 | 01.06.2020 | 31,14,80,000 | GO.Rt.No.63 | విద్యాదీవెన |
| 10 | 09.06.2020 | 9,44,70,000 | GO.Rt.No.65 | విద్యాదీవెన |
| 11 | 25.06.2020 | 68,93,000 | GO.Rt.No.82 | విద్యాదీవెన |
| 12 | 02.07.2020 | 48,000 | GO.Rt.No.79 | పెన్షన్ కానుక |
| 13 | 28.07.2020 | 42,84,72,000 | GO.Rt.No.119 | విద్యాదీవెన |
| 14 | 11.08.2020 | 4,00,36,88,000 | GO.Rt.No.100 | చేయూత |
| 15 | 02.09.2020 | 4,32,000 | GO.Rt.No.111 | పెన్షన్ కానుక |
| 16 | 08.09.2020 | 1,44,96,00,000 | GO.Rt.No.113 | ఆసర |
| 17 | 03.11.2020 | 16,11,00,000 | GO.Rt.No.145 | విద్యాదీవెన |
| 18 | 08.11.2020 | 1,51,60,000 | GO.Rt.No.150 | వాహన మిత్ర |
| 19 | 08.11.2020 | 4,61,30,000 | GO.Rt.No.151 | వాహన మిత్ర |
| 20 | 12.11.2020 | 29,24,44,000 | GO.Rt.No.156 | చేయూత |
| 21 | 12.11.2020 | 60,19,000 | GO.Rt.No.155 | చేయూత |
| 22 | 12.11.2020 | 36,75,38,000 | GO.Rt.No.154 | చేయూత |
| 23 | 25.02.2021 | 1,11,74,18,000 | GO.Rt.No.15 | పెన్షన్ కాను |
| 24 | 14.06.2021 | 5,09,60,000 | GO.Rt.No.70 | వాహనమిత్ర |
| 25 | 14.06.2021 | 4,97,000 | GO.Rt.No.71 | తోడు |
| 26 | 28.07.2021 | 42,84,72,000 | GO.Rt.No.119 | విద్యదీవెన |
| 27 | 09.08.2021 | 13,68,000 | GO.Rt.No.131 | నేతన్న నేస్తం |

**మళ్లించిన నిధుల మొత్తం – రూ.1483.62 కోట్లు**

**తీర్మానం:– మూడేళ్ల పాలనలో బడుగులకు జగన్ రెడ్డి ఇచ్చిన హామీల అమలులో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ప్రభుత్వ విధ్వంసకర పాలన, అరాచకాలు, దాడులు, అప్రజాస్వామిక విధానాలతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు తీవ్రంగా నష్టపోయాయి. సబ్ ప్లాన్ నిధుల దారిమళ్లింపు నిలుపుదల చేసి ఎస్సీ, ఎస్టీ మైనారిటీ వర్గాల ప్రాంతాలలో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేయాలి. అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు కట్టిపెట్టి రాజ్యాంగ పరంగా బడుగు, బలహీన, మైనారిటీ వర్గాలకు గత ప్రభుత్వం అమలు చేసిన సాధికార సంక్షేమ ఫలాలు అమలుపరచాలి.**

# ఆర్థిక సంక్షోభం




## లూటీ కోసమే భారీగా అప్పులు

జగన్ రెడ్డి అహంభావం, చేతగానితనం, మొండితనంతో మూడేళ్లలోనే ( 2019,2020, 2021) రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రభుత్వం నిజాలను తొక్కిపెట్టి అసత్యాలను ప్రచారం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఎంత తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందో కింద పేర్కొన్న వివరాలను పరిశీలిస్తే ప్రతి ఒక్కరికీ అర్థమైపోతుంది.

**రాష్ట్ర ఆర్థిక పరిస్థితి** (రూ కోట్లలో)

| | అంశం | మూడేళ్ల టిడిపి పాలన 2016 TO 2018 | మూడేళ్ల వైసీపీ పాలన 2019 TO 2021 | OVER AND ABOVE TDP 3 YEARS +/- |
|---|---|---|---|---|
| 1. | రెవెన్యూ వసూళ్లు (అప్పులతో సహా) | 1,65,507 | 2,52,369 | +86,865 |
| 2. | రెవెన్యూ రాబడులు, బహిరంగ మార్కెట్ అప్పులు, కేంద్ర నిధులు, గ్రాంట్లు | 3,18,716 | 4,44,711 | +1,25,995 |
| 3. | కార్పొరేషన్ అప్పులు | | 3,32,569 | |
| 4. | బహిరంగ మార్కెట్+కార్పొరేషన్ అప్పులు | | 4,83,791 | |
| | మొత్తం (2+3) | | 7,77,280 | |

బహిరంగ మార్కెట్ రుణాలతో సహా రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం టిడిపి మూడేళ్లలో రూ.1,65,507కోట్లు ఉంటే, వైసిపి ప్రభుత్వ 3ఏళ్లలో రూ 2,52,369 కోట్లుగా ఉంది. టిడిపి హయాం కంటే రూ 86,865 కోట్లు అధికం. ఆదాయం తగ్గిందనే మాట పచ్చి అబద్దం. వీటికి కేంద్రం నుంచి వచ్చే నిధులు డివల్యూషన్స్ మరియు గ్రాంట్ ఇన్ ఎయిడ్ కూడా కలిపితే రాష్ట్ర ప్రభుత్వ మొత్తం ఆదాయం టిడిపి మూడేళ్లలో రూ 3,18,716కోట్లు ఉంటే, వైసిపి మూడేళ్లలో రూ.4,44,711 కోట్లుగా ఉంది. అంటే రూ 1,25,995 కోట్లు ఎక్కువ. ఆదాయంలో అనేక రాష్ట్రాల కన్నా ఆంధ్రప్రదేశ్ మెరుగ్గా ఉంటే, పనితీరులో, వివిధశాఖల పురోగతిలో మాత్రం అట్టడుగున ఉండటం గమనార్హం. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే కోవిడ్ 19 ప్రభావం రాష్ట్ర ఆదాయంపై తక్కువే అనేది విశదం అవుతోంది.

గత మూడేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఖర్చు చేసిన మొత్తం రూ.7,77,280 కోట్లకు పారదర్శకతగాని, కనీస జవాబుదారీతనంగాని లేకపోవడం శోచనీయం.

- రెవిన్యూలోటు 2018-19లో రూ 13,898కోట్లు ఉంటే, 2021-2022(రివైజ్డ్ ఎస్టిమేట్స్)లో రూ 66,280కోట్లకు పెరిగిపోయింది. అంటే రూ 52,291కోట్లు అధికం (376%).
- ద్రవ్యలోటు 2018-19లో రూ 35,440కోట్లు ఉంటే, 2021-22(ఆర్ ఈ)లో రూ 78,826కోట్లకు పెరిగిపోయింది. అంటే రూ 43,386కోట్లు అధికం(122.4%).
- ఓపెన్ మార్కెట్ అప్పులు 2018-19లో రూ 34,757కోట్ల నుంచి, 2021-22లో రూ 51,500కోట్లకు పెరిగాయి. రూ 16,743కోట్లు అధికంగా తెచ్చారు(48.2%).
- బడ్జెట్‌లో చూపని అప్పులు 2018-19లో రూ 54వేల కోట్లనుంచి, 2021-22లో రూ 1,18,565కోట్లు అధికంగా చేశారు. 219.6% ఎక్కువ.
- ఓపెన్ మార్కెట్ అప్పులు, బడ్జెట్ వెలుపలి అప్పులు మొత్తం కలిపి 2018-19లో రూ 88,757కోట్లు ఉంటే, 2021-22కు రూ 1,35,311కోట్లకు పెరిగాయి. 152.5% ఎక్కువ.

ఆదాయంలో మిగిలిన రాష్ట్రాలకన్నా ఏపి మెరుగ్గా ఉండగా, పురోగతిలో మాత్రం అధోగతికి దిగజారింది. ప్రభుత్వం రుణాల గ్యారంటీకిచ్చిన బడ్జెట్ మాన్యువల్ పరిమితి మించిపోయాయి. ఇవి 90%నుంచి 180%కు పెరిగాయి, రెట్టింపు అయ్యాయి.  ఎఫ్.ఆర్.బి.ఎం నిబంధనలు ఉల్లంఘించారు. కేంద్రం నుంచి గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఎక్కువ రాబట్టడంలో విఫలం చెందారు. వివిధ శాఖలకు అసెంబ్లీ ఆమోదం పొందిన బడ్జెట్ కేటాయింపులను గాలికి వదిలేశారు. అసెంబ్లీ గౌరవాన్ని మంటగలిపారు. సహజ వనరులను జె గ్యాంగ్ నిలువు దోపిడీ చేయడంతో రాష్ట్ర ఆదాయానికి గండి పడింది., ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తమైంది.

## కుదేలైన రాష్ట్ర ఆర్థికరంగం - ఆకాశాన్నంటిన ఖర్చులు:

రెవిన్యూ వ్యయం రూ 1,28,569కోట్ల(2018-19) నుంచి రూ 1,96,022కోట్లకు (2021-22) పెంచేశారు. మూలధన వ్యయం రూ 19,976కోట్ల నుంచి(2018-19), రూ 13,422కోట్లకు(2021-22)తగ్గించేశారు. మొత్తం వ్యయం వైసిపి మూడేళ్లలో రూ 1,63,959 కోట్లనుంచి, రూ 2,24,226 కోట్లకు పెరిగాయి.

జి.ఎస్.డి.పి (స్థిరధరల ప్రకారం) టిడిపి ప్రభుత్వ హయాంలో రెండంకెల వృద్ధి ఉంటే, వైసిపి పాలనలో నెగటివ్ గ్రోత్(మైనస్ 2.58)కు దిగజార్చారు. తలసరి ఆదాయం(స్థిరధరల ప్రకారం) టిడిపి హయాంలో రెండంకెల్లో ఉంటే, వైసిపి 3ఏళ్లలో సింగిల్ డిజిట్(1.03%)కు పతనమైంది.

ప్రత్యక్ష నగదు బదిలీ(డిబిటి)లో ఆంధ్రప్రదేశ్ ర్యాంకు 19వ స్థానానికి పడిపోయింది. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో 13 వ స్థానానికి పడిపోయింది. మూడేళ్లలో మొత్తం అప్పులు రూ 4,83,791కోట్లు తెస్తే, సంక్షేమంపై ఖర్చుచేసింది కేవలం రూ.1,20,000కోట్లు. మిగిలిన రూ.3,63,791కోట్లు ఏమయ్యాయి..? ఎవరి జేబుల్లోకి పోయాయి..? ఈ 3,63,791కోట్లకు లెక్కలను పారదర్శకంగా ప్రజలకు బహిరంగ పరచాలి. లేనిపక్షంలో ఈ భారీ మొత్తం(రూ 3,63,791కోట్లు) వెళ్లింది వైసిపి నాయకుల జేబుల్లోకేనని ప్రజలంతా భావిస్తారు.

ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీ చేసిన మల్టీ డైమన్షనల్ పావర్టీ ఇండెక్స్ (MDPI) ప్రకారం ఆంధ్రప్రదేశ్ 20వ స్థానంలో ఉంది. గినీ ఆర్థిక అసమానతలలో రాష్ట్రం 34వ స్థానం నుంచి 43కు ఎగబాకింది. వైసీపీ దుష్టచతుష్టయం పేదల జీవితాలకు శాపంగా మారింది. ప్రజల కొనుగోలుశక్తి దారుణంగా పడిపోయింది, పొదుపుశక్తి పూర్తిగా మందగించింది. గత మూడేళ్లలో చేపట్టిన అభివృద్ధి మచ్చుకైనా లేదు. దేశవిదేశాల్లో ఆంధ్రప్రదేశ్ అప్రదిష్టపాలైంది, దీనితో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరూ ముందుకు రాని దుస్థితి. నిరుద్యోగం ప్రబలిపోయింది. సంక్షేమం చట్టుబండలైంది, అన్నివర్గాల ప్రజల్లో అశాంతి నెలకొంది.

కరోనా కన్నా జగన్ చేతగానితనమే ఆర్థిక దుస్థితికి కారణం. రాష్ట్రం ఆర్థికంగా దివాలా తీయడానికి ప్రధాన కారకుడు జగన్మోహన్ రెడ్డే. ఆయన తన తప్పుడు విధానాలతో, అహంభావం, చేతగానితనం, మొండితనంతో చేతులారా రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టాడు, భావితరాల భవిష్యత్ ను సర్వనాశనం చేశారు. నాశనానికి నిలువెత్తు రూపంగా జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర చరిత్రలో మిగిలిపోతాడు. అసమర్థుడి పాలన సృష్టించిన వినాశనం ప్రజల కళ్లెదుటే ఉంది. రాబోయే ఎన్నికల్లో ఈ దుష్టచతుష్టయ పాలకుడైన జగన్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్పి రాష్ట్రాన్ని, భావితరాల భవిష్యత్ ను కాపాడాలి.

**తీర్మానం:– పరిమితికి మించి అప్పులు చేస్తూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేయటాన్ని మహానాడు తీవ్రంగా ఖండిస్తోంది. నాశనానికి నిలువెత్తు రూపంగా జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర చరిత్రలో మిగిలిపోతాడు. అసమర్థుడి పాలన సృష్టించిన వినాశనం ప్రజల కళ్లెదుటే ఉంది. రాబోయే ఎన్నికల్లో ఈ దుష్టచతుష్టయ పాలకుడైన జగన్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్పి రాష్ట్రాన్ని, భావితరాల భవిష్యత్ ను కాపాడాలి.**

# మానవ వనరులు నిర్వీర్యం (విద్య, వైద్యం)






తిరుపతి రుయా ఆసుపత్రి వైకాపా అంబులెన్స్ మాఫియా అరాచకం - బిడ్డ శవాన్ని బైక్‌పై తీసుకెళ్లిన తండ్రి

**ఆర్థిక వ్యవస్థలో విద్యా, వైద్య రంగాలు అత్యంత కీలకమైనవి. దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నా, పేదరిక నిర్మూలన జరగాలన్నా ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య, వైద్యం ఉచితంగా అందించాలి. ప్రజల జీవన విధానాన్ని అనునిత్యం ప్రభావితం చేసే ఈ రెండు రంగాలను గడిచిన మూడేళ్లుగా తీవ్ర నిర్లక్ష్యం చేశారు. ముఖ్యంగా ప్రజారోగ్యానికి తెలుగుదేశం ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చింది. రోగం వచ్చాక ఇబ్బందులు పడేకన్నా అది రాకముందే నివారణచర్యలు తీసుకోవడమే ముఖ్యమన్న వైద్యరంగంలోని మూల సూత్రంతో టీడీపీ ప్రభుత్వం నాడు పనిచేసింది. కానీ జగన్మోహన్ రెడ్డి అసమర్థత వల్ల రాష్ట్రంలో వైద్య సేవలు దిగజారాయి. ప్రభుత్వాసుపత్రుల్లో మౌలిక సదుపాయాల నుంచి అంబులెన్స్‌ల నిర్వహణ వరకూ అంతటా వైఫల్యమే. నాడు-నేడు కింద వైద్య రంగం అభివృద్ధికి వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని ప్రగల్భాలు పలికే ముఖ్యమంత్రి ఆచరణలో బాధ్యత మరిచి వ్యవహరించడంతో ప్రజలు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది.**

కరోనా మొదటి దశ నుంచి ఇప్పటి వరకూ ఆరోగ్య శాఖలో రూ.2,800 కోట్లకు పైగా బిల్లులు బకాయి పెట్టడంతో కాంట్రాక్టర్లు ముందుకురాక రాష్ట్రంలో ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయి. తిరుపతి రుయాలో అంబులెన్స్ దందా, కరెంటు కోతలతో ఆస్పత్రుల్లో టార్చ్ లైట్ల వెలుతురులో పురుళ్లు, వెంటిలేటర్ పనిచేయక నవజాత శిశువుల మృతి ఘటనలు... వైద్య రంగంపై ప్రభుత్వానికి ఏపాటి శ్రద్ధ ఉందో తెలియజేస్తున్నాయి. జాతీయ హెల్త్ మిషన్ కింద వస్తున్న వేల కోట్ల నిధులనూ దారి మళ్లించేస్తున్నారు. నీతి ఆయోగ్ రిపోర్ట్ ప్రకారం ఆరోగ్య రంగం పనితీరులో 2వ స్థానం నుంచి 4వ స్థానానికి, పనితీరు పెరుగుదలలో 2వ స్థానం నుంచి 10వ స్థానానికి రాష్ట్రాన్ని దిగజార్చిన ఘనత జగన్ రెడ్డిదే.

## ఆరోగ్యశ్రీ కాదు అనారోగ్యశ్రీ:

ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు వైద్యం అందడంలేదు. రూ.600 కోట్లకు పైబడి ఆరోగ్యశ్రీ బకాయిలు ఉన్నా రూపాయి కూడా క్లియర్ చేయకపోవడంతో ఉచిత వైద్యం చేయడానికి నెట్‌వర్క్ ఆస్పత్రులు ముందుకురావడంలేదు. కరోనా సమయంలోనూ ఆరోగ్యశ్రీ కింద వైద్యం అందక పేద రోగులు ఇబ్బందులు పడ్డారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనైతే ఆరోగ్యశ్రీ కింద కరోనాకు వైద్యం చేయమని బోర్డులే పెట్టేశారు. పేదల ఉచిత వైద్యానికి ఉపయోగించాల్సిన ఆరోగ్యశ్రీ నిధులను కొత్త మెడికల్ కాలేజీలకు దారి మళ్లించారు.

## కోమాలో సీఎంఆర్ ఎఫ్ :

టీడీపీ హయాంలో పేదల పాలిట సంజీవనిగా పనిచేసిన సీఎంఆర్ ఎఫ్ ను వైసీపీ ప్రభుత్వం ఐసీయూలోకి నెట్టేసింది. నాడు నవ్యాంధ్రలోని 13 జిల్లాల్లో 2.23 లక్షలమందికి రూ. 1,523 కోట్ల సాయం చేయగా మూడేళ్లుగా నామమాత్రపు సాయంతో చేతులు దులుపుకున్నారు. కార్మికులకు వైద్యం అందిస్తున్న ఈఎస్ ఐను అంపశయ్యపైకి నెట్టారు.

| సంవత్సరం | లబ్ధి | చేసిన ఖర్చు (రూ.కోట్లలో) |
|---|---|---|
| 2004-2014 | 1.85 లక్షలు | 757 |
| 2014-2019 | 2,23,211 | 1,523 |
| 2019-2022 | 70902 | 429 |

## గ్రాఫిక్స్ తో మెడికల్ కాలేజీల మాయ !

16 మెడికల్ కాలేజీలు, 16 మెడికల్ హబ్ లు ఏర్పాటు చేస్తామంటూ మూడేళ్లుగా ఊదరగొడుతూనే ఉన్నారు. ఆ పనులు ఎప్పటికి పూర్తవుతాయో తెలియని పరిస్థితి. నూతన కాలేజీల నిర్మాణానికి నాబార్డు, జాతీయ బ్యాంకు నుంచి రుణం వస్తున్నప్పటికీ రాష్ట్రం ప్రభుత్వం అదే స్థాయిలో నిధులు విడుదల చేయకపోవడంతో పనులు ఒక్క అంగుళం కూడా ముందుకు సాగని పరిస్థితి నెలకొంది.

## కరోనా కట్టడిలో వైఫల్యం

కరోనాతో ప్రపంచం వణుకుతున్న సమయంలో.. పారాసిటమాల్, బ్లీచింగ్ పౌడర్ సరిపోతుందని ప్రకటించడం ద్వారా ప్రజారోగ్యంపట్ల తన చిత్తశుద్ధిని జగన్ రెడ్డి బయటపెట్టారు. కరోనా వస్తది, పోతది, వైరస్ తో సహజీవనం తప్పదంటూ బాధ్యతారాహిత్యంగా మాటలాడారు. కొవిడ్ సమయంలో ఆహారం, మందులు, సర్జికల్ వస్తువులను సరఫరా చేసిన కాంట్రాక్టర్లకు సేవలు అందించిన ఫ్రంట్ లైన్ వారియర్స్ కు కూడా బిల్లులు చెల్లించలేదు. కరోనా మృతుల కుటుంబాలకు రూ. 50,000 వేలు పరిహారం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో కేంద్ర విపత్తుల నిధి నుంచి రాష్ట్రానికి రావాల్సిన వాటా ఉంది. ఆదేశాలు అమలు చేయలేదు. బాధిత కుటుంబాలకు పరిహారం ఇవ్వకుండా ఆ నిధులనూ దుర్మార్గంగా పీడీ ఖాతాలకు బదిలీ చేసేసుకున్నారు.

## కొవిడ్ మరణాలపై దొంగ లెక్కలు:

దొంగ లెక్కలతో కొవిడ్ మరణాలను తక్కువ చేసి చూపించారు. కరోనా ఫస్ట్, సెకండ్ వేవ్ లలో ఏపీ దేశంలోనే

మొదటి మూడుస్థానాల్లో నిలిచేది. హెూం ఐసోలేషన్ లో చికిత్స పొందుతూ చనిపోయిన వారివి సహజ మరణాలుగా ప్రభుత్వం లెక్కకట్టేసింది. కరోనా తొలి కేసు నమోదైన 2020 ఏప్రిల్ నుంచి 2022 డిసెంబర్ వరకూ 80వేల మందికి పైగా మరణ ధృవీకరణ పత్రాలు అందించామని ఆరోగ్యశాఖ అధికారికంగా ప్రకటించిదంటే వైరస్ తీవ్రత రాష్ట్రంలో ఎంతలా ఉందో అర్థం చేసుకోవచ్చు. మొదటి దశలో కరోనా టెస్టింగ్ కిట్లు, బ్లీచింగ్ పౌడర్ కొనుగోలులో భారీ అవినీతి చేసి కోట్లు కొట్టేసిన వైసీపీ నేతలు కరోనా సెకండ్ వేవ్ లో అంతకుమించిన అవినీతికి పాల్పడ్డారు. ఒక్కో ఆక్సిజన్ సిలెండర్ రూ. 15 వేలు. రెమ్ డెసివర్ ఇంజక్షన్ లక్ష రూపాయలకు పైగా అమ్ముకుని సొమ్ము చేసుకున్నారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి పోరాడిన ఫ్రంట్ లైన్ వారియర్స్ కు వేతనాలు నిలిపేయడమే కాకుండా అమానుషంగా ఉద్యోగాల నుంచి తొలగించారు.

## రెడ్ నోటీస్ తో పరువు తీశారు:

కరోనా సమయంలో వైద్య పరికరాలు సరఫరాకు సంబంధించిన బిల్లులు చెల్లించకపోవడంతో ఏఐఎంఈడీ ఏకంగా ఏపీకి రెడ్ నోటీస్ ఇచ్చింది. కాంట్రాక్టర్లు ఎవరూ ఏపీకి పరికరాలు పంపిణీ చేయొద్దని నోటీసులో పేర్కొన్నారంటే ఎంతటి అవమానమో జగన్ రెడ్డి ఆలోచించారా? మరోవైపు కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి పోరాడిన ఫ్రంట్ లైన్ వారియర్స్‌కు వేతనాలు నిలిపేయడమే కాకుండా అమానుషంగా ఉద్యోగాల నుంచి తొలగించారు.

## నరకకూపాలుగా ప్రభుత్వాసుపత్రులు:

రాష్ట్రంలో ప్రభుత్వాసుపత్రుల పరిస్థితి దయనీయంగా ఉంది. ముఖ్యంగా నిధుల కొరత వెంటాడుతోంది. జాతీయ ఆరోగ్య మిషన్ కింద వివిధ పథకాల అమలు కేంద్రం ఇచ్చిన నిధులకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం వాటా కింద రూ. 1300 కోట్ల వరకూ జమ చేయాల్సి ఉన్నా దానిపై ఆర్థికశాఖ నోరుమెదపడం లేదు. ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు లేక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## ఆరోగ్యశాఖ నిధుల మళ్లింపు:

ఆరోగ్యశాఖ నిధులను ప్రభుత్వం ఇతర అవసరాలకు మళ్లించడంతో బీపీ, షుగర్ మాత్రల నుంచి సర్జరీలకు వాడే గ్లౌజులు వరకూ రోగుల కుటుంబసభ్యులు బయట నుంచి తెచ్చుకోవాల్సిన పరిస్థితి. ఎంత దారుణమంటే కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం గ్లౌజు, కుట్టువేసే దారం కూడా రోగులనే కొనుక్కొని తెచ్చుకోమంటున్నారు. జిల్లా ఆస్పత్రుల్లో వైద్యుల కొరతతో చికిత్స కోసం రోగులు గంటలతరబడి నిరీక్షించాల్సి వస్తోంది. ఐసీయూల్లో ఆక్సిజన్ అందించే పరికరాలు సరిగా పనిచేయడం లేదు. అలాగేఆస్పత్రులపై ప్రభుత్వ పర్యవేక్షణ లేకపోవడమే విజయవాడ గ్యాంగ్ రేప్ వంటి ఘటనలకు కారణం.

## నత్తనడకన నాడు -నేడు పనులు

రాష్ట్రవ్యాప్తంగా నాడు – నేడు కింద చేపట్టాల్సిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్యశాఖ ఉపకేంద్రాల నిర్మాణ పనులు పునాదులు దాటడం లేదు. పడుతున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనులు మందగొడిగా సాగుతున్నాయి. వీటి అభివృద్ధి పనులకు బడ్జెట్‌లో రూ. 2,000 కోట్లు కేటాయించిన ప్రభుత్వం కేవలం రూ. 23 కోట్లే ఖర్చుచేయడంతో

కనీసం మందులు కూడా దొరక్క రోగులు అవస్థలు పడుతున్నారు. విజయవాడు, విశాఖ, తిరుపతి వంటి నగరాల్లో చిన్న పిల్లల ఆస్పత్రులు, ఉద్దానం సహా, గిరిజన ప్రాంతాల్లో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించి ఏళ్లుగడుస్తున్నా పనులు ముందుకు కదలడంలేదు. మందులు, శస్త్ర చికిత్సల విషయంలోనూ ఇదే పరిస్థితి.

**మహానాడు తీర్మానం: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అసమర్థత, చేతకానితనం, ప్రభుత్వ లోపభూయిష్ట విధానాల వల్లే వైద్యారోగ్యం ప్రమాదంలో పడింది. సకాలంలో వైద్యం అందక ప్రజలు చనిపోతున్నా పట్టించుకోవడం లేదు. ప్రభుత్వాసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, పేదలకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మహానాడు వేదికగా తెలుగుదేశం పార్టీ తీర్మానం చేస్తోంది.**

# విద్యా వ్యవస్థ నిర్వీర్యం

తెలుగుదేశం ప్రభుత్వం విద్యా వ్యవస్థను గాడిలో పెట్టి విద్యార్థులను తీర్చిదిద్దితే జగన్ రెడ్డి ప్రభుత్వం మాత్రం నిర్వీర్యం చేసి విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్నారు.

అయిదేళ్ల పాలనలో టీడీపీ ప్రభుత్వం 14.61 శాతం నిధులు కేటాయించి ఖర్చు చేస్తే జగన్ రెడ్డి ఏడాదికి 10 శాతం మించి కేటాయింపులు చేయలేదంటే విద్యా వ్యవస్థపై ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అర్థమవుతుంది.

(రూ.కోట్లలో)

| సంవత్సరం | మొత్తం బడ్జెట్ | విద్యపై కేటాయించినది | శాతం |
|---|---|---|---|
| 2015-16 | 113049 | 13726 | 16.44 |
| 2016-17 | 135069 | 16543 | 15 |
| 2017-18 | 156999 | 18159 | 14 |
| 2018-19 | 191064 | 22803 | 13 |
| 2019-20 | 227975 | 19527 | 11.67 |
| 2020-21 | 224789 | 22604 | 9.94 |
| 2021-22 | 229779 | 24624 | 9.33 |

నాణ్యమైన విద్యలో టీడీపీ పాలనలో రాష్ట్రం 3వ స్థానంలో ఉంటే 19వ స్థానానికి జగన్ రెడ్డి దిగజార్చారు. పాఠాలు చెప్పే ఉపాధ్యాయులచే మద్యం షాపుల వద్ద మద్యం అమ్మించారు. మాతృభాషకు తూట్లు పొడుస్తున్నారు, కరోనా సమయంలో దేశమంతా పరీక్షలు రద్దు చేస్తే జగన్ ప్రభుత్వం మాత్రం మొండిగా పరీక్షలు నిర్వహించబోయి సుప్రీంకోర్టు వాతలు పెడితే గాని వెనక్కి తగ్గలేదు.

## అమ్మ ఒడిని నాన్న బుడ్డిగా మార్చారు

విద్యార్థులకు స్కాలర్ షిప్స్ ఎగ్గొట్టి 'అమ్మ ఒడి' పేరుతో 84 లక్షల మంది విద్యార్థులుంటే కేవలం 44 లక్షల మందికి మాత్రమే అమలు చేసి దాదాపు 40 లక్షల మంది విద్యార్థులకు నమ్మకద్రోహం చేశారు. బడికి వెళ్లే ప్రతి విద్యార్థికి

అమ్మ ఒడిని ఇస్తామని హామీ ఇచ్చి నేడు ఇంటికి ఒక్క విద్యార్థికి మాత్రమే అమలు చేస్తున్నారు. ఏటా అమ్మ ఒడి ఇస్తాం అని చెప్పి 2021-22కు ఎగనామం పెట్టారు? రూ.15వేలు నుంచి రూ.14వేలకు కుదించి నాన్న బుడ్డి పేరుతో రూ.40వేలు గుంజుకుంటున్నారు.

## పేద విద్యార్థులు విదేశాల్లో చదువుకునే అవకాశాన్ని దూరం చేసిన జగన్ రెడ్డి

పేద విద్యార్థులు విదేశాల్లో విద్యను అభ్యసించాలనే కలను శ్రీ చంద్రబాబు సాకారం చేసి చూపారు. టీడీపీ పాలనలో 4,528 మంది విద్యార్థుల విదేశీ విద్యకు రూ. 378కోట్ల ఆర్థిక సాయం అందించారు. విదేశీ విద్య పథకం ద్వారా పూర్తి స్థాయి ఫీజురీయంబర్స్ మెంట్ ఇస్తామని ఎన్నికల ముందు జగన్ రెడ్డి హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే విదేశీ విద్య పథకం రద్దు చేయడం వలన గతంలో విదేశాలకు వెళ్లి విద్యను అభ్యసిస్తున్న వేలాది మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, కాపు విద్యార్థులు తమ చదువులను మధ్యలో ఆపేస్తున్నారు.

## ఎయిడెడ్ విద్యా వ్యవస్థ నాశనం

దశాబ్దాలుగా ఉన్న ఎయిడెడ్ విద్యా సంస్థలను నిర్వీర్యం చేసి, వాటి ఆస్తులు, భూములను కాజేసి, 90శాతం మంది బడుగు, బలహీన విద్యార్థులను ప్రభుత్వం రోడ్డున పడేసింది.

## నాడు నేడు పథకం కాదు రంగుల మార్పు పథకం

నాడు నేడు పథకం పేరుతో రూ.16 వేల కోట్ల దోపిడీకి తెగబడ్డారు. ఈ పథకం పేరుతో వైసీపీ నాయకులు ప్రచార ఆర్భాటాలు చేసుకుంటూ, మరోవైపు లోపభూయిష్టమైన పనులతో విద్యార్థుల ప్రాణాలు తీశారు. కాంట్రాక్టర్లు, స్థానిక వైసీపీ నేతలకు లబ్ధి చేకూర్చేలా అంచనాలను భారీగా పెంచారు. 'నాడు-నేడు' పనుల విషయంలో ఒత్తిళ్లతో ప్రధానోపాధ్యాయులు మనోవేదనకు గురయ్యారు

## విద్యా కానుక పేరుతో విద్యార్థులకు మోసపు కానుక

కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతంతో ఒక జత బూట్లు, రెండు జతల సాక్సులు, నోట్ బుక్స్ కూడా గతంలో పంపిణీ చేశారు. చంద్రబాబు నాయుడు గారి హయాంలో 8-9 తరగతుల విద్యార్థినులందరికీ సైకిళ్లు అందజేస్తే జగన్ ప్రభుత్వం ఈ సైకిళ్లు తుప్పుబట్టి శిథిలావస్థకు చేరుకునేలా చేశారు. పసి పిల్లల పాఠ్యపుస్తకాలకు, బెల్టులకు సైతం వైసీపీ రంగులు వేసారు. స్కూల్ బ్యాగ్ పంపిణీలోను రూ.18 కోట్ల అవినీతికి పాల్పడ్డారు.

## విద్యా దీవెన కాదు విద్యార్థులకు దగా దీవెన

చంద్రన్న ప్రభుత్వం ఫీజ్ రీయంబర్స్ మెంట్ 16 లక్షల మంది విద్యార్థులకు ఇవ్వగా జగన్ రెడ్డి ప్రభుత్వం 11 లక్షల మందికి కుదించింది. దాదాపు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్‌ను దూరం చేసి భవిష్యత్ నాశనం చేశాడు. ఫీజ్ రీయంబర్స్ మెంట్ ను జగనన్న విద్యాదీవెన పథకం పేరుతో నిధులను ఏటా నాలుగు విడతలుగా తల్లుల ఖాతాల్లో నిధులు వేస్తామని హామీ ఇచ్చి గత ఏడాది రెండు విడతలు మాత్రమే అమలుచేసి విద్యార్థులకు అన్యాయం చేశారు. అయితే వాటిల్లో 40 శాతం మంది ఫీజులను కళాశాలలకు చెల్లించడం లేదని న్యాయస్థానాలు కూడా వ్యాఖ్యానించాయి.

## వసతి దీవెన పేరుతో విద్యార్థులను మోసం చేసిన జగన్ రెడ్డి

టీడీపీ హయాంలో డైట్ చార్జీలు నెలకు రూ. 1,450 (10 నెలలు x 1,450 = 14,500 + కాస్మోటిక్స్ రూ.5,000 మొత్తం ఒక్కొక్క విద్యార్థికి ఏడాదికి రూ.19,500 లబ్ది చేకూరేది కాని జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన

తరువాత ఐటీఐ విద్యార్థులకు రూ. 10 వేలు, పాలిటెక్నిక్ చదివే వారికి రూ. 15 వేలు, డిగ్రీ/పీజీ విద్యార్థులకు రూ. 20 వేలు చెల్లిస్తున్నారు. అది కూడా విడతల వారీగానే.

### ఉపాధ్యాయ వ్యవస్థ నాశనం

కరోనా సమయంలో దాదాపు 1500 మంది ఉపాధ్యాయులు చనిపోతే ప్రభుత్వం వారి కుటుంబాలను ఆదుకోలేదు. పీఆర్సీకి వ్యతిరేకంగా పోరాడుతున్నారని కక్షతో కుట్ర పూరితంగా బయోమెట్రిక్‌లు ఏర్పాటు చేశారు. పీఆర్సీ అమలు చేయమని, సీపీఎస్ రద్దు చేయమని కోరినందుకు ఉపాధ్యాయులను వైసీపీ నాయకులు అవమానాలకు గురి చేశారు. దాదాపు 20వేల ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయలేకపోతున్నారు.

### బడుల మూసివేత దిశగా జగన్ రెడ్డి అడుగులు

మూడంచెల విధానాన్ని రద్దు చేస్తూ విద్యా వ్యవస్థకు తూట్లు పొడుస్తున్నారు. సరైన ప్రణాళిక లేకుండా 3,4,5 తరగతులను ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో విలీనం చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం విద్యా వేత్తలను ఆందోళనకు గురి చేస్తోంది. 250 మీటర్ల పరిధిలో ఉండే ప్రాథమిక పాఠశాలలను ఇప్పటికే విలీనం చేస్తున్నారు. దీనితో దాదాపు 9,500 పాఠశాలలు మూతపడుతున్నాయి.

### వసతి గృహాల్లో బిల్లులు చెల్లించక విద్యార్థుల పొట్టకొడుతున్న జగన్ రెడ్డి

బిల్లులు చెల్లించకపోవడం వలన వేలాది మంది విద్యార్థులు పస్తులుంటున్నారు. రంగుల పేరుతో వేల కోట్ల ప్రజాధనం దోపిడి చేస్తున్నారు గాని పాఠశాలలకు వచ్చే విద్యార్థులను పట్టించుకోవడం లేదు. సరుకులు, కాస్మెటిక్స్, పారిశుధ్యం, వంట, సెక్యూరిటీ సిబ్బందికి జీతాలు, గ్యాస్ బిల్లులు సహా చెల్లించకపోవడంతో హాస్టళ్లలో ఉండి చదువుకోవాల్సిన విద్యార్థులు ఇంటి బాట పట్టారు.

| అంశం | టీడీపీ (5 ఏళ్లల్లో) | వైసీపీ (3 ఏళ్లల్లో) |
|---|---|---|
| విద్యా వ్యవస్థకు చేసిన వ్యయం | రూ.1,31,000 కోట్లు | రూ.63,153.92 కోట్లు |
| బడ్జెట్ లో విద్యకు కేటాయించిన శాతం | 14 శాతం | 10 శాతానికి మించి లేదు |
| పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన | రూ.4,848 కోట్లు | నాడు నేడు పేరుతో దోపిడీ |
| డిజిటల్ వర్చువల్ క్లాస్ రూములు | 4,857 | లేవు |
| డిగ్రీ కళాశాలల్లో వర్చువల్ తరగతులు | 191 | లేవు |
| ఉన్నత పాఠశాలల్లో మౌలిక సదుపాయాల | రూ.205 కోట్లు (ఉపాధి హామీ పథకం కింద) | లేవు |
| ఫైబర్ గ్రిడ్ | 7500 పాఠశాలల్లో | లేవు |
| ప్రాథమిక, మధ్యమిక, మోడల్ ప్రైమరీ పాఠశాలల్లో | ఈ-హాజరు | నిర్లక్ష్యం |
| మున్సిపల్ పాఠశాలల్లో వర్చువల్ క్లాస్‌రూంలు | 500 | పట్టించుకోవడం లేదు |
| మరుగుదొడ్ల నిర్మాణం, మరమ్మతులు | 40, 665 పాఠశాలల్లో | నాడు నేడు పేరుతో దోపిడి |
| బాలికలకు సైకిళ్ల పంపిణీ | రూ.160 కోట్లతో 5,68,460 సైకిళ్ల పంపిణీ | రద్దు |

| అంశం | టీడీపీ (5 ఏళ్లలో) | వైసీపీ (3 ఏళ్లలో) |
|---|---|---|
| "స్కూల్ ఎడ్యుకేషన్ క్వాలిటీ ఇండెక్స్" | ఏపీ 3 స్థానంలో ఉందని నీతి ఆయోగ్ స్పష్టం | 19వ స్థానం |
| అదనపు తరగతి గదుల నిర్మాణం | 33,145 | 3వేల ప్రాథమిక పాఠశాలలు తొలగింపు |
| బాలికా వసతి గృహాలు | 143 | ఒక్కటీ లేదు |
| ఐఐటీ, ట్రిపుల్ ఐటీ విద్యాసంస్థలు | 11 జాతీయ సంస్థలకు 2,912 ఎకరాలు కేటాయింపు | పట్టించుకోవడం లేదు |
| పాఠశాలలకు ప్రహరీ గోడల నిర్మాణం | 21,249 | లేవు |
| మధ్యాహ్నం భోజన పథకం | 45,528 పాఠశాలల్లో 35 లక్షల మంది విద్యార్థులు | ఇంటర్ విద్యార్థులకు పథకం రద్దు – బకాయిలు పెండింగ్ పెట్టడంతో అర్ధాకలితో విద్యార్థులు |
| విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకుల పోస్టింగ్ | 1,385 | లేవు |
| 11 విశ్వవిద్యాలయాలకు వీసీలు | 9 మంది వీసీల నియామకం | జగన్ రెడ్డి వర్గానికి ప్రాధాన్యం |
| స్కాలర్ షిప్ లు | 71 లక్షల మందికి రూ. 2,833 కోట్లు వ్యయం | రద్దు – అమ్మ ఒడి పేరుతో 84 లక్షలకు గాను కేవలం 44 లక్షల మంది విద్యార్థులకు అమలు – రూ.14వేలకు కుదింపు - గత ఏడాది ఎగనామం |
| విదేశీ విద్య | 4,528 మందికి రూ.378 కోట్లు సాయం | రద్దు |
| ఎన్టీఆర్ విద్యోన్నతి | 9,000 మంది విద్యార్థులకు రూ.142 కోట్ల సాయం | రద్దు |
| నిరుద్యోగ భృతి | 6 లక్షల మందికి అందజేత | రద్దు |
| ఎయిడెడ్ విద్యా వ్యవస్థ | పటిష్టానికి కృషి | భూములు దోచేందుకు నిర్వీర్యం |
| బెస్ట్ అవైలబుల్ స్కూల్ | ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు మెరుగైన విద్య | రద్దు |
| ఫీజ్ రీయంబర్స్ మెంట్ | 16 లక్షల మంది విద్యార్థులకు అమలు | 11 లక్షల మందికి మాత్రమే అమలు |
| మెస్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు | డైట్ చార్జీలు నెలకు రూ. 1,450 (10 నెలలు X1,450 = 14,500 + కాస్మొటిక్స్ 5,000 మొత్తం ఒక్కొక్క విద్యార్థికి ఏడాదికి 19,500 లబ్ధి – ఇంట్లో ప్రతి ఒక్క విద్యార్థికి అందేవి | ఐటీఐ విద్యార్థులకు రూ.10 వేలు, పాలిటెక్నిక్ చదివే వారికి రూ.15 వేలు, డిగ్రీ/పీజీ విద్యార్థులకు రూ.20 వేలు చెల్లిస్తారు. కాస్మొటిక్ చార్జీలు రద్దు |

**తీర్మానం:–** ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్నారు. విద్యా వ్యవస్థను అడ్డం పెట్టుకొని దోపిడీకి పాల్పడుతున్నారు. నాణ్యమైన విద్యను అందరికి అందించే వరకు బడుగు బలహీన వర్గాల తరుపున అవినీతి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని మహానాడు తీర్మానం చేస్తోంది.

తెలంగాణ తీర్మానాలు

# వ్యవసాయం, నీటి పారుదల రంగాల్లో వైఫల్యం నిర్వేదంలో తెలంగాణ రైతాంగం



**ప్రపంచాన్నే గడగడలాడించిన కరోనా కూడా మన రైతాంగం ముందు తలవంచింది. కరోనాలో రైళ్లు, బస్సులు, విమానాలు ఆగాయి కానీ వ్యవసాయం మాత్రం ఆగలేదు. లాక్‌డౌన్ ప్రభావం పరిశ్రమలు, రవాణా, ఉపాధి తదితర రంగాలన్నింటిపై పడ్డా మన రైతుల కష్టం మాత్రం ఆగలేదు. అది మన రైతాంగ విజయమే కాదు, వారి కర్తవ్యనిష్ట అలాంటిది. కరోనా మహమ్మారే మన రైతుల కర్తవ్యనిష్ట ముందు తలవంచింది, కానీ మన పాలకుల్లో మాత్రం కదలిక లేకపోవడం బాధాకరం. అంటే కరోనా కంటే పాలకుల నిర్లక్ష్యమే రైతుల పాలిట ప్రాణాంతకం అన్నమాట..**

రాష్ట్రానికి వచ్చే ఆదాయంలో 15% వ్యవసాయం అనుబంధ రంగాలనుంచే... కానీ 2% కూడా బడ్జెట్ కేటాయింపులు లేవు, కేటాయించినదాంట్లో 2%కూడా ఖర్చుచేసింది లేదు.

అన్ని పంటల పెట్టుబడులు రెండింతలు పెరిగాయి, కానీ మద్దతు ధర మాత్రం పెరగలేదు. విత్తనాలు, ఎరువులు, ఇతర ఇన్ పుట్స్ ధరలన్నీ పెరిగిపోయాయి. డీజిల్ రేట్లు పెరిగి ట్రాక్టర్ల అద్దె, కోతమిషన్ల అద్దె భారం రెట్టింపైంది. సబ్సిడీలకు మంగళం పాడేశారు, దీనితో రైతుల పరిస్థితి పెనం మీదనుంచి పొయ్యిలోకి నెట్టినట్లైంది.

విత్తనాల రాయితీ రద్దు చేశారు. ఇన్‌పుట్ సబ్సిడి ఎగ్గొట్టారు, క్రాప్ ఇన్సూరెన్స్ ఎగ్గొట్టారు, విపత్తు పరిహారం లేకుండా చేశారు..మెకనైజేషన్ లేదు..గోనె సంచులు ఇవ్వరు, టార్పాలిన్లు లేవు.. ఫసల్ బీమా యోజన నుంచి తెలంగాణ ప్రభుత్వం వైదొలగడంతో రైతులు రూ 934కోట్లు క్రాప్ ఇన్సూరెన్స్ లబ్దిని కోల్పోయారు.

అటు పెట్టుబడు ఖర్చులు పెరిగిపోయి, అకాల వర్షాలు, భారీ వర్షాలు, తెగుళ్ల వల్ల దిగుబడి తగ్గి, మరోవైపు పండిన పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయక... రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు, అప్పుల ఊబిలోకి నెడుతున్నారు..

రాష్ట్ర రైతాంగంలో 91.7% మంది అప్పుల్లో ఉన్నారని నివేదికలే వెల్లడిస్తున్నాయి... ఒక్కో రైతుకుటుంబంపై సగటు అప్పు రూ. 1,52,113.. రైతు కుటుంబాల్లో 14.2% మంది రోజుకూలీకి వెళ్తున్నారు.

వరి ధాన్యం ఏ గ్రేడ్ క్వింటాల్ మద్దతు ధర రూ. 1940, కామన్ వెరైటీ రూ 1960 కాగా, రైతులకు రూ 1500కూడా రావడంలేదు. మద్దతు ధరలోనే క్వింటా ధాన్యానికి రైతుకు రూ 660 నష్టం. మిల్లర్ల దోపిడితో ఇంకో రూ 400–500నష్టం..తరుగు పేరుతో ఇంకో దోపిడీ..

మొక్కజొన్న క్వింటాల్ మద్దతు ధర రూ. 1,900కాగా రైతుకు రూ. 1,500 కూడా రావడం లేదు. క్వింటాల్ కు రూ 370 రైతు కోల్పోయాడు.

కందులు 7,64,657ఎకరాల్లో సాగుచేయగా, 4.67లక్షల టన్నుల దిగుబడి వస్తే, కేంద్రం 80,142టన్నులు కొనుగోలుకు అనుమతిస్తే, రాష్ట్రం కొన్నది 2వేల టన్నులు కూడాలేదు. తెగుళ్ల బెడదతో మిర్చి రైతాంగం అల్లాడుతోంది. పంటను దున్ని తగులబెట్టుకొనే దుస్థితి వచ్చింది.

యాసంగిలో ప్రభుత్వం మాటనమ్మి ప్రత్యామ్నాయ పంటలు సాగుచేసిన రైతుల కష్టాలు అన్నీఇన్నీకావు. అటు దిగుబడి తగ్గి, ఇటు ధర లేక రెండిందాలా నష్టపోయారు. రైతురుణ మాఫీని దళారీల మోసంగా మార్చారు. రైతు రుణభారంలో తెలంగాణ 2వ స్థానంలో ఉంటే ఏపి మొదటి స్థానంలో ఉండటం సిగ్గుచేటు.

ఆదుకోవాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకదానిపై ఒకటి బురద జల్లుకుంటూ బ్లేమ్ గేమ్ ఆడటాన్ని రైతాంగం ఈసడిస్తోంది. అధికార పార్టీలే ఈవిధంగా రోడ్డెక్కడం గతంలో చూడలేదు. సమస్య పరిష్కరించే ప్రయత్నం చేయకుండా పరస్పర నిందారోపణలతో కాలక్షేపం చేయడం పలాయనవాదం. రాజ్యాంగ బాధ్యతలనుంచి తప్పించుకోవడం హేయం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రైతాంగ వ్యతిరేక ధోరణిని ఖండిస్తున్నాం.

ధాన్యం దిగుబడులు పెరగడం తమ ఘనతగా చెప్పుకునే నాయకులు పంట ఉత్పత్తుల కొనుగోళ్లను నిర్లక్ష్యం చేయడం రైతాంగ వ్యతిరేకం. 2000–01లో ఇలాగే విపరీతమ్మైన దిగుబడులు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అప్పటి ప్రధాని వాజ్‌పాయిపై ఒత్తిడితెచ్చి మొత్తం ధాన్యం కేంద్రం ద్వారా కొనిపించారు. ఆ చొరవ, సమర్ధత ప్రస్తుత పాలకుల్లో లోపించడం బాధాకరం.

పండిన ధాన్యం నిల్వకు గోనెసంచులివ్వరు, వానవస్తే ధాన్యం తడవకుండా టార్పాలిన్లు ఇవ్వరు.. కొనుగోలు కేంద్రాల్లో రైతుల పడిగాపులు, పొరుగు రాష్ట్రాలకు వెళ్లి అమ్ముకోవడం, రోడ్లపై ధాన్యం కుప్పలుపోసి తగులపెట్టడం, మనస్తాపంతో గుండెపోటుతో కుప్పలపై పడి ప్రాణాలు కోల్పోవడం, ఆత్మహత్యలు చేసుకోవడం, సూసైడ్ నోట్ లో సిఎం పేరు రాయడం.. వరి వేయమని చెప్పింది వాళ్లే, వరి వేస్తే ఉరేసుకున్నట్లేనని అనేది వాళ్లే, తెలంగాణ రైతాంగం దుస్థితికి ప్రత్యక్ష సాక్ష్యాలు..

ధరణి పోర్టల్ లోపాలు, డబుల్ రిజిస్ట్రేషన్లు, ఘర్షణలు, ఆత్మహత్యలు, హత్యలకు దారితీయడం దురదృష్టకరం. ఒక్కరి పేరుమీదే 697ఎకరాలు చూపడం ధరణి పోర్టల్ లోపాలకు పరాకాష్ట. దాదాపు 23లక్షల ఎకరాల భూములను నిషేధిత జాబితాలో చేర్చారు. రైతుల పాలిట ధరణి యమపాశంలా మారింది.. కలెక్టరేట్లు, తహశిల్దార్ ఆఫీసుల ముందు

కిరోసిన్, పెట్రోల్ బాటిళ్లు, పురుగుమందు డబ్బాలతో ఆత్మహత్యాయత్నాలు రాష్ట్రంలో విషాదకర పాలనకు అద్దం పడుతున్నాయి.

## పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పూర్తిపై నిర్లక్ష్యం

90% పూర్తయిన కల్వకుర్తి, బీమా, నెట్టెంపాడు, కోయిల్ సాగర్ తదితర ప్రాజెక్టులకు నిధులు ఇవ్వకుండా మోకాలడ్డారు. రూ17,505కోట్లు ఖర్చుచేస్తే 25ప్రాజెక్టులు పూర్తిచేసి 28లక్షల ఎకరాలకు నీరందించవచ్చు. వాటిని గాలికొదిలేసి తమకు ముడుపులిచ్చే కాంట్రాక్టర్లకే ప్రజాధనం దోచిపెడ్తున్నారు.

భారీ వర్షాలతో రాష్ట్రంలో నీటి లభ్యత పెరిగి, వరి సాగు అధికం అయితే వాటిని కూడా కాళేశ్వరం ఖాతాలో వేయడం హాస్యాస్పదం. కాళేశ్వరం కోసం రూ.86 వేల కోట్లు అప్పులు చేశారు. అందులో రూ. 60 వేల కోట్లు ఇప్పటికే విడుదలైంది. 2021 అక్టోబర్ 31 నాటికి 83.7% పనులు పూర్తి చేశారు. రూ.80,321 కోట్లు ఖర్చు చేశారని కేంద్ర మంత్రి లోక్‌సభలో చెప్పారు. రూపాయి ఖర్చు చేస్తే రూపాయిన్నర ఆదాయం వస్తుందని అంచనా వేశారు. కానీ, మూడేళ్లలో కాళేశ్వరం క్రింద ఒక ఎకరాకు నీళ్లు ఇవ్వలేదు. కనీసం పంట కాలువలు తవ్వలేదు. వాస్తవాలు ఇలా ఉంటే కాళేశ్వరం వల్ల వరి సాగు 20 లక్షల ఎకరాల్లో పెరిగిందని కేంద్రానికి చెప్పడం మరో బూటకం.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యంతో రైతులు మనోనిబ్బరాన్ని కోల్పోతున్నారు. ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రైతు ఆత్మహత్యల్లో తెలంగాణ దేశంలోనే 2వ స్థానంలో(ఎన్ సిఆర్ బి నివేదిక) ఉండటం పాలకుల వైఫల్యాలకు నిదర్శనం.. 7ఏళ్లలో 7,409మంది రైతులు ఆత్మహత్య చేసుకోవడం, గత 3నెలల్లోనే 330మంది బలవన్మరణం దారుణం.

## తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రైతు సంక్షేమం...

కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం ద్వారా దేశవ్యాప్తంగా రూ.63వేల కోట్ల రుణాలు మాఫీచేయించాం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతులకు రూ.11వేల కోట్ల ప్రయోజనం కల్పించాం. రుణాల రీషెడ్యూలింగ్ చేయించాం, వడ్డీ రాయితీ ఇప్పించాం. సహకార రుణాలపై అయిదున్నరశాతం సబ్సిడీ ఇవ్వడం తెలుగుదేశం ఘనతే. రూ 19,482 కోట్ల సబ్సిడీని టిడిపి ప్రభుత్వ హయాంలో రైతులకు ఇప్పించాం. మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టాం. ధరల స్థిరీకరణనిధి పెట్టాం. బైటమార్కెట్ లో ధరపడిపోతే మార్కెట్ జోక్యం ద్వారా ప్రభుత్వంతో కొనిపించి రైతులను ఆదుకున్నాం. ఇన్ పుట్ సబ్సిడీ ప్రవేశపెట్టింది తెలుగుదేశం ప్రభుత్వమే..విపత్తులలో నష్టపోయిన రైతులను ఆదుకున్నాం, తడిసి రంగుమారి బూతులు కూడా తినని ధాన్యాన్ని ప్రభుత్వంతో మద్దతుధరకు కొనిపించాం. రైతులకు, రైతుకూలీలకు పెన్షన్లు ఇచ్చిన ఘనత కూడా టిడిపిదే. డ్రిప్ మరియు స్ప్రింక్లర్ సేద్యంలో 90% సబ్సిడి ఇచ్చాం. బోరుబావులకు 50% సబ్సిడీ ఇచ్చాం. కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్ సాగర్, బీమా, దేవాదుల, ఎలిమినేటి మాధవరెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ లన్నీ తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టినవే. విద్యుత్ కోతలు లేకుండా చూశాం, లోవోల్టేజితో మోటార్లు కాలిపోకుండా చేశాం. విద్యుత్ ఉత్పాదన రెట్టింపు చేశాం (5వేల మెగావాట్లనుంచి 10వేల మెగావాట్లకు పెంచాం). నీటి సంఘాలు, డిస్ట్రిబ్యూషన్ కమిటీలు తెచ్చాం, సమగ్ర నీటి నిర్వహణకు పెద్దపీట వేశాం.

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆ పదేళ్లలో(2004-14)రైతులకు అండగా పోరాటాలు చేశాం. పొరుగు రాష్ట్రాల అక్రమ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా పోరాడాం. బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణానికి వ్యతిరేకంగా పోరాడాం, లాఠీదెబ్బలు తిన్నాం, జైళ్లకు వెళ్లాం. రైతుదీక్షలు, రైతు గర్జనలు, రైతు పోరుబాట జరిపాం.

ఇప్పుడీ 8 ఏళ్లలో కూడా రైతు సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తున్నాం. రైతుల్లో భరోసా నింపేందుకు తెలుగు రైతు, తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించాం. ఖమ్మంలో "రైతుదీక్ష" నిర్వహించాం. ఇందిరాపార్కు వద్ద "రైతు ధర్మాగ్రహ దీక్ష" జరిపాం. ముఖ్యమంత్రికి, ప్రధాన కార్యదర్శికి లేఖలు రాశాం, జిల్లా కలెక్టర్లకు వినతిపత్రాలు ఇచ్చాం. రైతుకు న్యాయం జరిగేదాకా తెలుగుదేశం పార్టీ రాజీలేని పోరాటం చేస్తుంది.

**తీర్మానం:- కనీస మద్దతు ధర చెల్లించి అన్ని పంట ఉత్పత్తుల కొనుగోళ్లు జరపాలి. మద్దతుధర ప్రకటన, కొనుగోలు బాధ్యతను ప్రభుత్వమే తీసుకోవాలి. మిల్లర్లు, బ్రోకర్ల దోపిడినుంచి రైతును కాపాడాలి. విత్తనాల సబ్సిడీని పునరుద్ధరించాలి. పంటబీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లించాలి. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్‌ను పునరుద్ధరించాలి. ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేయాలి. రైతుబంధును కౌలురైతులకు కూడా వర్తింపచేయాలి. ధరణి పోర్టల్ ను సమూలంగా ప్రక్షాళన చేయాలి. పోడు భూములపై రైతులకు హక్కులు కల్పించాలి. వ్యవసాయ మోటర్ల వద్ద మీటర్ల ఏర్పాటును సహించేదిలేదు. పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణం యుద్ధప్రాతిపదికన వెంటనే పూర్తి చేయాలి. ఆత్మహత్య చేసుకున్న, గుండెపోటుతో కుప్పలపై పడి మరణించిన రైతుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలి.**

# సంపన్న రాష్ట్రాన్ని అప్పులలో ముంచారు
# పెరిగిపోయిన పేదరికం




**తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏటికేడు దిగజారుతోంది, నానాటికీ తీసికట్టుగా మారింది. ఆస్తుల కల్పన గాలికొదిలేశారు, అప్పుల ఊబిలోకి రాష్ట్రాన్ని నెట్టారు. రాబడులకు, ఖర్చులకు పొంతన లేకుండా పోయింది, విలువైన ప్రజాధనం పెద్దఎత్తున దుర్వినియోగం చేస్తున్నారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ పాలకుల చేతగానితనం కారణంగా అప్పుల కుప్పగా మారింది. 2014లో రూ.7,500 కోట్లు మిగులు బడ్జెట్‌గా ఉన్న రాష్ట్రం లోటు బడ్జెట్‌లోకి వెళ్లడానికి కారణం పాలకుల వైఫల్యమే. చిన్నచిన్న బిల్లుల మొదలు ఉద్యోగుల వేతనాలు కూడా సకాలంలో చెల్లించలేని పరిస్థితులు దాపురించాయి. పెండింగ్ బిల్లులే రూ.9 వేల కోట్లు ఉన్నాయని కాగ్‌కు సమర్పించిన తాజా అర్ధ సంవత్సర నివేదిక వెల్లడించింది.**

పన్నుల ఆదాయం 7 ఏళ్లలో 3 రెట్లు పెరిగినా రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోవడం పాలకుల వైఫల్యమే. కేపిటల్ ఎక్స్‌పెండిచర్ 4 రెట్లు పెరిగినప్పటికీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇంతగా దిగజారిపోవడం చూస్తుంటే ప్రజాధనం ఏస్థాయిలో దుర్వినియోగం అయ్యిందో తెలుస్తోంది.

ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడినప్పుడు ఉమ్మడి రాష్ట్రం నుంచి తెలంగాణ వాటాగా పంచుకున్న అప్పు రూ.69,515 కోట్లు ఉంటే ఇప్పుడు రూ.5లక్షల కోట్లు దాటిపోయింది, గత 8 ఏళ్లలో అప్పులభారం 7 రెట్లు పెంచేశారు. ఏడాదికి

సగటున రూ 50వేల కోట్ల అప్పులు చేశారు. గ్యారంటీలతో కలిపి రాష్ట్రం మొత్తం అప్పులు రూ 5లక్షల కోట్లు దాటనుంది.

2023మార్చి నాటికి బడ్జెట్ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన మొత్తం అప్పు రూ 3.44లక్షల కోట్లకు చేరుతోంది. నీటిపారుదల ప్రాజెక్టులు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, తెలంగాణ స్టేట్ రోడ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్, ఎలక్ట్రిసిటీ కార్పోరేషన్, ఇతర కార్పోరేషన్ల కింద తెచ్చిన అప్పు ఇంకో రూ 1,45,555 కోట్లకు చేరాయి. రాష్ట్ర రుణం మొత్తం రూ 4,89,555కోట్లకు చేరుతోంది. రాష్ట్రంలో ఒక్కొక్కరిపై తలసరి అప్పు భారం రూ 1,25,116 ఉంది.

ఆఫ్ బడ్జెట్ బారోయింగ్ కింద వివిధ కార్పోరేషన్ ల అప్పులు రూ 1,45,555కోట్లకు చేరాయి. బడ్జెట్ లో వీటిని నేరుగా ప్రస్తావించకుండా గ్యారంటీల కింద చూపినా వీటి చెల్లింపుల బాధ్యత కూడా రాష్ట్ర ప్రభుత్వానిదే. ఒక్క కాళేశ్వరం కార్పోరేషన్ కిందనే రూ 30,922కోట్ల రుణం తీసుకున్నారు. ఇచ్చిన గ్యారంటీలలో 66% కాళేశ్వరం, మిషన్ భగీరథకే...విచ్చలవిడిగా అప్పులు తెచ్చుకోడానికే అనేక కార్పోరేషన్లను ఏర్పాటు చేస్తున్నారు. ఇటీవల తెలంగాణ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్స్ కార్పోరేషన్ కూడ  ఆకోవలోనిదే.

బహిరంగ మార్కెట్ నుంచి సేకరించే రుణాలే 90% మేర ఉన్నాయి. తెచ్చిన అప్పులకు కట్టే కిస్తీలు, మిత్తీలకే ఈ ఏడాది బడ్జెట్ లో రూ 30,513కోట్లు కేటాయించడాన్ని బట్టి రాష్ట్రాన్ని ఎంత అప్పుల ఊబిలోకి నెట్టారో తెలుస్తోంది. అప్పులపై ఏటా చెల్లించే వడ్డీలు రూ. 5,227 కోట్ల నుంచి రూ. 18,911 కోట్లకు పెరిగాయి (మూడున్నరరెట్లు)... తెచ్చిన అప్పులకు వడ్డీల కింద రూ. 18,911కోట్లు చెల్లించనున్నట్లు ప్రభుత్వమే తెలిపింది, ప్రతినెలా చెల్లించే కిస్తీలు దీనికి అదనం.

జిఎస్ డిపిలో అప్పుల శాతం గత 7ఏళ్లలో 20.04%నుంచి 27%కు చేరింది. అఫ్ బడ్జెట్ (బడ్జెటేతర) రుణాలను కూడా కలిపితే ఇది 38.10% ఉంటుందని కాగ్ పేర్కొంది. నిబంధనల ప్రకారం 25%దాటకూడదు, కానీ లెక్కలేనన్ని గ్యారంటీలు, కొత్తగా తెచ్చిన అప్పులతో ఈ హద్దులను రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడో దాటేసింది. చేసిన అప్పులు తిరిగి చెల్లించడానికే మళ్లీ అప్పులు చేస్తున్నారని కాగ్ ఆక్షేపించింది. తీసుకున్న రుణాల్లో 75%పైగా గతంలోని అప్పులు తిరిగి చెల్లించడానికే వినియోగించడం వల్ల ఆస్తుల కల్పనపై దీని ప్రభావం పడుతోందని చెప్పింది. ద్రవ్యలోటులో 97% మార్కెట్ రుణాల ద్వారానే రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చు కుంటోందని, శాసనసభ ఆమోదానికి మించి పదేపదే వ్యయం చేయడాన్ని కాగ్ తప్పుపట్టింది. గత 5ఏళ్లలో రూ 84,650కోట్ల మేర అధిక వ్యయం చేయడాన్ని ఆక్షేపించింది, ఇది శాసనసభ సాధికారతను తక్కువ చేయడమేనని కాగ్ వ్యాఖ్యానించినా, పాలకులకు చీమకుట్టినట్లు కూడా లేదు.

రిజర్వు బ్యాంకు ద్వారా ఓపెన్ మార్కెట్ రుణాలకు వెళ్లేందుకు తెలంగాణకు కేంద్రం అనుమతులు నిరాకరించడం రాష్ట్ర ఆర్థిక పరిస్థితులకు నిదర్శనం. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వివరణ ఏమాత్రం కేంద్రాన్ని సంతృప్తి పర్చలేదు. వాస్తవాలు ఇలావుంటే కేంద్రం తెలంగాణపై కక్ష సాధిస్తోందని మసిబూసి మారేడు కాయ చేస్తున్నారు, ప్రజల దృష్టి మళ్లించాలని చూస్తున్నారు.

తెలంగాణలో 13.74% పేదరికం ఉన్నట్లు నీతి అయోగ్ బహుముఖ పేదరిక సూచి (ఎంపిఐ) పేర్కొంది. ఈ జాబితాలో తెలంగాణ 18వ స్థానంలో ఉంది.

కరోనా సంక్షోభం మన ఆర్థిక వ్యవస్థ డొల్లతనాన్ని కళ్లకు కట్టినట్లు చూపింది. ఉపాధి కోల్పోయి కాలినడకన రోడ్డున పడ్డ కోట్లాది వలస కార్మికులకు కనీసం స్వస్థలాలకు చేర్చే రవాణా సదుపాయంగాని,తిండిగింజలు గాని అందించలేకపోయారు.

ఏదో నామ్‌కే వాస్తేగా కొన్ని రైళ్లో, కొద్దిపాటి బియ్యం పంచి చేతులు దులుపుకున్నారు. చివరిలో కరోనా వ్యాక్సిన్ బూస్టర్ డోస్ పంపిణీలో కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేతులెత్తేయడం బాధ్యతా రాహిత్యానికి పరాకాష్ట.

శ్రీలంక సంక్షోభాన్ని రెండు తెలుగు రాష్ట్రాలు గుణపాఠంగా తీసుకోవాలి.. వెనిజులా, శ్రీలంక అనుభవాల దృష్ట్యానైనా మన పాలకులు ఇకనైనా మేల్కోవాలి. యుద్ధప్రాతిపదికన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చక్కదిద్దే చర్యలు చేపట్టాలి.

## తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఉమ్మడి రాష్ట్రంలో ఆస్తుల కల్పనకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చాం. వ్యవసాయం, నీటిపారుదల రంగాలను గణనీయంగా అభివృద్ధి పరిచాం. అటు అభివృద్ధి, ఇటు సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇచ్చాం. అప్పుల రూపంలో తెచ్చిన ప్రతి పైసా సంపద సృష్టికే వినియోగించాం. వరల్డ్ బ్యాంకు నుంచి తెచ్చిన అప్పుతో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేశాం. రోడ్లు, భవనాలు, ఫ్లయ్ వోవర్లు, ఆసుపత్రులు, పాఠశాలలు, కళాశాలలు, అంగన్ వాడి భవనాలు, పంచాయితీ భవనాలు, వాటర్ ట్యాంకులు పెద్దఎత్తున నిర్మించాం. ప్రతి 3 కి.మీలకు ఒక హైస్కూల్, ప్రతి మండలానికి ఒక జూనియర్ కాలేజీ, ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ, వందలాది ఇంజనీరింగ్ కాలేజీలను స్థాపించాం. కేంద్రం నుంచి తెచ్చిన నిధులతో రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెద్దఎత్తున అభివృద్ధి చేశాం. విద్యా వైద్య వసతుల అభివృద్ధితోపాటు ఉపాధి అవకాశాలు విస్తృతం చేశాం. ప్రజల నిజ ఆదాయాలు పెంచాం, ఫలితంగా కొనుగోలు శక్తి పెరగడంతో పాటు పొదుపు శక్తిని పెంచాం. ఒక విజన్ రూపొందించాం, దాని అమలుకు కృషి చేశాం. సంపద సృష్టించాం, ఆ సంపదను పేదలకు పంచాం, తద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచాం.

తర్వాత వచ్చిన ప్రభుత్వాలకు ముందుచూపు కొరవడింది, అభివృద్ధిని అటకెక్కించారు, పేదరికాన్ని పెంచేశారు, జీవన ప్రమాణాలను దెబ్బతీశారు, రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచేశారు.

**తీర్మానం:- తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలి. నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి. గ్రామాల్లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేయాలి. పెట్టుబడులు రాబట్టాలి, పారిశ్రామికీకరణను ప్రోత్సహించాలి, ఉపాధి అవకాశాలు విస్తృతం చేయాలి. అటు అభివృద్ధికి, ఇటు సంక్షేమానికి సమాన ప్రాధాన్యం ఇవ్వాలి. విద్యా, వైద్య వసతులు మెరుగుపర్చాలి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలి.**

తెలుగు దేశం

# ధరల నియంత్రణలో వైఫల్యం- పెరిగిన పేదరికం

కరోనా మహమ్మారి సృష్టించిన కల్లోలం నుంచి సామాన్య, మధ్యతరగతి ప్రజలింకా తేరుకోలేదు. ఉపాధి కోల్పోయి, ఆదాయాలు లేక ప్రజలు అల్లాడుతున్నారు. ఈ కష్టకాలంలో నిత్యావసరాల ధరలు చుక్కలనంటడం గోరుచుట్టుమీద రోకటి పోటైంది. రెక్కాడితేగాని డొక్కాడని పేదలు, రోజుకూలీల జీవనం దుర్భరంగా మారింది. అటు ఆరోగ్యాలు దెబ్బతిని, ఇటు పోషకాహారం లేక ప్రజల జీవన ప్రమాణాలు అడుగంటాయి.

కోవిడ్ వల్ల కోల్పోయిన ఉద్యోగాలు తిరిగిరాలేదు. ఉద్యోగాలు ఉన్నవారికి వేతనాలు స్థంభించాయి. ప్రజల ఆదాయాలు పడిపోయాయి..కొనుగోలుశక్తి పడిపోయింది, పొదుపుశక్తి క్షీణించింది. ఉచిత బియ్యం పంపిణీతో తమ బాధ్యత దులుపుకోవాలని కేంద్రం చూస్తోంది, కేంద్రం ఇచ్చే బియ్యాన్ని కూడా పేదలకు పంపిణీ చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టిపెట్టక పోవడం శోచనీయం.

ధరల నియంత్రణపై ప్రభుత్వ పరంగా కనీస స్పందన లేదు. మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకాన్ని పూర్తిగా అటకెక్కించారు. పౌర సరఫరాల వ్యవస్థను భ్రష్టుపట్టించారు. జనజీవితాలను దుర్భరం చేశారు.

వంటనూనె ధర డబుల్ సెంచరీ చేసింది, పప్పుల ధరలు సెంచరీ దాటేశాయి. కూరగాయల ధరలు చుక్కలనంటాయి. ఏదీ తినేటట్లు లేదు, ఏదీ కొనేటట్లు లేదు. ధరల పెరుగుదలతో అల్పాహారం రేట్లను కూడా పెంచేశారు.

2014లో కిలో కందిపప్పు ధర రూ.83.23 ఉంటే, ప్రస్తుతం రూ.140. ఆనాడు బియ్యం ధర కిలో రూ.27.28 ఉంటే, ఇప్పుడు రూ.52. వంట గ్యాస్ సిలిండర్ ధర 8 ఏళ్ల క్రితం రూ.414 ఉంటే, ఇప్పుడది రూ.1052.

పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు ఆకాశాన్నంటాయి. నెలరోజుల్లో వంటనూనెల ధరలు లీటర్‌కు 130నుంచి రూ 190కి పెంచేశారు. రోగమొస్తే వేసుకునే మందుల ధరలను కూడా 11% పెంచేశారు. పెట్రోల్ డీజిల్ ధరల పెంపుతో రవాణా ఛార్జీలు పెరిగిపోయాయి, ట్రాన్స్ పోర్ట్ పెరిగిందనే సాకుతో నిత్యావసరాల ధరలు పెంచేశారు.

2014లో లీటర్ పెట్రోల్ ధర రూ 71.41ఉంటే ఇప్పుడు రూ 119.49పైసలకు చేరింది. డీజిల్ రేటు 2014లో రూ 55.49ఉంటే, ఇప్పుడు రూ 105.45కు పెంచేశారు. గత 8ఏళ్లలో పెట్రోల్ పై 350%, డీజిల్ పై 896% సుంకాలు పెంచేశారు. తెలంగాణ ప్రభుత్వం లీటర్ పెట్రోలుపై 35.2%, డీజిల్ పై 27% వ్యాట్ విధిస్తోంది. లీటర్ పెట్రోల్ ధరలో కేంద్రపన్నుల వాటా 39%వుంటే, డీజిల్‌పై 42.5% ఉంది. గత 3ఏళ్లలో పెట్రోల్ ధర 234సార్లు, డీజిల్ ధర 219సార్లు పెంచారు.

వంట గ్యాస్ సిలిండర్ ధర 2014లో రూ 414 ఉంటే ఇప్పుడు రూ 1052కు పెంచేశారు. సబ్సిడీలు తగ్గించి గ్యాస్ ధర పెంచడం వల్ల ప్రతి కుటుంబంపై ఏడాదికి రూ 5వేల భారం పడింది. 2014లో ఒక్కో సిలిండర్ పై అప్పటి ప్రభుత్వం రూ 827 రాయితీ భరిస్తే, ఇప్పుడిచ్చే సబ్సిడీ రూ 40మాత్రమే. 4ఏళ్లలో కేంద్రం గ్యాస్ సబ్సిడీభారం తగ్గించుకొని, రూ.25 వేల కోట్ల భారం ప్రజలపై మోపారు.

ప్రజలపై భారాలు మోపడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకదానితో మరొకటి పోటీబడుతున్నాయి. పేదలు, సామాన్య,మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారాలు వేస్తున్నాయి.

సబ్సిడీలలో భారీగా కోతలు పెట్టడంతో కుటుంబ అవసరాలను కూడా తీర్చలేని పరిస్థితికి మధ్యతరగతి ప్రజలు దిగజారారు. పేదలు మరింత పేదరికంలోకి కుంగిపోయారు. నలుగురు కుటుంబ సభ్యుల సగటుఖర్చు 8ఏళ్లలో రెట్టింపైంది. కొనుగోలు శక్తి పడిపోయింది, పొదుపుశక్తి పూర్తిగా క్షీణించింది. ఆహారసబ్సిడీలో 28%, ఇంధన సబ్సిడీలో 11%, ఎరువుల సబ్సిడీలో 25% కోతలు కేంద్రం పెట్టింది.

ఇసుక, సిమెంట్, స్టీల్ ధరలు ఇబ్బడిముబ్బడిగా పెంచేశారు. సామాన్యుడికి సొంత ఇల్లు కట్టుకోవడం అందని ద్రాక్ష చేశారు.

కరెంటు ఛార్జీలను కూడా పెంచేశారు, ప్రజలపై రూ 5,596కోట్ల భారం మోపారు. గృహ వినియోగదారులకు యూనిట్ కు 50పైసలు, గృహేతర వినియోగదారులకు రూపాయి మేర పెంచారు. సేఫ్టీ సెస్, టోల్ ఛార్జీల పేరుతో ఆర్టీసి భారం మోపింది. చడీ చప్పుడు కాకుండా చార్జీలు పెంచేయడంతో ప్రజలు గగ్గోలు పెడుతున్నారు.

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నిత్యావసరాల ధరల నియంత్రణకు కృషి చేశాం. మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా బైటమార్కెట్‌లో ధరలు పెరిగినప్పుడు ప్రభుత్వమే జోక్యం చేసుకుని సరసమైన ధరలకు నిత్యావసరాలను పంపిణీ చేశాం. ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేశాం. రైతుబజార్లను నెలకొల్పి అటు రైతులకు, ఇటు వినియోగదారులకు ప్రయోజనం కల్పించాం. దళారుల ఆగడాలకు కళ్లెం వేశాం. బ్లాక్ మార్కెటింగ్‌కు అడ్డుకట్టవేశాం. ధరల పెరుగుదల నియంత్రణకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చాం.

**తీర్మానం:- పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి. నిత్యావసరాల ధరలను నియంత్రించాలి. మార్కెట్ ఇంటర్వెన్షన్ చేయాలి. ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేయాలి. బ్లాక్ మార్కెట్ విక్రయాలను అడ్డుకోవాలి. దళారుల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలి. ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రక్షాళన చేయాలి. రైతుబజార్ల వ్యవస్థను పటిష్టం చేయాలి. అటు రైతులు, ఇటు వినియోగదారుల ప్రయోజనాలను కాపాడాలి.**

# అమలు కాని విభజన హామీలు

**1. బయ్యారం స్టీల్ ప్లాంట్ (ఖమ్మం జిల్లా)**

- విభజన చట్టంలో 13వ షెడ్యూల్డ్‌లో, బయ్యారంలో సెయిల్ ఆధ్వర్యంలో రూ.36 వేల కోట్లతో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలో 51 హెక్టార్లలో అపార ముడి ఖనిజ నిల్వలు ఉన్నాయని గతంలో నిర్ధారించారు. ఏటా 4 లక్షల టన్నుల ఖనిజాన్ని వెలికి తీసినా, 22 ఏళ్లకు సరిపడా నిల్వలు ఉన్నాయని లెక్కించారు. దేశంలో లభ్యమయ్యే ముడి ఇనుములో 11% బయ్యారంలోనే ఉందని, దీని నాణ్యత 60% ఉండొచ్చని అంచనా.
- ఛత్తీస్‌గఢ్ నుంచి అవసరమైతే ముడి ఇనుమును తీసుకొచ్చేందుకు రైల్వే శాఖ సర్వే జరపడానికి 2018 ఫిబ్రవరిలో రూ.2 కోట్లు మంజూరు చేశారు. అయినా దీనిపై 8 ఏళ్లుగా కేంద్రం ఉలుకు.. పలుకు లేదు.

**2. ఖాజీపేట కోచ్‌ఫ్యాక్టరీ :**

- విభజన చట్టంలోని 10వ అంశం క్రింద రైల్వే కోచ్‌ఫ్యాక్టరీ హామీ ఇచ్చారు. దీని కోసం రాష్ట్ర ప్రభుత్వం 60 ఎకరాలు కేటాయించింది, సుమారు రూ.40 కోట్లు విడుదల చేశారు. ఎన్ని సార్లు వినతులు ఇచ్చినా, లేఖలు రాసినా కేంద్రం పట్టించుకోలేదు.
- 2016 మార్చి 11న రాజ్యసభలో " ఇప్పటికే ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ కోచ్‌ఫ్యాక్టరీలు దేశ ప్రస్తుత, భవిష్యత్ రైల్వే అవసరాలను తీర్చుతాయి. కొత్తవాటి అవసరం లేదని" నాటి కేంద్ర రైల్వే సహాయ మంత్రి మనోజ్ సిన్హా చావు కబురు చల్లగా చెప్పారు.

**3. గిరిజన యూనివర్సిటీ, ఇతర విద్యాసంస్థలు :**

- తెలంగాణలో దాదాపు 12% జనాభా గిరిజనులు. దీంతో రాష్ట్రంలో ప్రత్యేకంగా గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని కేంద్రం విభజన చట్టంలో స్పష్టంగా పేర్కొంది.
- దీని కోసం ములుగు జిల్లా జాకారంలో 300 ఎకరాల భూమిని కేటాయించారు. పక్కా భవనాలు నిర్మించేదాకా గిరిజన శాఖకు చెందిన వైటీసీ భవనాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. అయినా కేంద్రం పట్టించుకోవడం లేదు.

**4. వెనుకబడిన జిల్లాల అభివృద్ధి**

- జిల్లాకు రూ.50 కోట్ల చొప్పున 9 జిల్లాలకు రూ.450 కోట్లు కేంద్రం విడుదల చేయాల్సి ఉంది. ప్రతిఏటా వీటిని విడుదల చేయకుండా రెండున్నరేళ్ల కోసారి నామ్‌కేవాస్తే విదిలిస్తున్నారు. ఇప్పటికీ రెండేళ్ల నిధులు రూ.900 కోట్లు పెండింగ్ పెట్టారు.
- చట్టం చేసినప్పుడు తెలంగాణలో 10 జిల్లాలు ఉండేవి. వాటిలో 9 జిల్లాలను వెనుకబడిన జిల్లాలుగా గుర్తించి నిధులు ప్రకటించారు. ఇప్పుడు 33 జిల్లాలుగా రాష్ట్రం మారింది. వాటిలో వెనుకబడిన 31 జిల్లాలకు ఒక్కోదానికి రూ.50 కోట్ల చొప్పున ఇవ్వాలన్న డిమాండ్‌ను కేంద్రం పట్టించుకోవడం లేదు.

- వెనుక బడిన జిల్లాల్లో పారిశ్రామల ఏర్పాటుకు ప్రత్యేక ప్రోత్సహకాలు అందిస్తామన్న హామీ గాలికోదిలేశారు. ఆయా ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటుపై, ప్రోత్సాహకలు కేంద్రం నుంచి రాబట్టడం పైన రాష్ట్ర ప్రభుత్వానికి కనీసం శ్రద్ధ లేకపోవడం శోచనీయం.

## 5. తెలంగాణలో ఒక ప్రాజెక్టుకు జాతీయ హెూదా...?

- తెలంగాణలో ఏద్కెనా ఒక సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హెూదా ఇస్తామని కేంద్రం స్పష్టంగా చట్టంలో పేర్కొంది.
- కాళేశ్వరం లేదా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించాలన్న డిమాండ్‌పై కేంద్రం ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం.
- "ఇకపై ఏ ప్రాజెక్టుకూ జాతీయ హెూదా ఇచ్చేది లేదని" కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ 2018 ఆగస్టులో ప్రకటించారు. కానీ ఆతర్వాత కర్నాటక, మధ్యప్రదేశ్‌లోని ప్రాజెక్టులకు జాతీయ హెూదా ఇచ్చారు.
- కేంద్రంపై ఒత్తిడి చేసి స్థానిక ప్రాజెక్టులకు జాతీయ హెూదా సాధించడంలో విఫలం అయ్యారు.

## తెలంగాణకు నిధులు ఇవ్వడంపై కేంద్రం చిన్నచూపు :

- తెలంగాణ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు ఇవ్వాలని 15వ ఆర్థిక సంఘం, నీతి అయోగ్ చేసిన సిఫారసులను బుట్టదాఖలు చేశారు.
- నీతిఅయోగ్ రూ. 24,205 కోట్లు విడుదల చేయాలని సిఫారసు చేసినా కేంద్రంలో స్పందన లేదు.
- మిషన్‌భగీరథ నిర్వహణకు రూ. 2,350 కోట్లు ఇవ్వాలని 15వ ఆర్థిక సంఘం ప్రతిపాదనకు మోక్షం లేదు.
- యూపీఏ ప్రభుత్వం మంజూరు చేసిన ఈ ప్రాజెక్టును మోడీ ప్రభుత్వం రద్దు చేసింది. పది సార్లు లేఖలు రాసినా కేంద్రంలో స్పందన లేదు.

## 6. షెడ్యూల్ 9, 10 సంస్థల విభజన

- విభజన చట్టం షెడ్యూల్ 9, 10లో చేర్చిన ఉమ్మడి ఆస్తుల విభజన 8 ఏళ్లు అవుతున్నా ఇప్పటికీ కొలిక్కిరాలేదు. పెద్దన్న పాత్ర పోషించాల్సిన కేంద్రం ఏపీ,తెలంగాణ మధ్య చిచ్చుపెట్టి చోద్యం చూస్తోంది. న్యాయబద్ధంగా వాటాలు ఉన్న సంస్థల విభజన ఇప్పటికే పూర్తయింది. మిగతా సంస్థల విభజనను పూర్తి చేయడంలో కేంద్రం తాత్సారం చేస్తున్నది. జనవరి 12న కేంద్రం నిర్వహించిన మీటింగ్ కూడా "తాంబూలాలు ఇచ్చాం.. తన్నుకు చావండి" అన్నట్లుగా అర్ధాంతరంగా ముగించారు.

## 7. అసెంబ్లీ స్థానాల పెంపుదల

- తెలంగాణలో 119 అసెంబ్లీ స్థానాలను 153కు, ఏపీలో 175 స్థానాలను 225కు పెంచే అంశాన్ని పరిశీలించాలని విభజన చట్టంలో పేర్కొన్నారు. గత 8 ఏళ్లుగా ఈ హామీపై పరిశీలన కాదుకదా.. ఏకంగా ఈ అంశాన్నే తుంగలో తొక్కారు. ఎన్నిసార్లు అడిగినా దాటవేస్తూ వచ్చారు. 2021 ఆగస్టు 3న అసలు ఉద్దేశం బయటపెట్టారు. 2031 వరకు అసెంబ్లీ స్థానాలు పెంచే అవకాశమే లేదని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ తేల్చిపారేశారు.

- జమ్ము కాశ్మీర్‌లో అసెంబ్లీ నియోజకవర్గాల పెంపునకు ఇటీవల ఆమోదం తెలిపి, రెండు తెలుగు రాష్ట్రాలలో విభజన చట్టం ప్రకారం పెంచాల్సిన నియోజకవర్గాలను పెంచక పోవడం గర్హనీయం.

### 8. నగదు నిల్వల పంపిణీ

- నోడల్ అధికారులను నియమించి ఇరు రాష్ట్రాల మధ్య నగదు నిల్వల పంపిణీ అంశాన్ని పరిష్కరించుకోవాలని కేంద్ర హెూంశాఖ సూచించింది. ఈ దిశగా రెండు రాష్ట్ర ప్రభుత్వాలు మరింత చొరవ తీసుకోవాల్సి ఉండగా, ఆదిశగా చర్యలు లేవు.

కేసీఆర్ ఎంతో ఉదారుడని, సాక్షాత్తు ఏపీ అసెంబ్లీలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ రెడ్డి కీర్తించారు. ఉభయుల మధ్య అన్యోన్య సంబంధాలు ఉన్నాయి. అనేక మార్లు కలిశారు, విందులు చేసుకున్నారు కానీ, రెండు రాష్ట్రాల ప్రజలకు అత్యంత కీలకమైన ఏపీ పునర్విభజన చట్టంలో అంశాల పరిష్కారానికి కనీస చొరవ చూపకపోవడాన్ని ఖండిస్తున్నాం, గర్హిస్తున్నాం.

**తీర్మానం:- తక్షణం పునర్ విభజన చట్టంలో అంశాలన్నీ పరిష్కరించాలి. చట్ట ప్రకారం తెలంగాణ కు రావాల్సినవన్నీ యుద్ధ ప్రాతిపదికన నెరవేర్చాలి.**

# యువజన, మహిళా సాధికారతకు తూట్లు
# నిరుద్యోగుల ఆత్మహత్యలు.. మూతబడ్డ పరిశ్రమలు






**ఉద్యోగాల భర్తీపై రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌కు, చిత్తరంజన్ బిస్వాల్ పిఆర్‌సి నివేదికలో చూపిన ఖాళీలకు పొంతన లేదు. రాష్ట్రంలో 339% పోస్టులు ఖాళీగా ఉంటే కేవలం 80,039 పోస్టులనే నోటిఫికేషన్ ఇవ్వడం, అది కూడా 8 ఏళ్ల జాప్యం తర్వాత చేయడం నిరుద్యోగులను దగా చేయడమే. 11,103 కాంట్రాక్టు పోస్టులను క్రమబద్ధీకరించడాన్ని కూడా దీనిలో చూపి 91,142 పోస్టుల భర్తీగా చెప్పడం మరో మోసం.**

విభజన జరిగితే రాష్ట్రం బాగుపడుతుందని.. సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశిస్తే. మొదటికే మోసం వచ్చింది. ముఖ్యమంత్రి కేసీఆర్ మాటలు చూస్తే కోటలు దాటుతాయి... చేతలు గడపదాటడం లేదు. విభజన జరిగిన 8 ఏళ్ళు అవుతున్నా సాధించిన అభివృద్ధి శూన్యం. నిరుద్యోగం ప్రబలిపోయింది. యువతలో అశాంతి నైరాశ్యం పెరిగాయి. ఎటూ చూసినా నిరాశా, నిస్పృహలు... ఆత్మహత్యలకు దారి తీసే పరిణామాలు.. గతంలో ఎన్నడు చూడలేదు.

"నీళ్లు-నిధులు-నియామకాలు".. తెలంగాణ ఏర్పాటుకు మూలం ఇవే..ఉద్యమానికి ఊపిరి పోసింది ఇవే..వీటి పేరుతో అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ పార్టీ గత 8 ఏళ్ళుగా ఈ మూడింటినీ గాలిలో వదిలేసింది.

నిరుద్యోగ భృతి లేదు, ఉద్యోగాల భర్తీలేదు..రూ 3016 భృతి ఇస్తామని 2018 మేనిఫెస్టోలో పేజి 12లో 3వ హామీగా పెట్టారు, ఒక బడ్జెట్‌లో రూ.1810కోట్లు పెట్టామన్నారు, తర్వాత బడ్జెట్‌లో ఆ ఊసేలేదు.. గ్రూప్1, గ్రూప్ 3,

గ్రూప్ 4 ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ ఊసేలేదు. టిఎస్ పిఎస్సీలోనే వందలాది పోస్టులు ఖాళీ. 10 యూనివర్సిటిలలో 323ప్రొఫెసర్ పోస్టులు, 687 అసిస్టెంట్ ప్రొఫెసర్, 687 అసోసియేట్ ప్రొఫెసర్, 518 అసిస్టెంట్ ప్రొఫెసర్... మొత్తం 1528 పోస్టులు భర్తీ చేసిన పాపాన పోలేదు.

వైద్య విద్య, ఆర్టీసి, సచివాలయం, డైరెక్టరేట్‌లు, వ్యవసాయం, విద్యుత్ శాఖల్లో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నాయి. లక్షా 91వేల 126 ఉద్యోగాలు ఖాళీలు ఉన్నాయని వేతన సవరణ సంఘం చెప్పింది. 53వేల పోస్టులు ఖాళీ అని ఒకసారి, 56,979 పోస్టులని ఇంకోసారి, 67,128పోస్టులని మరోసారి చెప్పారు...వాటి భర్తీకి ఎలాంటి చర్యలు తీసుకోలేదు. రాష్ట్రంలో మంజూరైన మొత్తం ఉద్యోగాలు 4,91,304.. అందులో పనిచేస్తున్న ఉద్యోగుల సంఖ్య 3,00,178...ఖాళీగా ఉన్న పోస్టులు 1,91,126... సిఆర్ బిస్వాల్ నేతృత్వంలోని పిఆర్ సి నివేదిక చెప్పింది..39% పోస్టులు ఖాళీ.. ఉద్యోగ ఖాళీలను ఉద్ధేశ పూర్వకంగానే తగ్గించి చూపుతున్నారు. తప్పుడు లెక్కలతో అంకెల గారడీ చేస్తున్నారు. భర్తీ చేశామని చెబుతున్న పోస్టులలో సగం పదోన్నతులు, క్రమ బద్ధీకరణలే. ఖాళీలు ఉన్న, భర్తీ చేయడానికి ప్రభుత్వం ముందుకు రానందువల్లే యువతరంలో నిరాశా, నిస్పృహలు.. మనో వేదనలతో ఆత్మహత్యలు.

రాష్ట్రంలో ప్రతి 1000మందికి 8.5% మాత్రమే ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. 14మంది ఉండాలి. ఖాళీలు ఎక్కువ ఉండబట్టే పరిపాలన పూర్తిగా పడకేసింది. 2014లో నిరుద్యోగం రేటు 2.7% ఉంటే 2019నాటికి 10%కు పెరిగింది, ఈ రెండున్నరేళ్లలో ఇంకో 3%పెరిగింది. ఏడున్నరేళ్లలో నిరుద్యోగం ఐదారు రెట్లు పెరగడం కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యమే. టిఎస్ పిఎస్సీలో ఉద్యోగార్ధులుగా రిజిస్ట్రేషన్ చేసుకున్నవాళ్లు 24,62,032మంది. వీళ్లలో బీసిలు 56.5%, ఎస్సీలు 20%, ఎస్టీలు 9.5%.

## నిరుద్యోగుల ఆత్మహత్యలు.. ప్రభుత్వ హత్యలే

ఉద్యోగ నోటిఫికేషన్లు లేవన్న మనస్తాపంతో రైలుకిందపడి నిరుద్యోగి ఆత్మహత్య. మహబూబాబాద్ జిల్లా బయ్యారంకు చెందిన ముత్యాల సాగర్ (24) రెండున్నరేళ్లుగా ప్రైవేటు సంస్థలో శిక్షణ-అతని మొబైల్ వాట్సప్ స్టేటస్ లో "నోటిఫికేషన్లు లేక పిచ్చిలేస్తోంది, కేసిఆర్ కరోనా కారణం" గా పేర్కొనాడు. నోటిఫికేషన్ల కోసం ఎదురుచూసి అనేక మంది నిరుద్యోగులు బలి అవుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రెండేళ్లలో 50మందిపైగా ఆత్మహత్య చేసుకున్నారు.

2016-19మధ్య 165మంది నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకున్నారని కేంద్ర కార్మిక శాఖమంత్రి రామేశ్వర్ చెప్పారు. ఎన్నో ఆశలతో "తెలంగాణ వచ్చింది, ఉద్యోగం వస్తుందని" ఎదురుచూసిన లక్షలాది మంది నిరుద్యోగులను దగా చేశారు.

## మూతబడ్డ పరిశ్రమలు తెరిపిస్తామన్న హామీ ఏమైంది..?

విదేశీ పెట్టుబడులు రాబట్టి పారిశ్రామికీకరణ చేపట్టడంలో ఘోరంగా విఫలం అయ్యారు. ఎఫ్‌డిఐలను రాబట్టడంలో దేశంలో 7వ స్థానంలో తెలంగాణ. 63.7% ఎఫ్‌డిఐలు గుజరాత్, మహారాష్ట్రలకే.. గుజరాత్ రూ.1,62,830కోట్లు, మహారాష్ట్ర రూ.1,19,733 కోట్లు... తెలంగాణకు అందులో 20వ వంతు కూడా తేలేకపోయారు. ఐటిఐఆర్ ఏమైంది..? రూ 2లక్షల కోట్ల పెట్టుబడులు, లక్షలాది ఉద్యోగాలు వచ్చే ఐటీఐఆర్ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశారు. మూతబడిన పరిశ్రమలు తిరిగి తెరిపిస్తామన్న హామీ నిలబెట్టుకోలేదు. ఏడున్నరేళ్లలో ఎన్ని తెరిపించారు..? 30వేలకు పైగా పరిశ్రమలు మూతబడ్డాయి. 9లక్షల మంది కార్మికులు రోడ్డున పడ్డారు.

## ప్రత్యేక రాష్ట్రంలోనూ విద్యార్థుల ఆత్మహత్యలు బాధాకరం...

విద్యారంగాన్ని భ్రష్టుపట్టించారు. ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్యలు రాష్ట్ర చరిత్రలో గతంలో లేదు నల్గొండ జాహ్నవి, నిజామాబాద్ ధనుష్, జయశంకర్ భూపాలపల్లి వరుణ్, ఆదిలాబాద్ నందని బలవన్మరణాలు...అందరినీ పాస్ చేసివుంటే

ఆ బిడ్డల ప్రాణాలు పోయేవికావు. రూ.3 వేల కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టారు. చివరికి మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు బిల్లులు చెల్లింపులు కూడా నిలిపివేశారు. కరోనాతో ఉపాధి కోల్పోయిన ప్రైవేటు టీచర్ల జీవనోపాధి పునరుద్ధరణకి చర్యలు లేవు.

## నిరుద్యోగులకు మద్దతుగా తెలుగుదేశం పోరాటం.

రాష్ట్రంలో యువతకు భరోసాగా... తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పలు ఆందోళనలు నిర్వహించాం. నిరుద్యోగులకు సంఘీభావ దీక్ష ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించాం. రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు జరిపాం, జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు అందజేశాం.

## తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో...

చంద్రబాబు 9 ఏళ్ళ పాలనలో (1995-2005) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 8 డీఎస్సీలు జరిగాయి. లక్షా 80 వేల మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు వచ్చాయి. యువజన సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి యువశక్తి (సీఎంఇవై) పథకాన్ని ప్రారంభించి యువతకు సాధికారత కల్పించాం. ఈ పథకం ద్వారా 70 వేల గ్రూపులలో 6.50 లక్షల మంది యువత లబ్ధిపొందారు. 36 ఇంజనీరింగ్ కాలేజీలను 225కు పెంచారు. ప్రతి ఏటా 62 వేల మంది ఇంజనీరింగ్ చదువుకునేలా ప్రోత్సహించారు.

10 మెడికల్ కాలేజీలను 22కు పెంచారు. ప్రతి ఏటా 2,650 మంది వైద్య విద్య చదువుకునేందుకు అవకాశం కల్పించారు. విద్య, ఉపాధి రంగాలలో గణనీయమ్మెన అభివృద్ధి సాధించారు. హైదరాబాద్, సికింద్రాబాద్‌కు ధీటుగా సైబారాబాద్ నిర్మించారు. ఐటీ రంగాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించి యువత ఉపాధి అవకాశాలను విస్తృతం చేశారు. ''ఎంప్లాయిమెంట్ హబ్‌గా హైదరాబాద్''ను తీర్చిదిద్దారు. ఫైళ్లు పుచ్చుకుని న్యూయార్క్ వీధుల్లో తిరిగారు... బిల్‌గేట్స్‌ను కలిసి హైదరాబాద్‌లో మ్కైక్రో సాఫ్ట్ కంపెనీ బేస్ నెలకొల్పేలా చేశారు.. చంద్రబాబు కృషిని ముందుకు తీసుకెళ్లడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది.

**తీర్మానం:- ఆత్మహత్యలు చేసుకున్న నిరుద్యోగ కుటుంబాలను ఆదుకోవాలి. ప్రభుత్వ శాఖ లన్నింటిలో ఉన్న మొత్తం ఖాళీ పోస్టులపై ప్రభుత్వం శ్వేతపత్రాన్ని విడుదల చేయాలి. ఖాళీగా ఉన్న 1,91,126ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలి. ఖాళీ పోస్టులన్నింటినీ, బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ ప్రక్రియను ప్రభుత్వం వెంటనే ప్రారంభించి 6 నెలల్లోపు పూర్తి చేయాలి. వయోపరిమితి సడలింపు జీవోను పొడిగించాలి. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాదిరి టీఎస్‌పీఎస్సీ కూడా ఎప్పటికప్పుడు ఖాళీలను గుర్తించి ప్రతినెలా జాబ్ కేలెండర్‌ను విడుదల చేయాలి. ఇందుకు అవసరమ్మెన కార్యాచరణ ప్రణాళికను వెంటనే రూపొందించాలి. టీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం నిరుద్యోగ భృతి ఇవ్వాలి. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా క్రమబద్ధీకరించాలి.**

# మహిళలపై  పెరిగిన అఘాయిత్యాలు

స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లు అయినా దేశంలో రాష్ట్రంలో మహిళలకు కనీస భద్రత కొరవడటం బాధాకరం. పేరుకే స్వాతంత్ర్య వజ్రోత్సవాల వేడుకలు మినహా ఆచరణలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే చందంగా ఉంది. మహిళా సాధికారత, మహిళా భద్రత నినాదాలకే, పేపర్లకే పరిమితమైంది. అర్ధరాత్రి ఆడది స్వేచ్ఛగా నిర్భయంగా తిరగగల్గిన నాడే నిజమైన స్వేచ్ఛా స్వాతంత్ర్యంగా పేర్కొన్న జాతిపిత గాంధీజీ మాటలు 75 ఏళ్లయినా వాస్తవరూపం దాల్చలేదు. పాఠశాలకెళ్లిన బాలిక, మార్కెట్ కెళ్లిన మహిళ, ఉద్యోగానికెళ్లిన యువతి క్షేమంగా తిరిగొచ్చే పరిస్థితి లేదు. మహిళలపై  నేరాలు-ఘోరాలకు అడ్డు-అదుపు లేకుండా పోయింది. ఎంతో భద్రమైన భారతీయ సమాజంలో మహిళల భద్రత పెను సవాల్‌గా మారడం ఆందోళన కలిగిస్తోంది.

మానవ అక్రమ రవాణాలో దేశంలోనే తొలిస్థానంలో తెలంగాణ ఉండటం బాధాకరం. తర్వాత స్థానాల్లో మహారాష్ట్ర, ఏపి ఉన్నాయి. 2020లో దేశంలో 1,651కేసులు నమోదైతే, తెలంగాణలో 184 నమోదయ్యాయని నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో(ఎన్ సిఆర్ బి) నివేదిక పేర్కొంది. ప్రతి ఏటా 200కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి. వందలాది నిందితులను అరెస్ట్ చేస్తున్నారు. ఈ కేసులలో శిక్ష పడినవి 2%కూడా లేకపోవడమే శోచనీయం. కేసుల సత్వర విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, ఫోక్సో కోర్టులు మరిన్ని ఏర్పాటు చేయాల్సివుంది.

సమాజంలో ఆడబిడ్డలపై అత్యాచారాలు, హత్యలు, గృహ హింస, వరకట్న వేధింపులు, లైంగిక వేధింపులు, పరువు హత్యలు... పెరిగిపోవడం శాంతిభద్రతల వైఫల్యమే.. నిర్భయ చట్టం అమల్లోకి వచ్చాక కూడా నేరగాళ్ల ఆగడాలకు అడ్డుకట్ట పడలేదంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో విదితం అవుతోంది.

దేశంలో సగటున ప్రతి గంటకు 3 రేప్‌లు, 3 హత్యలు...ఎన్‌సిఆర్‌బి నివేదిక వెల్లడించింది. రోజుకు 77 రేప్‌లు, 80 మర్డర్లు, దారుణాలు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో, సైదాబాద్ సింగరేణికాలనీ గిరిజన బాలికపై అమానుషం, సభ్య సమాజానికే కళంకం. అభం శుభం తెలియని 6ఏళ్ల బాలికపై గంజాయి మత్తులో మానవ మృగం అత్యాచారం..వరంగల్ లో తల్లివద్ద నిద్రిస్తున్న 9నెలల పసికందును అపహరించి చిదిమేయడం. తెలంగాణలో పరిస్థితులకు అద్దంపడుతోంది.

తెలంగాణలో ప్రతి 3గంటలకో లైంగిక దాడి, రోజుకు 8కి పైగా ఫోక్సో కేసుల నమోదు.. గత 6ఏళ్లలో ఫోక్సో కేసులు 3రెట్లు పెరిగాయి( 2014లో 938నుంచి 2020కి 2626కేసులు). ఈ ఏడాది మొదటి 7నెలల్లోనే 1,750 కేసులు నమోదు. మహిళలు, బాలికలపై నేరాలు గత 7ఏళ్లలో విచ్చలవిడిగా పేట్రేగాయి.ఆన్‌లైన్ వేధింపులు, పోర్నోగ్రఫి కేసులు, సైబర్ వేధింపులు తెలంగాణలోనే అధికం.. లైంగిక వేధింపుల్లో 2వ స్థానం, మహిళా వేధింపుల్లో 2వ స్థానం(1,436కేసులు), బాలల పోర్నోగ్రఫి కేసులలో మొదటి స్థానం(161కేసులు), మహిళల ప్రతిష్ట భంగం కల్గించే కేసులలో 4వ స్థానం(565కేసులు)..

గంజాయి, డ్రగ్స్ మాఫియా.. మద్యం మహమ్మారి వల్లే నేరాలు, ఘోరాలు.. పెరుగుతున్నాయి.  తమను ఎవరూ ఏమీ చేయలేరనే ధీమా, కఠిన చట్టాలు లేకపోవడం కారణంగా డ్రగ్స్ మాఫియా, గంజాయి గ్యాంగ్‌ల అరాచకాలు పేట్రేగుతున్నాయి.

**తెలుగుదేశం హయాంలో మహిళాభ్యుదయం:**

మహిళలు సాధికారత సాధిస్తే, సమాజానికి మేలు జరుగుతుందని నమ్మిన పార్టీ తెలుగుదేశం. ఆడబిడ్డలంటే ఎన్టీఆర్

కు, చంద్రబాబుకు ఎనలేని గౌరవం. ఆడబిడ్డలకు ఆస్తిహక్కు కల్పించింది ఎన్టీఆర్ అయితే, ఆత్మవిశ్వాసం పెంచింది చంద్రబాబు. మహిళలకు ఆస్తిహక్కు కల్పించిన ఘనత ఎన్టీఆర్ దే-మగపిల్లలతో సమానంగా ఆస్తిలో సమాన హక్కు కల్పించడం దేశంలోనే ఒక విప్లవాత్మక చర్య. స్త్రీ విద్యను ఎంతగానో ప్రోత్సహించాం. మహిళా విశ్వవిద్యాలయం నెలకొల్పాం. వర్కింగ్ వుమన్స్ హాస్టల్స్ నెలకొల్పాం. బాలికలకు ప్రత్యేకంగా గురుకుల పాఠశాలలు తెచ్చాం. హైస్కూల్ విద్యార్థినులకు సైకిళ్లు ఇచ్చాం. చదువుకునే బాలికలను ఎంతో ప్రోత్సహించాం. విద్య, ఉపాధి రంగాల్లో 33% రిజర్వేషన్లు మహిళలకు ఇచ్చాం.

మహిళలకు పెద్దసంఖ్యలో పార్టీ టిక్కెట్లు ఇచ్చి రాజకీయాల్లో ప్రోత్సహించింది తెలుగుదేశమే.. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు తొలుత 9% రిజర్వేషన్లు ఇచ్చాం, తర్వాత 33% రిజర్వేషన్లు వచ్చాయి. మహిళా కమిషన్ ఏర్పాటు చేసింది తెలుగుదేశం ప్రభుత్వమే..దళిత మహిళను(ప్రతిభా భారతి) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభ స్పీకర్‌గా చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదే.

మహిళా సాధికారతకు కట్టుబడిన పార్టీ తెలుగుదేశం. మహిళల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన పార్టీ తెలుగుదేశం. మహిళల స్వయం ఉపాధిని ప్రోత్సహించిన పార్టీ తెలుగుదేశం. మహిళాభ్యుదయమే లక్ష్యంగా పనిచేసే పార్టీ తెలుగుదేశం. డ్వాక్రా సంఘాలు నెలకొల్పింది చంద్రబాబే. 78లక్షల మంది సభ్యులతో అయిదున్నర లక్షల గ్రూపులకు రూ 2,128కోట్ల కార్పస్ ఫండ్ నిధి సమకూర్చాం. మన మహిళా పొదుపు సంఘాలను దేశానికే మార్గదర్శకంగా నిలిపాం. ఈ రోజు తెలంగాణ రాష్ట్రంలో 5లక్షల పైగా డ్వాక్రా సంఘాల్లో 60లక్షల మంది మహిళలు సభ్యులుగా పొదుపు ఉద్యమంలో ఉన్నారంటే ఆ ఘనత చంద్రబాబుదే..1996లో వెలుగు, 1997లో సెర్ప్ సంస్థల స్థాపన ద్వారా పేదరిక నిర్మూలనకు పాటుబడ్డారు. గత 8ఏళ్లుగా మహిళా స్వయం సహాయక సంఘాలను నిర్వీర్యం చేయడం శోచనీయం.

మహిళలను బస్ కండక్టర్లుగా నియమించింది చంద్రబాబే.మహిళల పేరుమీదనే రేషన్ కార్డులు, ఇళ్ల పట్టాలు ఇచ్చి గౌరవించాం. మహిళా పోలీస్ స్టేషన్లు, మహిళా కోర్టులు, ఫ్యామిలీ కోర్టులు ఏర్పాటు చేశాం.

కట్టెల పొయ్యితో అవస్థలు పడకుండా "దీపం" పథకం కింద పెద్దఎత్తున గ్యాస్ కనెక్షన్లు ఇచ్చాం. ఇవాళ ఏ మహిళా కట్టెల పొయ్యితో ఇబ్బందులు పడటం లేదంటే అదంతా చంద్రబాబు ఘనతే. అలాంటిది ఇప్పుడు గ్యాస్ ధర పెంచేసి మళ్లీ కట్టెల పొయ్యిలే శరణ్యంగా చేయడం ఘోర వైఫల్యం.

డ్వాక్రా, డ్వామ్వా, గృహిణి, రోష్ని, కిషోరి బాలికా సంరక్ష పథకం లాంటి వినూత్న పథకాలను టీడీపీ ప్రభుత్వం తెచ్చింది. అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు, ఆరోగ్యకార్యకర్తలుగా మహిళలను ప్రోత్సహించాం.

బీడీ కార్మికులు, చేనేత కార్మికులుగా ఉన్న మహిళల సంక్షేమం కోసం టిడిపి ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టింది. మహిళల ఉపాధి-సంక్షేమం-మహిళా సాధికారతే లక్ష్యంగా అనేక చర్యలు చేపట్టాం.

### "మద్యంపై యుద్ధం-మద్యం నియంత్రణ" కోసం తెలుగుమహిళల పోరాటం

గత 8ఏళ్లుగా రాష్ట్రాన్ని గోల్డెన్ తెలంగాణ కాదు, లిక్కర్ తెలంగాణ చేశారు. రాష్ట్రంలో2624 వైన్ షాపులు, 1052 బార్లు, క్లబుల ద్వారా రోజుకు రూ.90 కోట్ల ఆదాయం పొందుతున్నారు. మద్యంపై ఆదాయం రూ.10,883 కోట్ల నుంచి రూ.30 వేల కోట్లకు పెంచేశారు. రాష్ట్రంలో మద్యం ఏరులైపారుతోంది. జనాభాకు తగ్గట్లుగా లిక్కర్ సేల్స్ పెంచాలని ఒత్తిళ్లు పెంచారు. గల్లీగల్లీకి బెల్టుషాపులు పెడుతున్నారు. పొద్దు లేదు.. మాపు లేదు ఎప్పుడు పడితే అప్పుడు బార్లు తెర్చుడు.. రాత్రి, తెల్లారూ లిక్కర్ అమ్ముతూన్నారు. మద్యం రేట్లు 9 ఏళ్లలో 5 సార్లు పెంచారు. మద్యం అమ్మకాలను

రూ.36 వేల కోట్లకు పెంచాలని టార్గెట్ పెట్టుకున్నారు. మద్యం అమ్మకంపై డే టు డే మానిటరింగ్ చేసే దుస్థితికి దిగజారింది ప్రభుత్వం. పేదల రక్తం పిండేస్తున్నారు. ఒళ్ళు, జేబులు గుల్ల చేస్తున్నారు. తెలుగు మహిళా ఆధ్వర్యంలో దీనిపై రౌండ్ టేబుల్ కాన్ఫెరెన్సులు నిర్వహించాం. మద్యంపై యుద్ధం - మద్యం నియంత్రణ కోసం పోరాటం జరిపాం.

## గత 8ఏళ్లలో మహిళా సాధికారతపై శీతకన్ను..

గత 8ఏళ్లుగా కేంద్ర, రాష్ట్ర బడ్జెట్ లలో కూడా మహిళా సంక్షేమానికి తగిన నిధులు కేటాయించక పోవడం బాధాకరం. మహిళాభ్యుదయానికి వినూత్న పథకాలు తెస్తారని ఆశించినవారికి నిరాశే ఎదురైంది. కేసిఆర్ మొదటి టర్మ్ లో మహిళా మంత్రే లేకుండా పాలన చేశారు. ఇప్పుడేదో ఒకరిద్దరిని నియమించినా నామ్ కే వాస్తేగా చేశారు తప్ప పాలనలో సమాన భాగస్వామ్యం ఇచ్చిన దాఖలాలేదు. "అత్యున్నత స్థాయి మహిళలకు కూడా వివక్ష తప్పడం లేదని" రాష్ట్రాధినేత తమిళి సై లాంటి మహిళలే వాపోవడం బాధాకరం. రాష్ట్రంలో మహిళల పరిస్థితికి ఇంతకన్నా నిదర్శనం మరొకటిలేదు. రాష్ట్ర ప్రభుత్వ మహిళా వివక్ష ధోరణిని గర్హిస్తున్నాం. మహిళల పట్ల చిన్నచూపు సమాజానికి మంచిదికాదు.

రాష్ట్రంలో మహిళలపై అఘాయిత్యాలు, దాడులు, హింస, వివక్ష రోజురోజుకూ పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తోంది. దాదాపు అన్ని జాతీయ పార్టీలు ఆమోదించినా మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంటు సమ్మతికి నోచకపోవడం దురదృష్టకరం. బేటీ బచావో-బేటీ పడావో, సుకన్య సమృద్ధి వంటి పథకాలు స్లోగన్ల మురిపెమే తప్ప ఆచరణ కనిపించక పోవడం శోచనీయం. ఆడబిడ్డల చదువులో మనదేశం 114వ స్థానంలో ఉండటం బాధాకరం.

కరోనా, ఇటీవల యుద్ధం కూడా మహిళా హక్కులను దెబ్బతీశాయి. లాక్ డౌన్ లు, ఉద్రిక్తతల వల్ల ఉద్యోగాలు కోల్పోయినవారిలో మహిళలే ఎక్కువమంది. "లింగ సమానత్వం సమాజంలో సుస్థిర భవిష్యత్తుకు సోపానమన్న" ఐక్యరాజ్య సమితి నినాదం ఆచరణాత్మకం కావాలి. లింగ సమానత్వంలో భారతదేశం 140వ స్థానంలో ఉండటం శోచనీయం. గతంతో పోలిస్తే 28మెట్లు దిగజారడం ఆందోళనకరం. ఐస్ లాండ్, ఫిన్లాండ్, నార్వే, న్యూజిలాండ్, స్వీడన్ లాంటి చిన్నదేశాలు కూడా మనకంటె ఎంతో ముందున్నాయి.

రాజకీయ, సాంకేతిక రంగాల నాయకత్వ స్థానాల్లో మహిళా ప్రాతినిధ్యం భారీగా మెరుగుపడాలి. సమాజంలో, విద్యాలయాల్లో, పని స్థలాల్లో మహిళల పట్ల దుర్విచక్షణను రూపుమాపాలి. సమానత్వాన్ని సాధించాలి. పక్షపాతాన్ని ఛేదించాలి.

**తీర్మానం:- మహిళా విద్యను మరింతగా ప్రోత్సహించాలి, ఉపాధి అవకాశాలను విస్తృతం చేయాలి. మహిళా భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలి. మహిళల అభ్యున్నతికి బడ్జెట్లలో నిధులు పెంచాలి, వాటిని సక్రమంగా ఖర్చుచేయాలి. రాష్ట్రంలో పోడు భూములు సాగుచేసుకునే మహిళా రైతులకు అండగా ఉండాలి. బీడి కార్మికులు, చేనేత కార్మికులకు అండగా ఉండాలి. అంగన్ వాడి వర్కర్లు, ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలి. మహిళా సాధికారత కోసం మనందరం సంఘటితంగా కృషి చేయాలి. చట్ట సభలలో మహిళలకు 33% రిజర్వేషన్ కోసం రాజీలేని పోరాటం చేయాల్సివుంది. మహిళాసాధికారత దిశగా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు మరింత కృషి చేయాలని, గట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.**

# బీసీ సంక్షేమంపై నిర్లక్ష్యం

గత 8ఏళ్ల టిఆర్ ఎస్ పాలనలో బీసి సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. బిసి వెల్ఫేర్ కార్పోరేషన్‌ను ఆగం చేశారు. తెలంగాణ ఏర్పడ్డాక బిసి కార్పోరేషన్ ద్వారా 2సార్లు మాత్రమే(2015, 2018) రుణాలు ఇచ్చారు. 2018ఎన్నికలకు ముందు దరఖాస్తులు ఆహ్వానిస్తే 5.70లక్షల మంది అప్లయ్ చేశారు, అందులో 50వేల మందికే రుణాలిచ్చారు. ఎన్నికల్కెపోగానే మిగతా దరఖాస్తులన్నీ పక్కనపడేశారు.

## బీసీ సంక్షేమానికి తూట్లు

అసలు రాష్ట్రంలో బిసి సంక్షేమ శాఖ అనేదివుందా అన్నట్లు దిక్కుమొక్కు లేకుండా చేశారు. ఫీజు రీయింబర్స్ మెంట్, కళ్యాణలక్ష్మి, ఓవర్సీస్ స్కాలర్ షిప్..ప్రతి పథకాన్ని నిర్వీర్యం చేశారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధిలోన్లు లేవు. గురుకులాలు, హాస్టళ్లను అస్తవ్యస్తంగా మార్చారు, ప్రభుత్వం కనీసం కాస్మటిక్ ఛార్జీలు కూడా ఇస్తలేదు, నీటి సమస్య, కలుషిత ఆహారంతో ఆసుపత్రుల పాలు. బిసి విద్యార్థులకు గత 2ఏళ్లుగా స్కాలర్ షిప్ లు, ఫీజు రీయింబర్స్ మెంట్ డబ్బులు చెల్లించడం లేదు. రూ 3,100 కోట్ల ఫీజుల బకాయిలు పేరుకుపోయేలా చేశారు, ఇందులో సగం బీసి విద్యార్థులవే. ఏడాదిన్నరగా కళ్యాణలక్ష్మి కోసం 20వేల జంటలు ఎదురు చూస్తున్నాయి. 46 బీసి కులాలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మిస్తామని 2018ఎన్నికల ముందు చెప్పారు, 73ఎకరాల భూమి కేటాయించాం, రూ 53కోట్లు మంజూరు చేశామన్నారు, 4 ఏళ్లయినా ఒక్క భవనం పూర్తికాలేదు. రజక, నాయీబ్రాహ్మణ, వడ్డెర, కృష్ణబలిజ, పూసల, వాల్మీకి, భట్రాజు, మేదర, విశ్వబ్రాహ్మణ, శాలివాహన, గీతకార్మికుల ఫెడరేషన్లను నిర్వీర్యం చేశారు. సబ్సిడీలేదు, శిక్షణ ఇచ్చిందీలేదు, ఒక్క పనిముట్టు అందించిందీలేదు.

## ఎంబీసీలపై నిర్లక్ష్యం

ఎంబిసి కార్పోరేషన్ ఏర్పాటు చేసినా పేరుకు మాత్రమే ఉంది. బిసి కార్పోరేషన్, ఎంబిసి కార్పోరేషన్లకు ఛైర్మన్లను కూడా నియమించలేదు. ఎంబిసిలకు ఏటా రూ వెయ్యి కోట్లు కేటాయిస్తామని, అన్నివిధాలా ఆదుకుంటామన్న కేసిఆర్ హామీ 4ఏళ్లైనా అతీగతీలేదు. రూ 3వేల కోట్లు కేటాయిస్తే ఖర్చు చేసింది రూ 7కోట్లు మాత్రమే. 36కులాలను మాత్రమే ఎంబిసిలుగా గుర్తించి మరో 15కులాలను గాలికి వదిలేశారు. ఛైర్మన్‌ను నియమించి పాలకమండలి నియమించకుండా 2ఏళ్లు గడిపేశారు, రెండేళ్లయ్యాక ఆ ఛైర్మన్ పదవి కూడా భర్తీ చేయకుండా వదిలేశారు. 4ఏళ్లుగా ఎంబిసి యువతకు లోన్లు లేవు. ఎంబిసిల కోసం ఒక్క స్కీమ్ కూడా తీసుకురాలేదు.

## గిరిజనులకు 12% రిజర్వేషన్ల అతీగతీలేదు

రాష్ట్రంలో 8,40,723 గిరిజన కుటుంబాలు ఉన్నాయి...దామాషా ప్రాతిపదికన ఎస్టీలకు 12% రిజర్వేషన్ల అంశానికి మోక్షం లభిస్తుందన్న గిరిజనుల ఆకాంక్షలను నెరవేర్చేదిశగా ప్రయత్నాలు లేవు. ఏదో మొక్కుబడిగా అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి కేంద్రానికి పంపితే సరిపోదు, దానికి కేంద్రం ఆమోదముద్ర వేసేలా, పార్లమెంటు ఆమోదించేలా ఒత్తిడి తేవాల్సిన బాధ్యత ఎంపీలదే.

విభజన జరిగి 8ఏళ్లు అవుతున్నా విభజన చట్టం అమలుకు నోచుకోలేదు. గిరిజనులకు సంబంధించి ప్రధానాంశం ట్రైబల్ యూనివర్సిటీ అతీగతీ లేదు. ఏజెన్సీ ప్రాంతంలో బయ్యారం స్టీల్ ఫాక్టరీ వస్తే స్థానికత ప్రాతిపదికన 95% ఉద్యోగాలు గిరిజన యువతకే దక్కుతాయన్న ఆశలపై నీళ్లు జల్లారు. 5వ షెడ్యూల్, 6వ షెడ్యూల్ లోని అంశాలపై కూడా శీతకన్ను వేశారు. గిరిజన తండాలను కేవలం పంచాయితీలుగా చేయడం కాదు, వాటిని రెవిన్యూ పంచాయితీలుగా చేయాలి. అప్పుడే తండాల్లో స్వయంపాలన సాధ్యం. మౌలిక వసతుల ఏర్పాటు సాధ్యం.

తెలంగాణలోని ఏజెన్సీ ప్రాంతాల్లో మైనింగ్ హక్కులు గిరిజన బిడ్డలకే దక్కాలి. ఇనుప ఖనిజం, గ్రానైట్, మార్బుల్, లైమ్ స్టోన్ తదితర ఖనిజ సంపదపై హక్కు అడవి బిడ్డలుగా గిరిజనులదే.. కాబట్టి ఎస్టీలకే మైనింగ్ హక్కులు కల్పించాలి. గనుల లీజు కాంట్రాక్టులు ఎస్టీలకే కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం.

కేంద్రం తెచ్చిన వన్‌ధన్ యోజన పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయకపోవడంతో 10లక్షల మంది గిరిజనులకు నష్టం చేశారు. దీనిపై కేంద్రం రాసిన లేఖలన్నీ బుట్టదాఖలు చేశారు. 27 రాష్ట్రాలు, 307జిల్లాలలో అమలవుతున్న ఈ పథకానికి తెలంగాణలో చోటులేకుండా చేశారు. తేనె, ఇప్పపువ్వు,తునికాకు, వెదురు తదితర అటవీ ఉత్పత్తులు సేకరించే గిరిజనులకు ఈ పథకం ద్వారా కలిగే లబ్దిని దూరం చేశారు. ఏపిలో ఈ పథకం కింద 263 క్లస్టర్లు మంజూరై, రూ 55 కోట్లు ఖర్చు చేయగా, తెలంగాణ లో దీని గురించి పట్టించుకున్న వారు లేరు.

## పోడు భూముల సమస్య పరిష్కారం ఎప్పుడు..?

పోడు రైతులకు దారుణమోసం..రాష్ట్రంలో 24జిల్లాల్లో 13లక్షల ఎకరాల్లో పోడు సమస్య ఉంది. గోండులు, కోయలు, బంజారాలు, నాయక్ పోడ్ లు ఇతర తెగలతో పాటు కొంతమంది గిరిజనేతరులు కూడా పోడుభూములు సాగుచేసుకుని బతుకుతున్నారు. 2007లో అప్పటి ప్రభుత్వానికి 7,61,061ఎకరాలపై హక్కుల కోసం 2,12,173దరఖాస్తులు రాగా, 93,639దరఖాస్తులకు సంబంధించి 3,00,284ఎకరాలకు మాత్రమే హక్కులు కల్పించారు. మిగిలిన 10లక్షల ఎకరాలపై ఆధారపడి బతికే వారిని గాలికి వదిలేశారు..

"పోడు భూముల సమస్య పరిష్కారం మనచేతుల్లో ఉంటది, నేనే వచ్చి కూర్చుంట, ఆఫీసర్లను వెంటబెట్టుకుని వస్తా, పోడు భూముల లొల్లి అంతం చేస్తా" అన్న కేసిఆర్ హామీ 3ఏళ్లయినా నెరవేరలేదు.

గత 16ఏళ్లుగా ప్రభుత్వాలు మారడమే తప్ప పోడు సమస్య పరిష్కరించిన పాపాన పోలేదు..అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలను గాలికి వదిలేశారు.

పోలీసుల కళ్లెదుటే పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం.. పురుగుమందు డబ్బాలు పట్టుకుని పోడు భూముల్లో గిరిజన మహిళలు.. రాష్ట్రంలో పరిస్థితులకు నిదర్శనం.

మంత్రులను, రెవిన్యూ సెక్రటరీలను తీసుకెళ్తా, అదుగో మీ పోడు, ఇదిగో మీ పట్టా అని కేసిఆర్ ఆశలు చూపారేతప్ప ఇంతవరకు నెరవేర్చలేదు.

పోడు రైతులతో సర్కారు డబుల్ గేమ్ ఆడుతోంది..పట్టాలిస్తామని ఒకవైపు రైతులకు చెబుతూ, మరోవైపు హరితహారం మొక్కలు నాటాలని అధికారులను ఆదేశిస్తోంది. సర్కారు ఆడే ఈ గేమ్ లో పోడురైతుల ప్రాణాలు కోల్పోతున్నారు.

రెవిన్యూ, అటవీ శాఖలకు చెందిన భూముల సరిహద్దులు తేల్చాలి. పోడుభూమి హక్కులు, పోడు సాగు హక్కులతో

పాటు సాముదాయక అటవీహక్కును, అటవీ వనరుల హక్కును కూడా గుర్తించాలని డిమాండ్ చేస్తున్నాం.

### దళితులకు మూడెకరాల భూమి గాలికి వదిలేశారు.

దళితులకు మూడెకరాల భూమి గాలికి వదిలేశారు. ఎస్సీ ఎస్టీల ఏ ఒక్క స్కీము సక్కంగా అమలు చేయలేదు. 4 లక్షల మంది నిరుద్యోగులు లోన్ల కోసం ఎదురుచూస్తు న్నారు. ఏ ఒక్క ఏడాది మిగిలిన నిధులను క్యారీ ఫార్వర్డ్ చేసిన దాఖలాలు లేవు.

అధికారులను డమ్మీలుగా చేశారు, ఎమ్మెల్యేల దయ తలిచినోళ్లకే లబ్ధి. దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, కళ్యాణలక్ష్మి, ప్రతి స్కీము ఎమ్మెల్యేల చెప్పుచేతల్లోనే.. ప్రభుత్వ పథకాలకు లబ్దిదారుల ఎంపిక చేసే అధికారాన్ని ఎమ్మెల్యేలకు కట్టబెట్టడం రాజ్యాంగ విరుద్ధం. ఎమ్మెల్యే సంతకం లేకుండా పేదలకు ప్రభుత్వ పథకాలు అందే పరిస్థితి లేదు. సొంత స్థలంలో ఇల్లు కట్టుకుంటే రూ 3లక్షలు ఇస్తామని, 4లక్షల మందికి లబ్ది కల్గిస్తామని చెప్పి అందులో 3.57లక్షలు ఎమ్మెల్యేలకే అప్పజెప్పారు.

ఉపకార వేతనాలు, బోధనా రుసుములు అందక ఎస్సీ విద్యార్థులు అష్టకష్టాలు పడుతున్నారు. 60%నిధులు భరించేందుకు కేంద్రం ముందుకొచ్చినా రాష్ట్రం వాటా విడుదల చేయకుండా మోకాలడ్డారు. 40%రాష్ట్రం వాటా ముందు విడుదల చేస్తేనే కేంద్రం నిధులు విడుదల చేస్తుంది, అదీకూడా నేరుగా విద్యార్థుల ఖాతాలోనే జమచేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వ నిర్వాకం కారణంగా 2021-22కు రావాల్సిన రూ.250 కోట్ల నిధులు నిలిచిపోయాయి.

### ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల దారిమళ్లింపు

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు 8ఏళ్లుగా పక్కదారి పట్టించారు. 2017లో తెచ్చిన స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్ యాక్ట్ కు ఆదిలోనే భ్రష్టుపట్టించారు. ఇరిగేషన్, ఆర్ అండ్ బి పనులకు దారిమళ్లించారు. తెలంగాణ ఏర్పడినప్పటినుంచి సబ్ ప్లాన్ కింద రూ 1,07,319కోట్లు కేటాయిస్తే అందులో సగం కూడా ఖర్చు చేయలేదంటే ఎస్సీ ఎస్టీల సంక్షేమంపై టిఆర్ ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిలువుటద్దం. గత 8ఏళ్లలో రూ 65వేల కోట్లకు లెక్కలు లేకుండా పోయాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ 33,610కోట్లు కేటాయిస్తే అందులో ఎస్సీ డిఎఫ్ లో 48%, ఎస్టీ డిఎఫ్ లో 45% మాత్రమే ఖర్చుచేశారు.

### ముస్లిం మైనార్టీల సంక్షేమంపై నిర్లక్ష్యం

అధికారంలోకి వచ్చి 8ఏళ్లు అవుతున్నా, ముస్లిం మైనారిటీలకు 12% రిజర్వేషన్లు, బడ్జెట్ సబ్ ప్లాన్ హామీలను నెరవేర్చలేదు. రిజర్వేషన్ల అంశంపై అసెంబ్లీలో తీర్మానం చేసి చేతులు దులుపుకున్నారు. సబ్ ప్లాన్ ఊసేలేదు. ఇమాం, మౌజంలకు భృతి పథకం అసంపూర్తిగానే మిగిలిపోయింది. 6నెలలుగా వారికి జీతాల్లేవు. వక్ఫ్ బోర్డుకు జ్యుడిసియల్ పవర్స్ ఇస్తామని, ఎండోమెంట్ బోర్డు తరహాలో వక్ఫ్ కమిషనరేట్ హామీలేవీ నెరవేరలేదు. దర్గాలు, మసీదులు, కబరస్తాన్ లకు చెందిన దాదాపు 57,423ఎకరాలు ఆక్రమణలకు గురయ్యాయి, వేలాది ఎకరాల రికార్డులు మాయం అయ్యాయి.

మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ కు బడ్జెట్ కేటాయింపులు లేవు, విడుదలైన నిధుల్లో ఖర్చుచేసింది సగం మాత్రమే.. లోన్ల కోసం లక్షా 12వేల మంది దరఖాస్తు చేసుకుంటే 7ఏళ్లలో 8వేల మందికి శాంక్షన్ లెటర్లు ఇచ్చారు, అందులో 4వేల మందికి బ్యాంకు ష్యూరిటీ లేదని నిరాకరించారు.. మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ లోన్లు రాక, అధికవడ్డీకి ప్రైవేటు వ్యాపారుల

వద్ద అప్పులు చేసి అనేక కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయాయి.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 8.80లక్షల ముస్లిం కుటుంబాల్లో అత్యధిక శాతం దుర్భర జీవితం గడుపుతున్నారు. రాష్ట్రంలో 68% ముస్లిం మైనారిటీ కుటుంబాలు అప్పుల ఊబిలో ఉన్నాయని టిఆర్ ఎస్ ప్రభుత్వం నియమించిన సుధీర్ కమిషనే పేర్కొంది.

మైనార్టీలకు కేటాయించే బడ్జెట్ లో రిలీజ్ చేసేది 38%...విడుదల చేసిన నిధుల్లో ఖర్చుచేసేది 50%మాత్రమే..ఇదీ 8ఏళ్ల టిఆర్ ఎస్ పాలనలో మైనార్టీల సంక్షేమం.

క్రిస్టియన్ భవన్, మక్కా మసీద్ రిపేర్లు, జేపి దర్గా డెవలప్ మెంట్, తెలంగాణ ఇస్లామిక్ కల్చరల్ అండ్ కన్వెన్షన్ సెంటర్, కొత్త వక్ఫ్ ఇనిస్టిట్యూట్ల నిర్మాణం, 117చోట్ల షాదీఖానాల నిర్మాణం, చర్చిల రిపేర్లు, రినవేషన్ పనులన్నీ ఎక్కడివక్కడ నిలిచిపోయాయి.

## తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో...

దేశంలో నిజమైన సంక్షేమ రాజ్యం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే... బడుగు, బలహీన వర్గాల సాధికారత కోసం కృషి చేశాం. పటేల్, పట్వారీ వ్యవస్థను సమూలంగా పెకిలించి వేశాం. పెత్తందార్ల ఆగడాలకు అడ్డుకట్ట వేశాం. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం, మైనార్టీలకు నిజమైన స్వేచ్ఛ స్వాతంత్రాలను కల్పించాం. అలాంటిది గత 18 ఏళ్ళుగా బడుగు, బలహీన వర్గాల సంక్షేమాన్ని పాలకులు నిర్లక్ష్యం చేశారు. మళ్లీ పెత్తందార్ల పాలన తెచ్చారు.

**తీర్మానం:- జనాభా దామాషా ప్రకారం బడ్జెట్‌లో ఆయా వర్గాల సంక్షేమానికి నిధులు కేటాయించాలి. రాజ్యాధికారంలో బడుగు, బలహీన వర్గాలకు ప్రాతినిథ్యం పెంచాలి. ఫెడరేషన్లు, కార్పోరేషన్లను బలోపేతం చేయాలి. వివిధ వర్గాలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలి.**

# పార్టీ పతాకం

కళ్యాణప్రదమైన పసుపుపచ్చని వస్త్రంపై ఎర్రని పళ్ళ చక్రం, ఆకుపచ్చని నాగలి, తెల్లని కుటీరం, సంయుక్తంగా ముద్రించబడినదే తెలుగుదేశం పతాకం. ఎర్రని పళ్ళచక్రం కార్మిక శక్తికి, పారిశ్రామిక ప్రగతికి, ఆకుపచ్చని నాగలి కర్షక శ్రమశక్తికీ, పైరు పంటల సౌభాగ్యానికీ, తెల్లని కుటీరం బడుగు వర్గాల జీవన స్వచ్ఛతకు, సంక్షేమానికి, ప్రాతినిధ్య చిహ్నాలు.

## కార్యకర్తలే నా ప్రాణం - నా ఊపిరి

- చంద్రబాబునాయుడు



సభ్యత్వ నమోదు కోసం
వాట్సప్ లింక్
https://qr1.be/QKDV

తెలుగుదేశం
పార్టీ

సభ్యత్వ నమోదు కోసం
టెలిగ్రామ్ లింక్
https://qr1.be/LRXZ

తెలుగుదేశం పార్టీ ప్రత్యక్ష ప్రసారాల కోసం
https://www.youtube.com/c/TeluguDesamPartyOfficial

తెలుగుదేశం పార్టీ వాయిస్ : చైతన్యరథం e-paper - DAILY

# తెలుగుదేశం పిలుస్తోంది.. రా! కదలి రా!!

# చంద్రన్న రావాలి... రాష్ట్రం బాగుపడాలి

/TDP.Official /NCBN